9-4Pg1exHMNWJQE.qxdo/p:9-4Pg1exHMNWJQE.qxd 1/1/02 8:11 AM Page 1

ఆదివారం
గత వారంరోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శ్రీకాకుళం fb.com/vaartha Digital


Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

9-4-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 67 పేజీలు: 16 వెల: 6.50

యుఎస్‌లో వేగంగా కారు నడిపినా వీసా రద్దు

తమిళనాడు గవర్నర్‌పై సుప్రీం సీరియస్

5లో



## ప్రభుత్వ భాగస్వామ్యంతోనే
# లక్ష్యాల సాధన

● పి4 పటిష్టతకోసం రాష్ట్ర స్థాయిలో కమిటీ ● మిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌పై అవగాహన ● సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్ 8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమం లక్ష్యాలను అధిగమిస్తుందని సిఎం చంద్రబాబు తెలిపారు.పేదరిక నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన జీరో పావర్టీ, పి4 కార్యక్రమాన్ని విస్తృత పరిచేలా పటిష్ట వ్యవస్థను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసిందన్నారు. ఇందుకు సంబంధించి స్టేట్ లెవెల్ సొసైటీని ఏర్పాటు చేస్తోందన్నారు. దీనికి ముఖ్యమంత్రి చైర్‌పర్సన్‌గా, డిప్యూటీ సిఎం వైస్ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారని వివరించారు. సిఇఒ, డైరెక్టర్, వారికి అనుసంధానంగా కాల్ సెంటర్, టెక్ టీమ్, ప్రోగ్రాం టీమ్, వింగ్ టీమ్ ఉంటాయని తెలిపారు. జిల్లా చాప్టర్‌కు జిల్లా మంత్రి చైర్‌పర్సన్‌గా, నియోజకవర్గ చాప్టర్‌కు ఎమ్మెల్యే చైర్‌పర్సన్‌గా, గ్రామ, వార్డు స్థాయిలో సెక్రటేరియట్ చాప్టర్లకు చైర్‌పర్సన్‌గా పంచాయతీ కార్యదర్శి, వార్డు అడ్మిని స్ట్రేటివ్ సెక్రటరీలు ఉంటారు. రాష్ట్ర స్థాయి సొసైటీ ఏర్పాటు, పి4పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి జిల్లా కలెక్టర్, మంత్రులు, ఎమ్మెల్యేలు మార్గదర్శిలను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని చెప్పారు. దాతలు ఎవరెవరు ఎంత మొత్తం ఇచ్చారు... ఇంకెంత సాయం 'బంగారు కుటుంబాలు'కు అవసరం అవుతుంది వంటి విషయాలు అన్నీ వెబ్‌సైట్‌లో పొందుపరచడంతో పారదర్శకంగా ఉంటుందని, పి4పై విశ్వాసం మరింత పెరుగుతుందని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.
పేదరికం నిర్మూలనే కీలకంగా తీసుకుని వచ్చిన జీరోపావర్టీ, పి4 కార్యక్రమాలను మనం ప్రారం భించగా మంచి స్పందన లభించిందన్నారు. సమాజంలో ధనవంతులు మరింత ధనవంతులుగా పేదలు మరింత పేదలుగా తయారవడం ప్రమాదకరం. సమాజం మనకు ఎంతో ఇచ్చింది. మనం తిరిగి సమాజానికి ఎంతో కొంత మేలు చేయాలి. అందుకే సమాజంలో అవకాశాలు అంది పుచ్చుకుని ఆర్థికంగా ఎదిగిన వారు అట్టడుగున ఉన్న పేదలను ఆదుకునే బాధ్యత తీసుకోవాలి. చేతనైనంత సాయం చేసి వారిని అన్ని విధాలా పైకి తేవాలి. సి4 విధానం ద్వారా సమాజంలో ఆర్థి కంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది... అట్టడుగున ఉన్న 20 శాతం >>2



మంగళవారం న్యూఢిల్లీలో దుబాయ్ యువరాజు షేక్ హమ్దాన్ ప్రధాని మోడీతో భేటీ అయిన దృశ్యం

## రక్షణ, వాణిజ్య రంగాల్లో
# పరస్పర సహకారం

### దుబాయ్ యువరాజుతో భేటీలో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** భారత్‌లో మొట్టమొదటిసారి పర్యటనకు వచ్చిన దుబాయ్ యువరాజు రాకతో రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక సహకారం మరింత పటిష్టం అవుతుందని ప్రధానిమోడీ ఆకాంక్షించారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో అత్యంతశక్తివంత మైన యువరాజు తొలిసారి భారత్‌కు రావడం రెండుదేశాలమధ్య పరస్పర మైత్రీ బంధానికి నిదర్శనమాన్నరు. దుబాయ్ యువరాజు షేక్ హామ్దన్ బిన్ మహ్మద్ అల్‌మక్తూమ్ భారత్‌లో రెండురోజుల పర్యటన నిమిత్తం >>2

## రూ.80 వేల కోట్లతో
# రిఫైనరీ

### కేంద్ర మంత్రి హార్దీప్ సింగ్

**విజయవాడ, ఏప్రిల్8, ప్రభాతవార్తప్రతినిధి:** పెట్రోలియం రంగంలో అనేక రాష్ట్రాల్లో పెట్టు బడులు వస్తున్నాయనీ కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హార్దీప్ సింగ్ పురి అన్నారు. ఆ అవకా శాలను వినియోగించుకోవడంలో ఆంధ్రప్రదేశ్, ఒడిశా, గుజరాత్ రాష్ట్రాలు ముందంజలో ఉన్నా యని వెల్లడించారు. ఎపిలో రూ.80 వేల కోట్లతో రిఫైనరీ రాబోతోందని తెలిపారు. ఒడిశా పారాదీప్ వద్ద ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ రిఫైనరీ ఏర్పాటు చేస్తోంది. ఈ సందర్భంగా ఒడిశా ప్రభుత్వం, ఇండియన్ ఆయిల్ కార్పొ రేషన్ మధ్య ఒప్పందం కుదిరింది. ఈ కార్య క్రమంలో హార్దీప్ సింగ్ పురి పాల్గొన్నారు. ఈ సందర్భంలో కేంద్ర మంత్రి హార్దీప్ సింగ్ మాట్లాడుతూ ఎపిలో భారీ ఆయిల్ రిఫైనరీ అంశాన్ని ప్రస్తావించారు.గతంలో 27 దేశాల నుంచి ముడి చమురు దిగుమతి చేసుకునే వాళ్లం. ఇప్పుడు 40 దేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నాం. ముడి చమురు ధరలు తగ్గిన ప్పుడు కొనుగోలు చేసి ఎక్కువ నిల్వ చేస్తాం. ప్రస్తుతం ఒక్కో బ్యారల్ ముడి చమురు 60 డాలర్ల వరకుఉంది అని కేంద్రమంత్రి తెలిపారు.

# విద్యాశాఖలో సంస్కరణలు వేగవంతం

### మెగా డిఎస్సీపై నారా లోకేష్ సమీక్ష



మంగళవారం అధికారులతో సమీక్ష జరుపుతున్న మంత్రి నారా లోకేష్

**మంగళగిరి,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** విద్యాశాఖలో చేపట్టిన సంస్కరణలను జూన్ నాటికి పూర్తిచేయా లని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. విద్యా శాఖలో సంస్కరణలు, మెగా డిఎస్సీ, ఎస్ఎస్‌సి, ఇంటర్ ఫలితాలు, డ్యాష్ బోర్డు రూపకల్పన తదితర అంశాలపై అధికారులతో లోకేష్ సమీ క్షి ంచారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... పూర్తిస్థాయి సంస్కరణల తర్వాత రాబోయే నాలుగేళ్ల విద్యాప్రమాణాల మెరుగుదలపైనే దృష్టి సారించాలని అన్నారు. న్యాయపరమైన చిక్కులు లేకుండా సాధ్యమైనంత త్వరగా మెగా డిఎస్సీ ప్రకటనకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా ఎస్ఎస్‌సి, ఇంటర్ ఫలి తాల ప్రకటన విడుదలకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సాంప్రదాయ ప్రసార మాధ్యమాలతో పాటు ప్రభుత్వం ఇటీవల అమలులోకి తెచ్చిన మనమిత్ర యాప్‌లో కూడా ఫలితాలు అందు బాటులోఉంచేలా చర్యలుచేపట్టాలన్నారు. ఆగస్టులో వివిధ రాష్ట్రాల విద్యామంత్రుల కాంక్లేవ్‌ను రాష్ట్రంలో నిర్వహించేందుకు కేంద్రమంత్రి ఇప్పటికే అంగీకారం తెలిపినందున, అందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో లెర్నింగ్ అవుట్ కమ్స్, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల అటెండెన్స్ వివరాలు, పెండింగ్ ఫైల్స్ తదితర వివరాలతో పూర్తిస్థాయి డ్యాష్ బోర్డును మే నెలకల్లా సిద్ధం చేయాలని ఆదేశించారు.
విద్యార్థులు లీప్ యాప్‌ను అపార్ ఐడితో లాగిన్ అయి వీక్షి ంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటివరకు అపార్ ఐడి నమోదు 85శాతం పూర్తయిందని, సాంకేతిక సమస్యలను అధిగమించి పూర్తిస్థాయి అపార్ ఐడి పూర్తిచే యాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ స్కూళ్లలో ఎట్టి పరిస్థితుల్లో డ్రాపవుట్స్ ఉండకూడ దని, అందుకు తగ్గట్లుగా చర్యలు చేపట్టాలని అన్నారు. సర్వశిక్ష నిర్వహణలో కొనసాగుతున్న పాఠశాలల్లో ఆన్ లైన్ విధానంలో పారదర్శకంగా అడ్మిషన్లు చేపడతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుత సెలవుల్లో కెజిబివిల్లో టీచర్ల బదిలీలు పూర్తిచేసేందుకు మంత్రి అంగీకారం తెలిపారు. అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ, ట్రైనింగ్ అకాడమీ, ఆర్కివ్స్ మ్యూజియం నిర్మాణాలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. విద్యార్థుల మేధ స్సుకు పదును పెట్టే అధునాతన సాంకేతికతతో కూడిన క్లిక్కర్స్‌ను తొలుత 9వతరగతి విద్యా ర్థులకు అందుబాటులోకి తేవాలని, పనితీరును బట్టి రాబోయే రోజుల్లో 6నుంచి 10తరగతులకు అమలు చేయాలని సూచించారు. జిఓ నెం.117కు ప్రత్యామ్నాయ జిఒను సాధ్యమైనంత త్వరగా సిద్ధం చేయాలని అన్నారు. ఈ విద్యాసంవత్సరం పాఠశాలలు తెరిచే రోజుకే పాఠ్యపుస్తకాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే 48శాతం పుస్తకాల ముద్రణ పూర్తయినట్లు అధి కారులు తెలిపారు. రాష్ట్రంలో స్పెషల్ ఎడ్యు కేషన్‌కు సంబంధించిన పోస్టులకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. టీచర్ల బదిలీలు, పదో న్నతులకు సంబంధించి ఎటువంటి పైరవీలకు తావులేకుండా నిబంధనలకు లోబడి పూర్తి పారద ర్శక చర్యలు చేపట్టాలనిఅన్నారు.
ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య డైరక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా, కాలేజియేట్ ఎడ్యుకేషన్ డైరక్టర్ నారాయణ్ భరత్ గుప్త, సర్వశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాస రావు, ఎపిఇడబ్ల్యుఐడిసి ఎండి దీవెన్ రెడ్డి తదిత

## జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు

### చైర్మన్‌గా సిఎం, వైస్ చైర్మన్‌గా నీటిపారుదల మంత్రి

**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** జలహారతి కార్పోరేషన్‌ను ఏర్పాటు చేస్తూ ఎపి ప్రభుత్వం ఇరిగేషన్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్య దర్శి సాయిప్రసాద్ పేరిట కీలక ఉత్తర్వులు జారీ చేసింది.పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ చేపట్టేందుకు ఈకార్పోరేషన్‌ను ఏర్పాటు చేసినట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. కార్పోరేషన్ చైర్మన్ సిఎం చంద్రబాబు నాయుడు, వైస్ చైర్మన్‌గా నిమ్మల రామానాయుడు నియమిస్తున్నట్లు ఉత్త ర్వులు స్పష్టం చేసాయి.సంస్థ సిఇఒ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి,సభ్యులుగా ఇతర అధికారులను నియమించింది.పోలవరం ప్రాజెక్టు నుంచి వరద జలాలను తరలించేలా పోలవరం బనకచర్ల లింకు ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని చంద్రబాబు సర్కార్ భావిస్తున్నట్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా 80 లక్షల మందికి తాగునీరు అందించేలా ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని వెల్లడించారు. 9.14లక్షల హెక్టార్ల వ్యవసాయ భూమికి సాగునీరు అందించొచ్చని, కొత్తగా మరో >>2

## వల్లభనేని వంశీకి మరో ఎదురుదెబ్బ

### కిడ్నాప్ కేసులో రిమాండ్ పొడిగింపు

**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి దెబ్బ మీద దెబ్బ తగులుతుంది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఆయనకు న్యాయస్థానం మరోసారి రిమాండ్ పొడిగించింది. వంశీ కస్టడీ ఇవాళ్టితో ముగి యడంతో పోలీసులు విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టులో హాజరుపరిచారు. విచారణ జరిపిన కోర్టు ఈనెల 22 వరకు రిమాండ్ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసుతో పాటు టిడిపి కార్యాలయంపై దాడి కేసుల్లో వల్లభనేని వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్నారు. మరోవైపు ఈకేసులో అరెస్టయిన మరో నలుగురు నిందితులకు కూడా కోర్టు రిమాండ్ గడువును పెంచింది. మరోవైపు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో నిందితుడు రంగాపై పటమట పోలీసులు పిటి వారెంట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఎస్సీ, ఎస్టీ కోర్టు పిటి వారెంట్ పిటిషన్‌ను అనుమతించింది.

## బాధ్యతా రాహిత్యం సహించబోను



### అధికారులకు మంత్రి సవిత హెచ్చరిక

**పులివెందుల,ఏప్రిల్ 8, ప్రభాత వార్త:** ప్రభుత్వ అధికారులే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బాధ్యతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిసి సంక్షేమశాఖ మరియు జౌళి మంత్రి మరియు వైయస్సార్ కడప జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సవితమ్మ అన్నారు. ఆర్ అండ్ బి అతిథి గృహంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి, జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో సర్వ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి శాఖ అధికారి బాధ్యతా యుతంగా విధులను నిర్వర్తిస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని లేకపోతే సెలవు మీద వెళ్లచ్చు అని బాధ్యతారహితంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం శాఖాపరంగా ప్రస్తుతం అమలు అవుతున్న ప్రభుత్వ పథకాల గురించి ఏ మేరకు ప్రజలకు అందాయి ప్రభుత్వంనుంచి ఇంకా ఏమన్నా అందిం చాల్సిన అవసరాలు ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు.
వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ శాఖలలో రైతులకు అందుతున్న పథకాలను తెలుసుకున్నారు. విద్యుత్ శాఖ, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ, ఆర్డబ్ల్యూఎస్, డిఆర్‌డిఏ, సాంఘిక సంక్షేమ శాఖ, రోడ్డు భవనాల శాఖ, విద్యాశాఖ తదితర శాఖల నందు అమలవుతున్న పథకాల గురించి కావలసిన నిధులు గురించి అడిగి తెలుసుకు న్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్యను ప్రాధా న్యతగా తీసుకుని ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లతో వాటిపై అవగాహన కల్పించాలని కోరారు. సూర్యఘర్ పథకం గురించి కలిగే లాభా లను ప్రజలకి అన్ని శాఖల అధికారులు తీసుకెళ్లాలని సూచించారు. గుంతలనింపు >>2

## చంద్రబాబుకు వాచ్‌మెన్లుగా
# పనిచేస్తున్న పోలీసులు

### రాష్ట్రం అంతటా బీహార్ పరిస్థితులే: మాజీ సిఎం జగన్



మంగళవారం విలేకరులతో మాట్లాడుతున్న జగన్

**అనంతపురం, ఏప్రిల్ 8, (ప్రభాతవార్త బ్యూరో) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఏకపక్షంగా వ్యవహరించడం పై వైఎస్సార్సీ అధినేత జగన్మోహన్ రెడ్డి మరోసారి తీవ్ర స్థాయిలో స్పందించారు. ఈ ప్రభుత్వంలో కూటమి నాయకులు చెప్పినట్టుగా పోలీసులు నడుచుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. తమ తల మీద టోపీలో ఉన్న మూడు సింహాలకు సెల్యూట్ చేయాల్సిన పోలీసులు... చంద్ర బాబుకు వాచ్మెన్‌గా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరందరికీ ఇదే నా హెచ్చరిక అంటూ ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎవరైతే టిడిపికి అనుకూలంగా వ్యవహరిస్తూ వైఎస్సార్సీ కార్యకర్తలపై కేసులు పెడుతున్నారో వారందరూ ఎక్కడున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని... కచ్చితంగా వారి యూని ఫామ్ తీయించి ఉద్యోగాల నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. చట్టపరంగా వారిని దోషులుగా నిలబెడతామని జగన్ అన్నారు. సత్యసాయి జిల్లా రామగిరి మండలం పాపిరెడ్డి పల్లెలో వైఎస్సార్సీ కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని వైఎస్సార్సీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంగళ వారం పరామర్శించారు. ఉదయం 11:30 గంటల ప్రాంతంలో రామగిరి మండలం కుంటిమద్ది గ్రామానికి ప్రత్యేక హెలికాప్టర్లో చేరుకొని అక్కడినుంచి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాపిరెడ్డి పల్లెకు >>2

## పగలు తారెత్తిస్తున్న ఎండలు.. రాత్రులు
# ఈదురుగాలులతో వానలు

**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఒక పక్క ఎండలు మండుతున్నారు.మరో వైపు సాయంత్రం అవుతుంటే ఈదురుగాలులతో కూడిన వానలు కురుస్తున్నాయి. దక్షిణ మధ్య బంగాళా ఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. అల్పపీడనం ప్రభావంతో ఏపీలో వచ్చే 3 రోజులు వానలు పడ నున్నాయి. అలాగే వచ్చే నాలుగు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరుగుతాయని.. ఆ తర్వాత స్వల్పంగా తగ్గే అవకాశం ఉంది. మరో వైపు రాష్ట్రంలో మరో నాలుగు రోజులు కొన్నిచోట్ల వర్షాలు, కొన్నిచోట్ల ఎండలతో విభిన్నమైన వాతా వరణంఉంటుంది.. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.
రాష్ట్రంలో గత కొన్ని రోజుల నుంచి భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. పగలు ఎండలు దంచికొడుతున్నాయి.. సాయంత్రం వేళ ఈదురుగాలులతో వడగండ్ల వర్షం కురుస్తోంది.. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన జారీ చేసింది.. బంగాళాఖాతంలో అల్పపీడనం నేప థ్యంలో రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నట్లు వాతావరణ >>2

# యేడాదిలోగా భోగాపురం విమానాశ్రయం

### కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి రామ్మోహన్ నాయుడు

**భోగాపురం (విజయనగరం జిల్లా) , ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** భోగాపురంలో నిర్మితమవుతున్న అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం 2026 జూన్ నాటికి పూర్తి అవుతుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహననాయుడు వెల్లడించారు. విమానాశ్రయ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. కాంట్రాక్టు ప్రతినిధులతోనూ, ఇంజినీరింగ్ అధికారులతోనూ పనులపై మాట్లాడి సమీక్ష చేశారు. అలాగే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజుతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. గత పాలకకుల నిర్లక్ష్యం కారణంగా 26శాతంగా ఉన్న విమానాశ్రయం నిర్మాణం పనులు నేడు 71 శాతానికిచేరుకున్నాయని అన్నారు. ఇంత వరకు ఎర్త్ వర్క్ పూర్తి అయిందని వివరించారు. రన్ వే పనులు 97శాతం, టాక్సీవే పనులు 92 శాతం, టెర్మినల్ బిల్డింగ్ 60 శాతం, ఎటిసి టవర్ 72 శాతం, యాన్సిలర్ బిల్డింగ్ 40 శాతం పనులు పూర్తిఅయనల్లు వివరించారు. ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణంతో దేశం రూపు రేఖలు మారనున్నాయని ఆయన పేర్కొన్నారు. దేశంలో ఉన్న అధునాతన ఎయిర్‌పోర్టుల్లో భోగాపురంలో ఒకటని అన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని 3.8 కిలోమీటర్ల రన్‌వే నిర్మాణం జరుగుతున్నదని అన్నారు. స్థానికంగానే స్కిల్ డెవెలప్ మెంటు సెంటర్ ఏర్పాటుచేస్తామని మంత్రి రామ్మోహన్‌నాయుడు >>2

9-4pg2exHMNWJQE.qxd:9-4pg2exHMNWJQE.qxd 1/1/02 6:46 AM Page 1





పోర్చుగల్ రాజధాని లిస్బన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదేశ అధ్యక్షుడు జోన్ ఫెడ్రో అక్విర్ బ్రాన్‌కోను కలిసిన దృశ్యం

# అమలులోకి వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం

## నోటిఫికేషన్ జారీచేసిన కేంద్ర న్యాయశాఖ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** దేశంలో వక్ఫ్‌సవరణ చట్టం నేటినుంచి అమలులోకి వచ్చింది. ఈమేరకు కేంద్రం నోటిఫికేషన్ జారీచేసింది. గత వారంపార్లమెంటు ఉభయ సభలు సవరణ చట్టాన్ని ఆమోదించి రాష్ట్రపతికి పంపిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి బిల్లుకు ఆమోదించగా ఎప్పటినుంచి అమలుకు వస్తుందనేది స్పష్టత రాలేదు. అయితే మంగళవారం నుంచి వక్ఫ్‌చట్టం అమలులోకి వచ్చిందని నోటిఫికేషన్‌లోపేర్కొంది. కేంద్రం పంపిన వక్ఫ్‌చట్టం సవరణ బిల్లును ఏప్రిల్ 8న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. బడ్జెట్ సమావేశాల్లో పార్లమెంటు ఈ బిల్లును ఆమోదించిన విషయం తెలిసిందే. రెండు బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారని న్యాయమంత్రిత్వశాఖ తన నోటిఫికేషన్‌లో వెల్లడించింది. ఏప్రిల్ 4న రాజ్యసభ బిల్లుకు అనుకూలంగా 128 ఓట్లు, వ్యతిరేకంగా 95 ఓట్లురాగా లోక్‌సభ సుదీర్ఘ చర్చ తర్వాత ఏప్రిల్ 3న బిల్లుకు ఆమోదం తెలిపింది. లోక్‌సభలో 288 మంది ఎంపిలుఅనుకూలంగాను 232 మంది వ్యతిరేకంగాను ఓటువేసారు. అయితే 1995 చట్టంప్రకారం వక్ఫ్ అనేది ముస్లిం చట్టంకింద ఒక వ్యక్తి తన ఆస్తిని మతపరమైన దాతృత్వ ఉద్దేశాలకోసం శాశ్వతంగా అంకితంచేయడం. ఒకటి ప్రకటనద్వారా దీర్ఘకాల వినియోగం ఆధారంగా (వక్ఫ్‌బై యూజర్) వారసత్వం అంతరించినపుడు (వక్ఫ్ అలల్ ఔలాద్) ఏర్పడుతుంది. ఈ చట్టంకింద వక్ఫ్ బోర్డులకు ఆస్తులను నిర్వహించేవాటిని వక్ఫ్‌గా ప్రకటించే అధికారం ఉంటుంది. సర్వే కమిషనర్ ఆస్తుల సర్వేచేస్తారు. వివాదాలను వక్ఫ్‌ట్రిబ్యునల్స్ పరిష్కరిస్తాయి. వాటినిర్ణయాలు అంతిమంగా పరిగణిస్తారు. చట్టం ప్రకారం వక్ఫ్‌బోర్డు సభ్యులు ముస్లింలు మాత్రమే కావాల్సి ఉంటుంది. ఆస్తులపై బోర్డుకు పూర్తి నియంత్రణ ఉంటుంది. ఈ విధానంలో పారదర్శకత లేకపోవడం ఆస్తులు దుర్వినియోగం తదితర సమస్యలున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో వక్ఫ్‌బోర్డులు ప్రభుత్వ ఆస్తులనుసైతం వక్ఫ్‌గా ప్రకటించడం వివాదాస్పదంగా మారింది. కొత్తగా తెచ్చిన చట్టంప్రకారంఎవరైనావక్ఫ్ ఆస్తిగాప్రకటించాలంటే ఆ వ్యక్తి కనీసం ఐదేళ్లు ఇస్లాం ఆచరించి ఉండాలి. ఆస్తి ఆతనికి మాత్రమే సొంతమై ఉండాలి. సవరణ చట్టంలో వక్ఫ్‌బై యూజర్ నిబంధన తొలగించారు. వక్ఫ్ అలల్ ఔలాద్‌లో స్త్రీలతో సహా వారసుల హక్కులు కాపాడబడతాయి. సర్వే బాధ్యత సర్వే కమిషనర్‌నుంచి కలెక్టర్‌కు ఇచ్చారు. వక్ఫ్ ఆస్తుల వివరాలు ఆరునెలల్లో కేంద్రీయ పోర్టల్‌లోనమోదుచేయాల్సి ఉంటుంది. వక్ఫ్‌బోర్డుల్లో ఇద్దరు స్త్రీలతోపాటు ఇద్దరు ముస్లిం కాని సభ్యులను సైతం చేర్చాల్సి ఉంటుంది. ట్రిబ్యునల్‌నిర్ణం మాత్రమే అంతిమం కాదు. 90 రోజుల్లో హైకోర్టులో అప్పీలకు అవకాశం ఉంది. ఇకపై వక్ఫ్‌బోర్డులకు ఏకపక్షంగా ఆస్తులను వక్ఫ్‌గా ప్రకటించే అధికారాలు ఉండవు.

# కళారంగంలో కందుకూరి పురస్కారాలు

## మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ:ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** 16వ తేదీన ప్రముఖ రచయిత, సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగం పంతులు గారి 177వ జయంతిని పురస్కరించుకొని విజయవాడ లోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలుగు నాటక రంగ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించిందని మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో కందుకూరి పురస్కారాల ఎంపికకు నాటక, సినీ రచయిత, పరిషత్ నిర్వాహకులు డా.బుర్రా సాయిమాధవ్ అధ్యక్షతన 11 మంది సభ్యులతో కూడిన కమిటీ ఏర్పాటు చేస్తూ ఈ మేరకు మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని వివరాలు వెల్లడించారు. రాష్ట్రస్థాయిలో 3 కందుకూరి ప్రతిష్టాత్మక రంగస్థల పురస్కారాలు, ఒక్కో జిల్లాకు 5 చొప్పున మొత్తం 26 జిల్లాల్లో 130 జిల్లా స్థాయి కందుకూరి విశిష్ట పురస్కారాలు అందించనున్నామన్నారు. ఈ క్రమంలో ప్రతిభ గల నాటక రంగ కళాకారులు, సాంకేతిక నిపుణులను ఎంపిక చేసేందుకు కమిటీ పనిచేస్తుందన్నారు. కమిటీలో సభ్యులుగా నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు ఈదర హరిబాబు, రచయిత, దర్శకులు,కళాకారులు డా. పాటిబండ్ల ఆనందరావు,సాంఘిక, నాటక కళాకారులు చిక్కాల బాలాజీ, దర్శకులు, రచయిత, కళాకారులు కెకెఎల్ స్వామి,దర్శకులు, కళాకారులు పి బాలాజీ నాయక్, దర్శకులు, రచయిత, కళాకారులు దాసరి చలపతి రావు(గంగోత్రి సాయి), లలిత కళా సమితి అధ్యక్షురాలు,అడ్వకేట్ జి. పద్మజ, నాటక పరిషత్ నిర్వాహకులు, పరిషత్ సమాఖ్య అధ్యక్షులు బుద్దాల వెంకటరామారావు, మెంబర్ కన్వీనర్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టీవీ మరియు నాటక రంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ హిమాన్షు శుక్లా, ఐఏఎస్ ఉన్నారని మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కళా, నాటక రంగాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

# పరస్పర సహకారం

>> ఢిల్లీకి చేరారు. దుబాయ్ యువరారాజు భారత్‌లో చేస్తున్న మొదటి అధికారిక పర్యటన కావడంతో ఆయన వెంట యుఎఇకి చెందిన పలువురు మంత్రులు, ఉన్నతస్థాయి అధికారులు, వ్యాపార వేత్తల బృందం కూడా ఉంది. ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్యం, రక్షణ సాంస్కృతిక సహకారంపై ఇరుదేశాధినేతలు చర్చించనున్నారు. బుధవారం షేక్ హమ్దన్ ముంబయికి వెళతారు. ఆయన భారత్ యుఎఇలకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్తల సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశం ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతంచేసేందుకు దోహదంచేస్తుందని విదేశాంగశాఖ ప్రకటించింది. వాణిజ్యసంబంధాల విస్తరణ కీలక అజెండాగా ఉంది. రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక వాణిజ్య 85 బిలియన్ డాలర్లు దాటింది. అలాగే భారత్‌లో మౌలికసదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, స్మార్ట్‌సిటీలు, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో యుఎఇనుంచి భారత్ పెట్టుబడులను ఆశిస్తోంది. ఇక దుబాయ్ యువరాజు షేక్ హమ్దన్ యుఎఇ రక్షణమంత్రిగా కూడా వ్యవహరిస్తుండటంతో రెండుదేశాలమధ్య పరస్పర రక్షణ సహకారం బలోపేతంచేయడంపై రాజ్‌నాథ్‌సింగ్‌తో చర్చలుజరుపుతారు. భారతీయ స్టార్టప్‌లు దుబాయిలోని పెట్టుబడిదారులమధ్య భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడంపై చర్చలుజరపనున్నారు. సాంస్కృతిక సంబంధాలను కూడా రెండుదేశాలమధ్య పెంపొందించుకునేదిశగా చర్చలు జరుగుతున్నాయి. అలాగే రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తోకూడా చర్చలుజరిపన యువరాజు రక్షణరంగంలో పరస్పరం కలిసి పనిచేసేందుకు ఒపనపందం జరిగింది.

## హ్యాట్రిక్ ఓటమి రికార్డుతో

# చెన్నై సూపర్‌కింగ్స్



### 18 పరుగుల తేడాతో పంజాబ్‌కింగ్స్ గెలుపు

**ముల్లన్‌పూర్(పంజాబ్), ఏప్రిల్ 8:** ఐపిఎల్ 18వ సీజన్‌లో పంజాబ్‌కింగ్స్ మళ్లీ విజయాలతో దూసుకుపోతోంది. ముల్లన్ పూర్ మైదానంలో ప్రియాన్ష్ ఆర్య 103 పరుగులుచేసి మెరుపు సెంచరీతో భారీ స్కోర్ చేసింది పంజాబ్‌జట్టు. మాజీ ఛాంపియన్ సిఎస్కేను 201కే కట్టడి చేసింది. ఈ మ్యాచ్‌తో సిఎస్కే హ్యాట్రిక్ ఓటమి చెత్తరికార్డు మూటగట్టుకుంది. ఈ సీజన్‌లో 190 ప్లస్ లక్ష్యం ఛేదించని సిఎస్కే మళ్లీ విఫలం అయింది ఓపెనర్ డెవాన్‌కాన్వే 69పరుగులతో రిటైర్ట్ హర్ట్‌గా వెనుదిరిగాడు. ఇంపాక్ట్‌ప్లేయర్ శివందూబే 42 పరుగులుచేసాడు.చివరిలో ఎంఎస్‌ధోనీ 22 పరుగులుచేసినా ఓటమినుంచి తప్పించలేకపోయాడు. బౌలింగ్‌లో భారీగా పరుగులిచ్చిన చెన్నై బ్యాటింగ్‌లో రాణించలేక మూడో ఓటమి మూటగట్టుకుంది. రాజస్థాన్ చేతిలో ఓటమినుంచి తేరుకున్న పంజాబ్‌ప్రత్యర్థికి భారీ లక్ష్యం నిర్దేశించి మ్యాచ్‌ను సొంతంచేసుకుంది. ప్రియాన్ష్ ఆర్య విధ్వంసక శతకం, శశాంక్‌సింగ్ 54 నాటౌట్‌లతో చెన్నై సూపర్‌కింగ్స్‌కు 220 పరుగుల టార్గెట్ ఇచ్చింది. ఛేదనలో ఓపెనర్ రచిన్ రవీంద్ర36 పరుగులు చేసాడు. గ్లెన్ మాక్‌నసవెల్ బౌలింగ్‌లో స్టంపౌట్ అయ్యాడు. తర్వాత వచ్చిన కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఒకే ఒక్కపరుగుతో ఫెర్గుసన్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. 62 పరుగులవద్ద రెండో వికెట్ పడటంతో ఇంపాక్ట్ ప్లేయర్ శివందూబే 42 పరుగులుచేసినాఓఎనర్ డేవాన్ కాన్వే 69 పరుగులుచేసిరిటైర్ట్ హర్ట్‌గా వెనుదిరిగినా మూడో వికెట్‌కు 90 పరుగులు కీలకభాగస్వామ్యం తెచ్చారు. దూబేను బౌల్డ్‌చేసిన ఫెర్గుసన్‌చెన్నైకి షాకిచ్చాడు. ఎంఎస్‌ధోనీ 22, 19వ ఓవర్‌లో బౌండరీ, సిక్స్ ఒకట్టడంతోసిఎస్కే స్కోరు 190 దాటింది. యశ్‌ఠాకూర్‌వేసిన 20వ ఓవర్ తొలిబంతికే ధోనీ ఔట్ అయ్యాడు. చివరి ఓవర్‌లోతొమ్మిది పరుగులు మాత్రమేరావడంతోచెన్నై జట్టు విజయానికి 19 పరుగుల దూరంలో నిలిచిపోయింది.

## నేడు అమరావతిలో సిఎం చంద్రబాబు

# ఇంటికి శంకుస్థాపన

**విజయవాడ ఏప్రిల్ 8 ప్రభాతవార్త ప్రతినిధి:** నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో తన సొంతింటి నిర్మాణానికి సిఎం చంద్రబాబు బుధవారం శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 8.51 గంటలకు సిఎం కుటుంబ సభ్యులు భూమి పూజ చేస్తారు. వెలగపూడి సచివాలయం వెనుక ఇ9 రహదారి పక్కనే ఇంటి నిర్మాణం చేపట్టనున్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు కుటుంబానికి వెలగపూడి గ్రామస్థులు పట్టువస్త్రాలు అందించనున్నారు. రాజధానిలో సొంతింటి నిర్మాణం కోసం చంద్రబాబు కుటుంబం రైతుల నుంచి ఐదెకరాల భూమి కొనుగోలు చేసింది.

## వారం - వర్జ్యం

తేది : 09-04-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల ద్వాదశి రా.10.57
మఖ ఉ.9.58
వర్జ్యం సా.6.47 - రా.8.33
దు.ఉ.11.45- మ.12.35
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ఇంటర్వ్యూలు, పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. విందు, వినోదాలలో పాల్గొంటారు. వస్తులాభం.

**వృషభం:**విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. వృత్తివ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. వాహనసౌఖ్యం.

**మిథునం:**భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**కర్కాటకం :** ప్రయాణాలలో తొందర పాటు వద్దు. పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు.

**సింహం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలుకువ చాలా అవసరం.

**కన్య :**అనుకోని ఖర్చులు ఎదురై చికాకులు పెడతాయి. కుటుంబ సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఉద్యోగులకు ఆకస్మిక బదిలీలు వుంటాయి.

**వృశ్చికం:** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**ధనుస్సు:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తులాభం.

**మకరం:** దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త కొంత ఊరట కలిగిస్తుంది. జీవిత భాగస్వామితో ఏర్పడిన వివాదాలు తీరుతాయి.

**కుంభం:** ధనవ్యయం. విలువైన వస్తువులు, పత్రాలు జాగ్రత్త అవసరం. వివాదాలకు, తగాదాలకు దూరంగా వుండండి.

**మీనం :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# భాగస్వామ్యంతోనే లక్ష్యాల సాధన

>> మందికి చేయూతను ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల కుటుంబాలను ఎంపిక చేశాం. ఒకప్పుడు నేనిచ్చిన జన్మభూమి పిలుపుకు స్పందించి ప్రపంచంలోని తెలుగువారు కదిలివచ్చారు. సొంతూర్లలో రోడ్లు వేశారు. స్మశానాలు కట్టించారు. ఆ స్ఫూర్తి కొనసాగించాలని మార్గదర్శిలను కోరుతున్నాను. దాతలు ముందుకొచ్చి బంగారు కుటుంబాలను తయారుచేస్తే వారు ఆర్థికంగా ఎదిగి మార్గదర్శిలుగా తయారవుతారు.

**5 లక్షల బంగారు కుటుంబాల దత్తత లక్ష్యం**

ఆగస్ట్ 15 కల్లా 5 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మార్గదర్శి, బంగారు కుటుంబాల నమోదు చేపడుతున్నట్టు సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇందుకోసం మిలాప్, డొనేట్‌కార్ట్, రంగ్‌దే సంస్థలు ప్లేయర్లుగా పి4లో భాగస్వాములు అవుతున్నాయని తెలిపారు. దాతలు కుటుంబాలను, మండలాలను, గ్రామాలను కూడా దత్తత తీసుకోవడంతో పాటు, నిధులు సమకూర్చేలా పి4 రూపకల్పన చేశామన్నారు. దాతలు తాము ఎవరికి ఆర్థికంగా సాయం చేయాలి అనుకుంటున్నారో... ఆన్ లైన్ ద్వారా కూడా వారికి సాయం అందించే అవకాశాన్ని కల్పించామన్నారు. దాతలు ముందుగా పి4 ప్లాట్ ఫామ్ ద్వారా లాగిన్ అవ్వడంతో ప్రక్రియ ప్రారంభమవుందని చెప్పారు. ఆగస్ట్ నాటికి ఈ నమోదు ప్రక్రియ పూర్తి చేసి కార్యరూపం దాల్చేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను నిర్దేశించారు. వచ్చే ఏడాది ఉగాది నాటికల్లా పి4 కార్యక్రమం ద్వారా ఏడాది కాలంలో ఏం సాధించామనే దానిపై వార్షిక ప్రగతి నివేదిక విడుదల చేయాలని స్పష్టం చేశారు. జీవన ప్రమాణాలు పెంచుకోవాలనే మార్గదర్శులను తెచ్చామని చంద్రబాబు వివరించారు. బంగారు కుటుంబాలను గుర్తించి ఆదుకుంటున్నామని చెప్పారు. తెలివితేటలతో పని చేస్తే కష్టపడాల్సిన అవసరం లేదన్నారు. సమాజంలో గుర్తింపు, గౌరవం కావాలని ప్రతిఒక్కరూ ఆశిస్తారని తెలిపారు. సమాజానికి మనం ఉపయోగపడితే గుర్తింపు, గౌరవం దానంతట అదే వస్తుందని అన్నారు. పేదరికంలో ఉన్నవారు బంగారు కుటుంబంలో చేరవచ్చని వారిని మార్గదర్శులు ఆదుకుంటారని పేర్కొన్నారు. బాగా పనిచేసిన మార్గదర్శులను గుర్తించి సన్మానిస్తానని తెలియజేశారు. సమాజానికి ఎంతో కొంత ఇవ్వాల్సిన బాధ్యత సంపన్నులదని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

పి4 కార్యక్రమం ఒక చరిత్ర. ప్రపంచంలో ఎక్కడా ఇలాంటిది జరగలేదు. సమాజంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి వాటిని తగ్గించాలి. అందరూ పేదరికంలోనే పుట్టాం అవకాశాలను అందుకోవడమే ముఖ్యం. డబ్బు వల్ల సమాజంలో గుర్తింపురాదు, మంచిపని చేస్తేనే వస్తుంది. ఎస్సీ వర్గీకరణ జరగాలని 30 ఏళ్ల క్రితమే నిర్ణయించాం. అన్ని గ్రామాల్లో రోడ్లు బాగు చేశాం. ఇది మంచి మార్పు అని చంద్రబాబు తెలిపారు. ఈ నెల 15 నుంచి ఇంటింటికీ మన మిత్రవాట్సాప్ గవర్నెన్స్‌పై ప్రజలకు అవగాహన కార్యక్రమంఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. సచివాలయ సిబ్బందిప్రతి పౌరుడి ఫోనులో 9552300009 నంబరు మన మిత్రపేరిట సేవ్ చేయనున్న సచివాలయ సిబ్బంది తెలిపారు. ఫోనులో మనమిత్ర పేరిట 9552300009 నంబరును సేవ్ చేసుకోవాలన్నారు. ప్రజల చేతిలో ప్రభుత్వం అనే ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం మన మిత్రపేరుతో తీసుకొచ్చిన వాట్సాప్ గవరెన్స్ నంబరు 9552300009 రాష్ట్రంలోని పౌరులందరూ తమ మొబైల్ ఫోన్లలో మనమిత్ర పేరుతో తప్పనిసరిగా సేవ్ చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు విజప్తి చేసింది.సిఎం చంద్రబాబు నాయుడు ఆశయాలకనుగుణంగా ఐటీ మరియు ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనల నుంచి వాట్సాప్ గవర్నెన్స్ అనే వినూత్న సౌలభ్యాన్ని ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. మన మిత్ర పేరుతో మెటా వారి సహకారంతో తీసుకొచ్చిన ఈ వాట్సాప్ గవర్నెన్స్ ఇప్పటికే ప్రజామన్ననలు చూరగొంటోంది. దీన్ని ప్రజలకు మరింత చేరువగా తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 15వ తేదీ నుంచి ఇంటింటికీ మన మిత్ర పేరిట స్పెషల్ డ్రైవ్ నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని జిల్లల్లోని సచివాలయ సిబ్బంది తమ సచివాలయ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లీ ఆ ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరి మొబైల్ ఫోనులో మనమిత్ర పేరిట వాట్సాప్ గవర్నెన్స్ నంబరు 9552300009 సేవ్ చేయిస్తారు. అలాగే ఈ వాట్సాప్ గవర్నెన్స్‌ను ఎలా ఉపయోగించాలి, దాని ద్వారా ప్రభుత్వ సేవలు ఎలా పొందాలి అనే దానిపైన ఆ కుటుంబంలో ఉన్నవారందరికీ అవగాహన కల్పిస్తారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వం 250 రకాల సేవలను అందిస్తోంది. జూన్ 12వ తేదీకల్లా 500లకుపైగా సేవలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. తరువాత దశల్లో మొత్తం 1000కి పైగా సేవలు ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందించాలన్నదే ప్రభుత్వ అంతిమ లక్ష్యం. ప్రజలెవ్వరూ కూడా ప్రభుత్వం నుంచి పొందవలచిన సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండా జనన, మరణ ధృవీకరణ పత్రాల మొదలు, ప్రభుత్వం జారీ చేసే అన్ని రకాల ధృవీకరణ పత్రాలను తమ వాట్సాప్ ద్వారా ఇట్టే డౌన్‌లోడు చేసుకునే సదుపాయం కల్పిస్తోంది. తమ ఆధార్ అనుసంధాన మొబైల్ నంబరు సాయంతో ఈ సేవలు క్షణాల్లో పొందవచ్చు. ఈ దిశగా ప్రభుత్వం లోని అన్ని శాఖలను ప్రభుత్వ యంత్రాగాన్ని సమాయాత్తం చేస్తున్నారు. కేవలం ఇవే కాకుండా బస్ టికెట్లు రిజర్వు చేసుకోవడం, విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్ను, నీటి పన్ను లాంటి చెల్లింపులు కూడా సులభంగా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా చేసే సదుపాయం ఇందులో కల్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి ఆలయ సేవలతో పాటు రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల సేవలన్నీ కూడా ఇందులో పొందే సుదపాయం కల్పించారు.



మంగళవారం న్యూఢిల్లీలో ప్రధానమంత్రి ముద్ర యోజన లబ్దిదారులతో ముఖాముఖీ నిర్వహిస్తున్న ప్రధాని మోడీ

# గత ఎన్నికల్లో ప్రజల ఇచ్చిన తీర్పుతో జగన్ మానసిక పరిస్థితి దెబ్బతింది: మంత్రి సవిత

**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** గత ఎన్నికల్లో ప్రజల ఇచ్చిన తీర్పుతో జగన్ మానసిక పరిస్థితి దెబ్బతిందని, ఇంగ్లాండ్‌వెళ్లి అక్కడి మందులువాడినా నయం కాలేదని మంత్రి సవిత అన్నారు. మంగళవారం ఆ మేరకు ఆమె తన వ్యక్తిగత కార్యాలయంనుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆరోపించారు. పోలీసుల గుడ్డలు ఊడదీస్తానంటూ మాట్లాడడం ఆయన ఆహంకారానికి నిదర్శనమన్నారు. పాలించమని ప్రజలు అధికారమిస్తే...అయిదేళ్ల పాటు తాడేపల్లి ప్యాలెస్‌లో పబ్జీలు గేమ్‌లు ఆడుకుంటూ కాలం వెళ్లదీశాడన్నారు. అందుకే ప్రజలు 2024 ఎన్నికల్లో జగన్‌ను 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. అనంతపురంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగితే, దానికి జగనే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. చట్టబద్ధంగా, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ప్రకారం రాష్ట్రంలో పాలన సాగుతోందన్నారు. చట్టబద్ధమైన ప్రభుత్వంపైనా, పోలీసులపైనా ఇష్టారాజ్యంగా, అహంకారపూరితంగా మాట్లాడితే ఊరుకునేది లేదని, నోరు అదుపులో పెట్టుకోవాలని మంత్రి సవిత హెచ్చరించారు. జగన్ కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ముందుగా తన ఇంటి నుంచే నిరూపించుకోవాలని మంత్రి సవిత సూచించారు. ఆస్తుల కోసం తల్లిని, చెల్లిని కోర్టుకు లాగిన దౌర్భాగ్యుడు జగన్ అని మండిపడ్డారు.

# జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు

>> 3 లక్షల హెక్టార్ల ఆయకట్టు సాకులోకి వచ్చే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అలాగే 20 టీఎంసీల మేర నీటిని పరిశ్రమలకు ఇవ్వొచ్చని వెల్లడించారు.

ఈ ప్రాజెక్టుకు రూ.80,112 కోట్ల వ్యయం అవుతుందని ప్రభుత్వం అంచనా వేసినట్లు తెలిపారు. గోదావరి బేసిన్‌లో వృథాగా పోతున్న వరదనీటిని సద్వినియోగం చేసుకునేలా ఈ లింకు ప్రాజెక్టు నిర్మించనున్నట్లు చెప్పారు. పల్నాడు జిల్లా బొల్లాపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి బనకచర్ల రెగ్యులేటర్ వరకూ నీటిని తరలించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సాయిప్రసాద్ తెలిపారు. దీని ద్వారా దాదాపు 150 టీఎంసీల వరకూ నీటిని తరలించేందుకు ఆస్కారం ఉందని, నీటి లోటు ఉన్న జిల్లాలకు ఈ వరద జలాలను తరలించవచ్చని ఆయన చెప్పారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉండే రాయలసీమ జిల్లాలకు నీటిని అందించేందుకు ఈ ప్రాజెక్టు ఉపకరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

పోలవరం బనకచర్ల రెగ్యులేటర్‌కు కాలువలు, ఎత్తిపోతల పథకాలు, భూగర్భ పైప్ లైన్లు, సొరంగాల ద్వారా నల్లమల నుంచి నీటిని తరలించాల్సి ఉంటుందని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. దీని కోసం ఓ ప్రత్యేక వాహక సంస్థగా జలహారతి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టుగా దీన్ని తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోందని వెల్లడించారు. ఎస్పీవీగా బహిరంగ మార్కెట్ల నుంచి నిధులు సేకరించేందుకు అవకాశం ఉందని జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ తెలిపారు.

# భోగాపురం విమానాశ్రయం

>> వివరించారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయం, కళలు తెలియజేసేలా విమానాశ్రయం లోపల ఇంటీరియల్ డిజేన్ ఉంటుందని అన్నారు. బీచ్ క్యారిడార్‌పై కొత్త డిపిఆర్‌ని తయారు చేసు_న్నట్లు వెల్లడించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని ఆయన వివరించారు. అ ప్రోచ్ రహదారి సమస్యను సిఎం చంద్రబాబునాయుడుతో చర్చించి పరిష్కరిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఎయిర్‌పోర్టు భూనిర్వాసితుల సమస్యలను ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు మంత్రి రామ్మోహన్‌నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్ఎంఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు,మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు,జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జిల్లా ఎస్పి వకుల్ జిందల్,ఆర్‌డిఓ దాట్ల కీర్తి, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాత్రులు ఈదురుగాలులతో వానలు

>>శాఖ అధికారులు తెలిపారు ఆంధ్రప్రదేశ్‌లో విభిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయి.. ఈ క్రమంలో వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. కొన్ని ప్రాంతాల్లో వర్షాలు, మరికొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.. తమిళనాడు, దాని పరిసర ప్రాంతాలలో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉంది.. నిన్నటి తూర్పు గాలుల ద్రోణి దక్షిణ అంతర్గత కర్ణాటక నుండి నైరుతి మధ్యప్రదేశ్ వరకు మరాఠ్వాడ మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో విస్తరించి ఈరోజు తక్కువగా గుర్తించబడినది. నిన్నటి ఉపరితల ఆవర్తనం ఉత్తర ఆంధ్రప్రదేశ్, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ ఒడిశాపై సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో విస్తరించి, ఈరోజు తక్కువగా గుర్తించబడినది. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు గమనిస్తే ఎండలు అధికంగానే ఉంటాయి. రాయలసీమతోపాటు కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలో గరిష్ట ఉష్ణోగ్రతలు రాగాల ఐదు రోజుల్లో క్రమంగా 2 నుండి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ పెరిగే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రము సంచాలకులు ప్రకటనలో తెలిపారు.వాతావరణ శాఖ చెప్పినట్లుగానే ఆయా జిల్లాలో గరిష్టంగా 40 నుంచి 41,2 సగటు ఉష్ణోగ్రతలున్నాయి.

# పనిచేస్తున్న పోలీసులు

>> రోడ్డు మార్గాన చేరుకొని ఎంపిపి ఎన్నికల సమయంలో హత్యకు గురైన వైఎస్సార్సీ కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించి అక్కడే మీడియా పాయింట్లో విలేకరులతో మాట్లాడారు. తర్వాత మధ్యాహ్నం 1:30 గంటల ప్రాంతంలో రామగిరి మండలం పాపిరెడ్డి పల్లె వద్ద నుంచి రోడ్డు మార్గాన ఎన్ఎస్ గేటుకు చేరుకొని జాతీయ రహదారి మీదుగా బెంగళూరుకు వెళ్లారు. రామగిరి మండలం పాపిరెడ్డి పల్లెలో వైఎస్ జగన్ విలేకరులతో మాట్లాడుతూ గతంలో బీహార్ లో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ రాష్ట్రంలో కనిపిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని.. చంద్రబాబు ఎంత భయపెట్టినా, ప్రలోభాలు పెట్టిన ఎంపిపి ఎన్నికల్లో వైఎస్సార్సీ గెలిచిందని.. 50 చోట్ల ఎన్నికలు జరిగిన 39 చోట్ల వైఎస్సార్సీ గెలిచిందని.. 7చోట్ల టిడిపి వారే వాయిదా వేయించారన్నారు. రామగిరిలో 8మంది మా ఎంపిటిసిలు ఉన్నా.. ఇక్కడ టిడిపి ఎమ్మెల్యే, ఆమె తనయుడు, రామగిరి ఎస్ఐ దౌర్జన్యాలు చేశారన్నారు. పెనుకొండలో మా ఎంపీటీసీలను కిడ్నాప్ చేసే ప్రయత్నం చేస్తే.. దాన్ని అడ్డుకున్నందుకు ప్రకాష్ రెడ్డి, ఉషాశ్రీపై కేసులు పెట్టారన్నారు. ఎన్నికలో గెలవకపోవడంతో భయం క్రియేట్ చేయాలని చూశారని అందులో భాగంగానే లింగమయ్యను బేస్ బాల్ కట్టెతో కొట్టి చంపారన్నారు. ఈ ఘటనలో 20మంది మీద అటాక్ చేస్తే.. ఇద్దరు మీద కేసు పెట్టారన్నారు. గ్రామంలో రెచ్చగొట్టిన ఎమ్మెల్యే కొడుకు, ఎమ్మెల్యే, ఆమె బంధువులపై ఎందుకు కేసులు పెట్టలేదన్నారు. లింగమయ్య భార్యతో బలవంతంగా వేలిముద్ర వేయించారని.. టిడిపి వారినే సాక్షులుగా ఇందులో చేర్చారంటే ఇంతకంటే దారుణం ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు..

# బాధ్యతా రాహిత్యం సహించబోను

>> పథకంలో మంచి పురోగతి సాధించడం పట్ల సంబంధిత అధికారులను ప్రశంసించారు. మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడ చూసినా ప్రజలు ట్రాన్స్ఫార్మర్లు కండక్టర్ల కావాలని కోరుకుంటున్నారని పులివెందుల నియోజక వర్గాన్ని ప్రత్యేక స్థానంగా గుర్తించి అవసరం మేరకు వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేసేలా కృషి చేయాలని ఇన్ చార్జ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు అందుకు ఆమె సానుకూలంగా స్పందించారు. మరొక నెలలో మళ్లీ సమీక్ష సమావేశం జరుగుతుందని ఆ సమావేశానికి అల్లా అన్ని శాఖల అధికారులు వారివారి శాఖల్లో పురోగతిని కచ్చితంగా సాధించాలని లేనియెడల తగిన చర్యలు తీసుకొని బడునని ఆమె అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, తుంగభద్ర నీటి సంఘచైర్మన్ జోగిరెడ్డి, ఆర్డిఓ,వివిధ శాఖల అధికారులు, తహసిల్దారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

09-04Pg3exHMNWJQERT.qxd:09-04Pg3exHMNWJQERT.qxd 1/1/02 7:21 AM Page 1





# పవన్ చిన్నకుమారుడికి ప్రమాదం

**సింగపూర్‌కు వెళ్లిన డిప్యూటీ సీఎం కుటుంబం - సింగపూర్ బయలుదేరి వెళ్ళిన,డిప్యూటీ సీఎం...ఆయన అన్న మాజీ కేంద్రమంత్రి చిరంజీవి ఇతర కుటుంబసభ్యులు - మార్క్ శంకర్ త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించిన సిఎం చంద్రబాబు, మార్క్‌కు ఎటువంటి ఇబ్బంది లేదని తెలిపిన చిరంజీవి - గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ పరామర్శ**

**విజయవాడ ఏప్రిల్ 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ సింగపూర్‌లో తాను చదువుకుంటున్న పాఠశాలలో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడ్డాడు. అగ్నిప్రమాదంలో అతడి చేతులు కాళ్లకు గాయాలయ్యాయి. అతడితో పాటు పలువురు చిన్నారులు గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సింగపూర్‌లోని రివర్ వ్యాలీ షాప్‌హౌస్‌లో మంగళవారం ఉదయం 9.45 గంటలకు ఈ ఘటన చోటచేసుకుంది. ఈ భవనంలో చిన్నారులకు క్యాంప్ నిర్వహిస్తున్నారు. రెండు, మూడు అంతస్తుల్లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న సింగపూర్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్ ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టింది. భవనం లోపల చిక్కుకున్న వారిని రక్షించి రెస్క్యూ సిబ్బంది బయటకు తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో 15 మంది చిన్నారులు సహా 19 మంది గాయపడ్డారు. వీరిని స్థానిక ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతూ అందులో ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయినట్లు సింగపూర్ మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రస్తుతం పవన్ అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో ఉన్నారు. కార్యక్రమాలను రద్దు చేసుకొని సింగపూర్ వెళ్లాలని పార్టీ నేతలు ఆయనకు సూచించారు. ఇచ్చినమాట ప్రకారం గిరిజనులను కలిసి వెళ్తానని పవన్ చెప్పారు. ప్రారంభించాల్సి న అభివృద్ధి కార్యక్రమాలకు ఏర్పాట్లు చేసినందున వాటిని పూర్తిచేసుకున్నారు.. అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటన ముగిసిన తర్వాత పవన్ సింగపూర్‌కు బయలుదేరి వెళ్ళారుఆయన అన్న మాజీ కేంద్రమంత్రి మెగాస్టార్ చిరంజీవి మార్క్ తన స్కూల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడ్డారని,కాళ్ళు,చేతుల కాలినట్లు వివరించారు. శ్వాస తీసుకోవడంలో మార్క్‌కు ఇబ్బందిపడుతున్నాడని వివరించారు.ఎవ్వరు ఆందోళన చెందవద్దని,అతను కొలుకుంటాడని సామాజిక మాధ్యమం వేదికగా ప్రకటించారు.చిరంజీవి తన భార్య సురేఖతో సింగపూర్ వెళ్ళారు.చిరంజీవి సతీమణి పవనోవిచ్ సింగపూర్ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యాబ్యాసం చేస్తూ అక్కడే ఉంటున్నారు.దాంతో పవన్ కుమారుడు మార్క్ శంకర్‌కు అక్కడే చదువుకుంటున్నారు.పవన్ కళ్యాణ్ కుమారునికి అగ్ని ప్రమాదంలో గాయాల కావడం పట్ల సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేసారు.మార్క్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.పవన్‌ను ఏపీ గవర్నర్ అబ్దుల్ నశీర్ ఫోన్ ద్వారా పరామర్శించారు.శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ప్రమాదం తీవ్రత ఇంతలా ఉంటుందని ఊహించలేదు,, కంగారు పడకండి, నాకుమారుడు కొలుకొంటున్నాడు సింగపూర్‌లో తన కుమారుడు కొలుకొంటున్నాడనిపవన్ కల్యాణ్ వెల్లడించారు.ఆయన జెస్పీ కార్యాలయం ద్వారా విడుదల చేసిన ప్రకటనలోను,"ఎక్స్" వేదికలోను ఈ విషయం స్పష్టం చేసారు.అరకు పర్యటనలో ఉన్నప్పుడు నాకు ఫోన్ వచ్చింది పవన్ నా కుమారుడు చదువుతున్న స్కూల్‌లో ప్రమాదం జరిగింది ప్రమాదం తీవ్రత ఇంతలా ఉంటుందని ఊహించలేదుపవన్ తెలిపారు. మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లినట్టు తెలిసింది.పవన్ ఘటనపై ప్రధాని మోదీ ఫోన్ చేసి ఆరా తీశారు సింగపూర్ హైకమిషనర్ కూడా సమాచారం అందించారు చంద్రబాబు సహా స్పందించిన వారందరికీ కృతజ్ఞతలు అకీరా పుట్టినరోజున ప్రమాదం జరగడం దురదృష్టకరం పొగ పీల్చడం వల్ల ఇబ్బందులు రావడంతో.. వైద్యులు చికిత్స అందిస్తున్నారని పవన్‌కల్యాణ్ తెలిపారు.మార్క్ శంకర్ క్రమంగా కోలుకొంటున్నాడు. ప్రమాద విషయం తెలుసుకొని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫోన్ చేసి మార్క్ ఆరోగ్య పరిస్థితి గురించి వాకబు చేసి ధైర్యం చెప్పారు. సింగపూర్ లో అవసరమైన సహకారం అందించవలసిందిగా అక్కడి హై కమిషనర్ కు దిశానిర్దేశం చేశారు. వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్ చేసి మాట్లాడారు. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారికి నా ధన్యవాదాలు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఫోన్ చేసి ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ , తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ జగన్ మోహన్ రెడ్డి తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి కె.పళనిస్వామి గారు, కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి శ్రీ బండి సంజయ్ ఆంధ్ర ప్రదేశ్ ఉప సభాపతి రఘు రామకృష్ణంరాజు రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్ కె.ఆచ్చెన్నాయుడు గారు, నాదెండ్ల మనోహర్ , దుర్గేష్ బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా.కె.లక్ష్మణ్ బి.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.ఆర్. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సహచర సినీ నటులు, సినిమా రంగ ప్రముఖులు సామాజిక మాధ్యమాల ద్వారా, వివిధ మాధ్యమాల ద్వారా మార్క్ శంకర్ కోలుకోవాలని ఆకాంక్షించారు.

నాయకులు, కార్యకర్తలు దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించి మార్క్ శంకర్ ఆరోగ్యంగా ఉండాలని ప్రత్తించారు. ఇంతమంది మంచి మనసుతో ఆకాంక్షించి, ఆశీస్సులు అందించడంతో మార్క్ శంకర్ క్రమంగా కోలుకొంటున్నాడు. ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

**మార్క్‌శంకర్ త్వరగా కొలుకోవాలి -చంద్రబాబు**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కుమారుడి ప్రమాద సమాచారం అందుకున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్విట్టర్ ద్వారా స్పందించారు. ఈ సందర్భంగా సీఎం తన ట్వీట్లో "సింగపూర్ లోని స్కూల్లో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో అక్కడ చదువుకుంటున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ కు గాయాలైన విషయం ఆందోళన కలిగించింది. సింగపూర్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న శంకర్ త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను." అని రాసుకొచ్చారు. కాగా సింగపూర్లోని ఒక పాఠశాలలో జరిగిన అగ్నిప్రమాదంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ గాయపడినట్లు తెలుసుకుని దిగ్భ్రాంతికి లోనయ్యానని కేటీఆర్ ట్వీట్ చేశారు. చిన్నారి త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

పవన్ కుమారుడు త్వరగా కోలుకోవాలి మాజీ సీఎం జగన్ పవన్ కుమారుడు త్వరగా కోలుకోవాలి మాజీ సీఎం జగన్ఎక్స్ వేధికగా కోరుకున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డిసింగపూర్‌లోని ఒక పాఠశాలలో జరిగిన అగ్ని ప్రమాదంలో పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ గాయపడ్డారని తెలిసి నేను షాక్ అయ్యాను. ఈ క్లిష్ట సమయంలో నా ఆలోచనలు వారి కుటుంబంతో ఉన్నాయి. ఆయన త్వరగా పూర్తిగా కోలుకోవాలని కోరుకుంటున్నానన్నారు.ఇక వైకాంగ్రెస్‌పార్టీ నేతలు ఆర్కె రోజా,డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్, ఆరే శ్యామల,పేర్ని నాని,కురసాల కన్నబాబు మార్క్‌శంకర్ త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు,.

**మార్క్ శంకర్ త్వరగా కొలుకోవాలి - తెలంగాణా సీఎం రేవంత్‌రెడ్డి**

సింగపూర్‌లో పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్‌శంకర్ గాయపడిన ఘటన దిగ్భ్రాంతికి లోను చేసిందని తెలంగాణా సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.అతను త్వరగా కొలుకోవాలని,పవన్ ధైర్యంగా ఉండాలని "ఎక్స్" వేదికగా రేవంత్ పేర్కొన్నారు.తెలంగాణా శాసనసభలో విపక్షనేత కె,.తారకరామారావు మార్క్‌శంకర్ త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు.

# తిరుమల సమాచారం

## రేపటి నుండి మలయప్ప ఉత్సవర్లకు వసంతోత్సవాలు -11న రథోత్సవం

**తిరుమల,ఏప్రిల్ 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలోని వసంతమండపంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు వేసవితాపం నుండి ఉపశమనం కోసం శాస్త్రోక్తంగా మూడురోజులు వసంతోత్సవాలు జరగనున్నాయి. ఈ వసంతోత్సవాలకు ఆలయానికి పడమరవైపు ఉన్న వసంతమండపాన్ని సహజప్రకృతిసిద్ధంగా పలు రకాల వివిధ జాతి పండ్లు, పుష్పాలు, వన్యప్రాణుల చిహ్నాలు, వట్టివేర్లతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.వసంతోత్సవాల్లో తొలిరోజు మధ్యాహ్నం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివార్లకు విశేష స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. రెండవరోజు 11వతేదీ శుక్రవారం రథోత్సవం, 12వతేదీ చివరగా శనివారం మలయప్పస్వామికి, కోదండరామస్వామికి, శ్రీకృష్ణస్వామి ఉత్సవర్లకు విశేష స్నపన తిరుమంజనం వేదోక్తంగా నిర్వహించి అనంతరం ఆలయ మాఢవీధుల్లో ఊరేగుతారు. ఈ వసంతోత్సవాలతో పలు ఆర్జిత సేవలు రద్దయ్యాయి.. ఇప్పటికే ఆన్‌లైన్‌లో విడుదల చేసిన ఆర్జితసేవ టిక్కెట్లు అందుకున్న గృహస్థభక్తులు ఆయా రోజుల్లో సేవలో పాల్గొంటారు.



## శ్రీవారి ఆశీస్సులు కలగాలి : సింఘానియా

**తిరుమల,ఏప్రిల్ 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని ప్రముఖులు తెలిపారు. మంగళవారం ఉదయం రేమాండ్స్ అధినేత గౌతమ్‌సింఘానియా, హోంగార్డ్సు ఫైర్‌సర్వీస్ డిజి వివేక్ శ్రీవాస్తవ, క్రికెటర్ రవిశాస్త్రి, భారతీయ మాస్టర్ హ్యాండ్లూమ్స్ డిజైనర్ గజం అంజయ్య లు వేర్వేరుగా తిరుమలకు వచ్చారు. ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## సకల సదుపాయాలతో త్వరలో పిఎసి - 5 అందుబాటులోకి

**- పనులను పరిశీలించిన అదనపు ఇఒ వెంకయ్యచౌదరి**

**తిరుమల,ఏప్రిల్ 8ప్రభాతవార్తప్రతినిది:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రెట్టింపైన నేపథ్యంలో సామాన్యభక్తులకోసం అదనంగా వసతి కల్పించేందుకు నిర్మాణంలో ఉన్న పిఎసి 5 పనులు త్వరగా పూర్తికావాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులను ఆదేశించారు. పిఎసి 5లో కల్యాణకట్ట,డైనింగ్ హాల్, లాకర్ల ఏర్పాటు, మరుగుదొడ్లు తదితర వాటిని పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. యాత్రికుల వసతి సముదాయం -5ని అధూనాతనంగా సౌకర్యాలు ఉండాలన్నారు. ఈ పనులను ఆయన మంగళవారం సాయంత్రం డిప్యూటీ ఇఒలు పి.హారీంధ్రనాథ్, రాజేంద్ర, వెంకటయ్య, ఇఇలు వేణుగోపాల్, సుధాకర్, డిఇ చంద్రశేఖర్,విఎస్ఒ సురేంద్రతో కలసి తనిఖీ చేశారు.

## సినిమాల్లో మంచి అవకాశం వస్తే ఆలోచన చేస్తా

**-15వ వివాహావార్షికోత్సవాన శ్రీవారి దర్శనం ఆనందం - సినీనటి రంభ**

**తిరుమల,ఏప్రిల్ 8ప్రభాతవార్తప్రతినిధి:** కుటుంబంతో చాలా సంతోషంగా ఉన్నానని, మళ్ళీసినిమాలలోనటించే ఆలోచన లేదని,మంచి అవకాశం వస్తే ఆలోచన చేస్తానని సినీనటి రంభ తెలిపారు. 15వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం భర్త ఇందిరన్ పద్మనాధన్‌తో కలసి వచ్చానని, స్వామివారి దర్శనం చాలా బాగా జరిగిందన్నారు. దేవుని ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఆమె ఆకాంక్షించారు. కుటుంబంతో కలసి మంగళ వారం ఉదయం తిరుమల ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల రంభను చూడటానికి అభిమానులు, భక్తులు ఉత్సాహం చూపారు.

# ఫిర్యాదుల పరిష్కారాల్లో వేగం పెంచాలి: సిఎం చంద్రబాబు

**- రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ శాఖల్లోనే అత్యధిక ఫిర్యాదులు**

**విజయవాడ,, ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల ఫిర్యాదులు, వినతుల పరిష్కారంలో మరింత వేగంగా స్పందించాలని, ఎప్పటికప్పుడు దరఖాస్తుదారుకు గ్రీవెన్స్ స్థితిని తెలిపేలా సమాచారం అందించాలని... ఇందుకు ఏఐ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పరిష్కరించగలిగే వినతులను నిర్ణీత కాలవ్యవధిలోగా పరిష్కరించాలని చెప్పారు. అలాగే పరిష్కరించలేని వినతుల విషయంలో ఫిర్యాదుదారుకు... ఎందుకు పరిష్కరించలేక పోతున్నామనే విషయాన్ని సవివరంగా తెలియజేయాలని సూచించారు. గ్రీవెన్స్‌ల పరిష్కారంపై సోమవారం సచివా లయంలో ప్రత్యేకంగా సమీక్షించిన ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆధార్ నెంబర్, ఆధార్‌తో అనుసం ధానమైన మొబైల్ నెంబర్ తప్పనిసరిగా తీసుకోవడం ద్వారానే గ్రీవెన్స్ నమోదు చేయాలని, దీని ద్వారా నకిలీ ఫిర్యాదులు అరికట్టవచ్చని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే, ప్రభుత్వ యంత్రాంగాన్ని పక్కదారి పట్టించేలా, వ్యవస్థను దుర్వినియోగం చేసేలా ఒకే విషయంపై అదే పనిగా ఎవరైనా ఫిర్యాదు చేస్తూ ఉంటే... అటువంటి వారి వివరాలు సేకరించి, ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించా లన్నారు. వినతులు పరిష్కరించిన తర్వాత ఎవరైతే గ్రీవెన్స్ దరఖాస్తు చేశారో వారి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని చెప్పారు. తనకు నేరుగా వచ్చే గ్రీవెన్స్‌లను ఆయా జిల్లాల కలెక్టర్లు స్వయంగా ఫిర్యాదుదారుతో సంప్రదించి ఫాలోఅప్ చేయడం ద్వారా సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ముఖ్యమంత్రి సూచించారు. 3 శాఖల్లోనే 90 శాతం ఫిర్యాదులు : రెవెన్యూ, పోలీస్, మున్సిపల్... కేవలం ఈ 3 శాఖల నుంచే అత్యధికంగా ఫిర్యాదులు, వినతులు వస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గత ప్రభుత్వం రీ సర్వేలో నిబంధనలు ఉల్లంఘించడంతో భూసంబంధిత ఫిర్యాదులు పెరిగాయి. ఫిర్యాదుల్లో ముఖ్యంగా రెవెన్యూ రికార్డుల్లో భూ యజమాని పేరు మారిపోవడం, పట్టాదార్ పాస్ పుస్తకాల్లో పేర్లు సవరణ, రీసర్వేలో విస్తీర్ణంలో తేడాలు వంటివి ఎక్కువగా ఉన్నాయి. అలాగే, పోలీస్ శాఖకు సంబంధించి ఆస్తి తగాదాలు, సైబర్ క్రైమ్, వైవాహిక సమస్యలు, భూసంబంధిత తగాదాలు, ఆర్థిక నేరాలతో ముడిపడిన ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయి. మున్సిపల్ శాఖలో కూడా ఫిర్యాదులు ఎక్కువగానే ఉన్నాయి. ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణ, నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టడం, అనధికార నిర్మాణాలు, ఆస్తి పన్నులు వంటి వాటిపై ఫిర్యాదులు వస్తున్నాయి.

# ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**ఎయూకి పూర్వవైభవం తీసుకురావాలి :మంత్రి నారా లోకేష్**

**మంగళగిరి,ఏప్రిల్8,ప్రభాతవార్త :** ఎంతో ఘన చరిత్ర కలిగిన విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన సహాయ, సహకారాలను అందిస్తామని చెప్పారు. ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల నిర్వహణ, యూనివర్సిటీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై వైస్ ఛాన్స్ లర్ జీపీ రాజశేఖర్ తో ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేష్ సుదీర్ఘంగా సమీక్షి ంచారు. ఈ ఏడాది ఏప్రిల్ 26వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల ప్రారంభ వేడుకను నిర్వహించనున్నట్లు వీసీ వివరించారు. 1926లో ఆంధ్ర యూనివర్సిటీని స్థాపించారు. 2026, ఏప్రిల్ 26వ తేదీ వరకు ఏడాదిపాటు ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ విజన్ ను వీసీ జీపీ రాజశేఖర్ ఆవిష్కరించారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఎంతో చరిత్ర కలిగిన ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఘనంగా నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. విశ్వవిద్యాలయానికి పూర్వవైభవం తీసుకురావాలన్నారు. క్యూఎస్ ర్యాంకింగ్స్ లో ఆంధ్ర యూనివర్సిటీ టాప్100లో స్థానం పొందడమే లక్ష ్యంగా పెట్టుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలోనే యూనివర్సిటీల్లో ఖాళీలను భర్తీచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్(ఏపీఎస్ సీహెచ్ఈ) ఛైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి, కాలేజియేట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నారాయణ భరత్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ వైద్య సేవలు యధాతధం

**విజయవాడ.ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఎన్టీఆర్ వైద్యసేవల(ఆరోగ్యశ్రీ)నుయధావిధిగా కొనసాగిస్తున్నారు.ప్రభుత్వంతో ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ జరిపిన చర్చలు సఫలమయ్యాయి.వారికి వెంటనే రూ.500కోట్లు బకాయిలు విడుదల చేస్తున్నట్లు సీఎం చంద్రబాబునాయుడు స్వయంగా చర్చల సందర్భంగా వాగ్దానం చేసారు.దీంతో వైద్యసేలు కొనసాగించాలని ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ నిర్ణయించింది.ఇదే విషయం అసోషియేషన్

మంగళవారం వెల్లడించింది.రాష్ట్రంలోని నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఎన్టీఆర్ వైద్యసేవలను సోమవారం నుంచి నిలిపివేస్తున్నట్లు ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కె.విజయ్‌కుమార్ వెల్లడించింది.రాష్ట్ర ప్రభుత్వం నెట్‌వర్క్ ఆస్పత్రులకు దాదాపు రూ.3,500 కోట్లు బకాయిలు పెట్టిందని,

దీనివల్ల తాము దుర్భర పరిస్థితుల్లో ఉన్నామని చెప్పారు. బకాయిల విడుదల కోసం ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్‌కు అనేకసార్లు విన్నవించామని, లిఖితపూర్వకంగానూ కోరామని తెలిపారు. పెండింగ్ బిల్లులు చెల్లిస్తే కానీ మందులు, సర్జికల్ ఐటమ్స్ సరఫరా చేయలేమని ఆయా కంపెనీలు చేతులెత్తేస్తున్నాయని చెప్పారు.

వైద్యులు, సిబ్బందికి 2 నెలలుగా జీతాలు నిలిపివేశామని చెప్పారు. దీనిపై గతనెల 7నే ట్రస్ట్‌కు లేఖ రాశామని, ప్రభుత్వం నుంచి స్పందన రాలేదని తెలిపారు. బకాయిలు విడుదల చేయాలంటూ గతేడాది జూలై నుంచి ప్రభుత్వానికి 26 సార్లు లేఖలు రాశామని డాక్టర్ కె.విజయ్‌కుమార్ అన్నారు. 2025-26 బడ్జెట్‌లో ఎన్టీఆర్ వైద్యసేవ పథకానికి రూ.4వేల కోట్లు కేటాయించగా,

బకాయిలే రూ.3,500 కోట్లు ఉన్నాయన్నారు. కనీసం రూ.1,500 కోట్లు చెల్లిస్తే తప్ప సేవలు కొనసాగించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఆశా కార్యదర్శి డాక్టర్ అవినాశ్ మాట్లాడుతూ బీమా విధానంలోకి మారే క్రమంలో ఆయుష్మాన్ భారత్‌తో పథకాన్ని ఇంటిగ్రేట్ చేస్తామని అంటున్నారని,

ఆయుష్మాన్ భారత్‌లోని 1,500 ప్రొసీజర్లు ఎన్టీఆర్ వైద్యసేవ కంటే తక్కువ ప్యాకేజీల్లో ఉన్నాయని తెలిపారు.

దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ ఆసుపత్రుల సంఘంతో చర్చలు జరిపి వైద్య సేవలు పునఃప్రారంభించేలా చర్యలు తీసుకున్నారు.

# దేశంలోనే ఎపిని సిఎం చంద్రబాబు నెంబర్‌వన్ చేస్తారు : ప్రభుత్వ విప్ డా।। కంచర్ల శ్రీకాంత్



కుప్పంలో పాత్రికేయుల సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రభుత్వ విప్ డా।। కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్‌వన్ చేస్తారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా।। కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో ఆయన ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నంతో కలసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో ఆర్థికంగా కుదేలైన రాష్ట్రాన్ని తొమ్మిది నెలల పాలనలోనే సిఎం చంద్రబాబునాయుడు తలసరి ఆదాయం వృద్ధిరేటులో రాష్ట్రాన్ని దేశంలోనే రెండోస్థానంలో నిలి పారని పేర్కొ న్నారు. సేవ, వ్యవసాయ, ఉద్యానవన రం గాల్లో 15.14శాతం వృద్ధి సాధించడం జరిగిందన్నారు. సిఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నా రన్నారు. రాజధాని అ వ ం ంా వ తి న గ ంా న్ని వైఎస్సార్సీ నేతలు స్మ శా న ం తో పోల్చారని అదే నేడు ప్రజారాజధానిగా రూపుదిద్దుకుంటోందన్నారు. అమరావతిలో 15వేల కోట్లతో పనులు ప్రారంభమైనట్లు చెప్పారు. మరో పక్క రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును సైతం త్వరగా పూర్తి చేయాలని సిఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. తెలుగువారు ఎక్కడున్నా అగ్రస్థానంలో ఉండాలనేది సిఎం చంద్రబాబు తపన అన్నారు. గతంలో జన్మభూమి కార్యక్రమంకు పిలుపునిచ్చిన సిఎం చంద్రబాబు నేడు మార్గదర్శి - బంగారు కుటు ంబం (పి4) కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 20లక్షల పేద కుటుంబాలను ఆర్థికంగా పైకి తేవడమే లక్ష్యమన్నారు. ఉన్నతవర్గాల వారు పేద కుటుంబాలను దత్తత తీసుకుని వారి అభివృద్ధికి కృషి చేసేలా సిఎం ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారన్నారు. సమాజానికి మంచి చేయాలనే దిశగా సిఎం చంద్రబాబు అడుగులు వేస్తున్నారన్నారు. కుప్పంలో సైతం ఎయిర్‌పోర్టు నిర్మాణానికి చర్యలు చేపట్టారన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో సుస్థిర పాలన ఉంటే రాష్ట్రం ఎంతో తొందరగా అభివృద్ధి చెందుతుందన్నారు. సుస్థిర పాలన లేకుంటే గత వైఎస్సార్సీ పాలనలో ఏం జరిగిందో అందరికీ తెలిసిందేనన్నారు. సిఎం చంద్రబాబుకు మంచిపేరు వస్తుందని రాజధాని అమరావతి నగరాన్ని అంధకారంలో నెట్టేయడంతో పాటు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారన్నారు. సమావేశంలో టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, నాయకులు రాజ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, ఆనందరెడ్డి, రాజగోపాల్, కాణిపాకం వెంకటేష్, బగ్గిడి వెంకటేష్, సుగుణమ్మ పాల్గొన్నారు.

# ఎస్పీఎఫ్ ఏపీ సెక్రటేరియట్ అధికారులు, సిబ్బందికి రక్త పరీక్షలు

**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్పీఎఫ్ డీజీ డాక్టర్ త్రివిక్రమ వర్మ, ఐజి బీవీ .రామిరెడ్డి వారి ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో ఉన్న ఎస్పీఎఫ్ సిబ్బంది అందరికి రక్త పరీక్ష నిర్వహణ చేపట్టారు.ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో కమాండెంట్ ఎం.శంకర్రావు ఆధ్వర్యంలో ఏపీఎస్ఎఫ్ అధికారులకు, సిబ్బందికి మంగళవారం రక్తపకీక్షలె నిర్వహించారు. సిబ్బంది యొక్క ఆరోగ్య దృష్ట్యాఏపీఎస్ఎఫ్ హెడ్ క్వార్టర్స్ సహకారంతో రక్త పరీక్షలు ఉచితముగా నిర్వహించినట్లు చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఏపీ సెక్రటేరియట్ పి. వి. ఎస్. న్. మల్లికార్జున రావు తెలిపారు. సిబ్బందిని ఉద్దేసించి మాట్లాడుతూ ఈ రక్త పరీక్షలు నిర్వహించడం వలన సిబ్బంది యొక్క ఆరోగ్య సమస్యలను ముందుగానే తెలుసుకొని తగిన వైద్యం చేయించుకొనుటకు వీలుగా ఉంటుందని మరియు పాటించవలిసిన ఆహార నియమాలు గురుంచి వివరించినారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 217 మంది సిబ్బందితో పాటు ఇన్‌స్పెక్టర్లు ఎం. వెంకటేశ్వకర్లు, ఎస్. రమణ, ఎస్సైలు మరియు ఏఎస్ఐలు పాల్గొన్నారు.

# ఎపి లాసెట్, పిజిఎల్‌సెట్ 2025 దరఖాస్తుల ఆహ్వానం

**తిరుపతి,ఏప్రిల్ 8ప్రభాతవార్తప్రతినిది:** రాష్ట్ర ఉన్నతవిద్యామండలి ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి ఏపి లాసెట్, ఏపి పిజిఎల్‌సెట్-2025 కోర్సుల్లో చేరడానికి దరఖాస్తులు తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం స్వీకరిస్తోంది. రెగ్యులర్‌గా ఎల్ఎల్‌బి 3సంవత్సరాలు, 5 సంవత్సరాలు, ఎల్ఎల్ఎం 2 సంవత్సరాలు కోర్సుల్లో చేరడానికి దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని కన్వీనర్ తెలిపారు. దరఖాస్తుకు ఈనెల 27వతేదీ చివరితేదీగా తెలిపారు. మరిన్ని వివరాలకు హెచ్‌టిటిపిఎస్://సిఇటిఎస్.ఎపిఎస్‌హెచ్ఇ.ఎపి.జివోవి.ఇన్"ను సంప్రదించాలని కన్వీనర్ కోరారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)
E PROCUREMENT SHORT TENDER NOTICE
NIT No. 6/MAU61-ADMN0IS(INSS)/1/2025-IS Dt: 07/04/2025
Name of Work: APCRDA- "Supply & Installation of CCTV Cameras @ Block-1, AP Secretariat, Amaravati" - Estimate Contract Value: Rs.75,10,064/- (Excl. of all taxes).
The bid can be downloaded on AP e-procurement portal from 09.04.2025 to 15.04.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 15.04.2025 up to 15.00 Hrs, Technical bid opening 15.04.2025 @ 16.00 Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.
Sd/- Commissioner, APCRDA, Vijayawada

9 - 4pg6exHMNWJQE.qxd:9 - 4pg6exHMNWJQE.qxd 1/1/02 7:31 AM Page 1



## వెట్టిచాకిరి ఘటనపై ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆగ్రహం నివేదిక కోరిన చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు



ప్రసంగిస్తున్న కేసన శంకరరావు

**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** బాపట్ల జిల్లా రేపల్లె మండలం బొబ్బర్లంకకు చెందిన ఎస్టీ సామాజిక వర్గ దంపతుల వెట్టి చాకిరీ ఘటనపై జిల్లా అధికారులు సమగ్ర నివేదిక పంపాలని ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు ఆదేశించారు.తమను వెట్టిచాకిరి చేయిస్తున్నారంటూ నంబూరు పద్మ, అగ్ని దంపతులు ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించిన బాపట్ల కలెక్టర్ ను చైర్మన్ అభినందించారు.వెట్టిచాకిరి చేయించడంతో పాటు, దంపతులను అమ్మకానికి పెట్టడంపై చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కాలంలో కూడా వెట్టిచాకిరి చేయించేందుకు యత్నించడం దారుణమన్నారు.ఇటువంటి పరిణామాలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు పేర్కొన్నారు. ఈ ఘటనపై పూర్తి నివేదికను బాపట్ల జిల్లా అధికారులు వెంటనే కమిషన్ కు సమర్పించాలని ఆదేశించారు.

## జనగణనలో కులగణన చేపట్టాలి: కేసన శంకరరావు

**విజయవాడ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** జనాభా దామాషాలో ఆయావర్గాలందరికి రిజర్వేషన్లు, సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లల్లో అందించి, సామాజిక న్యాయం అందాలంటే తప్పనిసరిగా ఈ సారి జరిపే జనగణనతో పాటే సమగ్ర కులగణన చేయాల్సిందేనంటూ ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్రాధ్యక్షులు కేసన శంకరరావు పునరుద్ఘాటించారు. విజయవాడలో ఉద్యోగ విభాగ రాష్ట్ర అధ్యక్షులు ఎంవిఎస్ఎస్ మూర్తి, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకా వేంకటేశ్వరరావు అధ్యక్షతన 45 బిసికుల సంఘ నాయకులతో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ప్రసంగిస్తూ దేశాభివృద్ధికి, సంపద పంపిణీకి, పేదరిక నిర్మూలనకు కులగణన చేయాల్సిందేనని, ఈ విషయంలో బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఓబిసిలు సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈనెల 27న విజయవాడ ఇందిరాగాంధీ స్టేడి నుండి తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించి మహాత్మా జోతిబా పూలే, డా బిఆర్ అంబేద్కర్‌ల విగ్రహాలకు జనగణనలో సమగ్ర కులగణనకు విజ్ఞాపన పత్రాలందిస్తామన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలికవరప కనకారావు, బి శ్రీనివాస్, అందే జగదీష్, మేకా వెంకటేశ్వరరావు, కుక్కల వీర వెంకట సత్యనారాయణ, గుంటుపల్లి ఉమా మహేశ్వరరావు, సిహెచ్ పుల్లారావు, కందిమళ్ల శేషగిరిరావు, దాసరి కేశవరావు తదితర బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎపి ఎస్పీఎఫ్ ఎపి సెక్రటేరియట్ యూనిట్ నందు రక్త పరీక్షలు

**సచివాలయం,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** ఏపిఎస్పీఎఫ్ డిజి డాక్టర్ త్రివిక్రమ్‌వర్మ ఐజి బి.వి.రామిరెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఉన్న ఎస్పీఎఫ్ సిబ్బందిక అందరికీ రక్త పరీక్ష నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ సచివాలయం నందు కమాండెంట్ ఎం.శంకరరావు ఆధ్వర్యంలో ఏపిఎస్పీఎఫ్ అధికారులకు సిబ్బంది యొక్క ఆరోగ్య దృష్ట్యా ఏపిఎస్పీఎఫ్ హెడ్ క్వార్టర్ స రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించారని చీఫ్‌సెక్యూరిటీ ఆఫీసర్ ఏపి సెక్రటేరియట్ వి.వి.ఎన్.ఎన్.మల్లికార్జునరావు తెలిపారు.సిబ్బందిని ఉద్దేశించి మాటా ్లడుతూ ఈ రక్త పరీక్షలు నిర్వహించడం వలన సిబ్బంది యొక్క ఆరోగ్యసమస్యలను ముందుగానే తెలుసుకొని తగిన వైద్యం చేయించుకోవడానికి వీలుగా ఉంటుందని మరియు పాటించాల్సిన ఆహార నియామాలను గురించి వివరించారు.కార్యక్రమంలో సుమారుగా 217మంది సిబ్బందితోపాటు ఇన్‌స్పెక్టర్లు ఎం.వెంకటేశ్వర్లు,ఎస్.రమణ,ఎస్సైలు,ఎఎస్సైల ు పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధిపథంలో ముందుండాలి -తిరుమలలో టిడిపి ఏపి అధ్యక్షుడు శ్రీనివాస్

**తిరుమల,ఏప్రిల్ 8ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసయాదవ్ తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రప్రజలు బాగుండాలని వేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. మంగళవారం వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 11 న ఒంటిమిట్ట సీతారాముల కల్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న సిఎం

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త** ఒంటిమిట్ట కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రెండో రోజున జగదభి రాముడు వటపత్ర సాయిగా ఉదయం భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి నవనీత నవనీత కృష్ణ అలంకారంలో సీతారామలక్ష్మణులు భక్తులకు దర్శనమిచ్చారు. ఒంటిమిట్ట పురవీధుల్లో స్వామిని ఊరేగించారు. ఊరేగింపు కేరళ వాయిద్యాలు, మహిళల కోలాటాలు, చెక్కభజనతో గ్రామోత్సవం కన్నుల పండుగగా ఆధ్యాత్మిక పండుగ వాతావరణంలో సాగింది. ఇదిలా ఉండగా ఈనెల 11 లో జరిగే ఒంటిమిట్ట సీతారాముల కల్యాణానికి ముఖ్యమంత్రి సతి సమేతంగా కోదండరామస్వామికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో శ్యామలరావు, కడప కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. మంగళవారం సీతారాముల కల్యాణోత్సవం ఏర్పాట్లపై ఒంటిమిట్ట టిటిడి కళ్యాణ మండపం పరిపాలన భవన సమావేశ మందిరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్ రావు, తితిదే ఈఓ జె. శ్యామల రావు, తితిదే జెఈఓ వీరబ్రహ్మాం, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు సమీక్షించారు. శ్రీ కోదండరామస్వామివారి కల్యాణోత్సవ ఏర్పాట్లపై శాఖల వారీగా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుందన్నారు. అశేష భక్తజన సందోహం మధ్య కన్నుల పండుగగా జరిగే ఈ మహోత్సవానికి.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా హాజరు కానున్నారన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు.



వటపత్రసాయిగా రాముడు

## పుంగనూరులో ఆర్పీ చేతివాటం - రూ.32 లక్షలు స్వాహా



**పుంగనూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త** పట్టణంలో పొదుపు సంఘాల బాధ్యతలు వహిస్తున్న ఆర్పీలు లక్షలాది రూపాయలు డబ్బులు స్వాహా చేస్తున్నప్పటికీ వీరిపై దర్యాప్తు చేయకపోవడంతో వీరి ఆటలకు హద్దు లేకుండాపోతోంది. ఇప్పటికే పట్టణంలోని అన్ని డ్వాక్రా సంఘాల ఆర్పీలో వ్యవహారాలపై బుట్టెడు ఫిర్యాదులు ఉన్నప్పటికీ ఇంతవరకు ఎవరిపై కూడా చర్య తీసుకున్న సంఘటనలు లేవు. అయితే తాజాగా పట్టణంలోని 28 గ్రూపులకు చెందిన 280 మంది డ్వాక్రా మహిళలకు సంబంధించి రూ.32 లక్షల రూపాయలు స్వాహా చేసిన ఆర్పి పరారైన ఉదంతం వెలుగులోకి వచ్చింది. పట్టణంలోని వైభవలక్ష్మి సంఘానికి చెందిన గ్రూప్ సభ్యుల పొదుపు లావాదేవీలకు సంబంధించి ఆర్పి రెడ్డి రాణీ బాధ్యత వహిస్తున్నారు. అయితే ఆమె కొన్ని నెలలుగా తన పరిధిలోని గ్రూపు సభ్యుల వద్ద నుంచి రుణాల కోసం పొదుపు డబ్బుల కోసం దరఖాస్తులు చేయించి చాలా రోజులైనప్పటికీ ఎటువంటి డబ్బులు మంజూరు అయినట్లు తెలుపకపోవడంతో గ్రూప్ సభ్యులు ఆమెను నిలదీశారు. దీంతోపాటు ఆమెకు ఇప్పటివరకు చెల్లించిన పొదుపు డబ్బులు డ్వాక్రా డబ్బులు గురించి ఇంతవరకు ఎవరికీ రసీదులు కూడా ఇవ్వకపోవడంతో అనుమానం వచ్చిన సభ్యులు ఆమెను నిలదీయగా ఆమె స్పందించక పోవడంతో సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు మంగళవారం ఉదయం పట్టణానికి వచ్చిన డిఎస్పి ప్రభాకర్కు సంఘాలకు చెందిన మహిళలురాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు 32 లక్షల రూపాయల వరకు ఆమె నిధులు కాజేసినట్లు వారు ఫిర్యాదుల పేర్కొన్నారు. దీనిపై ఆయన స్పందిస్తూ సంఘాల మహిళలకు చెందిన డబ్బులు దుర్వినియోగం చేసిన రెడ్డి రాణి గురించి దర్యాప్తు నిర్వహిస్తామని దీనిపై పుంగునూరు పురపాలక సంఘ అధికారులతో పాటు దర్యాప్తు చేస్తామని బాధితులకు న్యాయం చేస్తామని ప్రకటించారు.

## బాలికను గర్భవతి చేసిన వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు

**చౌడేపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త** పెళ్ళి చేసుకొంటానని మాయమాటలు చెప్పి మైనర్ బాలికను గర్భవతి చేసిన వ్యక్తిపై ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం మేరకు...మండలంలోని ఆమినిగుంట పంచాయతీకి చెందిన ఓ మైనర్ బాలిక(15)ను అదే గ్రామానికి చెందిన నాగేంద్ర ప్రేమించాననీ, పెళ్ళి చేసుకొంటానని నమ్మించి మాయమాటలు చెప్పి 6నెలల గర్భవతిని చేసాడు. బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతనిపై ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అదే విధంగా న్యాయం చేయమని నాగేంద్ర తల్లిదండులు లక్ష్మన్న, విజయలక్ష్మిలను అడిగితే కులం పేరుతో దూషించి, గ్రామం వదిలి వెళ్ళిపోవాలని బెదిరించిన ఇరువురిపైనా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినుట్లు ఆయన వివరించారు.

## దేవుని ఆశీస్సులతో మార్క్‌శంకర్ త్వరగా కోలుకోవాలి - జనసేన నేతలు ప్రత్యేక పూజలు



**తిరుపతి,ఏప్రిల్ 8ప్రభాతవార్తప్రతినిది:** ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్‌బాబు సింగపూర్‌లో స్కూల్‌లో అగ్నిప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడని, బాలుడు త్వరగా కోలుకోవాలని కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని జనసేనపార్టీ తిరుపతి జిల్లా నేతలు వేడుకున్నారు. మంగళవారం సాయంత్రం అలిపిరి పాదాలమండపం వద్ద జనసేననేతలు నియోజకవర్గ నాయకుడు రాజారెడ్డి ఆధ్వర్యంలో కొబ్బరికాయలు కొట్టి మొక్కుకున్నారు. ప్రజలకోసం పరితపించే పవన్‌కల్యాణ్ కుమారుడికి ఇలా జరిగినా ఆయన ముందుగా ప్రజలకిచ్చిన మాటతో కార్యక్రమంలో పాల్గొని అనంతరం సింగపూర్ వెళ్ళడం ఆయన ప్రజలకోసమేనని తెలుస్తుందన్నారు. గోవిందా...శంకర్‌బాబు త్వరగా కోలుకోవాలని పూజలు చేశారు.

## పోలవరం ప్రాజెక్టు అథారిటీ భేటీ.. కీలక అంశాలపై చర్చ..

**విజయవాడ ఏప్రిల్ 8 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఛైర్మన్ అతుల్ జైన్ ఆధ్వర్యంలో హైదరబాద్‌లో భేటీ అయింది. తెలంగాణ ఈఎన్సీ అనిల్, ఏపీకి చెందిన ఇద్దరు చీఫ్ ఇంజినీర్లు భేటీలో పాల్గొన్నారు. పోలవరం పనుల పురోగతి, అంచనా వ్యయం, నిధులు, ఇతర అంశాలపై వారు చర్చిస్తున్నట్లు సమాచారం. తెలంగాణ ప్రాంతంలో ముంపును గుర్తించే అంశం, పోలవరం బ్యాక్ వాటర్స్ ప్రభావం ఉండే ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యలపై ప్రధానంగా చర్చిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఉన్న అభ్యంతరాలను తెలంగాణ అధికారులు మరోమారు ఈ భేటీలో లేవనెత్తారు. పోలవరం పూర్తి నిల్వ సామర్థ్యం గురించి సమావేశంలో తెలంగాణ అధికారులు ప్రస్తావించారు. కిన్నెరసాని, ముర్రేడువాగు, ఇతర ప్రవాహాల చర్యల గురించి ప్రస్తావించారు. ఖమ్మం పట్టణం, భద్రాచలం పట్టణాలపై పోలవరం బ్యాక్ వాటర్స్ ప్రభావం, రామాలయం వద్ద నీటిమట్టం మణుగూరు భారజాల ప్లాంట్ వద్ద వాటర్ లెవెల్స్ అంశంపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని రాష్ట్ర అధికారులు మరోసారి అథారిటీని కోరారు. గత ఏడాది వరదల ప్రభావంతో ముంపునకు గురైన నేపథ్యంలో అధ్యయనం సమగ్రంగా జరగాలన్నారు. పోలవరం ప్రాజెక్టులో పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేస్తే ఆ ప్రభావం తెలంగాణపై ఏ మేరకు ఉంటుందనే విషయాలపై స్పష్టత రావాలని అథారిటీని తెలంగాణ అధికారులు కోరారు.

## గంజాయి మాదకద్రవ్యాల కట్టడికి ప్రత్యేకంగా రాష్ట్ర స్థాయి నార్కోటిక్ పోలీస్‌స్టేషన్

**విజయవాడ ఏప్రిల్ 08 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గంజాయి , మాదకద్రవ్యాల కట్టడి కోసం అమరావతి కేంద్రంగా నార్కోటిక్ పోలీసుస్టేషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీనికి రాష్ట్రమంతటా పరిధి కల్పించింది. ఈ మేరకు హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్‌ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఎక్కడైనా గంజాయి మాదకద్రవ్యాలు పట్టుబడితే ఆయా ప్రాంతాల్లోని పోలీసుస్టేషన్‌ల్లో కేసులు నమోదు చేస్తున్నారు. ఇకపై అంతర్రాష్ట్ర ముఠాలు, ఇతర వ్యవహారాలకు సంబంధించిన కేసులుంటే నార్కోటిక్ పోలీసుస్టేషన్‌లోనే నమోదు చేసి దర్యాప్తు చేయనున్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా గంజాయి మాదకద్రవ్యాలకు సంబంధించి కేసుల నమోదు, దర్యాప్తు అధికారిన్ని దాఖలు పరిచింది. డీఎస్పీ స్థాయి అధికారి ఈ పోలీసుస్టేషన్‌కు ఎస్‌హెచ్‌వోగా వ్యవహరించనున్నారు. ఈగల్ లో అంతర్భాగంగా ఈ పోలీసుస్టేషన్ పనిచేయనుంది. ఈగల్ విభాగాధిపతి ఆకే రవికృష్ణ నేతృత్వం, పర్యవేక్షణలో ఈ పీఎస్ కార్యకలాపాలు కొనసాగుతాయి.

# వైయస్ జగన్ పర్యటనలో భద్రతా లోపం

### హెలిప్యాడ్‌లోకి దూసుకొచ్చిన అభిమానులు - హెలికాప్టర్ నుంచి దిగేందుకే ఇబ్బంది పడ్డ జగన్ - హెలికాప్టర్ సమస్యతో రోడ్డు మార్గాన తిరుగు ప్రయాణం



మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఉన్న హెలికాప్టర్ వద్దకు దూసుకు వచ్చిన అభిమానుల దృశ్యాలు

**అనంతపురం, ఏప్రిల్ 8, (ప్రభాతవార్త బ్యూరో)** ఉమ్మడి అనంతపురం జిల్లా రామగిరి మండలం పాపిరెడ్డి పల్లె లో హత్యకు గురైన వైసీపీ కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు మంగళవారం వైసీపీ అధినేత ,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలో భద్రత లోపం బయటపడింది. ఐదేళ్లపాటు సీఎంగా పని చేసి ఒక పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ జెడ్ ప్లస్ కేటగిరి భద్రత ఉన్న జగన్ మోహన్ రెడ్డికి తగిన మొదట కల్పించకుండా పోలీసులు చేతులెత్తేస్తున్నారు అని అభిప్రాయ వ్యక్తమోతోంది.. ఇందుకు రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం కుంటిమద్ది,పాపిరెడ్డి పల్లి లలో జరిగిన సంఘటనలో అదే కనిపించింది. అత్యంత భద్రత ఉన్న వైయస్ జగన్మోహన్ రెడ్డి హెలికాప్టర్లో రామగిరి మండలం కుంటిమద్ది ప్రాంతానికి వస్తే... అక్కడ జనాన్ని నియంత్రించకుండా పోలీసులు చేతులెత్తేసారు. దీంతో ఒక్కసారిగా వైసిపి కార్యకర్తలు, జనం హెలికాప్టర్ వద్దకు వచ్చారు. ఈ సమయంలో హెలికాప్టర్ నుంచి కుంటి మధ్యలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ లో దిగేందుకే వైయస్ జగన్ ఇబ్బంది పడాల్సి వచ్చింది. వైసీపీ కార్యకర్తలు,అభిమానులు దూసుకు రావడంతో హెలిపాడ్ లో వేచి ఉన్న వైసిపి నాయకులు కూడా తమ నేత వైయస్ జగన్ ను సరిగా కలుసుకోలేకపోయారు.హెలిపాడ్ లో ఒకానొక సమయంలో హెలికాప్టర్ వైపు దూసుకెల్లడంతో హెలికాప్టర్ విండ్ షీల్డ్ దెబ్బతినింది అని సాంకేతిక నిపుణులు చెబుతున్నారు. మరోవైపు అక్కడికి వచ్చిన జనం పై పోలీసులు లాఠీ ఛార్జ్ చేసి ముందుగా చెరగట్టినప్పటికీ వైఎస్ జగన్ అక్కడికి వచ్చే సమయంలో పట్టించుకోలేదని అభిప్రాయం ఉంది. చివరి నిమిషంలో పోలీసులు చేతులు తీయడం వల్ల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు భద్రత పరంగా ఇబ్బందులు ఎదురయ్యాయని ఆరోపణలు ఉన్నాయి. ముందే పరిస్థితిని చక్కదిద్దకుండా జగన్ భద్రతకు ప్రమాదం వాటిల్లేలా చేశారని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. మరోవైపు కుంటిమద్ది నుంచి పాపిరెడ్డిపల్లి వరకు జగన్ ముందుకు వెళ్లడానికి వీలు లేకుండా భారీగా జన సందోహం వచ్చింది. పాపిరెడ్డి పల్లెలో హత్యకు గురైన లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించే సమయంలో పాపిరెడ్డి పల్లెలో జనాన్ని అదుగు చేసే విషయంలో పోలీసులు తగిన చర్యలు తీసుకో లేదని విమర్శలు ఉన్నాయి. వైఎస్ జగన్ జిల్లా పర్యటనలో జనాన్ని కంట్రోల్ చేయడంలో పోలీసులు విఫలమయ్యారన్న.

## ఈతలో బంగారు పతకాల రాణి, వైద్య వృత్తిలో సేవామార్గదర్శిని

### స్విమ్మింగ్‌లో రాణిస్తున్న చెందిన యువవైద్యురాలు సాయి శ్రీ

**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడకు చెందిన ఓ యువ వైద్యురాలు ఈత పోటీల్లో అదర గొట్టెస్తోంది.బంగారు పతకాలతో సహా పలు క్రెడిట్స్‌ను ఆమె ప్రతిభతో సొంతం చేసుకుంది. విజయవాడకు చెందిన మధుసూధన్‌రావు, ధనలక్ష్మీ దంపతుల ద్వితీయ కుమార్తె సాయి శ్రీ. వృత్తి రీత్యా అల్లూరి జిల్లా పాడేరు మండలం మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణిగా పని చేస్తోంది. చిన్నతనం నుంచి తల్లిదండ్రులు క్రీడల వైపు ప్రోత్సహించడంతో బరిలోకి దిగితే పతకం సాధించాల్సిందే అన్నట్లుగా రాటు తేలింది. రాష్ట్ర, జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో 100 పతకాలు సాధిస్తే అందులో 50 స్వర్ణాలే ఉండటం ఆమె క్రెడిట్స్‌ను నిదర్శనం. క్రీడల్లో రాణిస్తూ చదువును ఏ మాత్రం అలసత్వం చేయలేదు. కష్టపడి చదివి ఎంబీబీఎస్ పూర్తి చేసి క్రీడా కోటాలో ప్రభుత్వ ఉద్యోగం సాధించి ఔరా అనిపించింది. అఖిల భారత ఉద్యోగుల క్రీడాపోటీల్లో అద్భుత ప్రతిభను చూపి ఫ్రీ స్టైల్‌ల్లో 50, 100 మీటర్ల విభాగంలో విజయం సాధించడంతో పాటు దిల్లీలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటిందీ యంగ్ డాక్టర్ క్రీడలు, చదువులో రాణించాలంటే శ్రమ, పట్టుదల, కృషి, కార్యచరణ ఉండాలి. ఎవరైనా సరే రెండింట్లో ఒక్కదానిపైనే దృష్టి పెడతారు. ఆ యువతి మాత్రం అటు క్రీడలు, ఇటు చదువులో రాణిస్తూ వందల పతకాలు, అవార్డులు, ప్రశంసా పత్రాలు సొంతం చేసుకుంది. అలాగే గిరిజన ప్రాంతాల్లోని నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తూ అందరి మన్ననలను అందుకుంటుంది. బెజవాడకు అంటేనే అదరని,బెదరని యువతీ.యువకుల వేదిక ఆ నగరానికి చెందినచెందిన సాయిశ్రీ. చిన్నతనం నుంచి క్రీడలపై మక్కువతో స్విమ్మింగ్‌లో కఠోర సాధన చేసి రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో 100 పతకాలు, అవార్డులు సాధించింది. అంతేకాదు గిరిజన ప్రాంతాల్లో నిరుపేదలకు నిరంతరం వైద్య సేవలందిస్తూ ఒలిపిక్స్ పోటీలకు సన్నద్ధమవుతోంది.ఆరేళ్ల వయసులో కృష్ణా నదిలో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపి అవార్డుతో పాటు ప్రముఖుల నుంచి అభినందనలు అందుకుంది. చిన్నతనం నుంచి ఒకవైపు క్రీడలు, మరోవైపు చదువులో రాణిస్తూనే ఎన్ సీసీ క్యాడెట్‌గా సైతం మంచి గుర్తింపు తెచ్చుకుంది. సీ సర్టిఫికేట్ సాధించి రాష్ట్ర, జాతీయస్థాయిలో జరిగిన ఎన్నో కార్యక్రమాల్లో అద్భుత ప్రదర్శనతో అందరి చేత శభాష్



అనిపించుకుంది. క్రీడలు, చదువును బ్యాలెన్స్ చేసుకుని ముందుకు వెళ్తే కచ్చితంగా విజయం సొంతమవుతుందని చెబుతున్నారు జిల్లా వైద్యాధికారి జమల్ బాషా. స్విమ్మింగ్‌లో రాష్ట్ర, జాతీయస్థాయిలో సాయి శ్రీ పతకాలు సాధించడం పట్ల తోటి వైద్యులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి ఆమెను స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. క్రీడలపై ఆసక్తి ఉన్న ఉద్యోగులకు ప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తే దేశానికి మంచి పేరుతో పాటు పతకాలు సాధిస్తారు. తనకు ఆర్థికంగా తోడ్పాటునిస్తే ఒలిపింక్స్‌లో స్వర్ణం తీసుకొస్తానని సాయి శ్రీ చెబుతుంది.

## ఆడపిల్లల జోలికి వచ్చారో,ఇక జైలుకే..! మహిళలు, చిన్నారుల భద్రతకు శక్తి బృందాలు

**విజయవాడ ఏప్రిల్ 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో క్రైమ్ ఎగినెస్ట్ విమెన్ నియంత్రించే దిశలో రాష్ట్ర ప్రభుత్వం శక్తి బృందాలనుఅదుపులోకి తీసుకుని వచ్చింది.జయవాడ విశాఖపట్నం నగర కమిషనరేట్‌ల పరిధిలో నాలుగేసి, ప్రతి జిల్లా కేంద్రంలో రెండేసి ప్రతి పోలీసు సబ్ డివిజన్‌లో ఒక్కోటి చొప్పున మొత్తం 164 శక్తి బృందాల్ని సిద్ధం చేసింది. మహిళలు, చిన్నారుల భద్రతే లక్ష్యంగా డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా వీటిని ఏర్పాటు చేశారు. ఆయా నగర కమిషనరేట్‌ల కమిషనర్ల జిల్లాల ఎస్పీలు, సబ్ డివిజన్‌ల డీఎస్పీల పర్యవేక్షణలో ఇవి పనిచేస్తున్నాయి. ప్రతి శక్తి బృందంలో ఒక ఎస్సై స్థాయి అధికార నేతృత్వంలో ఆరుగురు సిబ్బంది ఉన్నారు. శక్తి బృందాన్ని మహిళలు, అమ్మాయిలు నేరుగా సంప్రదించొచ్చు. శక్తియాప్ ద్వారా కూడా వారిని చేరుకోవొచ్చు. బాధితురాలి వివరాల్ని గోప్యంగా ఉంచి వారు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తారు. ఆత్మరక్షణ విధానాలపై శిక్షణ చట్టపరమైన హక్కులపై చైతన్యం సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండటంపై అవగాహన కల్పిస్తారు. మహిళలు, అమ్మాయిలపై ఏయే ప్రాంతాల్లో ఎక్కువగా వేధింపులు చోటుచేసుకుంటున్నాయో ఆ హాట్‌స్పాట్‌లను గుర్తించి అక్కడ నిరంతరం ఈ బృందాలు గమనిస్తుంటాయి. శక్తి బృందాల్లోని సభ్యులు సివిల్ డ్రెస్‌లో తిరుగుతూ మహిళలపై వేధింపులకు సంభందించి నిఘా పెడతారు.బహిరంగ ప్రదేశాల్లో మహిళల్ని అమ్మాయిల్ని వేధిస్తున్నా., ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్నారా, బాలికలు,యువతులను వెంటపడుతూ ఇబ్బంది పెడుతున్నా ఫోన్ మెసేజ్, మెయిల్ సామాజిక మాధ్యమాల వంటి వాటి ద్వారా అభ్యంతకరమైన సందేశాలు పంపిస్తూ వారిని హింసిస్తున్నా ఇక ప్రభుత్వం వదిలిపెట్టదు.అటువంటి వారిపై చర్యలు తీసుకుంటుంది.

## ఆగమోక్తంగా ప్రారంభమైన దుర్గమ్మ చైత్రమాస బ్రహ్మోత్సవాలు

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో ఇంద్రకీలాద్రిపై చైత్రమాస బ్రహ్మోత్సవాలు సోమవారం ఆగమోక్తంగా ప్రారంభమయ్యాయి. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లకు మంగళస్నానాలు గావించి, నూతన వధూవరులుగా ముస్తాబు చేశారు. విఘ్నేశ్వర పూజ, పుణ్యాహావచనము, అంకురార్పణ, అఖండ దీపస్థాపన, కలశారాధన, బలిహారణ, అగ్ని ప్రతిష్టాపన, ధ్వజారోహణం నిర్వహించారు. సాయం సంధ్యాకాలంలో శ్రీ మల్లేశ్వర స్వామివార్ల మండపం నుండి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి అమ్మవార్లను ప్రత్యేక పల్లకీలో వేంచేపు చేసి పల్లకీ సేవలను ప్రారంభించారు. అక్కడినుండి శ్రీ స్వామి అమ్మవార్లు నగర వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. శ్రీ స్వామి అమ్మవార్ల పల్లకీ సేవకు ముందుగా పలు రకాల తప్పెట్లు, కోలాటాలు, భజనలు, వివిధ రకాల వేషధారణలు సాగుతుండగా, మంగళవాయిద్యాల నడుమ, వేదమంత్ర ఘోషలతో శ్రీ స్వామి అమ్మవార్ల విహారం కనకదుర్గానగర్, రథం సెంటర్, బ్రాహ్మణవీధి, కొత్తపేట మెయిన్‌బజార్ ప్రాంతాల్లో కొనసాగింది. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను తిరిగి శ్రీ మల్లేశ్వర మండపానికి తీసుకొచ్చి అక్కడ ప్రత్యేక పూజాదికాలు జరిపారు.

## ఫలక్‌నుమా సూపర్‌ఫాస్ట్ రైలుకు తప్పిన ప్రమాదం

**పలాసమ్రుందస (శ్రీకాకుళం జిల్లా), ఏప్రిల్ 8 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా మందస రైల్వేస్టేషన్‌లో సికింద్రాబాద్-హౌరా ఫలక్‌నుమా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదానికి గురైంది. సికింద్రాబాద్ నుంచి హౌరా వెళ్తున్న ఫలక్‌నుమా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు మందస రైల్వేస్టేషన్ దగ్గర ఏ1 భోగికు ఉన్న లింకు తెగిపోవడంతో ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ట్రైను రెండు భాగాలుగా విడిపోయింది. మందస రైల్వేస్టేషన్‌లో ఇంజన్‌తో సహా 15 బోగీలు నిలిచిపోగా కొర్రాయి గేటు-మకరజోల స్టేషన్ మధ్య 8 బోగీలతో వెనక్కి వెళ్లి ఆగింది. ఈ హఠాత్పరిణామానికి భయపడిన ప్రయాణీకులు ఆందోళనకు గురయ్యారు. ప్రయాణీకులకు ఎటువంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న రైల్వే ఇంజనీరింగ్ అధికారులు రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తెగిన బోగికి మరమ్మతులు చేసి వేరొక ఇంజన్‌తో సంటింగ్ చేసి మందస రైల్వేస్టేషన్‌కు తీసుకు వచ్చారు. సుమారు రెండున్నర గంటల పాటు మందస రైల్వేస్టేషన్ దగ్గర రైలు నిలిచిపోవడంతో ప్రయాణీకులు అవస్థలు పడ్డారు. రైల్వే ఇంజనీరింగ్ అధికారులు పునరుద్ధరణ చర్యలు చేపట్టి తెగిపోయిన ఏ1 బోగీని మందసలో విడిచిపెట్టిన అధికారులు మిగతా బోగీలకు సంటింగ్ చేసి రైలును హౌరా వైపు తరలించారు.

## పవన్‌కు ప్రధాని మోదీ ఫోన్... కుమారుడి ఆరోగ్యంపై ఆరా...

**విజయవాడ ఏప్రిల్ 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ ఆరోగ్యంపై ప్రధాని నరేంద్ర మోదీ ఆరా తీశారు. పవన్‌కు ఫోన్ చేసి అతడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సింగపూర్‌లోని ఓ స్కూల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడిన విషయం తెలిసిందే. కాళ్లు, చేతులకు కాలిన గాయాలు కావడంతో ఆస్పత్రిల్లో చికిత్స పొందుతున్నారు. అయితే విశాఖ పర్యటనలో ఉన్న పవన్‌కు ప్రధాని మోదీ ఫోన్ చేసి అతడి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసినట్లు సమాచారం. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ప్రధాని పవన్‌కు ధైర్యం చెప్పినట్లు తెలిసింది. మరోవైపు విశాఖ పర్యటన ముగించుకున్న పవన్ కల్యాణ్ సింగపూర్ బయల్దేరి వెళ్ళారు.. చిరంజీవి దంపతులు సైతం సింగపూర్ బయల్దేరి వెళ్ళారు.. మార్క్ శంకర్‌కు గాయాలైన విషయం తెలియడంతో తెలుగు రాష్ట్రాల సీఎం చంద్రబాబు, రేవంత్ రెడ్డి సహా పలువురు ప్రముఖులు స్పందించారు. పవన్ కుమారుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు.


## అత్యధిక సభ్యత్వాలు చేయించిన తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసీం బేగ్‌కు సన్మానం

**విజయవాడ,ఏప్రిల్ 8,ప్రభాతవార్త** నియోజక వర్గంలో అత్యధికంగా 3400 సభ్యత్వాలు చేయించిన రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు డాక్టర్ వాసీం బేగ్‌ని కృష్ణాజిల్లా ఇంఛార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్,మంత్రి కొల్లు రవీంద్ర,ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ నారాయణరావులు దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ హాసీం బేగ్ పార్టీ కేటాయించిన ప్రతి కార్యక్రమాన్ని డోర్ టు డోర్ సర్వే,ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి,బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ,ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలతో పాటు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు క్రమశిక్షణతో నూటికి నూరు శాతం చేశారని ప్రశంసించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేగంగా వాహనం నడిపినా వీసా రద్దు..

## అమెరికాలో విద్యార్థులకు కొత్త ఆందోళన?

**వాషింగ్టన్, ఏప్రిల్ 8:** అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటారో అర్థంకాని పరిస్థితుల్లో అమెరికాలోని విదేశీ విద్యార్థులు వణికిపోతున్నారు. ఈ నేపథ్యంలో ఓ కథనం ఆందోళనకు గురిచేస్తోంది. చిన్నపాటి ట్రాఫిక్ ఉల్లంఘనకు పాల్పడి నోటీసులు అందుకున్నా సరే వీసా రద్దు వంటి కఠిన శిక్ష ఎదురవుతున్నట్లు ఈ కథనం పేర్కొంది. భారత్ సహా విదేశీ విద్యార్థుల వీసాలు రద్దు అవుతున్న ఘటనలు పెరుగుతున్నాయని పలు అమెరికా కళాశాలలు పేర్కొన్నారు. వారిలో చాలామందికి క్యాంపస్‌లలో జరుగుతోన్న అనుకూల ఆందోళనలతో ఎలాంటి సంబంధం లేదు. అయినప్పటికీ గతంలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించారనే కారణం చూపించి వీసాలను రద్దు చేసినట్లు ఆ మీడియా కథనం వెల్లడించింది. హార్వర్డ్, స్టాన్‌ఫర్డ్ సహా పలు ప్రముఖ విశ్వవిద్యాలయ అధికారులు ఈ ఆకస్మిక వీసా రద్దుపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఫెడరల్ ఇమిగ్రేషన్ డేటాబేస్‌ను చూసిన తర్వాత ఆ విషయం తమకు తెలిసిందన్నారు. వీసా రద్దుకు సంబంధించిన కారణాలు కూడా ప్రభుత్వం పేర్కొనడం




లేదని చెప్పారు. ప్రభావిత విద్యార్థుల్లో భారతీయులు కూడా ఉన్నట్లు తెలిసింది. ఆన్‌లైన్‌లో గాజా సంబంధిత అంశాలపై మద్దతు తెలిపినందుకు మరికొందరికి స్టూడెంట్ వీసాలు రద్దయ్యాయి. విదేశీ విద్యార్థుల సోషల్ మీడియా ఖాతాలపై అమెరికా నిఘా పెట్టినట్లు ఇటీవల వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేసిన నాటి నుంచి ఇప్పటివరకు వారికి మద్దతుగా ఎవరెవరు పోస్టులు చేశారు. ఎవరు వాటిని లైక్, షేర్ చేశారనే విషయాలు తెలుసుకోవడానికి ఎఐతో స్కాన్ చేస్తున్నట్లు యాక్సియోస్ అనే నివేదిక వెల్లడించింది. విద్యార్థులు వారు చేసిన పోస్టులను తొలగించినప్పటికీ ప్రభుత్వ విభాగాల వద్ద వాటి స్క్రీన్‌షాట్‌లు ఉంటాయని ఆ నివేదిక పేర్కొంది. క్యాంపస్ ఆందోళనల్లో క్రియాశీలంగా వ్యవహరించిన అమెరికాలోని విదేశీ విద్యార్థులకు అక్కడి విదేశాంగ శాఖ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. కేవలం ఆందోళనల్లో పాల్గొన్న వారినే కాకుండా అక్కడి దృశ్యాలను, జాతి వ్యతిరేక సందేశాలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసిన వారిని స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఈ మెయిల్స్ పంపినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే యాక్సియోస్ నివేదిక, తాజా కథనం వెలువడటం చర్చనీయాంశంగా మారింది.

# అమెరికాతో వాణిజ్య యుద్ధానికి చైనా మార్కెట్లు రెడీ?



**బీజింగ్, ఏప్రిల్ 8:** నానాటికీ వాణిజ్య యుద్ధం ముదురుతుండడంతో అమెరికాతో అమీతుమీ తేల్చుకొనేందుకు చైనా మార్కెట్లు, నియంత్రణ సంస్థలు సన్నాహాలు మొదలుపెట్టాయి. తాజాగా ఆ దేశానికి చెందిన ఎన్‌ఎఫ్‌ఆర్‌ఎ (నేషనల్ ఫైనాన్షియల్ రెగ్యులేటరీ అడ్మినిస్ట్రేషన్), పీపుల్ బ్యాంక్ ఆఫ్ చైనా (పిబిసి), ప్రభుత్వ రంగంలోని ప్రధాన పెట్టుబడి సంస్థలు మంగళవారం ఉదయం కీలక నిర్ణయం తీసుకొన్నట్లు గ్లోబల్ టైమ్స్ పత్రిక పేర్కొంది. దేశంలోని క్యాపిటల్ మార్కెట్‌కు బలమైన మద్దతు ఇవ్వనున్నాయి. మంగళవారం ఉదయం నుంచి ఎన్‌ఎఫ్‌ఆర్‌ఎ బీమా ఫండ్స్ ఈక్విటీ పెట్టుబడులపై ఓ నోటీసు జారీ చేసింది. దీని ప్రకారం ఆ ఫండ్స్ మరింత మొత్తాలను స్టాక్‌మార్కెట్లలో పెట్టుబడి పెట్టేందుకు అవకాశం లభించింది. దీంతో వాస్తవిక ఆర్థిక వ్యవస్థకు మరిన్ని నిధులు అందుబాటులోకి వస్తాయి. దేశంలోకి ఇటీవల అభివృద్ధి చెందుతున్న వ్యూహాత్మక సంస్థల్లో పెట్టుబడులను ఇవి ప్రోత్సహిస్తాయని భావిస్తున్నారు.

మరోవైపు పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా కూడా స్టాక్ మార్కెట్ స్థిరీకరణ నిధి ఏర్పాటుకు అవసరమైన సొమ్మును ది సెంట్రల్ హుయ్‌జిన్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్‌కు ఇచ్చేందుకు ముందుకొచ్చింది. ఈ సంస్థ చైనా ప్రధాన భూభాగంలోని కంపెనీల షేర్లను కొనుగోలు చేయనుంది. ఈ విషయాన్ని మంగళవారం పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా ప్రకటించింది.

**ట్రంప్..తప్పు మీద తప్పు చేస్తున్నావ్ : బీజింగ్ హెచ్చరిక:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తప్పు మీద తప్పు చేస్తున్నారని చైనా విమర్శించింది. ఆయన ప్రపంచ వాణిజ్య యుద్ధంలో అవకాశాలు వెతుక్కొంటున్నారని అభిప్రాయపడింది. చైనా ప్రభుత్వం అమెరికా వస్తువులపై విధించిన సుంకాల ఉపసంహారణకు ట్రంప్ 48 గంటల డెడ్‌లైన్ విధించిన నేపథ్యం లో చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ తాజాగా ఓ ప్రకటన విడుదల చేసింది. 'మాపై టారిఫ్‌లు పెంచుతామని అమెరికా బెదరించడం తప్పు మీద తప్పు. ఇది అమెరికా బ్లాక్‌మెయిల్ విధానాలను మరోసారి బహిర్గతం చేసింది. చైనా వీటిని ఏమాత్రం పట్టించుకోదు. తన దారికి రావాలని అమెరికా పట్టుబడితే చివరి వరకు పోరాడుతుంది. అమెరికా ఏకపక్షంగా విధించిన అన్ని పన్నులను తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. చైనా సార్వభౌమత్వం, అభివృద్ధి ప్రయోజనాలు, భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రతిఘటన చర్యలు తీసుకుంటాం. ఇందుకు మాకు పూర్తి హక్కుంది' అని ఆ ప్రకటనలో పేర్కొంది.

అమెరికా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని చైనా ఇటీవల నిర్ణయించిన విషయం తెలిసిందే. అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భగ్గుమన్నారు. ఏప్రిల్ 9 నుంచే 50 శాతం ప్రతీకార సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. ఆ దేశంతో చర్చలు కూడా నిలిపివేస్తామని తేల్చి చెప్పారు.

# టిఎంసిలో రచ్చకెక్కిన విభేదాలు: మమతకు తలపోటు తెస్తున్న నేతలు!

**కోల్‌కతా, ఏప్రిల్ 8:** తృణమూల్ కాంగ్రెస్‌లోని అంతర్గతపోరు రచ్చకెక్కింది. లీకైన విడియోలు వాట్సాప్‌చాట్‌లను బిజెపి షేర్‌చేయడంతో నేతలమధ్య ఘర్షణ బయటకు వచ్చింది. కమలం పార్టీ ఐటి సెల్ ఇన్‌ఛార్జి అమిత్‌మాలవీయ వాటిని షేర్‌చేసారు. ఎన్నికలసంఘం కేంద్ర కార్యాలయం వద్ద సీనియర్ ఎంపి కల్యాణ్ బెనర్జీ, మరో ఎంపిమధ్య ఈ గొడవ జరిగినట్లు తెలుస్తోంది. మాలవీయ పేర్కొన్న దాని ప్రకారం ఒక ప్రజంటేషన్‌ను ఇవ్వడానికి తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిదుల బృందం ఈసీ కార్యాలయానికి వెళ్లింది. ఈసీ ఆఫస్‌కు వెళ్లడానికిముందు వినతి పత్రంపై సంతకాలు చేసేందుకు ఒకసారి సమావేశం కావాలని పార్టీ ఆదేశాలు ఇచ్చింది. కానీ ఆ ఎంపి సమావేశానికి రాకుండానేరుగా ఈసీ వద్దకువెళ్లారు. ఇది ఇద్దరు ఎంపిలమధ్య గొడవకు దారితీసింది. ఆ ఘర్షణను ఆపేందుకు పోలీసులు



జోక్యంచేసుకోవాలని పిలిచేవరకూ వెళ్లింది. బిజెపి షేర్ చేసిన విడియోలో కల్యాణ్‌బెనర్జీ మరో ఎంపిపై ఆగ్రహంతో ఊగిపోతున్నట్లుగా ఉంది. ఇదంతా పబ్లిక్‌ప్లేస్ కాసనత సంయమనం పాటించండి అని అక్కడున్న టిఎంసి నేత డెరెక్ ఓబ్రెయిన్ సర్దిచెప్పే ప్రయత్నంచేసినా ఫలితం లేకపోయింది. ఆతర్వాత ఎంపిలు బెనర్జీ, కీర్తి ఆజాద్ చాటింగ్ చేసారు. ఇక మాలవీయ షేర్‌చేసిన చాట్ ప్రకారం ఎఐటిసి ఎంపి 2024 పేరిట ఉన్న వాట్సప్‌గ్రూప్‌లో కల్యాణ్ బెనర్జీ కీర్తి ఆజాద్ మధ్య వాగ్వాదం నడిచింది. వారి చాటింగ్‌లో ఒక మహిల ప్రస్తావన కూడా వచ్చింది. సీనియర్ ఎంపి ప్రవర్తన కారణంగా పార్లమెంటు మహిళా సభ్యురాలు ఆగ్రూప్‌నుంచి ఎగ్జిట్ అయినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై టిఎంసినేత సౌగతారాయ్ స్పందించారు. ఇలాంటివి జరిగి ఉండాల్సింది కాదు.ప్రతిపార్టీ అంతర్గత గోప్యతను కాపాడుకోవాలి. ఈ గొడవ జరిగినపుడు నేను అక్కడ లేను. కానీ మహువా కన్నీళ్లుపెట్టుకోవడంచూసాను. కల్యాణ్ ప్రవర్తనపై పార్టీలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతోంది. అని రాయ్ తెలిపారు. కల్యాణ్‌తో జరిగిన వాగ్వాదంలో ఉన్న మరో ఎంపి మహువా మెయిత్రా అని తేలింది. ఈ మొత్తం ఎపిసోడ్ ఈ లీక్స్‌పై టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ తీవ్రంగా కలతచెందారని వ్యక్తిగతంగా ఈ అంశాన్ని పరిశీలిస్తున్నారని తెలుస్తోంది. దీనికి సంబంధించి మీడియాలో ఎలాంటి ప్రకటనలు చేయద్దని నేతలకు ఆదేశాలు అందాయి. ఇదిలా ఉంటే వాట్స్‌చాట్‌లలోపేర్కొన్న మహిళ ఎవరో తెలియాల్సి ఉందని మాలవీయ తన పోస్టులో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే వక్ఫ్‌బిల్లుపై గతంలో జరిగిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ సమావేశంలో కూడా కల్యాణ్ నిగ్రహాన్ని కోల్పోయిన సంగతి తెలిసిందే.ఆయనకు బిజెపి ఎంపి అభిజిత్ గంగోపాధ్యాయకు మధ్య వాగ్వాదం జరగ్గా తీవ్రఆగ్రహానికి గురైన టిఎంసిఎంపి పక్కనే ఉన్న గాజు వాటర్ బాటిల్‌ను పగలగొట్టారు. దీనితో ఆయన చేతికి గాయం కూడా అయింది.

# టీచర్ నియామకాల్లో సిబిఐ దర్యాప్తు అవసరంలేదు..

## మమతకు ఊరటనిచ్చిన సుప్రీం ఉత్తర్వులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:**పశ్చిమబెంగాల్ రాజకీయాలను కుదిపివేసిన ఉపాధ్యాయనియామక కుంభకోణం వ్యవహారంలో మమతా బెనర్జీ ప్రభుత్వానికి సక్వల్ప ఊరట లభించింది. ఈ కేసులో సిబిఐ దర్యాప్తునిమిత్తం హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో కొన్నింటిని సుప్రీంకోర్టు తాజాగా పక్కనపెట్టింది. అదనపు పోస్టుల సృష్టిపై రాష్ట్రకేబినెట్ తీసుకున్న నిర్ణయంలో సిబిఐ దర్యాప్తు అవసరం లేదని స్పష్టంచేసింది. నిపుణులతోచర్చలుజరిపిన తర్వాతే బెంగాల్ విద్యాశాఖ ఈ అదనపు పోస్టులను సృష్టించింది. దీనికి గవర్నర్‌నుంచి ఆమోదం లభించింది. అలాంటప్పుడు ఇందులో న్యాయపరమైన జోక్యం అవసరం లేదని ప్రధాన న్యాయమూర్తి సంజీవ్‌ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం వెల్లడించింది.అయితే టీచర్ల నియామకాల్లో ఇతర అవకతవకలకు సంబంధించిన



ఇతర అంశాలు ఆరోపణలపై సిబిఐ దర్యాప్తు కొనసాగుతుందని కోర్టు వెల్లడించింది. ప్రభుత్వ ప్రయోజిత ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతలులకు ఉపాధ్యాయులతోపాటు గ్రూప్‌సి, గ్రూప్‌డి స్టాఫ్ సిబ్బంది నియామకాలకోసం 2016లో బెంగాల్ సర్కారు రాష్ట్రస్థాయి సెలక్షన్ పరీక్ష నిర్వహిం చింది. 24,650ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్‌మెంట్ పరీక్షకు 23 లక్షల మందికిపైగా హాజరయ్యారు. అనంతరం ఇందులో ఎంపికప్రక్రియ చేపట్టి 25,753 మందికి అపాయింట్‌మెంట్ లెటర్లు అందచేసారు. అయితే ఖాళీలు ఉన్న సంఖ్యకంటే ఎక్కువమందిని ఎంపికచేయడంపై వివాదం రాజుకుంది. ఉద్దేశ్యపూర్వకంగానే అదనపు పోస్టులను సృష్టించి అక్రమ నియామకాలు చేపట్టారని ఆరోపణలు వచ్చాయి. దీనిపై విచారణజరిపిన కోల్‌కత్తా హైకోర్టు 2016 నాటికి ఆ నియామక ప్రక్రియ చెల్లదని తీర్పు వెలువరించింది. అంతేకాక ఈ కేసులో రాష్ట్రప్రభుత్వ అధికారుల పాత్రతోపాటు అవకతవకలపై దర్యాప్తుజరపాలని సిబిఐ ఆదేశించింది. దీన్ని సవాల్‌చేస్తూ బెంగాల్‌ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై గతంలో విచారణజరిపిన సర్వోన్నత న్యాయస్థానం సిబిఐ దర్యాప్తుపై స్టే విధించింది. తాజాగా అదనపు ఉద్యోగాల సృష్టిపై దర్యాప్తు అవసరం లేదంటూ తీర్పు వెలువరించింది. ఇప్పటికే 25,753 మంది టీచర్ల నియామకాలు చెల్లవని సుప్రీంకోర్టు గత వారం తీర్పు వెలువరించింది.

# తమిళనాడు గవర్నర్‌పై సుప్రీం సీరియస్

## వీటో అధికారం గవర్నర్‌కు లేదు.. సుప్రీంబెంచ్ స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవిపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. రాష్ట్ర అసెంబ్లీ పంపించిన బిల్లులను తన వద్దనే పెట్టుకుని వీటో అధికారం గవర్నర్‌కు లేదని సుప్రీంకోర్టు తన తీర్పులో స్పష్టంచేసింది. జస్టిస్ జెబి పార్దీవాలా, ఆర్ మహాదవేన్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం తీర్పు వెలువరించింది. తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి చర్యలు అక్రమం అని పేర్కొన్న కోర్టు ఆయన వద్ద బిల్లులకు గవర్నర్ తప్పనిసరి అనుమతి ఇవ్వాలని,అయితే బిల్లుల్లో వైరుధ్యం ఉంటే దాన్ని తిరస్కరించాలని కోర్టు పేర్కొంది. తమిళనాడు శాసనసభ పంపించిన పది బిల్లులను గవర్నర్ రిజర్వులో పెట్టుకోవడం అక్రమం అని న్యాయవ్యతిరేకమైనదని అందుకే ఆచర్యలను పక్కన పెడుతున్నామని ఆ బిల్లులను గవర్నర్‌కు సమర్పించిన నాటినుంచి వాటికి క్లియరెన్స్ దక్కినట్లు కోర్టుప్రకటించింది. తమ బిల్లులకు గవర్నర్ అనుమతి ఇవ్వడంలేదని తమిళనాడు ప్రభుత్వం దాఖలుచేసిన పిటిషన్‌పై కోర్టు తాజా ఆదేశాలు జారీచేసింది.పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో గవర్నర్లు చాలా చురుకుగా పనిచేయాలని కోర్టు పేర్కొంది. ఓ స్నేవహితుడిగా మార్గదర్శిగా, తత్వవేత్తగా గవర్నర్ పనిచేయాలని కోర్టు సూచించింది.రాజకీయ ప్రేరణతో ఆయన పని చేయకూడదని ధర్మాసనం హితవు పలికింది. సమస్యలు పరిష్కరించడంలో గవర్నర్ ఒక దూతలా ఉండాలని ఉత్ప్రేరకంగా పనిచేయాలని కోర్టుచెప్పింది. రాజ్యాంగ విలువల్ని గవర్నర్లు రక్షించాలని కోర్టుతెలిపింది. 2020నుంచి 2023వరకూ సుమారు 12 బిల్లులను తమిళనాడు అసెంబ్లీ గవర్నర్ అనుమతికోసం పంపించింది. కానీ గవర్నర్ ఆ బిల్లులను నిరవధికంగా వాయిదావేసారు. దీనితో ఆ బిల్లుల అనుమతి కోరుతూ తమిళనాడు సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే 2023 నవంబరులో రెండుబిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించగా మరో 10బిల్లులు గవర్నర్‌వద్దనే ఉండిపోయాయి. అయితే కొన్నిరోజుల వ్యవధిలో మళ్లీ ఆ పదిబిల్లులను రాష్ట్రశాసనసభలో పాస్‌చేయించారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ అనుమతి కోరుతున్నట్లు తమిళనాడు సర్కారుతన పిటిషన్‌లో సుప్రీంకు వివరించింది.



# హింగోలి జిల్లాలో 13వేల మందికి పైగా కేన్సర్

**ముంబయి, ఏప్రిల్ 8:** కేన్సర్ కేసులను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించేందుకు మహారాష్ట్రలో నిర్వహించిన సర్వేలో ఆందోళనకర విషయం వెలుగులోకి వచ్చింది. సంజీవని అభియాన్ పేరిట హింగోలి జిల్లాలో స్థానిక యంత్రాంగం నిర్వహించిన డ్రైవ్‌లో 13,500 మంది మహిళల్లో కేన్సర్ అనుమానిత లక్షణాలు కనిపించాయి. 7000 మందిలో సర్వైకల్ కేన్సర్, 3500 మందికి రొమ్ముకేన్సర్, 2000 మందిలో నోటికేన్సర్ అనుమానిత లక్షణాలను గుర్తించినట్లు కలెక్టర్ అభినవ్‌గోయల్‌మీడియాతో వెల్లడించారు. మరికొందరిలో ఇతర కేన్సర్ లక్షణాలు కనిపించాయన్నారు. ఈ డ్రైవ్‌లో భాగంగా జిల్లాలోని 3.5 లక్షలమంది మహిళలపై సర్వేజరిగింది.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దీనిని ప్రారంభించామన్నారు. ప్రస్తుతంస్క్రీనింగ్ ముగిసిందని తర్వాత పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. నిపుణులు శిక్షణ పొందిన వైద్యబృందం పర్యవేక్షణలో ఈప్రక్రియను చేపట్టామని కలెక్టర్ తెలిపారు.

# నేటి నుంచి సీమాంధ్ర మీదుగా హుబ్లీ-కతిహార్ మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 8,ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ సీమాంధ్ర మీదుగా హుబ్లీ-కతిహార్-హుబ్లీ మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హుబ్లీ నుంచి కతిహార్ వెళ్లే నెంబర్ 07325ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 9(నేటి) నుంచి 30వరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం 3.15గంటలకు హుబ్లీ నుంచి బయలుదేరి శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు కతిహార్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కతిహార్ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 07326ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 12నుంచి మే 3వరకు ప్రతి శనివారం మధ్యాహ్నం 2.30గంటలకు కతిహార్ నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 10.50గంటలకు హుబ్లీ చేరుకుంటుంది.



# బంగ్లాదేశ్‌కు తిరిగొస్తా.. అందుకే దేవుడు బతికించాడు

## మాజీ ప్రధాని షేక్ హసీనా

**ఢాకా, ఏప్రిల్ 8:** బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా మళ్లీ దేశానికి తిరిగి రానున్నారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా వెల్లడించారు. సోషల్ మీడియా వేదికగా అవామీ లీగ్ పార్టీ కార్యకర్తలతో జరిగిన సంభాషణ సందర్భంగా హసీనా హామీ ఇచ్చారు. బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ తీవ్ర విమర్శలు చేశారు. 'ఏదో ఒకకారణం వల్లే ఆ దేవుడు నన్ను ఇంకాబతికించాడు. అవామీ లీగ్ పార్టీ సభ్యులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకున్న వారికి తగిన బుద్ధి చెప్పే రోజు వస్తుంది. తప్ప కుండా న్యాయం జరుగుతుందన్న విశ్వాసం ఉం చండి. నేను త్వరలోనే బంగ్లాదేశ్‌కు తిరిగి వస్తాను' అని షేక్ హసీనా భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మహమ్మద్ యూనస్‌పై మండి పడ్డారు. 'యూనస్‌కు ప్రజలంటే ప్రేమ లేదు. అధిక వడ్డీకి రుణాలుఇచ్చి ఆయన విదేశాల్లో విలాసవంతమైన జీవితం గడిపి వచ్చారు. ఆ సమయంలో ఆయన తీరును అర్థం చేసుకోలేక పోయాం. అతడికి దేశం ఎంతో సహాయం చేసింది' అని అన్నారు.

**బంగ్లాలో ఎన్నో నేరాలు:** 'యూనస్ వల్ల దేశ ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు. అతడికి అధికారంపై వ్యామోహం మాత్రమే ఉంది. వారి సారథ్యంలో బంగ్లా ప్రస్తుతం ఉగ్రవాద దేశంగా మారింది. మన నాయకులు, కార్యకర్తలను దారుణంగా హత్య చేశారు. పోలీసులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కళాకారులు ఇలా ఎంతోమందిని లక్ష్యంగా చేసుకున్నారు. ప్రస్తుతం దేశంలో ఎన్నో అత్యాచారాలు, హత్యలు, దొంగతనాలు జరుగుతున్నాయి. కానీ, మీడియాకు చెందిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకుంటారనే భయంతో ఈ నేరాలు బయటకు రావడం లేదు' అని తాత్కాలిక ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు.

**వారికి శిక్ష తప్పదు:** తన తండ్రి బంగ్లాదేశ్ తొలి అధ్యక్షుడు షేక్ ముజిబర్ రెహమాన్ సహా తన కుటుంబం మొత్తం హత్యలకు గురైన సంఘటనలను షేక్ హసీనా గుర్తు చేసుకున్నారు. 'ఒక్క రోజులోనే నా తండ్రి, తల్లి, సోదరుడిని కోల్పోయాను. నాడు వారు మమ్మల్ని దేశంలోకి రానివ్వలేదు. మీ సొంత వారిని కోల్పోయి ఇప్పుడు మీరంతా అనుభవిస్తున్న బాధను నేను అర్థం చేసుకోగలను. నా ద్వారా మీ అందరికీ మంచి చేయాలని ఆ భగవంతుడు కోరుకుం టున్నాడేమో. అందుకే నన్ను ఇంకా రక్షిస్తున్నాడు. నేను తిరిగి వచ్చాక అన్యాయం చేసిన వారందరికీ కఠిన శిక్ష అమలు చేస్తా' అని హసీనా ప్రతిన బూనారు.



# మా భూభాగంలోకి కిమ్‌జోంగ్ సైన్యం చొరబాటు: దక్షిణ కొరియా ఆరోపణ

**సియోల్, ఏప్రిల్ 8:** ఉత్తర కొరియా సైన్యంపై హెచ్చరికల కాల్పులు జరిపినట్లు దక్షిణ కొరియా వెల్లడించింది. సరిహద్దులోని తూర్పు భూభాగంలో కిమ్ సైన్యం ఉల్లంఘనకు పాల్పడిందని ఆరోపించింది. ఈ క్రమంలో హెచ్చరికలు చేయడంతో పాటు వార్నింగ్ షాట్‌లు ఇచ్చామని దాంతో 10 మంది కిమ్ సైనికులు తిరిగి వారి భూభాగంలోకి వెళ్లిపోయారని తెలిపింది. ఉత్తరకొరియా కార్యకలాపాలను నిశితంగా గమనిస్తున్నామని వెల్లడించింది. ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య ఉన్న సైనికరహిత ప్రాంతంలో ఉల్లంఘనలు తరచూ వెలుగు చూస్తూనే ఉన్నాయి. గతజూన్‌లోనూ కిమ్ సైన్యం సరిహద్దుఉల్లంఘనకు పాల్పడింది. అయితే, శత్రుసైన్యం ఉద్దేశపూర్వకంగా చొరబడలేదని దక్షిణ కొరియా అధికారులు ధ్రువీకరించడంతో ఎటువంటి ఉద్రిక్తతలు తలెత్తలేదు. ఇక తాజా చొరబాటు వెనుక ఉద్దేశంపై మాత్రం స్పష్టత రాలేదు.

ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు సాయం చేస్తున్న ఉత్తర కొరియా అటు అణ్వాయుధ ప్రయోగాలను ముమ్మరంగా కొనసాగిస్తూనే ఉంది. అణు నిరాయుధీకరణ చర్చలను పునఃప్రారంభించాలని అమెరికా, దక్షిణ కొరియాలు పిలుపునిస్తున్నప్పటికీ కిమ్ మాత్రం వాటిని పెడచెవిన పెడుతున్నట్లు కనిపిస్తోంది. కిమ్ తనకు మిత్రుడని, దౌత్య సంబంధాలు మెరుగుపరిచేందుకు ఆయనతో భేటీ కావడానికి సిద్ధంగా ఉన్నానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెబుతున్నప్పటికీ ఉత్తర కొరియా నుంచి ఎటువంటి స్పందన లేదు.

# మీరట్ హత్యకేసులో నిందితురాలు గర్భవతి

## నిర్ధారించిన మీరట్ ఆసుపత్రి వైద్యులు

**మీరట్, ఏప్రిల్ 8:** మర్చంట్‌నేవీ అధికారి సౌరభ్ రాజ్‌పుత్ హత్యకేసులో నిందితురాలు ఆతడి భార్య ముస్కాన్ రస్తోగి గర్భం దాల్చినట్లు వైద్య పరీక్షల్లో తేలింది. దీనిపై బాధిత కుటుంబం స్పందించింది. ఒకవేళ ఆ బిడ్డ సౌరభ్‌కు చెం దినది అయితే దత్తత తీసుకుంటామని వెల్ల డించారు. ఆమె గర్భం దాల్చిన సంగతి మాకు తెలిసింది. ఒక వేళ బయోలాజికల్‌గా కడుపులోని బిడ్డ మా సోదరుడికి చెందిందే అయితే పుట్టినతర్వాత దత్తత తీసుకునేందుకు మా కుటుంబం సిద్ధంగా ఉందని అన్నారు. ఆ బిడ్డను పెంచుకునేందుకు మా అందరికీ ఇష్టమే అని సౌరభ్ సోదరుడు మీడియాకు తెలిపాడు. కాగా ప్రేమించి పెళ్లాడిన భర్తను ప్రియుడి సాయంతో కట్టుకున్న భార్యే దారుణంగా హత్యచేసి ముక్కలు చేసిన ఘటన సంచలనం కలిగించింది. ప్రస్తుతం జైలుశిక్ష అనుభవిస్తున్న నిందితురాలు ముస్కాన్‌కు ఇటీవల వైద్యపరీక్షలు నిర్వహిస్తే ఆమె గర్భం దాల్చినట్లు తేలింది. సిఎంఓ డాక్టర్ అశోక్ కటారియా స్వయంగా వెల్లడించారు. గర్భం దాల్చిన సంగతి నిందితురాలికి తెలిపారా అన్న ప్రశ్నపై ఫలితాలు వచ్చిన సమయంలో ఈ విషయాన్ని ఆమెకు తెలియజేసారని అనుకుంటున్నా. కానీ అల్ట్రాసౌండ్ రిపోర్టు వచ్చిన తర్వాతనే ఈ విషయాన్ని జైలు అధికారులు నిందితురాలికి అధికారికంగా తెలియజేస్తారని తెలిపారు. సౌరభ్ రాజ్‌పుత్ హత్య కేసులో నిందితులయిన ముస్కాన్ రస్తోగి, ఆమె ప్రియుడు సాహిల్ శుక్లాలు జైలులో ఉన్నారు. నిందితుడిని కలిసేందుకు ఆతడి బామ్మ వస్తున్నారని కానీ ముస్కాన్‌ను కలిసేందుకు ఎవరూ రావడంలేదని జైలు అధికారులు తెలిపారు. ఈ క్రమంలోనే ఆమె గర్భం దాల్చిన విషయం వెలుగులోకి వచ్చింది.




# న్యూఢిల్లీ డిఆర్‌ఎం కార్యాలయంపై సిబిఐ పంజా

## సీనియర్ డిఇఇ సహా మరో ఇద్దరు ఎస్ఎస్ఇలు అరెస్టు

## సోదాల్లో రూ.63.85లక్షల నగదు, రూ.3.46కోట్ల బంగారం,కీలకపత్రాలు స్వాధీనం



సిబిఐ దాడుల్లో బయటపడిన నగదు, బంగారు ఆభరణాలు



**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 8,ప్రభాతవార్త:** నార్థన్ రైల్వే న్యూఢిల్లీ డిఆర్ఎం కార్యాలయంపై సిబిఐ పంజా విసిరింది. ఈ దాడుల్లో రైల్వేకి చెందిన ఒక సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్,మరో ఇద్దరు సీనియర్ సెక్షన్ ఇంజనియర్లు సిబిఐ వలలో చిక్కడంతో డిఆర్ఎం కార్యాలయంలో విషాద చాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే. నార్థన్ రైల్వే న్యూఢిల్లీ డివిజన్‌లో విద్యుత్ విభాగానికి చెందిన పనులను అప్పగించేందుకు గుత్తేదారును సంబంధిత విభాగం అధికార యంత్రాంగం రూ.7లక్షల లంచాన్ని డిమాండ్ చేశారని బాధిత గుత్తేదారుడు సిబిఐని ఆశ్రయించడంతో కేసు నమోదు చేసి సదరు గుత్తేదారుడు ఇచ్చిన ముందస్తు పక్కా సమాచారంతో బాధిత కాంట్రాక్టర్ రూ.7 లక్షల లంచాన్ని ఇస్తుండగా సిబిఐ చాకచక్యంగా వలపన్ని రెడ్ హ్యాండెడ్‌గా సీనియర్ డిఇఇ సహా మరో ఇద్దరు ఎస్ఎస్ఇలను అరెస్టు చేసింది. ఇదే సమయంలో తొమ్మిది వేర్వేరు ప్రాంతాల్లో వీరికి చెందిన నివాసాలలో ఏకకాలంలో దాడులు చేసి సోదాలు నిర్వహించగా రూ.63.85లక్షల నగదు, సుమారు రూ.3.46కోట్ల విలువైన బంగారం(రూ.96.26లక్షల బంగారు ఆభరణాలు), ఆస్తులకు సంబంధించిన కీలక పత్రాలు, మొబైల్ ఫోన్లు,ల్యాప్‌టాపులు,ఈకేసుకు సంబంధించిన కీలక పత్రాలు,హార్డ్ డిస్క్‌లు సీనియర్ డిఇఇ భార్య నిర్వహించే(చెందిన) లాకర్‌లో రూ.2.5కోట్ల విలువైన బంగారు బిస్కెట్లు సోదాల్లో స్వాధీనం చేసుకున్నట్లు సిబిఐ వర్గాలు తెలిపాయి.

ఈ కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతోందని వారు పేర్కొన్నారు.

# 8 నెలల్లో రూ.20 కోట్లతో మునిసిపాలిటీ అభివృద్ధి

## నర్సీపట్నంలో రెండో రోజు 9 వర్కులకు శంకుస్థాప



విశాఖపట్నం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

నర్సీపట్నం మునిసిపాలిటీ పరిధిలో రెండో రోజు శంకుస్థాపనలు జోరుగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి పాల్గొన్నారు. శారద నగర 16వ వార్డులో రెండు వర్కులకు రూ.21.02 లక్షలు, బంగారు రాజు 21వ వార్డులో మూడు వర్కులకు రూ.10.09 లక్షలు, వెంకినాయుడుపేట 22వ వార్డులో ఒక వర్కుకు రూ.7.68 లక్షలు, బొంతు వీధి 23వ వార్డులో మూడు వర్కులకు రూ.21.52 లక్షలు కేటాయించి, మొత్తం తొమ్మిది వర్కులకు రూ.60.31 లక్షల విలువైన సిసి రోడ్లు, సైడ్ కాలువల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పద్మావతి ని మహిళలు పూల దండలు, హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. వార్డుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, వాటిని పరిష్కరించేందుకు వెంటనే అధికారులకు సూచనలు ఇచ్చారు. మునిసిపాలిటీ అభివృద్ధిలో గత 8 నెలల్లో రూ.20 కోట్ల మేర పనులు చేపట్టిన ఘనత స్పీకర్ అయ్యన్నపాత్రుడు కే దక్కుతుందని పద్మావతి తెలిపారు. అనుభవం ఉన్న నాయకుడు ఎలాంటి అభివృద్ధిని సాధించగలడో ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారని పేర్కొన్నారు. శంకుస్థాపన చేసిన నాలుగు వార్డులకు 8 నెలలలో సుమారు రూ.1.38 కోట్లు సభాపతి అయ్యన్నపాత్రుడు మంజూరు చేశారని వివరించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచార సమయంలో తాము ప్రతీ వార్డులో సమస్యలను నోట్స్ చేసి పెట్టుకున్నామని, ఇప్పుడు అవి పరిష్కార దశలోకి వచ్చాయని తెలిపారు. మున్సిపాలిటీని భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజల ఋణం తీర్చుకోవడం తమ లక్ష్యమని, గత ప్రభుత్వంలా కేవలం శిలాఫలకాలికే పరిమితం కాకుండా, వచ్చే ఐదేళ్లలో పూర్తిస్థాయి అభివృద్ధి అందిస్తామని స్పష్టం చేశారు. గత పాలకులు అభివృద్ధిని విస్మరించి స్పీకర్ అయ్యన్నపాత్రుడు ని విమర్శించడానికే పరిమితమయ్యారని విమర్శించారు. గతంలో మున్సిపల్ కౌన్సిలర్గా గెలిచి నాలుగేళ్ల కాలంలో నర్సీపట్నంలోని ఏ వార్డులోనూ అభివృద్ధి పనులు చేయించలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబం ప్రతి ఒక్కరు నర్సీపట్నం అభివృద్ధి కోసం కృషి చేస్తారని, రాబోయే నాలుగేళ్లలో మట్టి రోడ్డు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు ఇంచార్జ్ నాగేంద్ర రాజు, 21వ వార్డు ఇంచార్జ్ జాలమురి రాజ్‌కుమార్, 22వ వార్డు కౌన్సిలర్ పెదిరెడ్ల దివ్య, 23వ వార్డు కౌన్సిలర్ నేరెళ్ల చంద్రిక, టీడీపీ నాయకులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టీడీఆర్ బాండ్లు వద్దు...నగదు ముద్దు

## నిర్వాసితుల రాస్తారోకో

అనకాపల్లి, ఏప్రిల్ 8, ప్రభాత వార్త :

టి డి ఆర్ వార్డులో వద్దని నగదు లోనే తమకు ఏర్పాటు చేయాలని అనకాపల్లి టూ అచ్యుతాపురం రోడ్డు విస్తరణ నిర్వాసితులు మంగళవారం తిమ్మరాజు పేట గ్రామంలో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. నిర్వాసితులకు టీడీఆర్ బాండ్లు వద్దు....నగదు ముద్దు అంటూ నినాదాలు చేశారు. కొంతసేపు రాస్తారోకో నిర్వహించి అనంతరం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో తమ డిమాండ్ల ను వివరించారు. గతంలో నిర్వాసితులకు నగదు చెల్లిస్తామన్న అధికారులు ఇపుడు టీడీఆర్ బాండ్లు ఇస్తామని చెప్పడం సరికాదని అన్నారు. విస్తరణలో ఇండ్లు, షాపులు కోల్పోయినవారికి నగదు అవసరం అన్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలంటే నగదు అవసరమని అన్నారు. రోడ్ విస్తరణ లో స్థలాలు కోల్పోయిన వారంతా పేద వర్గాలకు చెందిన వారు కావడం వలన పరిహారంగా నగదు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమరశెట్టి శ్రీనివాసరావు, కాండ్రేగుల జగన్, కర్రి అప్పారావు, బ్రహ్మాజీ, తిమ్మరాజు పేట గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గీతం లో అంతర్జాతీయ య్యోగా దినోత్సవం

## 74వ కౌంట్‌డౌన్ డే

విశాఖపట్నం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

భారత ప్రభుత్వం యొక్క ఆయుష్ మంత్రిత్వ శాఖకు చెందిన మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా మంజూరు చేసిన ప్రతిష్ఠాత్మక "100 డేస్, 100 సిటీస్, 100 ఆర్గనైజేషన్స్" యోగా ప్రాజెక్ట్‌లో భాగంగా, 2025 అంతర్జాతీయ యోగా దినోత్సవానికి 74వ కౌంట్‌డౌన్ దేను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఆయుష్ ప్రాంతీయ డైరెక్టర్ డాక్టర్ ఝాన్సీ రాణి, గీతం ప్రో వైస్–చాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు, రిజిస్ట్రార్ డి. గుణశేఖరన్, గీతం అప్లైడ్ సైకాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ కార్యక్రమ కోఆర్డినేటర్ డాక్టర్ కె. సునీత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో యోగా విలువను విశ్లేషించారు. య్యోగా శిక్షకురాలు డాక్టర్ స్వప్న మరియు ఐదుగురు యోగా ఉపాధ్యాయులు యోగా సాధనల ప్రదర్శన చేశారు. యోగా ఆధారిత పాఠశాల అయిన రామా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు ఆధునిక యోగా ఆసన ప్రదర్శన చేశారు. అలాగే, యోగా కాన్షియస్ ట్రస్ట్ ఉపాధ్యక్షుడు మరియు రామా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ రవీంద్రనాథ్ యోగా గురించి సంక్షిప్త ఉపన్యాసాలు ఇచ్చారు. ఈ యోగోత్సవంలో 600కి పైగా మంది, విద్యార్థులు, అధ్యాపకులు, యోగా సాధకులు మరియు అనేక యోగా కేంద్రాలు, భారత నేవీ, ఎన్ సి సి, ఎన్ఎస్ఎస్, ఆయుష్ శాఖ, అంగన్వాడి మరియు ఆశా కార్యకర్తలు, బి ఎం హెచ్ ఓ, ఇతర స్థానిక ప్రభుత్వ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. గీతం అధ్యాపకులు విద్యార్థులతోపాటు ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్స్, సిల్వర్ ఓక్స్ స్కూల్, విశాఖ వాలీ స్కూల్, గాయత్రి విద్యా పరిషత్, రామా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ వంటి సంస్థలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యాయి. యోగా చార్ట్ ప్రదర్శనను యోగా కాన్షియస్‌నెస్ ట్రస్ట్‌తో కలిసి నిర్వహించగా, యోగా యొక్క సమతుల్యం మరియు ఆనందాన్ని ప్రోత్సహించే పాత్రపై చాలా మందికి ఆసక్తి కనబరిచారు. ఈ యోగోత్సవం ఆయుష్ మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించబడింది మరియు ప్రత్యక్ష ప్రసారమైంది, దీనివల్ల మరింత మందిని యోగా యొక్క సమగ్ర ఆరోగ్య ప్రయోజనాలపై ప్రేరేపించడానికి అవకాశం కలిగింది.

# గంజాయి సమాచారం టోల్ ఫ్రీ నంబరు 1972కు తెలియజేయాలి

అనకాపల్లి, ఏప్రిల్ 8, ప్రభాత వార్త :

గంజాయి కి సంబంధించిన సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నంబరు 1972 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టరు వారి అధ్యక్షతన, జిల్లా పోలీసు సూపరింటెండెంటు తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో పోలీస్, సెబ్, ఆర్.టి.సి, వైద్య ఆరోగ్య శాఖ, అటవీ శాఖ, కోస్ట్ గార్డ్, మెరైన్, జీఆర్పీ, మత్స్య శాఖల అధికారులతో జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ కమిటీలో గల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గంజాయి రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, వసతిగృహాలలో సంబంధిత ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, వార్డెన్స్ విద్యార్థులతో ఈగల్ క్లబ్ లు ఏర్పాటుచేయాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాలలో ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. గంజాయి వినియోగం, అమ్మకాలు జరిగే సమాచారం వెంటనే తెలియజేయాలన్నారు. 1972 టోల్ ఫ్రీ నంబరుపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలని, సమాచారం అందించిన వారి వివరాలు ఎవరికి తెలియదనే విషయంపై భరోసా కల్పించాలని, ఎక్కడైనా గంజాయికి సంబంధించిన కార్యకలాపాలు జరుగుతున్నట్లయితే అధికారులకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విమానాశ్రయాలు పోర్టులలో దిగుమతులు, వచ్చే ప్రయాణీకులను తనిఖీ చేయ్యాలని, ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. జిల్లా పోలీసు సూపరింటెండెంటు తుహిన్ సిన్హా మాట్లాడుతూ గంజాయి నిరోధానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. పోలీసు, ఎక్సైజ్ శాఖలు తనిఖీలు నిర్వహించి రోజువారీగా కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. తాటిపర్తి, కోనాం, డౌనూరు, భీమవరం మరియు శ్రీరాంపురం లలో శాశ్వత చెక్ పోస్ట్ లు, 38 వాహన తనిఖీ పాయింట్లు ఏర్పాటు చేయడం జరిగిందని నిరంతర నిఘా, సిసి కెమెరాలతో పర్యవేక్షణ చేయడం జరుగుతుందని, పటిష్టమైన నిఘా, తనిఖీలతో జిల్లా మీదుగా గంజాయి రవాణా అరికట్టగలిగినట్లు తెలిపారు. రైల్వేల ద్వారా ఎక్కువగా రవాణా జరుగుతున్నదని, ఏజెన్సీ ప్రాంతాలనుండి వచ్చే రైళ్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అనుమానితులను తనిఖీచెయ్యాలని తెలిపారు. గంజాయి నిరోధానికి రూపొందించిన నెలరోజుల ప్రత్యేక ప్రణాళిక ప్రకారం మొదటి వారంలో పోలీసు, ఆరోగ్య మరియు సంక్షేమ శాఖల ద్వారా ప్రజలనుండి గంజాయికి సంబంధించిన సమాచారం సేకరించడం జరుగుతుందని, సేకరించిన సమాచారాన్ని రెండవ వారంలో కేటగిరివారీగా క్రోడీకరించుకోవడం జరుగుతుందని అన్నారు. పాఠశాలలు, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, మూడవవారంలో గంజాయి కార్యకలాపాలపై పత్యేక ఆపరేషన్లు నిర్వహణ, హై రిస్క్ ప్రాంతాలలో సిబ్బందిని, నిఘా పెంచడం జరుగుతుందని తెలిపారు. నాలుగవ వారంలో కమిటీలో గల సభ్యులతో సమావేశం ఏర్పాటుచేసి తీసుకున్న చర్యలపై సమీక్షించుకొని, తదుపరి తీసుకోవలసిన చర్యలపై అభిప్రాయాలు తీసుకొని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్.టి.ఆర్. జిల్లా ఆసుపత్రి లో 15 బెడ్స్ తో రి–అడిక్షను సెంటరు ఏర్పాటు చేయడం జరిగిందని, దాని ద్వారా మత్తుకు అలవాటు పడిన వారికి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటివరకు 42 కేసుల్లో 178 నిందితులను గుర్తించడం జరిగిందని, వీరిలో 132 మందిని అరెస్టు జరిగిందని, ఇద్దరిపై పి.డి.యాక్ట్ నమోదు ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, 3090 కేజీల గంజాయి, 53 వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సమావేశం అనంతరం 1972 టోల్ ఫ్రీ నంబరుపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించే ప్రచార పోస్టరు ను విడుదల చేసారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్.పి. ఎం.దేవప్రసాద్, రెవిన్యూ డివిజినల్ అధికారులు వి.వి.రమణ, షేక్ ఆయిషా, ఎన్డిపిసి సెల్ ఇనస్పెక్టరు గఫూర్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె. రాజేశ్వరి, డ్రగ్ కంట్రోల్ సహాయ సంచాలకులు ఎస్.విజయ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహనరావు, జిల్లా ప్రజారవాణాఅధికారి కె.పద్మావతి ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు

# దివ్యాంగులకు మరింత అవకాశం కల్పించాలి

విశాఖపట్నం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

దివ్యాంగుల సమస్యల పరిష్కరించడంతోపాటు వివిఎంఆర్డిఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న దుకాణాలకు ముందు వరుసలో వారికి ప్రాధాన్యత కల్పించాలని దివ్యాంగుల మహాసేన , పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వి.ఎం.ఆర్.డి ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ ను కోరారు. విశాఖపట్నంలోని ఉన్నటువంటి దివ్యాంగుల సమస్యలను వి ఎం ఆర్ బి ఏ షాపులలో కేటాయింపు జరిగినపుడు ముందు వరుసలో ఉన్నటువంటి షాపులను కేటాయించవలసింది కోరడం జరిగింది. పారా ఒలంపిక్స్ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొన్న విశాఖపట్నం, పారా క్రీడాకారులు ఉన్నటువంటి విశాఖపట్నంలో పారా షుటింగ్ లో వెనకబడినందుకు గల కారణాలను అసోసియేషన్ సభ్యులు వివరించడం ద్వారా ప్రణవ్ గోపాల్ తక్షణమే స్పందించి షుటింగ్ కావలసిన క్రీడ సామగ్రిని ఏర్పాటు చేసేందుకు వి.ఎం.ఆర్.డి.ఏ ద్వారా లేదా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పి 4 కార్యక్రమంలో భాగంగా షుటింగ్ కావాల్సిన (రైఫిల్,గన్, పిస్టల్ ) స్పాన్సర్లు ఏర్పాటు చేసి పారా షుటింగ్ క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా అవకాశం కల్పిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు దివ్యాంగుల మహాసేన ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు వి రామస్వామి , పారా స్పోర్ట్స్ విశాఖపట్నం అధ్యక్షులు డాక్టర్ సీతల్ మదన్ , సభ్యులు జ్యోతి ,టి.రాము తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయండి

విశాఖపట్నం , ఏప్రిల్ 8 ప్రభాతవార్త

హనుమాన్ విజయోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 12 న నిర్వహిస్తున్న హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన ఛాంబర్ లో జరిగిన కార్యక్రమంలో బైక్ ర్యాలీ, హనుమాన్ శోభాయాత్ర గోడ పత్రిక ను ఆవిష్కరించారు. శనివారం మధ్యాహ్నం నుంచి జరిగే బైక్ ర్యాలీలో పెద్ద ఎత్తున హనుమాన్ భక్తులు పాల్గొనాలని కోరారు. అదే రోజున సాయంత్రం బీచ్ రోడ్ లో జరిగే శోభాయాత్ర లో నగర వాసులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా బీజేపీ అధ్యక్షులు పరశురామ రాజు, కమిటీ సభ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కనుల విందుగా సింహాద్రి అప్పన్న కళ్యాణం

సింహాచలం ప్రభాత వార్త ఏప్రిల్ 8...

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. సింహాచలంలో కొలువుదీరిన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారికి వార్షిక కల్యాణం మహోత్సవాన్ని నేడు చైత్ర శుద్ధ ఏకాదశి రోజున అంగరంగ వైభవంగా వైదిక స్వాములు జరిపించారు . .వార్షిక కల్యాణం ఉత్తర రాజగోపురం నకు ఎదురుగా గల కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసే భారీ వేదిక మీద పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారము వైదికులు శాస్త్రోత్తముగా ఈ కళ్యాణాన్ని నిర్వహించారు.గోవిందరాజు స్వామి శ్రీదేవి భూదేవిల ఉత్సవ మూర్తులను శోభయమానముగా అలంకరించి వేదికపై అధిష్ఠంపచేసి విష్వక్సేన పూజ పుణ్యా వచనము యజ్ఞోపవీతాధారణ జీలకర్ర బెల్లం మాంగల్య ధారణ తలంబరాలు తదార ఘటాలు ఈ ఉత్సవంలో భక్తులకు ఆనందపరిచారు .కొట్నాల ఉత్సవము ద్వారా వీధుల్లో రథోత్సవాన్ని నిర్వహిం చారు. ఈ రథోత్సవానికి దేవస్థానం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కళ్యాణ అనంతరం భక్తులకు ముత్యాల తలంబ్రాలు అందజేశారు. కళ్యాణికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఈవో కే సుబ్బారావు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు

# నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి మరింత అభివృద్ధి చేస్తా

## స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

విశాఖపట్నం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి మరింత అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. నర్సీపట్నం ఎన్టీఆర్ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశం మంగళవారం ఆసుపత్రి మీటింగ్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి సభాపతి అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, డి.సి.హెచ్.ఓ డాక్టర్ శ్రీనివాసరావు, డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ జ్యోతి, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుధా శారద, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ సూర్యచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నాతవరం మండలం గునుపూడి ప్రభుత్వ ఆసుపత్రికి ఎన్ఆర్ఐ వెంకట్ రామదాస్ వారి తల్లి లక్ష్మీ రామదాసు గారి పేరుతో రూ. 1.30 లక్షల విలువైన వైద్య పరికరాలను స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా స్థానిక నాయకులకు అందజేశారు. అదేవిధంగా సీఎంఆర్ అధినేత మా ఊరి వెంకటరమణ రెండు లక్షల రూపాయల విలువైన బెడ్ షీట్స్‌ను నర్సీపట్నం సీఎంఆర్ మేనేజర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, సి.ఎస్.ఆర్. గ్రాంట్ ద్వారా సుమారు 35 లక్షల రూపాయల విలువైన అత్యాధునిక అంబులెన్స్‌ను మంజూరు చేసినందుకు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ కు కృతజ్ఞతలు తెలిపారు. నర్సీపట్నం హాస్పిటల్‌కు సంబంధించిన నిధులపై డిసిహెచ్ఓ శ్రీనివాస్ ని అడగగా, ప్రస్తుతం రూ. 70 లక్షల నిధులు ఉన్నాయని ఆయన తెలిపారు. హాస్పిటల్ అభివృద్ధికి ఆ నిధులను వినియోగించాలని కమిటీకి స్పీకర్ సూచించారు. కొత్తగా నిర్మించిన భవనానికి సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడం వల్ల విద్యుత్ బిల్లుల భారం తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. హౌస్ కీపింగ్ సక్రమంగా జరగడం లేదని ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో, తగిన చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. న్యూ బోర్న్ కేర్ యూనిట్‌లో సిబ్బంది మంజూరుకు సంబంధించిన ఆదేశాలు జారీ చేశారు. పాత భవనంలో ఉన్న త్రాగునీటి బోర్ వెల్ పనిచేయకపోవడం వల్ల మరో బోర్ తవ్వించాలని చర్చించారు. అలాగే, పోస్టుమార్టం గదిని పాత భవనానికి మార్చాలని సూచించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వేడి నీటి గీసర్లను సోలార్ ఆధారంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు సలహా ఇచ్చారు. అదేవిధంగా, మండలాల స్థాయిలో ప్రాథమిక కేంద్రాల్లో అత్యవసర చికిత్సల కోసం ప్రత్యేక గదులు ఏర్పాటు చేసి, మూడు నుంచి నాలుగు మంచాలు, అవసరమైన పరికరాలు సి.ఎస్.ఆర్. ఫండ్స్ ద్వారా ఏర్పాటు చేస్తామని తెలిపారు. నాతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసిస్ట్ జాగరాపు వెంకటరావుపై వస్తున్న ఫిర్యాదులపై డి.ఎం.హెచ్.ఓ 24 గంటల్లో చర్యలు తీసుకోవాలని స్పీకర్ ఆదేశించారు. ఆశా వర్కర్లు ప్రభుత్వ ఆసుపత్రికి తక్కువగా డెలివరీ కేసులు పంపించి, ప్రైవేట్ హాస్పిటల్స్‌కు తరలిస్తున్నట్టు ఆరోపించారు. గత సంవత్సరం 398 డెలివరీ కేసులు, ఈ సంవత్సరం 498 కేసులు నర్సీపట్నంలోని ప్రముఖ ప్రైవేట్ హాస్పిటల్స్ అయిన వెంకటేశ్వర హాస్పిటల్, లైఫ్ లైన్ హాస్పిటల్ లకు వెళ్లినట్టు గౌరవ స్పీకర్ వివరించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ మండలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఎప్పుడైనా సందర్శించారా అని ప్రశ్నించిన స్పీకర్, కనీసం మూడు నెలలకోసారి ప్రతి కేంద్రాన్ని సందర్శించాలని స్పష్టంగా తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు, మండలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వాటర్ వరల్డ్ లో బాలుడి మృతి

విశాఖపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్‌లో వాటర్ వరల్డ్‌లో బాలుడు మృతి చెందిన ఘటన విశాఖలో మంగళవారం జరిగింది. విషయం తెలుసుకుని ప్రవేట్ ఆసుపత్రికి బాలుడి మృతి చెందినట్టు ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతుడు రిషి (7) గా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు. బాలుడి మృతిపై బంధువులు ఆందోళనకు దిగారు.

**బాలుడి మృతిపై సీబీఐ విచారణ చేపట్టాలి : ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు డిమాండ్**

పోర్ట్ స్టేడియం విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ వాటర్ వరల్డ్ లో బాలుడు మృతి జరిగిన దుర్ఘటనపై సీబీఐ విచారణ చేయాలని ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు డిమాండ్ చేశారు. విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ వాటర్ వరల్డ్ లో మృతి చెందిన బాలుడు బంధువులను విష్ణుకుమార్‌రాజు కేజీహెచ్ మార్చురీ వద్ద పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో కూడా ఈ యాజమాన్యం భద్రత ప్రమాణాలు పాటించడం లేదని ఆరోపణలు వచ్చాయిని గుర్తు చేశారు. పై ప్రమా విషయానిన పోర్ట్ చైర్మన్ దృష్టికి కేంద్ర మంత్రులు దృష్టికి కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. గతంలో పోర్ట్ స్టేడియంలో కార్టింగ్ కి వెళ్లి తమ మనమరాలు రోడ్డు పై పడిపోయి 45 రోజులు మంచంపై ఉందని ఆ సమయంలో మా వారిదే పొరపాటు అయి ఉండోచ్చని తాను ఆ ఘటనపై స్పందించలేదన్నారు. యాజమాన్యము సేఫ్టీ ప్రికాషన్స్ అద్భుతముగా చేస్తున్నామని చెప్పారని, చిన్న పిల్లలు ఆనందానికి ఆడుకోవడానికి వస్తున్నారని సరి%య%ట్నన జాగ్రత్తలు తీసుకోమని చెప్పానని తెలిపారు. సోమవారం జరిగిన ఘటనలో చిన్నారి చావుకు కారణం విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ యాజమాన్యం మాత్రమే అని స్పష్టం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే మెఆటార్ సైకిల్ పై ట్రీట్మెంట్ నిమిత్తం తీసుకువెళ్లగా అప్పటికే చిన్న మృతి చెందడం జరిగిందన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించకుండా డబ్బు ఆపేక్ష లక్ష్యంగా యాజమాన్యం పసిపిల్లల ప్రాణలతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. వేసవి సెలవుల్లో పిల్లలు మృత్యుకూపంలోకి వెళ్లే అవకాశం ఉందని కాబట్టి కలెక్టర్ స్పందించి వెంటనే విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ మూసివేయాలని కోరారు. భద్రతా ప్రమాణాలు లేని స్పోర్ట్స్ క్లబ్ లపై రాష్ట్ర ప్రభుత్వం, యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు.

# అగ్ని ప్రమాదానికి గురైన పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్

**చేతులు, కాళ్ళకు గాయాలు... ఆసుపత్రిలో చికిత్స**

**మన్యంలో పర్యటన ముగిసిన తరవాత పవన్ కల్యాణ్ సింగపూర్ పయనం**

విశాఖపట్నం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్ లో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో చిక్కుకున్నాడు. మార్క్ శంకర్ చదువుకుంటున్న పాఠశాలలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో చేతులు, కాళ్ళకు గాయాలయ్యాయి. అదే విధంగా ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లిపోవడంతో ఇబ్బందులకు లోనయ్యాడు. మార్క్ శంకర్ ను ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్ కి ఈ విషయం తెలిసింది. పర్యటన నిలుపుదల చేసి సింగపూర్ వెళ్లాలని అధికారులు, నాయకులు సూచించారు. 'అరకు సమీపంలోని కురిడి గ్రామం సందర్శిస్తానని ఆ గ్రామ గిరిజనులకు నిన్న మాట ఇచ్చానని%ూ% ఆ గ్రామం వెళ్ళి వారితో మాట్లాడి అక్కడి సమస్యలు తెలుసుకొంటాన'ని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అదే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభానికి ఏర్పాట్లు చేసినందున వాటిని పూర్తి చేసి వెళ్తానని తెలిపారు.

# సుంకరమెట్టలో ఉడెన్ బ్రిడ్జ్ ప్రారంభించిన ఉప ముఖ్య మంత్రి

(7వ పేజీ నుంచి తరువాయి)



కార్పోరేషన్ చైర్మన్ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావుతో కలసి కాఫీ తోటల్లో మొక్కలు నాటిన ఉప ముఖ్యమంత్రి అనంతరం కాఫీ తోటల మధ్య ఆ వంతెనపై కెనోపీ వాక్ ప్రారంభించారు. ఉడెన్ బ్రిడ్జ్ పై నడుస్తూ ఆద్యంతం కాఫీ తోటలను పరిశీలిస్తూ అటవీశాఖ నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిల్వర్ ఓక్ చెట్ల మధ్య వేసిన కాఫీ మొక్కలు, ఎత్తయిన మొక్కలపైకి పాకిన మిరియాల పంటల సాగుపై ఆరా తీశారు. వంతెనపై ఏర్పాటు చేసిన ట్రీడెక్స్, పక్షి గూడు ఆకారంలో ఏర్పాటు చేసిన బర్డ్ నెస్ట్ లను ఆసక్తిగా తిలకిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు. ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన ఫోటో గ్యాలరీని తిలకించారు. ఎకో టూరిజం అభివృద్ధికి అటవీశాఖ అధికారులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. కాఫీ తోటల అభివృద్ధి, ఎకో టూరిజం అభివృద్ధికి సంబంధించి అధికారులకు సూచనలు చేశారు. ఇలాంటి ప్రాజెక్టులు మరిన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సందర్భంగా అరకు డిలైట్ కాఫీ బ్రాండ్ ప్రోమోషన్ తో పాటు సుంకరమెట్ట ఎకో టూరిజం పోస్టర్లు, బ్రోచర్లను ఉప ముఖ్యమంత్రి వర్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సంస్థ వీసీ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ కజూరియా, విశాఖ రీజన్ ఫారెస్ట్ చీఫ్ కర్జర్వేటర్ డాక్టర్ జ్యోతి తుల్లిమెల్లి, జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్, గ్రామ సర్పంచ్ గెమ్మిలి చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

(7వ పేజీ నుంచి తరువాయి)

ఏప్రిల్ 26వ తేదీ వరకు ఏడాదిపాటు ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ విజన్ ను వీసీ జీపీ రాజశేఖర్ ఆవిష్కరించారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఎంతో చరిత్ర కలిగిన ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఘనంగా నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. విశ్వవిద్యాలయానికి పూర్వవైభవం తీసుకురావాలన్నారు. క్యూఎస్ ర్యాంకింగ్స్ లో ఆంధ్ర యూనివర్సిటీ టాప్–100లో స్థానం పొందడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలోనే యూనివర్సిటీల్లో ఖాళీలను భర్తీచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్(ఏపీఎస్ సీహెచ్ఈ) ఛైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి, కాలేజియేట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నారాయణ భరత్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# మద్దిగ్రామ రైతుసేవా కేంద్రంలో చోడిపంట కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎంపీపీ రాంబాబు.





పద్మనాభం,ఏప్రిల్ 8, ప్రభాతవార్త :

మండలంలో మద్దిగ్రామ రైతుసేవా కేంద్రంలో అధికారులు మంగళవారం ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి చోడికొనుగోలు కేంద్రంను ఎంపీపీ కె.రాంబాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ చోడిపంట పూర్తయిన నెలరోజులలో కొనుగోలు కేంద్రంను ఏర్పాటు చేయడం వల్ల రైతులకు ఎటువంటి ప్రయోజనం లేదని,నెల రోజుల ముందు పెడితే రైతులు లాభం పొందేవారని అన్నారు. మూడు మండలాలకు ఇదే కొనుగోలు కేంద్రం అవడం వల్ల మిగిలిన రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వందకేజీల బస్తా రేటు 4296 రూపాయలని ,అలాగే గోనె సంచులను అధికారులు ఉచితంగా ఇస్తారన్నారు.అయితే ప్రభుత్వం కార్యక్రమానికి టీడీపీ నాయకులు నాగు మరకొందరు కార్యకర్తలు పార్టీ కండువాలను వేసుకురావడంపై ఎంపీపీ అభ్యంతరం తెలిపారు. ఈ విషయంపై ఎంపీపీకి,టీడీపీ కార్యకర్తల మధ్య వాగ్వివాదం నెలకొంది. ఈ కార్యక్రమంలో జెడి అప్పలస్వామి, సివిల్ సప్లై డిఎం శ్రీలత, ఎ.ఒ.సింహాచలం పాల్గొన్నారు.

# కార్పొరేషన్ల రుణాలకు దరఖాస్తుల వెల్లువ



గాజువాక,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :

నిరుద్యోగులకు కేంద్ర ప్రభుత్వం అందించే కార్పొరేషన్ల రుణాల కోసం గాజువాక జీవీఎంసీ పరిధిలో సుమారు 3వేలు మంది నిరుద్యోగులు మంగళవారం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారు. జీవీఎంసీ జోన్–6కార్యాలయంలో జీవీఎంసీ సిబ్బందితో దరఖాస్తుదారుల నుండి ఆన్ లైన్ దరఖాస్తులను స్వీకరించారు. 64, 65, 66వ వార్డులలో అత్యధికముగా 417, 236, 221 మంది దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. దరఖాస్తులు పరిశీలనలో భాగంగా కుల, నివాస, ఆదాయ ధృపత్రాలతో పాటు దరఖాస్తుదారులు నిర్వహించబోయే వ్యాపార వివరాలను దరఖాస్తులు రూపంలో స్వీకరించారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులతో జీవీఎంసీ సిబ్బంది బ్యాంకుల అంగీకార పత్రాలను తీసుకొని అందజేస్తే రుణాలు మంజూరు అవుతాయని తెలియజేయడంతో నిరుద్యోగులు నిరాశగా వెనుతిరిగారు. బ్యాంకుల చుట్టూ తిరిగిన ఫలితం మాత్రం శూన్యం అని పలువురు దరఖాస్తుదారులు ఆందోళన వ్యక్తం చేసారు.

# యువత భవితకు నిర్మాణ్ ఎన్జీఓ హెచ్ అర్ కాన్‌క్లేవ్ అందిస్తున్న సేవలు భేష్...విశాఖ ఎంపీ శ్రీ భరత్





విశాఖపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో నిర్మాణ్ ఎన్జీఓ హెచ్ ఆర్ కాన్‌క్లేవ్ చేస్తున్న కృషి అభినందనీయమని విశాఖ పార్లమెంట్ సభ్యుడు మత్తుకుమిల్లి శ్రీభరత్ కొనియాడారు. "ఇంపాక్ట్ హైరింగ్" కాన్సెప్ట్‌పై ఫోర్ పాయింట్స్ బై షెరాటన్ హొటల్‌లో గ్లోబల్ నాన్‌ప్రాఫిట్ సంస్థ నిర్మాణ్ ఎన్జీఓ హెచ్ అర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఎంపీ శ్రీ భరత్, గౌరవ అతిథిగా విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖ బ్రత బాగ్చి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ భారతదేశం ఒక ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న ఈ సమయంలో, అన్ని వర్గాలకూ సమాన అవకాశాలను కల్పించే విధానాలకు నిర్మాణ్ ఎన్జీఓ హెచ్ అర్ సంస్థ కృషి చెయ్యడాన్ని కొనియాడారు..యువత భవితకు నిర్మాణ్ హెచ్ ఆర్ కాన్ క్లేవ్ చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతోమంది యువకులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తుందనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఈ అవకాశాన్ని యువత అంది పుచ్చుకోవాలని సూచించారు. పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖ బ్రతా బగ్చీ మాట్లాడుతూ "ఉద్యోగం అందరికీ హక్కు అనే విధంగా నిర్మాణ్ సంస్థ అవకాశాలు కల్పించడం అభినందనీయం అని అన్నారు. అలాగే ప్రతీ ఒక్కరికి ఉద్యోగ మోసాలపై అవగాహన పెంచాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు.నిర్మాణ్ ఎన్జీఓ హెచ్ అర్ సంస్థ ఫౌండర్ అండ్ సీఈఓ మయూర్ పట్నాల మాట్లాడుతూ, "ఇంపాక్ట్ హైరింగ్ కేవలం ఉద్యోగావకాశాలు కల్పించడమే కాదని, ప్రతి ఒక్కరికి ఆర్థిక వ్యవస్థలో సమాన భాగస్వామ్యాన్ని కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. ఈ కాన్‌క్లేవ్‌లో ప్యానెల్ చర్చలు, నెట్‌వర్కింగ్ సెషన్లు, భవిష్యత్ హైరింగ్ ధోరణులపై చర్చించడం జరిగిందన్నారు.. ఈ ఏడాదిలో రెండో కాన్‌క్లేవ్‌గా నమోదైన ఈ ఈవెంట్‌కు, 64కి పైగా సంస్థల నుంచి 74 మందికి పైగా హెచ్ ఆర్ ప్రతినిధులు హాజరయ్యారు. ముఖ్యంగా సామాజికంగా వెనుకబడిన వర్గాలకు నైపుణ్యాల ఆధారంగా ఉద్యోగ అవకాశాలను అందించడమే దీని ముఖ్య ఉద్దేశ్యంగా పేర్కొన్నారు.ప్రస్తుతం నిర్మాణ్ ఆర్గనైజేషన్ 9 రాష్ట్రాల్లో 20 ప్రాంతాల్లో 56 స్కిల్ సెంటర్లు నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పత్రా ఇండియా బీపీవో ఎండీ లక్ష్మి ముక్కవిల్లి, ఇన్ఫోసిస్ విశాఖపట్నం డీసీ హెడ్ సురేశ్ నర్రా, ఇన్‌వెస్కో ఇండియా హెచ్ ఆర్ డైరెక్టర్ ప్రత్యూష శర్మ పాల్గొని తమ అనుభవాలు పంచుకున్నారు.

# పీఠం కాపాడుకోవాలని ఒకరు.. దక్కించుకోవాలని మరొకరు

చేసుకోవాలనుకుంటున్నారు. వారి కోరికలు తీర్చకపోతే వేరే పక్షానికి వేరే పక్షానికి ఓటు వేస్తారేమో అని భయపడుతున్నారు. గత ఏడాది జరిగిన సాధారణ ఎన్నికల తర్వాత జీవీఎంసీలో టిడిపి ,జనసేన, బిజెపి లోకి కొంతమంది కార్పొరేటర్లు రావడంతో కూటమి బలం పెరిగింది. ఈ నేపథ్యంలో వైసీపీకి చెందిన మేయర్ , డిప్యూటీ మేయర్ లపై కూటమి కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానానికి ప్రతిపాదించడంతో జీవీఎంసీ రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఈ అంశంపై ఈనెల 19 నిర్వహించే జీవీఎంసీ కౌన్సిల్లో ప్రత్యేక సమావేశాన్ని కి హాజరు కావాలంటూ కార్పొరేటర్లకు అధికారులు సమాచారం అందించారు. 19న జరిగే సమావేశంలో మేయర్‌పై కూటమి కార్పొరేటర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గాలంటే 2/3 వంతు సభ్యులు మద్దతు తెలపాల్సి ఉంటుంది. కౌన్సిల్‌లో కార్పొరేటర్లు 97 మందితోపాటు ఓటుహక్కు కలిగిన ఎక్స్ అఫిషియో సభ్యులు (ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు) 14 మంది ఉన్నారు. వీరిలో కనీసం 74 మంది అవిశ్వాసానికి అనుకూలంగా చేతులెత్తి మద్దతు తెలపాల్సి ఉంటుంది. ఒకవేళ 74 మందికి ఒక్కరు తక్కువైనా సరే అవిశ్వాస తీర్మానం వీగిపోయి తిరిగి హరివెంకటకుమారి మేయర్‌గా కొనసాగుతారు. ప్రస్తుతం కూటమికి కార్పొరేటర్లు, ఎక్స్‌అఫిషియో సభ్యులతో కలిపి 72 మంది సభ్యుల మద్దతు ఉంది. మరో ఇద్దరు సభ్యుల మద్దతు అవసరం. ఇదిలావుండగా కూటమిలో ఉన్న కొంతమంది కార్పొరేటర్లు తమతో టచ్‌లో ఉన్నారని వైసీపీ నేతలు మైండ్‌గేమ్ ఆడుతున్నారు. దీంతో ఎలాగైనా మరో నలుగురు సభ్యుల మద్దతును కూడగట్టుకోవాలని కూటమి నేతలు భావిస్తున్నారు. వైసీపీ నిర్వహిస్తున్న క్యాంపునకు గైర్హాజరైన కార్పొరేటర్లను తమ వైపు తిప్పుకోవడంపై దృష్టిపెట్టారు. ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కుమార్తె , కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంకతోపాటు వైసీపీ నుంచి కార్పొరేటర్లుగా గెలిచిన బెహరా భాస్కరరావు భార్య, కోడలు మద్దతు కోరినట్టు సమాచారం. దీనికి బెహరా భాస్కరరావు కొన్ని డిమాండ్‌లను కూటమి నేతల ముందుపెట్టినట్టు తెలిసింది. తనకు పశ్చిమ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త పదవి ఇస్తే తమ కుటుంబ సభ్యులైన ఇద్దరు కార్పొరేటర్ల మద్దతు ఇస్తామని షరతు పెట్టినట్టు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న జనసేన జిల్లా అధ్యక్షుడు, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్ వచ్చిన తర్వాత దీనిపై స్పష్టత ఇస్తామని కూటమి నేతలు వివరించినట్టు తెలిసింది. అయితే అందుకు జనసేన పార్టీ నేతలు ససేమిరా అంటున్నట్టు ఆ పార్టీ కార్పొరేటర్లు కొందరు చెబుతున్నారు. టీడీపీ నేతకు మేయర్ పదవి దక్కేందుకుగాను వైసీపీ నేతకు తమ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి పదవి ఇవ్వాల్సిన అవసరం లేదని, ఒకవేళ అలా జరగాలంటే తమ పార్టీకి రెండు డిప్యూటీ మేయర్ పదవులను కేటాయించాలని డిమాండ్ చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. మేయర్‌పై అవిశ్వాస తీర్మానానికి సీపీఐ కార్పొరేటర్ స్టాలిన్ మద్దతు ఇస్తారని కూటమి నేతలు ఆశాభావంతో ఉన్నారు. మరోవైపు టీడీపీకి చెందిన కార్పొరేటర్లు పదవులు పొందేది కొందరైతే తమకు కలిగే ప్రయోజనం ఏమిటని నిలదీస్తున్నట్టు సమాచారం. కుటుంబ సభ్యులతో తమను విదేశీ పర్యటనకు తీసుకువెళ్లాలని కోరుతున్నట్టు తెలిసింది. ఇదిలావుండగా వైసీపీ క్యాంపులో ఉన్న కార్పొరేటర్లు కూడా ఆ పార్టీ నేతల ముందు రోజుకొక డిమాండ్ పెడుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. నాలుగేళ్లపాటు మేయర్, డిప్యూటీ మేయర్లు, ఫ్లోర్‌లీడర్లుగా పదవులు అనుభవించారని, ఎంతో కొంత ఆర్థికంగా బలపడ్డారంటూ పరోక్షంగా తమకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని కొందరు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నట్టు తెలిసింది. నాలుగేళ్లు కేవలం కార్పొరేటర్లుగానే ఉండిపోయామని, ఇప్పుడైనా మేయర్‌పై అవిశ్వాసానికి వ్యతిరేకంగా ఓటు వేసేందుకు వీలుగా తమకు రూ.పది లక్షలు చొప్పున ఇవ్వాలని కోరుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. మరికొందరు తిరిగి తమ వార్డులో తమకే పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తామని హామీ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్టు ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇప్పటికే గత 15 రోజులుగా బెంగళూరులో కుటుంబ సభ్యులతోపాటు ఉంచడానికి భారీగా ఖర్చయిందని, మరో కొన్ని రోజులపాటు క్యాంపులో భాగంగా ఇతర రాష్ట్రాల్లో తిప్పాల్సి ఉంది కాబట్టి మరికొంత ఖర్చు అవుతుందని, కాబట్టి అర్థం చేసుకుని పార్టీ నిర్ణయానికి విధేయులుగా ఉండాలని పార్టీ నేతలు హితోపదేశం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కూటమి నేతలు ఏదైనా ఇస్తే కొందరు కార్పొరేటర్లు వారికి అనుకూలంగా ఓటు వేసే అవకాశం లేకపోలేదని వైసీపీ నేతలు ఆందోళన చెందుతున్నారు.



# నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి మరింత అభివృద్ధి చేస్తా..

స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

వివరాలు 6లో..

# సుంకరమెట్టలో ఉడెన్ బ్రిడ్జ్ ప్రారంభించిన ఉప ముఖ్య మంత్రి

**ఎకో టూరిజం ప్రాజెక్టు కింద రూ.19 లక్షలతో చెక్క వంతెన నిర్మాణం**

**ట్రీడెక్స్, బర్డ్ నెస్ట్, వృక్ష జాతుల ఎగ్జిబిషన్ సందర్శన**



**అరకులోయ, అరకు రూరల్, దుంబ్రిగుడ రూరల్ ఏప్రిల్ 08. ప్రభాతవార్త:-**

ఎకో టూరిజం అభివృద్ధిలో భాగంగా అరకు మండలం, సుంకరమెట్ట కాఫీ ఎస్టేట్స్ లో ఏర్పాటు చేసిన చెక్క వంతెనను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ పర్యావరణశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. జిల్లా పర్యటనలో భాగంగా రెండో రోజు సుంకర మెట్టలో రూ.19 లక్షల అంచనా వ్యయంతో కాఫీ తోటల మధ్య నిర్మించిన చెక్క వంతెనను పర్యాటకులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ముందుగా ఫారెస్ట్ డెవలప్మెంట్

తరువాయి 6లో..






# కన్నుల పండుగా సింహాద్రి అప్పన్న కల్యాణం..!

రథంపై స్వామి అమ్మవార్లను దర్శించుకున్న భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు

భక్తుల హరినామస్మరణలతో మారుమ్రోగిన సింహగిరి..

6 లో



## ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను

# ఘనంగా నిర్వహించాలి

**ఏయూకి పూర్వవైభవం తీసుకురావాలి**

**ప్రపంచంలోనే టాప్-100లో ఏయూ నిలిచేలా లక్ష్యంగా పెట్టుకోవాలి**

**ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల నిర్వహణపై మంత్రి నారా లోకేష్ సమీక్ష**

**విశాఖపట్నం ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



ఎంతో ఘన చరిత్ర కలిగిన విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన సహాయ, సహకారాలను అందిస్తామని చెప్పారు. ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల నిర్వహణ, యూనివర్సిటీ అభివృద్ధికి



చేపట్టాల్సిన చర్యలపై వైస్ ఛాన్స్ లర్ జీపీ రాజశేఖర్ తో ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేష్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ ఏడాది ఏప్రిల్ 26వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల ప్రారంభ వేడుకను నిర్వహించనున్నట్లు వీసీ వివరించారు. 1926లో ఆంధ్ర యూనివర్సిటీని స్థాపించారు. 2026,

తరువాయి 6లో..



## 8 నెలల్లో రూ.20 కోట్లతో మునిసిపాలిటీ అభివృద్ధి..

నర్సీపట్నంలో రెండో రోజు 9 వర్కులకు శంకుస్థాప

- వార్త 6లో..

## వాటర్ వరల్డ్‌లో బాలుడి మృతి



- వార్త 6లో..

## గీతం లో అంతర్జాతీయ యోగా దినోత్సవం 74వ కౌంట్‌డౌన్ డే

వార్త 6లో..






## పీఠం కాపాడుకోవాలని ఒకరు..

# దక్కించుకోవాలని మరొకరు..

**మేయర్ అవిశ్వాస తీర్మానంలో మద్దతు కోసం కూటమి, వైసిపి ప్రయత్నాలు**

**ఇదే అదునుగా గొంతెమ్మ కోరికలకు తలలు పట్టుకుంటున్న నేతలు**

**విశాఖపట్నం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

జీవీఎంసీ మేయర్ పీఠాన్ని సాధించుకోవాలని ఎవరి ప్రయత్నం వాళ్ళు చేస్తున్నారు. పీఠం రక్షించుకునే పనిలో ఒకరు ఉంటే వాటిని ఏ విధంగానైనా దక్కించుకోవాలని అడుగులు వేస్తున్నారు. జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్లు పై ఓటమి కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించడం తో కొంతమంది కార్పొరేటర్లు అవకాశాన్ని సొమ్ము

తరువాయి 6లో..



## అగ్ని ప్రమాదానికి గురైన పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్

చేతులు, కాళ్ళకు గాయాలు... ఆసుపత్రిలో చికిత్స

మన్యంలో పర్యటన ముగిసిన తరవాత పవన్ కళ్యాణ్ సింగపూర్ పయనం

6 లో..



## హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయండి

- మిగతా 6 లో..



## దివ్యాంగులకు మరింత అవకాశం కల్పించాలి

- మిగతా 6 లో..



## టీడీఆర్ బాండ్లు వద్దు... నగదు ముద్దు

## నిర్వాసితుల రాస్తారోకో

వివరాలు 6లో..




## గంజాయి సమాచారం టోల్ ఫ్రీ నంబరు 1972కు తెలియజేయాలి

జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

కఠిన చర్యలతో జిల్లాలో గంజాయి కట్టడి

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

6 లో..



# వంట గ్యాస్ మంట

**వంట గ్యాస్ సిలిండర్ ధర రూ.50 పెంపు - సామాన్య, పేద ప్రజలపై మరింత భారం**



**విశాఖపట్నం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

తక్షణమే రద్దు చెయ్యాలని గ్యాస్ బండ నెత్తిన పెట్టుకొని ప్రజలు మోయలేని భారంగా ఉందని, కట్టెల పొయ్యితో టీ కాసి సిపిఐ విన్నుత్న నిరసన దేశవ్యాప్తంగా వంట గ్యాస్ సిలిండర్ ధరలను కేంద్ర ప్రభుత్వం భారీగా పెంచడాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకించింది. మంగళవారం విశాఖ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్ బండ మోయలేని భారంగా ఉందని కట్టెల పొయ్యితో టీ కాసి విన్నుత్న నిరసన చేపట్టింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు మాట్లాడుతూ గృహావసరాలకు వినియోగించే 14.2 కిలోల ఎల్పీజీ గ్యాస్ బండపై రూ.50 చొప్పున పెంచడంవలన పేద ప్రజలపై మరింత భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వంట గ్యాస్ ధరలు పెంపుతో సాధారణ వినియోగదారులు, ఉజ్వల పథకం లబ్ధిదారులు ఒక్కో బండపై అదనంగా రూ.50 చెల్లించాల్సి ఉంటుందన్నారు. వెంటనే పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని%ఎ% డిమాండ్ చేశారు. ఇంకో పక్క జాతీయ బ్యాంకులలో రుణాలు తీసుకొని ఎగొట్టే కార్పొరేట్లకు లక్షల కోట్లు రూపాయలు రుణ మాఫీలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం సమాన్యులపై బారాలు వెయ్యడం అన్యాయమని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ విమల, ఎస్ కె రెహమాన్, పి చంద్రశేఖర్,ఎం మన్మధరావు, జి రాంబాబు, సి ఎన్ క్షేత్రపాల్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు జెడి నాయుడు, ఎ దేముడమ్మ, జి జయ, పి సూర్య పద్మ, బి పుష్పలత, ఎన్ నాగభూషణం, పి గోవింద్, ఆడారి ఆదినారాయణ, ఎం శ్రీనివాసరావు, జె అన్వేషి, రాంప్రభు, హేమంత్, అభి తదితరులతో పాటు మహిళలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సిఆర్ఓ జాతీయ అధ్యక్షులు నవీన్ శర్మను మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీనివాస్ కేఎన్ఆర్



**గాజువాక,ఏప్రిల్ 8,ప్రభాతవార్త:**

న్యూఢిల్లీ కన్నట్ ప్లేస్ వెస్టన్ కోర్టు లో వినియోగదారుల హక్కుల సంస్థ జాతీయ అధ్యక్షులు నవీన్ శర్మను ఆంధ్ర రాష్ట్ర సిఆర్ఓ సంస్థ రాష్ట్ర అధికార ప్రతినిధి కరణంరెడ్డి నరసింగరావు రాష్ట్ర అధ్యక్షులు గొర్లె శ్రీనివాసనాయుడు బృందం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఆంధ్రాలో సంస్థ తరపున అందిస్తున్న సేవలను ఆయనకు వివరించారు. ఇటీవలే కూటమి ప్రభుత్వంలో జీఓ నంబర్ 44 ద్వారా మల్టీ ప్లెక్సులు ,షాపింగ్ మాల్స్ లో నిబంధనలు ప్రకారం వినియోగదారులకు ఉచితంగా పార్కింగ్ సదుపాయం కల్పించామని చెప్పారు. సంస్థ తరపున ఉచితంగా అందిస్తున్న సేవలను రాష్ట్ర వ్యాప్తంగా అందరికీ తెలిసే విధంగా వాడవాడలా అవగాహన సదస్సులు నిర్వహించాలని నవీన్ శర్మ సూచించారు. మే నెలలో విశాఖపట్నం రావాలని కోరారు. కార్యక్రమంలో సిఆర్ఓ నేషనల్ ఆఫీసు సెక్రటరీ దీపక్ వర్మ , కార్యవర్గ సభ్యులు సునీల్, సతీష్ , బొత్స దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శేరీఖండం, రెడ్డపల్లి గ్రామాలకు తాగునీటిని అందించకపోతే సహించేదిలేదు.





**పద్మనాభం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

: మండలంలో శేరీఖండం, రెడ్డిపల్లి గ్రామాలకు వచ్చేనెలలో తాగునీటిని కల్పించకపోతే సహించేదిలేదని ఎంపీపీ కె.రాంబాబు ఆర్.డబ్ల్యు.ఎస్.శాఖ అధికారులు,కాంట్రాక్టర్లు , ఆర్.అండ్.బి.శాఖ అధికారులను హెచ్చిరించారు. మంగళవారం ఎంపీపీ ఆధ్వర్యంలో మండల పరిషత్ సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ పి.చిన్నారావు మాట్లాడుతూ ఈ గ్రామాల గుండా రోడ్డు నిర్మించినపుడు పైపులైను తవ్వేయడంతో గత రెండు సంవత్సరాల నుండి గ్రామాలకు చుక్కతాగునీరు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీపి రాంబాబు మాట్లాడుతూ వచ్చేనెలలో ఈ రెండు గ్రామాలలో ఊరిపండగ ఉందని,ఈ నేపథ్యంలో రానున్న బందువులకు, చుట్టాలకు తాగునీటిని కల్పించకపోతే సహించేదిలేదని మండిపడ్డారు. అలాగే శేరీఖండం గ్రామంలో పల్లె పండుగ పథకంలో బాగంగా సిసి రోడ్లను నేటివరకు నిర్మించ లేదని చిన్నారావు అన్నారు. అలాగే గందవరం గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను తమకు తెలియకుండా చేస్తున్నారని సర్పంచ్ మురళీరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గిరిబాబు, వైస్ ఎంపీపీ రాజేశ్వరి, ఎండిఒ విజయకుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్. చంద్రశేఖర్ రావు

**భీమునిపట్నం ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**





విశాఖపట్నం జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డా. చంద్రశేఖర రావు పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్టివలస ను మంగళవారం సందర్శించారు. ఈ పాఠశాల పిఎం శ్రీ పాఠశాలగా ఎంపికైనందున పీఎం శ్రీ నిధులతో జరుగుతున్న ప్లే ఫీల్డ్స్ యొక్క అభివృద్ధి పనులను చూసి ఆయన సంతృప్తి వ్యక్తంచేశారు. పాఠశాలలో ఉన్న కంప్యూటర్ ల్యాబ్ మరియు డబ్ల్యూఎన్ఎస్ ఆర్గనైజేషన్ ద్వారా వచ్చిన ల్యాబ్ ఎక్విప్మెంట్ ను చూసి దీనిపై అవగాహన ఎంతవరకు ఉందో అని డబ్ల్యు.ఎన్.ఎస్ సంస్థ సూపర్వైజర్ తో ఆయన చర్చించారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న %బాూ% 2 ఎగ్జామ్ జరుగుతున్న తరగతి గదులను, పాఠశాలలో అమలయ్యే కార్యక్రమాల గురించి అక్కడివారిని అడిగి తెలుకున్నారు. చివరిగా అక్కడ పనిచేస్తున్న డొక్కా.సీతమ్మ ను మధ్యాహ్న బడి భోజనం నుఏ విధంగా చేస్తుందో ఆయన పరిశీలించారు. ఈ పాఠశాల సందర్శన పూర్తి అయిన తరువాత జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల చిట్టి వలసను కూడా ఆయన సందర్శించి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో పాఠశాల అభివృద్ధి పనుల గురించి చర్చించడం జరిగింది. ఆ పాఠశాల ఆవరణంలో ఉన్న టైపు-4 కేజీబీవీ సందర్శించి దానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కేజీబీవీ బిల్డింగ్ లో రన్ అవుతున్న డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ తో ఆయన మాట్లాడి వచ్చే అకడమిక్ ఇయర్ కి ఈ కేజీబీవీ అందుబాటులోకి వస్తుందనీ కావున ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోగలరని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ ఎం ఓ లక్ష్మీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ఎస్.సూర్యనారాయణ , జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్.రోజామణి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్టివలస పిడి.వెంకటరెడ్డి , సైట్ ఇంజనీర్ మహాలక్ష్మి , సి ఆర్ పి.త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ బాయి అప్పలస్వామి మృతి



**పద్మనాభం,ఏప్రిల్ 8, ప్రభాతవార్త :**

మండలంలో విలాసఖానపాలెం గ్రామంలో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ ఎంపీటీసీ, సీనియర్ వైసీపీ నాయుకుడు బాయి అప్పాలస్వామి మంగళవారం మృతి చెందారు.అయితే మృతుడు అప్పలస్వామి 2006 వ సంవత్సరంలో బాందేవుపురం ఎంపీటీసీ స్థానానికి అప్పట్లో కాంగ్రెస్ ఎంపీటీసీగా పోటీచేసి గెలుపొందారు.ఆతరువాత వైసీపీలో చదవ చేరారు. ఈయన మృతిపట్ల ఎంపీపీ కె.రాంబాబు, మండల వైసీపీ అధ్యక్షుడు లక్ష్మణరావు, నాయకులు బోని సన్యాసినాయుడు సంతాపం వ్యక్తం చేశారు.

## రోడ్డు వెడల్పు పనులు నిలుపుదల చేయాలని ఆందోళన

**తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా**



**ఆనందపురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

మండలంలోని వేముల వలస పంచాయితీ పరిధిలోని భీమిలి క్రాస్ రోడ్డు నుంచి భీమునిపట్నం గొల్లలపాలెం వరకు చేయనున్న రోడ్డు వెడల్పు పనులు నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు, రైతులు ఆనందపురం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం భీమిలి డివిజన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ మెట్రోపాలిటన్ రీజినల్ డెవలప్ మెంట్ మాస్టర్ ప్లాన్ లో భాగంగా ఇటీవల భీమిలి క్రాస్ రోడ్డు నుంచి గొల్లలపాలెం వరకు 200 అడుగులు రోడ్డు వెడల్పు చేయడానికి మాస్టర్ ప్లాన్ రూపొందించారు. పరిసర ప్రాంత ప్రజలకు పబ్లిక్ నోటీసులు కూడా జారీ చేశారు. కాగా 200 అడుగుల వెడల్పున రోడ్డు అవసరం లేదని స్థానిక ప్రజలు, రైతులు తెలుపుతున్నారని వివరించారు. భీమిలి క్రాస్ రోడ్డు నుంచి రోడ్డుకు ఇరువైపుల గల బొడ్డపాలెం, గొల్లలపేట, మన్యాలపేట తదితర ప్రాంతాలలో సుమారుగా 200 కుటుంబాలు చిన్న షాపులు నిర్వహించి జీవనం కొనసాగిస్తున్నారని చెప్పారు. రోడ్డు వెడల్పు పనులు వలన వాళ్లందరూ ఉపాధి కోల్పోయి రోడ్డును పడతారన్నారు. గతంలో ప్రకటించిన మాదిరిగా 100 అడుగులు లోపు వెడల్పు ఉండాలని ప్రజలు రైతులు కోరుతున్నారని చెప్పారు. స్థానికుల ఆందోళనకు మద్దతుగా సిపిఎం పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసిల్దార్ ఎల్. చైతన్య కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ భీమిలి జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి, ఐద్వా నాయకులు కే నాగరాణి, ఆర్ వీరన్న ఎస్ శంకర్, జి.రమణి సిహెచ్ అమ్మాజీ, బి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వండర్ కిడ్స్ విద్యార్థుల ప్రతిభ అద్భుతం

**విశాఖపట్నం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



పుస్తకాలు లేకుండానే లేకుండా విద్యను బోధించడంలో స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ చేస్తున్న కృషి అభినందనీయమని, విద్యార్థుల ప్రతిభ అద్భుతం అని తెలంగాణలోని ఓ స్కూల్ కరస్పాండెంట్ దేవేందరరెడ్డి కొనియాడారు. స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ మద్దిలపాలెం కృష్ణా కాలేజ్ రోడ్ లోని మెయిన్ బ్రాంచ్ కు తెలంగాణకు చెందిన వివిధ పాఠశాలల 27 మంది కరస్పాండెంట్లు వచ్చి విద్యార్థుల ప్రతిభను స్వయంగా పరిశీలించారు. వారి సమక్షంలో చిన్న చిన్న పిల్లలు, వారిముద్దు పలుకులు, పిల్లల చిరునవ్వులు వారి ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించాయి. 2001లో స్థాపితమైన స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్, "బుక్స్ లేవు %-% హోంవర్క్ లేదు %-% రాతలు లేవు" అనే వినూత్న విధానంతో కేజీ విద్యకు ఒక కొత్త దిశను చూపింది. ఈ ప్రత్యేకమైన విద్యా పద్ధతికి దేశవ్యాప్తంగా విశేష గుర్తింపు లభించింది. ఇన్నోవేటివ్ మెథడాలజీకి దేశంలో ప్రథమ స్థానం పొందిన ఘనతను ఈ పాఠశాల సొంతం చేసుకుంది. రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక అవార్డులను గెలుచుకొని, పలువురు ప్రముఖుల ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా దేవేంద్ర రెడ్డి మాట్లాడుతూ నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులకు బుక్స్ లేకుండా ఏ విధమైన టీచింగ్ ఇస్తున్నారు, ఎటువంటి మెథడాలజీ వాడుతున్నారు వంటి విషయాలు తెలుసుకునేందుకు తాము ఈ స్కూలును సందర్శించడం జరిగిందని చెప్పారు. స్కూల్ ప్రిన్సిపాల్ మళ్ల శర్వాణి మాట్లాడుతూ హోలిస్టిక్ ఎడ్యుకేషన్ ప్రాముఖ్యతను వివరించారు. భవిష్యత్ గ్లోబల్ లీడర్స్గా పిల్లలను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, పాఠశాలలు కలసి తీసుకోవలసిన బాధ్యతలపై విశ్లేషణాత్మకంగా వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వ్యవస్థాపక డైరెక్టర్ మళ్ల రామునాయుడు, అకడమిక్ డైరెక్టర్ మళ్ల వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపద్మనాభస్వామి ఆలయ పునర్నిర్మాణం వచ్చెనెలకి పూర్తి చేయాలి






**పద్మనాభం, ఏప్రిల్ 8 , ప్రభాతవార్త:**

పద్మనాభం గ్రామంలో ఎత్తైన శిఖరంపై వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి ఆలయ పునర్నిర్మాణంను వచ్చేనెలకి పూర్తి చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆలయ అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. మంగళవారం ఆయన ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ పునఃప్రతిష్ఠా కార్యక్రమాలు వచ్చేనెలలో ఉన్నాయని,ఈ నేపథ్యంలో ఆలయ నిర్మాణంను సత్వరమే పూర్తి చేయాలని అన్నారు.అలాగే ఆలయ సమస్యలను తమకు తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈ ఒ.నానాజీబాబు, ఎంపిటీసీ లక్ష్మీనాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ,మాజీ జెడ్పీటీసీ దామోదరరావు, బి.జె.పి.అధ్యక్షురాలు నాగమణి, నాయకులు గెద్దప్రసాదు, ఎర్రిబాబు, గణేష్,గంగరాజు, సర్పంచ వెంకటరమణ, నాగు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తులు అరెస్ట్

**112కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్న దువ్వాడ పోలీసులు**



**గాజువాక,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :**

గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు,ఒక మైనర్ బాలికను దువ్వాడ పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. బాలికను జువైనల్ కు తరలించారు. మంగళవారం దువ్వాడ పోలిస్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సౌత్ సబ్ డివిజన్ ఏసీపీ త్రినాథ్ తెలిపిన వివరాలు ప్రకారం..... అల్లూరి సీతారామరాజు జిల్లా, జి మాడుగుల ప్రాంతానికి చెందిన బసురి పాల్ దినకర్ (23),కిముడు హనుమాన్, (19), ఒక మైనర్ బాలిక సోమవారం ఉదయం అనకాపల్లి నుంచి గాజువాక వైపుగా ఒక ఆటోలో గంజాయిను తరలిస్తుండగా అగనంపూడి పూడి టోల్ ప్లాజా వద్ద పక్కా టాస్క్ ఫోర్స్ సమాచారంతో దువ్వాడ సిఐ మల్లేశ్వరరావు తన సిబ్బందితో తనిఖీలు నిర్వహించి 112 కేజీలు గంజాయిని పట్టుకున్నారు. గంజాయి తరలిస్తున్న ఆటోకు ముందు పల్సర్ బైక్ సైకిల్ పై ఒక వ్యక్తి పైలట్ చేస్తూ దాని వెనుక ఆటోలో గంజాయిని తరలిస్తున్నారని అన్నారు. ఆటతోపాటు, మోటర్ సైకిలను, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం పరుచుకున్నామని ఏసీపీ త్రినాథ్ తెలిపారు. దీని విలువ సుమారు 4నుంచి 5లక్షలు ఉంటాదని తెలిపారు. ఈ గంజాయిని బెంగళూరు కు తరలించేందుకు ప్రయత్నించగా మార్గ మధ్యలో పట్టుబడ్డారని తెలిపారు. వీరిపై గతంలో ఎటువంటి కేసులు లేవని,ఇదే మొదటి నేరంగా గుర్తించామని అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, అనకాపల్లి జిల్లా నుండి వస్తున్న వాహనాలను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలించి నగరంలోకి ఎటువంటి గాంజాయ్ ప్రవేశించకుండా దాడులు నిర్వహిస్తున్నామని ఏసీబీ త్రినాథ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గంజాయి రహిత రాష్ట్రంగా ఏపీ ని తీర్చి దిద్దాలనే లక్ష్యంలో భాగంగా డీసీపీ ఆదేశాలు మేరకు గంజాయి తరలింపు దారులపై ఉక్కు పాదం మోపినట్లు ఏసీపీ త్రినాథ్ తెలిపారు. నిందుతులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని,గంజాయి సాగు చేసిన తరలించిన,కల్గిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో దువ్వాడ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వాటర్ వరల్డ్లో బాలుడి మృతిపై తక్షణ నివేదిక అందించండి

**-ఏపీ ఎస్సీ పిసి ఆర్ కమిషన్ సభ్యులు సీతారాం**

**జగదాంబ ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

నగరంలోని విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ వాటర్ వరల్డ్ లో బాలుడు మృతిచెందడంపై పోలీసులు,జిల్లా ఉన్నతాధికారులు, సంభందిత సంస్థ అధికారులు నివేదిక అందించాలని మంగళవారం ఆదేశాలు జారీ చేసినట్లు ఆంధ్ర రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొందు సీతారాం తెలిపారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడు చిన్నారి రిషి(7)మృతికి తమ కమిషన్ శ్రద్ధాంజలి ఘటిస్తుందని చెప్పారు. ఈ బాలుని మృతికి వాటర్ వరల్డ్ యాజమాన్యం నిర్లక్ష్యం ఎంతవరకు ఉంది,ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వేసవిలో ప్రత్యేక శిక్షణా శిబిరాలు పేరుతో ఎక్కువ మంది పిల్లలు చేరే అవకాశం ఉన్నందున ఎటువంటి ముందస్తు భద్రతా చర్యలు అమలు చేయబోతున్నారో పూర్తి సమాచారంతో నివేదికను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కు అందజేయాలని సీతారాం తెలిపారు.

## ఎంవివి ఎండ్ ఎంకే పార్క్ పై చర్యలు తీసుకోండి

**-జోన్-6 జెడ్సీ కి కార్పొరేటర్ జగన్ వినతి**

**గాజువాక,ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**



జీవీఎంసీ 87వ వార్డ్ లో గాజువాక జోన్ -6 జెడ్సీ సింహాద్రి నాయుడు ,ఏ ఏం హెచ్ వో కిరణ్ కుమార్ తో రాష్ట్ర కార్యదర్శి 87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం (జగన్) మంగళవారం పర్యటించారు. ప్రధాన సమస్యలు జెడ్సీ దృష్టికి కార్పొరేటర్ జగన్ తీసుకెళ్లారు. ముఖ్యంగా ఎంవివి అండ్ ఎంకె పార్క్ నిర్మించిన బహుళ అంతస్తు లో నివాసం ఉంటున్న సుమారు 2000 కుటుంబాలు వదిలే వ్యర్థలు నేరుగా ప్రధాన కాలువలో వదిలేయడం జోనల్ కామిషనర్ సింహాద్రి నాయుడు దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. దీనివలన ప్రధాన కాలువ పరిసరాలలో నివసిస్తున్నవారు దుర్వాసనతో చాలా ఇబ్బంది పడుతున్నారు అన్నారు. తక్షణమేసంబంధిత ఎంవివి ఎండ్ ఎంకె పార్క్ యజమానులకు జోనల్ కమిషనర్ హెచ్చరించడం జరిగింది. లేని పక్షాన ఔట్లెట్ ను మూసివేయడం జరుగుతుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, సీనియర్ నాయకులు దాలయ్య, పివియన్ మూర్తి, జాన్ రమేష్, కడుపుట్ల శ్రీను,రవి, రాము, శానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు, సానిటరీ సచివాలయం సిబ్బంది నీలిమ, లలిత కుమారి, సంధ్య,భరతడు, రమణ మూర్తి, శ్రీను, సెంటర్ సిబ్బంది, వార్డ్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దినసరి కూలీల బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలి



**గాజువాక,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :**

జివిఎంసి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల ఆప్కాస్ సంస్థలో మార్పులపై వస్తున్నా పత్రిక ప్రింట్ అండ్ మీడియా వార్తలు కార్మికుల్లో ఆందోళన పెంచుతున్నాయని ఈనెల 10వ తేదీన మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్. పి. నారాయణ కు జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం వ్రాసి సంతకాలు సేకరణ చేసి అందజేస్తున్నట్లు గాజువాక జోన్ కమిటీ గొలగాని అప్పారావు (జనరల్ సెక్రెటరీ) తెలిపారు. జీవీఎంసీ 70, 87 ,88, వ వార్డు పారిశుధ్యం కార్మికుల జనరల్ బాడీ సమావేశం లో పాల్గొని మాట్లాడుతూ, గత సంవత్సరం 17 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలు రిటైర్మెంట్ బెనిఫిట్, దహన సంస్కారాల ఖర్చుల పెంపు, మహిళా కార్మికులకు క్యాజువల్ లీవులు పెంపు, ఎక్స్ గ్రేషియా సాధారణ మరణంకు 2 లక్షలు, యాక్సిడెంట్ వల్ల, మరణిస్తే ఏడు లక్షలు చెల్లించాలని డిమాండ్స్ కు సంబంధించి జీవోలు విడుదల చేయాలన్నారు. డైలీ వేజ్ కార్మికులకు 10 నెలల నుండి జీతాలు చెల్లించలేదు. ఇతర సెక్షన్లు పనిచేస్తున్న ఆప్కాస్ పారిశుధ్యం కార్మికులను జివిఎంసి వార్డులకు పంపించాలని. డెత్, లాంగ్ ఆబ్సెంట్, మరియు రిటైర్మెంట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల ఖాళీలను భర్తీ చేయాలని సేఫ్టీ పరికరాలు, పనిముట్లు ఇవ్వాలని అన్నారు. నడిపిల్లి రాజు, సత్యవతి, నక్క నాగరాజు, రాము అరుణ, బాలరాజు, సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ లోన్ దరఖాస్తుల పరిశీలన

**భీమునిపట్నం ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



2024-25 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి బి.సి, కాపు, బ్రాహ్మణ్, క్షత్రియ, రెడ్డి, వైశ్య, ఈ.బి.సి కార్పోరేషన్ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాల క్రింద వివిధ రకముల యూనిట్లద్వారా బ్యాంకు ఋణముల సబ్సిడీ ద్వారా ఋణాలకొరకు జోన్-1, భీమిలీ పరిధిలో గల 1,2,3, మరియు 4 వార్డుల నుండి 1532 మంది లబ్దిదారులు ఆన్లైన్ ద్వారా ధరఖాస్తుచేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయుటకొరకు మంగళవారం ఉదయం భీమిలీ తోటవీధి కళ్యాణమండపంలో సంబంధిత బ్యాంకు మేనేజర్స్, జోనల్ కమీషనర్ మరియు బి.సి కార్పోరేషన్ అధికారుల సమక్షంలో ఈ లబ్దిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించి,1213 మంది లబ్దిదారుల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో జోన్-1 జోనల్ కమీషనర్ పి.ప్రేమ ప్రసన్న వాణీ, బి.సి కార్పోరేషన్ సిబ్బింది మరియు వివిధ బ్యాంకుల సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఆనందపురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

ఆనందపురం 11 కేవి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని పెద్దిపాలెం ఫీడర్ లైన్ మెయింటెనెన్స్ కొరకు బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని ఆపరేషన్ జోన్ -3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు చందక, పొడుగుపాలెం, వెంకటాపురం, జగన్నాద పురం, గొట్టిపల్లి, కుసులువాడ తదితర ప్రాంతాల గృహ, పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని పోలాకి శ్రీనివాసరావు ఈ సందర్భంగా తెలిపారు.

## విద్యుత్ షాక్తో ఓ వృద్ధుడి మృతి



**తగరపువలస ఏప్రిల్ 8 ప్రభాత వార్త :**

తగరపువలస శ్రీనగర్ కాలనీకి చెందిన నిమ్మకాయల.శ్రీను (59) కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నారు. వృత్తి రీత్యా తగరపువలస మార్కెట్ లో పండ్లవ్యాపారం చేస్తున్న తనభార్య తో కలసి చెదోడు వాదోడుగా వ్యాపారంలో సహాయం చేస్తూ జీవనం సాగిస్తూ ఉండేవాడు. ఈ నేపథ్యంలో ఆయన సోమవారం రాత్రి ఇంటిపై ఆరేసిన బట్టలు తీస్తుండగా మెడ మీద ఉన్న విద్యుత్ తీగలు ఆయన చేతులకు తగిలి మేడ మీదనుండి క్రింద ఉన్న సీసీ రోడ్డుమీద పడడం తో తలకు బలమైన గాయం తగిలింది. దీంతో ఆయనను కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ లో కేజీహెచ్ కు తరలించారు. చికిత్స పొందిన కొద్ది గంటల వ్యవధిలోనే ఆయన మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘటనా స్థలానికి చేరుకున్న భీమిలి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆనందపురం బదిలీ అయిన ఎపిఒ వరలక్ష్మికి ఘన సన్మానం



**పద్మనాభం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :**

పద్మనాభం మండల ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. ఎపిఒ గా చాలా సంవత్సరాలు పనిచేసి సేవలందించిన జి.వరలక్ష్మిని మంగళవారం ఎంపీపీ కె.రాంబాబు, సర్పంచులు, ఎంపిటీసీలు,ఎండిఒ విజయకుమార్ ఘనంగా సన్మానించారు. ఉపాది హామీ పనులలో ఎటువంటి లోపం లేకుండా కూలీలకి ఇబ్బందులు రాకుండా చూసిన ఆమె సేవలను కొనియాడారు.



## బాధిత కుటుంబానికి సహాయం

నక్కపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

మండలంలోని చిన్న దొడ్డుగల్లు గ్రామానికి చెందిన దొంగల శ్రీను ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి పడిపోయిన విషయం తెలుసుకున్న నక్కపల్లి గ్రామానికి చెందిన మేడేటి శంకర్, కక్కిరాల సురేష్, అల్లాడ శ్రీనివాస్, ముద్దా త్రినాథ్‌లు వారి కుటుంబాన్ని పరామర్శించి నిత్యావసర వస్తువులు అందజేశారు. వైద్య కోసం ఆర్థిక సహాయం చేసారు. శ్రీను పరిస్థితిని తెలుసుకొని దాతలు ముందుకు వచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## దొంగల శ్రీను కుటుంబాన్ని పరామర్శించిన కొప్పిశెట్టి

నక్కపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడి గాయపడిన దొంగల శ్రీను కుటుంబాన్ని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మంగళవారం పరామర్శిం చారు. శ్రీను కుటుంబాన్ని ఆదుకునేందుకు రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకువెళ్తానని, ధైర్యంగా ఉండమని ధైర్యం చెప్పారు. ఆయనతోపాటు పరామర్శించిన వారిలో టిడిపి నాయకులు, మాజీ సర్పంచ్ వెలగా శ్రీనివాసరావు, అబ్బిరెడ్డి శ్రీను, మాజీ సర్పంచ్ కాంద్రకోట నాగరాజు తదితరులు ఉన్నారు.

## గూడుపమ్మ తల్లిని దర్శించుకున్న వైకాపా నేత వీసం



నక్కపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపు కార్పొరే షన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ మండలం లోని రేబాక గ్రామంలో ఉన్న గూడుపమ్మ తల్లిని దర్శించు కుని పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు దర్శించు కున్న వారిలో సర్పంచ్ సాదిరెడ్డి శ్రీను, వార్డు సభ్యులు గొడుగులు బంగా రాజు తదితరులు ఉన్నారు.

## ఏపీఐఐసీ పనులను అడ్డుకున్న నిర్వాసితులు

నక్కపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం రాజయ్య పేట గ్రామంలో వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ కొరకు సేకరిస్తున్న భూము లలో పేదలు సాగు చేసుకుంటున్న మంచి పూత మీద ఉన్న జీడి, మామిడి తోటలకు నష్టపరహారం చెల్లించ కుండా, సాగుదార్లుకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మంగళవారం ప్రారంభించిన పనులను నిర్వాసితులు అడ్డుకున్నారు. రెవెన్యూ, ఏపిఐఐసి అధికారులు, నక్కపల్లి, ఎస్.రాయవరం సర్కిల్ ఇన్స్పెక్టర్లు సమక్షంలో పెద్ద ఎత్తున పోలీసులను మోహరించి భారీ యంత్రాలతో జీడి తోటలను తొలగించేందుకు సిద్ధమయ్యారు. ఈ విషయం తెలుసుకున్న సాగు దార్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు లకు సమాచారం అందజేశారు. అక్కడికి చేరుకున్న నిర్వాసితులు, ఆందోళనకారులు, సిపిఎం అప్పలరాజు, సిపిఎం శాఖా కార్యదర్శి ఎం.మహేష్ బాబు సాగు దార్లు తో కలిసి పనులు అడ్డు కోవడం చేశారు. నాయకులకు, అధికారులు మధ్య పెద్ద ఎత్తున వాగ్వివాదం చోటు చేసుకుంది. పరిస్థితి తెలుసుకున్న నక్కపల్లి తహశీల్దార్ ఆర్.నరసింహ మూర్తి అక్కడకు చేరుకుని భూ సాగుదార్లుకు, నాయకులకు నచ్చచెప్పే ప్రయత్నం చేయగా, నాయకులు, సాగుదార్లు భూములకు నష్టపర హారం చెల్లించే వరకు ఎటువంటి పనులు చేపట్టవద్దని వెంటనే పనులు ఆపాలని యంత్రాలను అడ్డు కోవడం చేశారు, స్పందించిన తహశీల్దార్ ఈ విషయాన్ని నర్సీపట్నం ఆర్డిఓకి ఫోన్‌లో వివరించారు. సాగు భూములు రేపటి నుండి సర్వే చేసి లబ్ధిదారులను గుర్తిస్తామని తొందరగా పరిహారం చెల్లిస్తామని, జీడి పంట పూర్తి అయిన తరువాత నష్టపరిహారం చెల్లించిన తోటలలో పనులు చేపడతామని చెప్పడంతో సాగు దార్లు అంగీ కరించి అప్పుడు వరకు పనులు ఆపాలని వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వెంటనే తహశీల్దార్ దానికి అంగీకరించి పనులు నిలుపుదల చేసారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పిక్కి సత్తయ్య, పిక్కి కోదండరావు, గొడ్డు రాజు, చోడిపల్లిరాజు, గోసల అంజి, మైలపల్లి బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

## సాయి రాజా వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



అనకాపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

అనకాపల్లి రాజా ఆప్టికల్స్ అండ్ కంటి ఆస్పత్రి వద్ద మంగళవారం సాయి రాజా వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి పరీక్ష శిబిరం జరిగింది. ఉచిత కంటి పరీక్ష శిబిరంలో 29 మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించి వారిని కేటరాక్ట్ సర్జరీ కోసం సింహాచలం, నాయుడుతోట వద్ద ఉన్న శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి కి పంపించామని రాజా ఆప్టికల్స్ కంటి ఆస్పత్రి అధినేత పూసర్ల రాజా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా అనకాపల్లి చుట్టుపక్కల ప్రాంతాలలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, సాయిరాజా వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈరోజు పంపించిన పేషెంట్లకు రేపు ఎల్లుండి ఆరోగ్యశ్రీ ద్వారా వారికి అవసరమైన టెరిజియం, కేటరేట్ ఆపరేషన్లు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నంలో నిర్వహించి శుక్రవారం ఉదయం తీసుకు వస్తామని తెలిపారు. వీరికి సాయి రాజా వెల్ఫేర్ ట్రస్ట్ సహకారంతో అతి తక్కువ ధరలకు కళ్ళజోళ్ళు అందజేస్తామని అన్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న ప్రతి ఉచిత కంటి వైద్య శిబిరానికి దాడి రత్నాకర్ సహాయ సహకారాలు అందిస్తున్నారని సాయిరాజా వెల్ఫేర్ ట్రస్ట్, రాజా ఆప్టికల్స్ అండ్ కంటి ఆసుపత్రి అధినేత పూసర్ల రాజా తెలిపారు. తమ గ్రామాలలో కానీ, ఏరియాలలో గాని ఎక్కడైనా ఉచిత కంటి పరీక్ష శిబిరాలు నిర్వహించాలనుకుంటే 903 222 3330 నెంబర్‌కు సంప్రదించాలని పూసర్ల రాజా కోరారు.

## 11న మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

అనకాపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 11వ తేదీ శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. ఏప్రిల్ 11వ తేది శుక్రవారం ఉదయం 10.30 గంటలకు స్థానిక గుండాల జంక్షన్ వద్ద ఉన్న ఎస్.ఆర్.శంకరన్ మీటింగు కాంప్లెక్స్ నందు వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బిసి నాయకులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్‌కు అనూహ్య స్పందన


నక్కపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



కోచింగ్ సెంటర్‌లో గణిత బోధనలో నిమగ్నమైన ఉపాధ్యాయులు గోవింద్, రమేష్‌ల పర్యవేక్షణలో పిఆర్‌టియు సారధ్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద గుమ్ములూరులో నిర్వహిస్తున్న ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్‌కు అనూహ్య స్పందన లభిస్తుంది. వివిధ మండలాల నుండి అనేకమంది విద్యార్థులు భారీగా హాజరవుతున్నారు. వివిధ మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. సమాజానికి సేవ చేయడానికి పిఆర్‌టియు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని వారు తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిఆర్టియు సంఘానికి ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. పులపర్తి, బయ్యవరం, ధర్మవరం ,పెనుగొల్లు, సోముదేవుపల్లి, వమ్మవరం, ఎస్.రాయవరం, లింగరాజుపాలెం, ఉపమాక, నక్కపల్లి, దొండవాక, గొడిచర్ల, రాజయ్యపేట, జానకయ్యపేట, తిమ్మాపురం, కొరుప్రోలు, రేవు పోలవరం, దార్లపూడి, గుడివాడ, చిన్న గుమ్ములూరు, పెంటదూరు, రామచంద్రపురం, తీనార్ల తదితర ప్రాంతాల నుండి విద్యార్థులు హాజరవుతున్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అన్ని రకాలైన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు ఎస్.రాయవరం మండల బాధ్యులు అధ్యక్షులు భద్ర రావు, సమన్వయకర్త సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకొని తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

## 21 మంది నిరుద్యోగుల ఎంపిక..

ఎలమంచిలి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న నైపుణ్య అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాల్లో ఉపాధి కల్పించడం కొరకు శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగ అవకాసం కల్పించడం కోసం యువతి యువకులకు ఒక యు ఆర్ కోడ్ ద్వారా వారి యొక్క వివరాలు నమోదు చేసుకున్న వారిని నైపుణ్యాభివృద్ధి ఉపాధి కల్పన సంస్థ మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో సుమారు 31 మంది నిరుద్యోగులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా వీరిలో 21 మందిని సెలెక్ట్ చేసినట్లు ఎంపీడీవో కొండలరావు తెలియజేశారు. నియోజవర్గంలోని ఎలమంచిలి, రూరల్, అచ్చుతాపురం, రాంబిల్లి ,మునగపాక మండలాలకు చెందిన నిరుద్యోగులు ఈ ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి ఉపాధి కల్పనా సంస్థకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



## రంగ నాయకులను అభినందించిన కురందాసు

నక్కపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎన్నికైన ఎలమంచిలికి చెందిన ధూళి రంగనాయకులను ఎస్.రాయవరం మండలం గుర్ర రాజుపేటకు చెందిన కురుందాసు శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నారాయుడుపాలెంలో చెరువు పనులు ప్రారంభం



అనకాపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

నారాయుడుపాలెం గ్రామంలో మంగళవారం చెరువు పనుల మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగానికి మేలు కలిగేలా చెరువుల అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు మండలంలో చెరువు పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సబ్బి శ్రీనివాసరావు, కొయ్య రమణ, కొయ్య శేషు, ప్రభాస్ శ్రీను, దాసరి గోపాలకృష్ణ, ఎర్ర రాము, మొల్లు సంతోష్, కొయ్య మల్లయ్య తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## భారీ బండరాళ్లు తరలిస్తున్న టిప్పర్లు (లారీలు) నుండి పడిపోతున్న రాళ్లు..

### ప్రమాదం జరిగితే బాధ్యులెవరు..

ఎలమంచిలి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



రాంబిల్లి ఎన్ఏఓబికి భారీ బండరాలను లారీలు ద్వారా తరలిస్తున్నారు. ఇవి తరలించే సమయంలో లారీ యజమానులు సరియైనభద్రత చర్యలు చేపట్టకపోవడం వల్ల బండరాళ్లు వెళ్తున్న లారీలోంచి రోడ్డుమీద పడు తున్నాయి. వీటివల్ల ఇప్పటికే చాలామంది ప్రాణాలు కోల్పోయారు. అయినా అధికారులు సరియైన దృష్టి సాధించడం లేదంటూ పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎలమంచిలి పట్టణములోకి రావడానికి ఎన్నో సంవత్సరాలు వ్యయ ప్రయాసలు పడి ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి చేసి వాడుకులో కి తీసుకువచ్చారు. ఈ ఫ్లై ఓవర్ పైనుంచి ఓవర్ లోడ్‌తో గల వాహనాలను అనుమతించరాదు. కానీ రాత్రులు ఫ్లైఓవర్ మీదుగా పెద్ద పెద్ద బండరాళ్లతో వాహనాలు రావడంతో ఆ వాహనాలు లోంచి బండరాళ్లు కిందన కూడా పడిపోతున్నాయి. సోమవారం రాత్రి సమయంలో లారీ నుండి బండరాయి పడి తృటిలో కారులో ప్రయాణిస్తున్న వారు ప్రమాదం నుండి బయటపడ్డారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు అధిక బరువుతో బండరాళ్లను తరలిస్తున్న వాహనాలపై కఠినంగా వ్యవహరించాలని పలువురు కోరుతున్నారు.

## అదుపుతప్పి కరెంటు స్తంభాన్ని ఢీ కొట్టిన లారీ..

ఎలమంచిలి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని కొత్త ఎర్రవరం ఎలమంచిలి నుండి తుని వైపు వెళ్లే రోడ్డులో పొలిమేరమ్మ గుడి సమీపంలో లారీ అదుపుతప్పి నూతనంగా ఏర్పాటుచేసిన కరెంటు స్తంభాన్ని ఢీకొంది. అయితే ఈ మధ్యకాలంలో విద్యుత్ శాఖ అధికారులు క్రొత్త విద్యుత్ లైన్ కోసం కొత్తగా విద్యుత్ స్తంభాలనే ఏర్పాటు చేశారు. లారీ అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఇదే విద్యుత్ స్తంభానికి విద్యుత్తు ఉండి ఉంటే ప్రమాదం పెద్దగా ఉండేది. టిప్పర్లను అతివేగంతో నడపడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయి. ఇప్పటికైనా ట్రాఫిక్ అధికారులు ట్రిప్పర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

## బూరుగుపాలెం వైద్య శిబిరానికి విశేష స్పందన

మాకవరపాలెం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం బూరుగుపాలెంలో జరిగిన కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. ఈ మేరకు మంగళవారం మండల టిడిపి ఉపాధ్యక్షులు కేతిరెడ్డి చిరంజీవి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత ఇంటి వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. జిల్లా అంతత్వ నివారణ, శంకర ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కంటి శిబిరానికి ప్రజలు తరలివచ్చారు. కంటి వైద్య శిబిరంలో 60 మందికి పరీక్షలు నిర్వహించగా 26 మందికి ఆపరేషన్లు అవసరమని శంకర ఫౌండేషన్ వైద్యులు నిర్ధారించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు చిరంజీవి మాట్లాడుతూ జిల్లా అంతత్వ నివారణ సంస్థ శంకర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఇటువంటి ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ఎంతో మంచిదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు వివిధ రకాలైన కంటి వ్యాధులతో సతమతమవుతున్న తరుణంలో ఇటువంటి ఉచిత మెగా శిబిరాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని చిరంజీవి తెలిపారు. కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్( విశాఖపట్నం) డాక్టర్ వివేక్ మాట్లాడుతూ ప్రధానంగా కంటి పొర చికిత్స, కంటి నీటి కాసుల చికిత్స, మరి ముఖ్యంగా చిన్నపిల్లలకు కంటికి సంబంధించిన వ్యాధులకు శంకర ఫౌండేషన్ ప్రత్యేకంగా అనుభవతులను వైద్యులను అందుబాటులో ఉంచిందన్నారు. కార్యక్రమంలో శంకర ఫౌండేషన్ నిర్వాహకులు మేనేజర్ ఎం. అరుణ్ కుమార్ వైద్య సిబ్బంది గిరిజ తదితరులు పాల్గొన్నారు.

## సమతుల్యత విధానంలో అభివృద్ధి, సంక్షేమం

### సర్పంచి నుండి ఎమ్మెల్యే స్థాయి వరకు ప్రజల ఆశీస్సులతో ఎదిగా -చోడవరంలో అన్న క్యాంటీన్ -రూ.4.80 కోట్లతో కేజీబీవీ భవనాలు నిర్మాణం -అసంపూర్తి భవనాలు పూర్తి చేస్తాం : ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్



చోడవరం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం సమతుల్యత పాటిస్తూ ముందుకు వెళుతుందని, స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమ పథకాలు సమతుల్యత పాటిస్తూ ముందుకు వెళుతుందని అన్నారు. దీనిలో భాగంగా నియోజకవర్గంలో మూడు కేజీబీవి పాఠశాల భవనాలకు 4.80కోట్లు మంజూరు అయ్యాయన్నారు. రాష్ట్రంలో 63 అన్న క్యాంటీన్‌లు కొత్తగా ప్రభుత్వం మంజూరు చేసిందని, చోడవరం నియోజకవర్గంకు ఒకటి మంజూరు అయిందని, దీనిని చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా త్వరలో ప్రారంభం అవుతుందని ఆయన అన్నారు.అలాగే 1.60కోట్ల రూపాయలతో అసంపూర్తిగా ఉన్న తహశీల్దార్ కార్యాలయం త్వరలో పనులు ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. అందులో సబ్ ట్రెజరీ కార్యాలయం ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే బిఎన్ రహదారి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఉద్దేశంతో ఉన్నామని, వడ్డాది. గందవరం రహదారి పనులు త్వరలో పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం సంవత్సరం పూర్తి అవ్వగానే నేను చేసిన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముందు ఉంచుతానని ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసిన తాను భయపడేది లేదని ప్రజల ఆశీస్సులతో ఈ స్థాయికి ఎదిగానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి కందర్ప రమణమూర్తి, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గెదెల సత్యనారాయణ, గొట్టివాడ కోటేశ్వరరావు, మజ్జి గౌరీశంకర్, కొండ నాయుడు, చంద్రమౌళి, తమరాన దాసు, పాల్గొన్నారు.

## అయ్యన్న చొరవతో జి.నగరంలో తీరనున్న నీటి కష్టాలు

మాకవరపాలెం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవతో జి.వెంకటాపురం శివారు జిగినగరంలో మినీ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ యర్రంశెట్టి వెంక టరమణ తెలిపారు. ఈ మేరకు మంగళ వారం మండలంలోని జీ.నగరం గ్రామంలో రు.5లక్షల విలువైన మినివాటర్ ట్యాంక్ నిర్మాణానికి అవసరమైన బోరుబావుని నిర్మాణం ప్రారంభమైనట్లు రమణ తెలిపారు. జి నగరం గ్రామంలో వేసవి దృష్టిలో పెట్టుకుని మంచినీటి సదుపాయాలు ఏర్పాటు కోసం గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుని దృష్టికి సమస్యను తీసుకెళ్లగా మినీ వాటర్ ట్యాంక్ మంజూరు చేయడం జరిగింది అన్నారు. బోరు బావి నిర్మాణ అనంతరం మినీ ట్యాంక ఏర్పాటుకు సత్వర చర్యలు చేపట్టినట్లు టిడిపి సీనియర్ నాయకులు రమణ తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు నిమ్మల వెంకటరమణ, వమ్మి రమణ, వైభోయిన నానాజీ, గుడాల అప్పారావు, పాల్గొన్నారు.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నేడే

మాకవరపాలెం ఏప్రిల్ 8, ప్రభాతవార్త

మాకవరపాలెం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం జరగనున్నట్లు ఎంపీడీవో సీతామహాలక్ష్మి తెలిపారు. ఈ మేరకు ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఏప్రిల్ 9వ తేదీ ఉదయం 10:30 గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం జరుగుతుందన్నారు. మండల పరిషత్ అధ్యక్షులు రుత్తల సర్వేశ్వరరావు(సర్వం) అధ్యక్షతన సమావేశం జరగనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. సర్వసభ్య సమావేశానికి మాకవరపాలెం మండలంలోని గౌరవ ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## వ్యాపార సముదాయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుపై సూచనలు



గొలుగొండ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

వ్యాపార సముదాయాలు వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో అన్ని విధాల ప్రయోజన కర్మ ఉంటుందని తగిన భద్రత కూడా చేకూరుతుందని కృష్ణ దేవి పేట ఎస్ఐ తారకేశ్వరరావు అన్నారు. ఏఎల్ పురం మేజర్ పంచాయతీలో ఉన్న వ్యాపారులతో స్థానిక దుర్గమ్మ ఆలయం వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. షాపు వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే వ్యాపార సముదాయాలు ఎదుట ట్రాఫిక్ అంతరాయం కలవకుండా వాహనాలు నిలిపేలా చూడాలన్నారు. ముఖ్యంగా సైబర్ నేరాలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, నమోదు కాని నెంబర్ల ద్వారా ఫోన్లు వస్తే జాగ్రత్త వహించాలన్నారు. కొత్త వ్యక్తులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తతో వహించి జాగ్రత్త వహించి వారి వివరాలను స్టేషన్కు అందజేయాలన్నారు. సీసీ కెమెరాలు నిర్వహణపై కూడా పలు సూచనలు పాటించాలని ఎస్ ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శ్రీ అల్లూరి సీతారామ రాజు వర్తక సంగం సభ్యులు చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

## భూ ఆధార్ నమోదులో రైతులకు అవకాశం

గొలుగొండ ఏప్రిల్ 8 ప్రభాతవార్త



భూ ఆధార్ నమోదులో ఆర్ ఓ ఎఫ్ ఆర్ రైతులకు ప్రభుత్వం అవకాశం అవకాశం ఇచ్చిందని మండల వ్యవసాయ అధికారిని కే సుధారాణి అన్నారు మండలంలో 546 మంది రైతులు ఉన్నారని మీరంతా వారు పట్టా వివరాలను తెలియజేసి భూ ఆధార్లో నమోదు చేయించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆధార్, భూ వివరాలతో గ్రామ రైతు సేవ కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. ఇందుకోసం పంచాయతీలో రైతులు వివరాలను వెల్లడించారు. పాతమాల్లంపేట-78, పప్పుశెట్టిపాలెం-72, లింగంపేట -27, జోగంపేట -59, చీడిగుమ్మల -13,చోద్యం -19, కొత్తయెల్లవరం -53, కరక-55, కసిమి -20, జమ్మవరం -42, వడపర్తి -30 కొత్తమల్లంపేట -20, పుత్తడిగైరం పేట(నల్లంకి / పల్లపు నాగన్నదొరపాలెం )-55 మొత్తం రైతులు భూ ఆధార్ నమోదు చేసుకోవాల్సి ఉందన్నారు.

## అయ్యన్నపాత్రుడు చొరవతో మాకవరపాలెం సర్వతో ముఖాభివృద్ధి : సర్పంచ్ శిరీష



మాకవరపాలెం ఏప్రిల్ 8 ప్రభాతవార్త

గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చొరవతో మాకవరపాలెం గ్రామం సర్వతోముఖరా భివృద్ధి సాధించడం సాధ్యమని అల్లంపల్లి శిరీష అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రం మాకవరపాలెంలో అమరావతి స్కూల్ సమీపంలోగల ఎస్సీ,బీసీ స్మశాన వాటి అభివృద్ధికి రు.10 లక్షలు మంజూరైనట్లు సర్పంచ్ తెలిపారు. ఈస్మశాన అభివృద్ధిలో భాగంగా ముందుగా పూర్తిగా స్మశాన వాటికలో ఆక్రమణకు కుర్చీ చేసిన ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు వీఆర్వో సూర్యనారాయణ, సచివాలయ సర్వేయర్ రమ్య సర్వే చేసి సరిహద్దులను నిర్ణయించడం జరిగిందన్నారు. సర్వే పూర్తి చేసి సరిహద్దులు నిర్ణయించిన తరువాత సర్పంచ్ శిరీష స్మశానంలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను పూర్తిగా తొలగించి,నేలను చదును చేసి దహన వాటిక, కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. స్మశాన వాటిక అభివృద్ధి వలన పది ఎస్సీ, బీసీ వర్గాలకు చెందిన 10 ఉప కులాలు అనుకూలంగా ఉంటుందన్నారు. ఇంత కాలానికి ఈ స్మశాన నిర్మాణానికి మోక్షం వచ్చిందని పలువురు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన కేవలం 9 నెలలోనే మొత్తం గ్రామానికి దాదాపు 85 లక్షలు అభివృద్ధి పనులు పూర్తి చేసామని సర్పంచ్ శిరీష తెలియజేశారు. మాకవరపాలెం మెయిన్ రోడ్డు మధ్యలో లైటింగ్ ఏర్పాటుకు స్పీకర్ గారి సహకారంతో ప్రతిపాదన పంపారు. గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నిత్యము గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి నిరంతరం ఆరా చేస్తున్నట్లు సర్పంచ్ అల్లంపల్లి శిరీష తెలిపారు. కార్యక్రమంలో విశాఖ స్టీల్ ప్లాంట్ సీనియర్ మేనేజర్ అల్లంపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## కురిడి ప్రజలతో పవన్ కళ్యాణ్ ముఖాముఖి..

డుంబిరిగుడ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మన్యం పర్యటనలో భాగంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మంగళవారం డుంబురుగూడా మండలం కురిడి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో జనసేన నాయకులు, గ్రామ ప్రజలు పవన్ కళ్యాణ్‌కు ఘనంగా ఆహ్వానం పలికారు. ముందుగా గ్రామంలో కొలువైన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని ఆయన సందర్శించారు. ఆయనకు దేవాలయ వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం ఆయన కురిడి రచ్చబండ వద్ద ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ముందుగా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తీవ్ర మంచినీటి సమస్య నెలకొందని, వ్యవసాయం కోసం రుణాలు మంజూరు కాకపోవడంతో ఇబ్బం దులు పడుతున్నామని, కొన్ని కుటుంబాలకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు కాకపోవడంతో విద్యా ఉద్యోగాలకు అనేక అగచాట్లు పడుతున్నామని తదితర సమస్యలను గ్రామ ప్రజలు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన ఆయన అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కొన్ని సమస్యలను క్యాబినెట్లో ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. మన్యంలో గిరిజనుల సమస్యలు తెలుసుకోవడం కోసమే తాను అల్లూరు జిల్లా మన్య ప్రాంతంలో పర్యటిస్తున్నానని తాను గుర్తించిన సమస్యలు అన్నింటిపై త్వరితగతిన పరిష్కారం లభించేలా చర్యలు చేపడతానని ఆయన స్పష్టపరిచారు. వాలంటరీలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కొంతమంది పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకురాగా గత ప్రభుత్వం అనాదికారంగా వాలంటీర్లను నియమించిందని దానికి చట్టబద్ధత లేదని దీనిపై క్యాబినెట్లో చర్చించి ఓ నిర్ణయం తీసుకుంటామని పవన్ కళ్యాణ్ కురిడి గ్రామస్తులకు తెలియజేశారు. ఈ ముఖాముఖి కార్యక్రమంలో భాగంగానే కురిడి గ్రామంలో ఓ కుటుంబానికి చెందిన బాలుడికి గుండె సమస్య ఉందని నిధులు మంజూరు చేయాలని కోరగా సీఎం సహాయ నిధి నుండి గుండె ఆపరేషన్ నిధులు మంజూరయ్యాల తక్షణ చర్యలు తీసుకుంటానని పవన్ కళ్యాణ్ భరోసా ఇచ్చారు. ఈ ముఖాముఖి కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, కురిడి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 834 గ్రామాల్లో పశుగణన పూర్తి..

### పశువులు భీమాపై అవగాహన కల్పించండి.. డిప్యూటీ డైరెక్టర్ అహ్మద్ షరీఫ్



రాజవొమ్మంగి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

రంపచోడవరం నియోజకవర్గం 11 మండలా ల్లో గల 834 గ్రామాల్లో పశుగణన సర్వే పూర్తి అయ్యిందని పశు వైద్య శాఖ ఉపసంచాలకులు అహ్మద్ షరీఫ్ అన్నారు. మంగళవారం రాజ వొమ్మంగి పశు వైద్యశాల వార్షిక తనిఖీలను నిర్వ హించారు. పశువులు భీమాను ప్రజల్లోకి మరింత గా తీసుకొని వెళ్లాలని సచివాలయ పశు వైద్య సహాయకులకు సూచించారు. గాలి కుంటు వ్యాధి రెండో డోసుపై రైతులకు ముందుగా తెలుపాలన్నారు. పాలు, గ్రుడ్లు, మాంసం అమ్మకాలతో 2047 సం. నాటికి జి.డి.పి వృద్ధి రేటు పేరి గేలా కృషి చేయాలని సూచించారు. రాజవొమ్మంగి పశు వైద్యశాల భవనం పడి పోయే పరిస్థితిపై ఇప్పటికే ఉన్నతస్తాయి అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు. అనంతరం ప్రభాతవార్తతో అయన మాట్లాడుతూ 11 మండలాల్లో 225 మినీ గోకులాలకు 20 పూర్తి కావడం జరిగింద న్నారు. ఈనెల 11 తేదీన చిటికెల వ్యాధి నివారణకు టీకాలు, వచ్చే నెల ఒకటో తేదీన గొంతువావు వ్యాధి రాకుండా ముందస్తు టీకాలు కార్యక్రమం జరుగుతుందని ఆయన వెల్లడించారు. జడ్డంగి, చెరుకుంపాలెం, దేవీపట్నం, ఇందుకూరుపేట, గొంటువానిపాలెం గ్రామాల్లో సహకార సంఘాలు ద్వారా పాలడైరీలు ప్రారం భించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. నాలుగో విడత పశువులు బీమాలో భాగంగా 237 పెద్ద పశువులు, 193 చిన్న పశువులకు లబ్ధిదారులు 15 శాతం బీమా సొమ్ములు చెల్లించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో అడ్డతీగల ఏ.డిసి. హెచ్.గణేష్, రాజవొమ్మంగి పశువైద్యాధికారి తరుణ్ కుమార్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ అనసూరి లక్ష్మణరావు, సచివాలయాల పశువైద్య సహాయకులు ఎస్.కిషోర్, కె.ప్రవీణ్ కుమార్, పి.సుబ్బరాజు, పాయం వెంకటేష్, గొంది రమణ, చప్పా వీరబాబు, కె.చిన్నయ్య, టి.రవికుమార్, చిత్తడి రాజు, సిహెచ్. వెంకటేష్ పాల్గొన్నారు.

## ఎంపీటీసీల గౌరవవేతనం తక్షణమే విడుదల చెయ్యాలి

### రావణాపల్లి ఎంపీటీసీ ఇరువాడ సత్యవేణి డిమాండ్



కొయ్యూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

ఎంపీటీసీల గౌరవ వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అల్లూరిజిల్లా మహిళా సమాఖ్య ఉపాధ్యక్షురాలు రావణాపల్లి ఎంపీటీసీ ఇరువాడ సత్యవేణి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండలంలో గెలుపొందిన ఎంపిటిసిలకు గత వైసిపి ప్రభుత్వం 14 నెలలు గౌరవ వేతనాలు ఇచ్చారన్నారు. అయితే' కూటమి ప్రభుత్వం వచ్చి సుమారు పది నెలలు అవుతున్నప్పటికి ఎంపిటిసిలు గౌరవేతనాలు విడుదల చేయలేదన్నారు. సుమారు మూడు సంవత్సరాల 8 నెలల వేతనాలు ఇవ్వాల్సి ఉందన్నారు. కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఎంపిటిసిల గౌరవేతనాలు విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేసారు.

# గ్రామ సేవకుల సమస్యలను పరిష్కరించండి.

## తహశీల్దార్ రవికుమార్‌కు వినతి పత్రం ఇచ్చిన వీ.ఆర్.ఏలు.



చింతపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

గ్రామ సేవకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారానికి సహాయ సహకారాలు అందించాలని చింతపల్లి తహశీల్దార్ రవికుమారికు గ్రామ సేవకులు మంగళ వారం వినతి పత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గత 8 ఏళ్లుగా చాలీచాలని జీతాలతో జీవనం సాగిస్తున్నామన్నారు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో గత మూడేళ్లుగా పే స్కేల్ జీతాలు చెల్లిస్తున్నారన్నారు. మన రాష్ట్రంలో మాత్రం పే స్కేల్ వేతనాలు చెల్లించడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న వీఆర్వో, అటెండర్, వాచ్ మెన్, రికార్డ్ అసిస్టెంట్, డ్రైవర్ తదితర పోస్టులు భర్తీ చేయకపోవడంతో ఏళ్ల తరబడి ప్రమోషన్ల కోసం ఎదురు చూస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో తీవ్ర నిరాశలో కూరుకుపోయిన తమకు కూటమి ప్రభుత్వ ఏర్పాటు అయిన తర్వాత అయినా న్యాయం జరుగుతుందని ఆశించామన్నారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ సేవకులపై అదనపు భారం మోపి నిబంధనలకు విరుద్ధంగా డ్యూటీలు వేస్తున్నా న్నారు. వీఆర్ఏలకు నిబంధనలకు విరుద్ధంగా వేసిన నైట్ డ్యూటీలు, ఇసుక, రైస్ మిల్స్ వద్ద డ్యూటీలు వేస్తున్నారన్నారు. తక్షణమే అదనపు విధులను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో రికవరీ చేసిన డి.ఎ.నగదును జీతంతో కలిపి తిరిగి చెల్లించాలని వారు కోరారు. అలాగే ఇంటర్మీడియట్ అప్పై అర్హత ఉన్న వారందరికీ వీఆర్వోలుగా ప్రమోషన్లు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను త్వరలో వీఆర్ఏల చేత భర్తీ చేయాలని, నామినీలను వీఆర్ఏలుగా గుర్తించాలని వారు కోరారు. స్పందించిన తహశీల్దార్ రవికుమార్ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. గ్రామ సేవకుల ప్రెసిడెంట్ పుర్ర కళ్యాణం, సెక్రటరీ లోచల కృపారావు, కంట బాలరాజు, బేరంకి పాల్గొన్నారు.

# గర్భిణీలు గర్భిణీ దశ నుండి బిడ్డ పుట్టే రెండు సంవత్సరాల వరకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం

## గర్భిణీలు పోషకాహారం, ఆరోగ్యంపై తీసుకోవలసిన జాగ్రత్తలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి -సూపర్వైజర్ సిహెచ్.వరహాలమ్మ, అంగన్వాడీ టీచర్ సుజాత (సూర్యలక్ష్మి)

## -అంగన్వాడి సెంటర్-1లో వెయ్యి రోజుల అవగాహన కార్యక్రమం







ముంచంగిపుట్టు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

గర్భిణీలు గర్భిణీ దశ నుండి బిడ్డ పుట్టే రెండేళ్ల వరకు తీసుకోవలసిన జాగ్రత్తలపై గర్భిణీలు, బాలింతలు, తల్లులకు, కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలోని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని ఏప్రిల్ 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు ఆయా సెంటర్లలో నిర్వహించినట్లు ముంచంగిపుట్టు సెక్టార్ సూపర్వైజర్ సి.హెచ్. వరహాలమ్మ తెలిపారు. వెయ్యి రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో గల అంగన్వాడీ సెంటర్-1 కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు తల్లులు, కిషోర్ బాలికలకు గర్భిణీ దశ నుండి బిడ్డ పుట్టే రెండు సంవత్సరాల వరకు తీసుకోవలసిన జాగ్రత్తలు పోషకాహారంపై అవగాహన కల్పించి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సిహెచ్ వరహాలమ్మ మాట్లాడుతూ ఒక మహిళ గర్భవతి అయిన దగ్గర నుండి బిడ్డ పుట్టి రెండు సంవత్సరాల నుండే వరకు మధ్య ఉన్న కాలం వెయ్యి రోజులని ఈ రోజుల్లో తల్లి బిడ్డకు అందే పోషణ మరియు ఆరోగ్య సంరక్షణ బిడ్డ జీవితకాలం ప్రభావం ఉంటుందన్నారు. కాబట్టి ఈ వెయ్యి రోజులు చాలా ముఖ్యమన్నారు. గర్భిణీగా ఉన్నప్పుడు సరైన పోషణ లేకపోతే పుట్టబోయే బిడ్డ తక్కువ బరువుతో లేదా పోషకాహార లోపంతో పుట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రెండు సంవత్సరాల లోపు పిల్లల పోషణ సరిగ్గా లేకపోతే వాళ్ల రక్తహీనతకు పోషకాహార లోపానికి గురై కాకటం వల్ల పెద్దయిన తర్వాత అధిక రక్తపోటు మధుమేహం, జీవక్రియలకు గుండెకు సంబంధించిన జబ్బులు రావడం ఎక్కువగా అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా గర్భవతులు ప్రతిరోజు ఆకుకూరలు పసుపు నారింజరంగు కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలన్నారు. పాలు, గుడ్లు వారంలో వీలైనంత ఎక్కువసార్లు లేదా కనీసం ఆరుసార్లు అయినా తీసుకోవాలన్నారు. అధికంగా చిరుధాన్యాలు, పోషక విలువలు ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకో వాలన్నారు. అంగన్వాడి కేంద్రంలో గర్భవతుల కోసం ఉద్దేశించి అందించిన అదనపు ఆహారాన్ని కేవలం గర్భిణీలు మాత్రమే తీసుకోవాలని ఇంటికి తీసుకు వెళ్లరాదని వారు సూచించారు. మద్యం పొగాకు వంటి ఆరోగ్యానికి హానికరం కలిగించే వంటి వాటిని అస్సలు తీసుకోకూడదని సూచించారు. గర్భిణీలు సరైన పోషకాహారం తీసుకోకపోవడం వలన తల్లి రక్తహీనతకు గురవుతారని అదేవిధంగా కాన్పు సమయంలో అధిక రక్తస్రావం జరిగేచ్చునని కాన్పు కష్టమయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు నెలలు నిండక ముందే ప్రసవాలు జరగవచ్చునని తక్కువ బరువుతో పిల్లలు పుట్టే అవకాశం ఉంటుందన్నారు పుట్టిన పిల్లల్లో శారీరక మానసిక పెరుగుదల లోపించవచ్చని ఆ సమయంలో తల్లి బిడ్డ మరణించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. గర్భిణీలు వారికి నిర్దేశించిన సమయంలో ఆసుపత్రికి వెళ్లి ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అదేవిధంగా వ్యాధినిరోధక టీకాలను సైతం తప్పనిసరిగా క్రమం తప్పకుండా వేసుకోవా లని అదేవిధంగా ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పోషకాహార పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవా లని సూచించారు. అదేవిధంగా పుట్టిన ప్రతి బిడ్డకు టీకాలను క్రమం తప్పకుండా వేస్తే వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సిహెచ్ వరహాలమ్మతో పాటు మహిళా పోలీస్ టీ మాధవి లత, ముంచంగిపుట్టు సెంటర్-1 అంగన్వాడీ టీచర్ డి.సుజాత (సూర్యలక్ష్మి), తల్లులు అంబిడి. మమతతో పాటు కిషోర్ బాలికలు, గర్భిణీలు, బాలింతలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 37 మంది ఎస్ఐలకు అల్లూరి జిల్లా 30 శిక్షణ



పాడేరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్.పి అమిత్ బర్దర్ వద్ద పాడేరు జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో ఏలూరు, విశాఖపట్నం రేంజ్‌కు సంబంధించిన ప్రొబేషనరీ సబ్-ఇన్స్పెక్టర్లు 37 మంది శిక్షణ అనంతరం అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వద్దకు మర్యాదపూర్వకంగా హాజరయ్యారు. వీరంత ఏ.ఎస్.ఆర్ జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో 30 రోజులు శిక్షణ పొందవలసి ఉంటుందని, శిక్షణలో వివిధ కేసుల్లో చేసించుటలో మెలకువలు, పి.ఎస్ లో రికార్డ్ లు నిర్వహణ, స్టేషన్ భద్రత గుర్చి తీసుకోనే జాగ్రత్తలపై అవగాహన చేసుకోవాని ఉంది. పెట్రిన కేసులు, సైబర్ నేరాలు గురించి తెలుసుకోవాలని మరియు మత్తు పదార్థాల వలన కలుగు నష్టాలు, శక్తి యాప్‌లపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించాలని,అల్లూరి జిల్లా మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న ప్రాంతం కావున ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో పై అధికారుల సూచనలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పాటించాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చు ఫిర్యాదు దారులతో మర్యాదగా ప్రవర్తించాలని మరియు నిష్పక్ష పాతంగా పనిచేసి జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ అమిత్ బర్దర్ పేర్కొన్నారు. 37 మంది ఎస్ఐలకు జిల్లా లో వివిధ పోలీస్ స్టేషన్ లకు ఎస్పీ కేటాయించారు.

# ప్రజలందరి మీద ఆ జంకరమ్మా ఆశీస్సులు ఉండాలి


## టీడీపీ డివిజన్ నాయకులు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

పాడేరు,ఏప్రిల్8,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం కిందంగి పంచాయితీ కిందంగి గ్రామంలో జరిగిన జంకరమ్మ తల్లి మహోత్సవం వేడుకలో టీడీపీ డివిజన్ నాయకులు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి దర్శించుకున్నారు ఈ సందర్భంగా టీడీపీ డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ప్రజలందరికీ ఆ జంకరమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని అలాగే ఆయురారోగ్యాలతో పది కాలాల పాటు ఉండాలని రైతులకు ఇబ్బంది లేకుండా పంటలు పండేలా చూడాలని దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ విశ్వనాథ్,క్లస్టర్ ఇంచార్జ్ త్రినాథ్,గడుతుల మురళి టీడీపీ కార్యకర్తలు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిసిన పిఆర్‌టీయు నాయకులు



డుంబ్రిగుడ రూరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

నూతనంగా నియమితులైన శాసనమండలి సభ్యుడు (ఎమ్మెల్సీ) గాదే శ్రీనివాసులు నాయుడును ఉపాధ్యాయ సంఘం పిఆర్‌టీ యు నాయకులు మండల ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పలరాజు, మండల అధ్యక్షుడు లక్ష్మయ్య, శ్రీను మంగళవారం డుంబ్రిగుడ మండల కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిడి, బిజర్, ప్రకటించే విధంగా ప్రభుత్వాన్ని ఒత్తిడి చేస్తూ పిఆర్‌సి, బకాయి విడుదల అయ్యేలా కృషి చేయాలని ఆయన్ని కోరారు.

# గంజాయిసాగు నేరం.. అందుకే నిర్మూలిద్దాం..!

## వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గిరి రైతులకు అవగాహన




కొయ్యూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

నిషేధిత గంజాయి సాగు చట్టరీత్యా నేరమని, అందుకే ఈ గంజాయి సాగును నిర్మూలించి ప్రత్యామ్నాయ పంటల వైపు బొగ్గు చూపుదామని మండలవ్యవసాయ శాఖ అధికారిణి ఉమాదేవి కోరారు. మంగళవారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని నల్లగొండ పంచాయతీ, బోయవుట గ్రామంలో గంజాయి సాగు నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిణి ఉమాదేవి మాట్లాడుతూ- గంజాయి సాగు, రవాణా చేయడం చట్టరీత్యా పెద్ద నేరమని, గంజాయి సాగు రవాణాకు పాల్పడితే శిక్షార్హులు అవుతారని తెలిపారు. అదేవిధంగా గంజాయి పంట వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా గిరిజన రైతులు గంజాయి సాగుకు దూరంగా ఉండాలని, దీనికిగాను వ్యవసాయశాఖ సాంప్రదాయ పంటలైనటువంటి చోడు, సామ వంటి పంటలను సాగు చేయాలని ప్రోత్సహిస్తోందన్నారు. విహెచ్ఏ హరి పాల్గొన్నారు. కాగా ఇందులో పాల్గొన్న రైతులు మాట్లాడుతూ సాగునీటిబోరు కొట్టించేందుకు అవకాశం కల్పించవలసిందిగా వ్యవసాయ అధికారిణి కోరారు.

# విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పనలో కృషిచేసిన డి.ఎస్.నకరకు ఘన నివాళులు

## డిఎస్.నకర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ముంచంగిపుట్టు మండల విశ్రాంత ఉద్యోగులు సంఘం నాయకులు

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో పదవి విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులకు పెన్షనర్ల అందరికీ ఆరాధ్యుడు నిత్య స్మరణీయుడు డీఎస్ నకర జన్మదినాని పురస్కరించుకుని మండల విశ్రాంత ఉద్యోగ సంక్షేమ సంఘ సభ్యులుఆయన చిత్రపటానికి పూలమాల లేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంగళ వారం మండల విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు ఏ రామానుజులు అల్లూరి జిల్లా ఉపాధ్యక్షులు జి మోహన్ రావు మాట్లాడుతూ ఉద్యోగంలో చెరి పదవి విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పనలో విశేషంగా కృషిచేసిన డీఎస్ నకర పుట్టుక దినం జరుపుకోవడం ఎంతో ఆనందకరమన్నారు. ఆయన కృషి వల్ల దేశంలో పదవి విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులకు నెలనెలా పెన్షన్లు అందుకోవడం జరుగుతుందని వారు అన్నారు. ఆయన చేసిన కృషి ఎన్నటికీ మరిచిపోలేనిదని ప్రతి విశ్రాంతి ఉద్యోగ ఆయనను గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు. విశ్రాంత ఉద్యోగుల గౌరవాధ్యక్షులు సిహెచ్ ప్రసాద్ రావు పాడల్ ప్రధాన కార్యదర్శి ఎస్ మోదకొండ విశ్రాంత ఉద్యోగుల సంఘ సభ్యులు కాంతరి రాజారావు అంబిడి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.



# డిప్యూటీ సీఎం దృష్టికి

డుంబ్రిగుడ రూరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

గసభ గ్రామ పంచాయతీ మండలంలోని నెలకొన్న ముఖ్యమైన సమస్యలు తీసుకుని వెళ్లిన సర్పంచ్ పాంగి. సునీత గారు. గత ప్రభుత్వం హాయంలో నిలిచి పోయిన మొర్రిగుడ తారు రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. అలాగే గుంటసీమలో పిహెచ్‌సి మంజూరు చేసి 10గ్రామ పంచాయితీలకు వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే అరకు ఏరియా ఆసుపత్రిని మరింత సేవలు అందుబాటులో తీసుకుని రావాలని,వైద్యుల కోరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధానమంత్రి జన్మన్ పథకం ద్వారా మంజూరైన గృహాలకు యూనిట్ ఖరీదు పెంచాలని చెప్పారు. అలాగే గ్రామ పంచాయితీలకు రావాల్సిన నిధులు సకాలంలో గ్రామ పంచాయితీకీ జమ అయ్యేలా,స్థానిక సంస్థలు బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొర్రాయి పంచాయతీ జామగుడ బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిలకలపూడి పాపారావు, సర్పంచ్ల సంక్షేమ సంఘం జాతీయ (న్యూఢిల్లీ) అధ్యక్షుడు జాస్తి వీరాంజనేయులు, సర్పంచ్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లాభక్షు, అనంతగిరి జెడ్పీటీసీ. గంగరాజు, గసభ మాజీ సర్పంచ్ సర్పంచ్ల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పాంగి సురేష్ కుమార్, సర్పంచ్లు పెట్టెలి. దాసుబాబు, పెట్టెలి. సుష్మీత, కిల్లో. మోస్య, పూజారి. కొములు, సొమేల రూతు తదితరులు పాల్గొన్నారు.

# ముంచంగిపుట్టు తహశీల్దార్ కార్యాలయానికి ఇంచార్జ్ తహశీల్దార్‌ను వెంటనే నియమించాలి

## సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో ప్రజలు ఆందోళన కార్యక్రమం

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల తహశీల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తహశీల్దార్‌ను తక్షణమే నియమించాలని సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ప్రజలు తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల తహశీల్దార్ కార్యాలయంలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చిన ప్రజలతో కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొర్రా త్రినాధ్ మాట్లాడుతూ ముంచంగిపుట్టు తహశీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న తహశీల్దార్ నరసమ్మ వ్యక్తిగత కారణాల వలన సెలవుపై వెళ్లడంతో కార్యాలయంలో వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు ఆదాయ కుల ధ్రువీకరణ, ఇతర సమస్యల పరిష్కారానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె స్థానంలో వేరే వారిని తాత్కాలికంగా నియమించాల్సి ఉన్నప్పటికీ మరొకరిని నియమించక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు వాపోయారు. పీఎం జన్ మన్ ఇల్లులకు ప్రభుత్వం అదనంగా ఒక లక్ష రూపాయలు పెంచిందని, వాటి కోసం కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అవసరం ఉందిని,దీనికి తోడు గత ప్రభుత్వం హయాంలో సురక్ష పేరుతో గ్రామ సభలు నిర్వహించి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకొన్న వారికి చాలా మందికి జారీ కాలేదని, ఇపుడు కొత్తగా దరఖాస్తు చేస్తే సురక్ష సమయంలో కేటాయించిన కుల ఆదాయ ధ్రువీకరణ పత్రం సైట్ నుండి తొలగించాలని, ఈ పనులన్నీ తహశీల్దార్ మాత్రమే పర్యవేక్షించి ధ్రువపత్రాలు మంజూరు చేయవలసి ఉందన్నారు. కానీ అధికారులు నిర్లక్ష్యం కారణంగా ఇంచార్జ్ తహశీల్దార్ ను నియమించకపోవడం వలన లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఇంచార్జ్ తహసీల్దార్‌ను నియమించాలని వారు డిమాండ్ చేశారు. సిపిఎం మండల నాయకులు ఎం.నర్సింగ్ పడాల్, పి.భీమరాజు, కె.శంకర్ తోపాటు ప్రజలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బిఎల్ఓ జిల్లా రాష్ట్ర కమిటీ కో ఆర్డినేటర్‌గా వనుగు శేషాద్రి రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా సిరిగం, బాలకృష్ణ ఏకగ్రీయంగా ఎన్నిక



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర అధ్యక్షులు కోడా ఆనంద్‌రావు అధ్యక్షతన అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో ఈనెల 5వ తేదీన శ్రీ మోదకొండమ్మ అమ్మవారి కళ్యాణ మండపంలో దండకారణ్య లిబిరేషన్ ఆర్గనైజేషన్, రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా దండకారణ్య విమోచన సమితి రాష్ట్ర, జిల్లా నూతన బాడీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముంచంగిపుట్టు మండలానికి చెందిన వనుగు శేషాద్రిని రాష్ట్ర కో-ఆర్డినేటర్ జిల్లా కార్యదర్శిగా రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా సిరగం బాలకృష్ణ నియమించారు. ఈ సందర్భంగా వారు మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దండకారణ్య సిద్ధాంతాలకు లోబడి విధివిధానాలను కర్తవ్యాలను ముందుకు కొనసాగిస్తామని అన్నారు. స్వయంపాలనా రాజ్యాధికారమే లక్ష్యాంగా పోరాటం చేస్తామని. సంఘ నియమ నిబంధనలకు కట్టుబడి ఆశయం కోసం పని చేస్తామన్నారు. గిరిజన హక్కులు చట్టాలపై పోరాటం చేస్తామని ఆదివాసి గిరిజనులకు అండగా ఉంటామని వారు అన్నారు. రాష్ట్ర జిల్లా కమిటీలో స్థానం కల్పించినందుకు డిఎల్ఓ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# 13 లక్షలతో మంచినీటి పనులు ప్రారంభం

హుకుంపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



మండలంలో గల సూకూరు గ్రామపంచాయితీ, గొందురు గ్రామంలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా మంచి నీళ్లు అందించుటకు పనులను మంగళ వారం స్థానిక సర్పంచ్ ధనసాని సత్యవతి చేతుల మీదుగా కొబ్బ రికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగాఆమే స్థానిక విలే కరులతో మాట్లాడుతూ గొ%శీ%దురు గ్రామంలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా 13లక్షల రూపాయలు నిధులు మంజూర య్యాయని ఈ పథకం ద్వారా గ్రామంలో ప్రతీ ఇంటింటికి మంచినీటి పైపుల ద్వారా మంచినీళ్లు అందించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుం దని ఆమె అన్నారు. ఈ గ్రామంలో ఏళ్ళ తరబడి మంచినీళ్లు లేక గ్రామస్తులు ఇబ్బందులు పడేవరని, ఆమె అన్నారు. గ్రామ పొలిమేరలో ఉన్న ఊట గడ్డ నీరు సేవించే వార ని ఈ పథకం నిర్మాణం చేపట్టడం వలన ఆ సమస్య తీరనుందని ఆమె తెలిపారు. గ్రామస్తులు దగ్గ రుండి జరుగుతున్న పనులను నాణ్యతగా నిర్మించుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ సరోజినీ, స్థానిక నాయకులు ధనసా ని మురళి,వార్డ్ మెంబర్ సత్యరా వు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏలో సమస్యలను తక్షణమే పరిష్కరించాలి..



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల తహసీల్దార్ కార్యాలయంలోవీ ఆర్ ఏల సమస్య లు తక్షణమే ప్రభుత్వం పరిష్కారం చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మండలంలో గల వీఆర్ఏలు మంగళవారం డిప్యూటీ తహశీల్దార్ దన్నుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియూ ఉపాధ్యక్షులు పి భీమరాజు సిఐటియు కార్యదర్శి కే.శంకర్రావు మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత వీఆర్ఏలపై అదనపుపని భారం మోపి నిబంధనలకు విరుద్ధంగా నైట్ డ్యూటీలు ఇసుక రేంపులు, రైస్ మిల్లు డ్యూటీలు వెంటనే నిలుపుదల చేయాలన్నారు .తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు ఆంధ్ర రాష్ట్రంలో కూడ నామిని లతో సహా వీఆర్ఏలకు అందరికీ పే స్కేల్ జీతాలు చెల్లించాలన్నారు. గతంలో వైసీపీ పాలనలో రికవరీ చేసిన డిఏ నగదు తిరిగి చెల్లించాలని వీఆర్ఏల ప్రమోషన్ ఇంటర్మీడియట్ విద్యార్వత ఆధారంగా ప్రమోషన్ అమలు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న అటెండర్, వాచ్మెన్ రికార్డ్ అసిస్టెంట్, డ్రైవర్, పోస్టులను అర్హులైన వీఆర్ఏలతో భర్తీ చేయాలన్నారు.ఏ విధమైన భద్రత రక్షణ సౌకర్యాలు వీఆర్ఏలకు కల్పించకపోవడం విచారకరమన్నారు. టిఏడిఏలు కూడా చెల్లించక పోవటంతో కుటుంబాలు ఆర్థికంగా చిదిగిపోతున్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వంచట్టపరమైన అదనపు పని భారం నుండి వీఆర్ఏలను మినయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు శ్యామ్,లోయిదాస్, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయానికి అన్ని శాఖలు సమన్వయంతో ప్రగతి.. ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయ జిల్లాగా ప్రగతి సాధించడా నికి అన్ని శాఖలు వ్యవసాయ తోడ్పాటుకు అందించే సహకారం కీలకమని రాజవొమ్మంగి మండల అభివృద్ధి అధికారి ఎల్.యాదగిరేశ్వర రావు అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ అనుబంధ శాఖల సమావేశాన్ని ఏ. పి. సి. ఎన్. ఎఫ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. రసాయిన ఎరువులు వాడకం వలన వాతావరణం, నేలలో కలిగే మార్పులను తెలియపరిచి దానికి భిన్నంగా ఇప్పుడు ప్రకృతి వ్యవసాయ విధానాలను ప్రతీ గ్రామంలో అమలు చేయలని డి. ఎల్ యం. పి శ్రీనివాసు వివరించారు. రాబోయే 5సం.లలో ఏ విధంగా కార్యక్రమాలు అమలు చేస్తామనేది వివరాల ప్రణాళికను ఇవ్వాలని అన్ని సమన్వయ శాఖల వారికి ఎంపిడిఓ సూచించారు. 2025 సం. కె.ఏ.పి. ప్రణాళిక ప్రతీ గ్రామంలో వున్న పంటలు, విస్తీర్థం ఆధారంగా సర్వే చేయాలని, ఈ సర్వేని వాళ్ళ యొక్క మొత్తం విస్తీర్ణంకి నవధాన్యాలు కొనుగోలు కొరకు గ్రామ సంఘంలో రుణం పొంది పి.యం. డి.ఎస్. కిట్స్ తయారు చేసి రైతులకి అందించాలని శ్రీనివాసు సూచించారు. వ్యవసాయ శాఖ చేపట్టే కార్యక్రమాలను ఏ.ఓ చక్రధర్ వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ. లోకుల యాదగిరేశ్వరరావు, యం.ఇ.ఓ కె.వి.వి. సత్యనారాయణదొర, మండల వ్యవసాయాధికారి చక్రధర్, ఉపాధి హామీ ఏ. పి. ఓ రెడ్డిబాబు, అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ రాము, మండల పీసా కమిటీ అధ్యక్షులు తాము సూరిబాబు, మండల పీసా కమిటీ కన్వీనర్ గంపా నాగరాజు, గంగరాజు (ఎన్.ఎఫ్.ఏ), రాము (గుళి రాగి )యం. టి, పల్లి రామస్వామి యం. సి. ఆర్పీ, పద్మజ (యం.టి), అన్ని సచివాలయాల వ్యవసాయ సహాయకులు, వెలుగు వి. ఓ ఏ లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి డిప్యూటీ సీఎం హామీ

## ఉప ముఖ్యమంత్రి మాటల మనిషి కాదు చేతల మనిషి -సర్పంచ్‌ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు - పాపారావు



అరకులోయ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

రాష్ట్రంలో సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చినట్లు రాష్ట్ర సర్పంచ్‌ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు తెలిపారు. మంగళవారం స్థానిక ఓ ప్రైవేటు అతిథి పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసు బాబు నేతృత్వంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాపారావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండు రోజులపాటు పర్యటించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నామని చెప్పారు. సర్పంచ్ లు ఎదుర్కొంటున్న సమస్యలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీనికి డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి మాటల మనిషి కాదని చేతల మనిషి అని చెప్పారు. ముఖ్యంగా పంచాయతీలకు విద్యుత్ బిల్లుల అధికంగా వస్తున్నాయని ఆ సమస్యను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. అలాగే 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలైన అభివృద్ధి పనులు జరపలేకపోతున్నామని దానికి గల కారణాలు వివరించమన్నారు. అదే విధంగా సర్పంచ్ ల కుటుంబానికి ఏడాదికి ఒకసారి తిరుపతి దర్శనం అయ్యేలా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశామన్నారు. అనుకోని విధంగా సర్పంచ్ మరణిస్తే ఆ కుటుంబాన్ని ఆదుకునేలా బీమా పాలసీని ఏర్పాటు చేయాలని తదితర సమస్యలను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువెళ్లినట్లు ఆయన వివరించారు. దీనికి డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న అఖిల భారత పంచాయతీ పరిషత్, జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్వి రాం జిల్, స్థానిక సర్పంచ్ దాసుబాబు మాట్లాడుతూ సర్పంచ్ ల సంస్థల పరిష్కారానికి హామీ ఇచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి వారు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. గిరిజన పంచాయితీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరినట్లు చెప్పారు. సర్పంచ్ సంక్షేమం కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో మోజేష్, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలు ప్రారంభం

హుకుంపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



మోదకొండమ్మ అమ్మవారి జాతర సందర్భంగా మండల స్థాయి క్రికెట్ పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. క్రికెట్ పోటీలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు బత్తిరి రవిప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులలో మానసిక ఉల్లాసం కలిగించడం కోసం ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని టోర్నమెంట్ లో గెలిచిన జట్లకు ప్రథమ బహుమతిగా 40 వేల రూపాయలు, రెండవ బహుమతిగా 20వేల రూపాయలు అందిస్తామన్నారు. ఈ క్రికెట్ పోటీలు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు పాంగి బుంజి బాబు, సర్పంచ్ వెంకట పూర్ణిమ, ఎంపీటీసీ కొమ్మ రమ, మాజీ జెడ్పిటిసి కొర్రకాసులమ్మ, ఉపసర్పంచ్కకోడి దాస్ గోవింద్, టోర్నమెంట్ నిర్వహకులు సాయి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


# అరకు బస్టాండ్‌ను పరిశీలించిన ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సివేరి దొన్నుదొర

అరకు రూరల్, ఏప్రిల్, 8 ప్రభాతవార్త



ప్రముఖ పర్యాటక ప్రాంతమైన అరకులోయ బస్‌స్టాండ్ లో సరైన సదుపాయాలు లేకపోవడంపై ఏపీఎస్ఆర్టీసీ అధికారులతో ఆ సంస్థ విజయ నగరం జోన్ చైర్మన్ సివేరి దోన్నుదొర మంగళ వారం చర్చించారు. ముందుగా అరకు బస్టాండ్ ను పరిశీలించి అక్కడ ప్రస్తుతం ఉన్న సదుపాయాలపై ఆరా తీశారు. ప్రస్తుతం ఉన్న అరకు బస్టాండ్ ను ఆధునీకరించాలా లేక నూతన బస్టాండ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలా. అన్నదానిపై ఆయన ఏపీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రహ్మానంద రెడ్డి, విశాఖ ఆర్ఎం అప్పలనాయుడు, పాడేరు డిపో మేనేజర్ ఉమా మహేశ్వర రెడ్డిలతో కలిసి బస్టాండ్‌ను పరిశీలించి చర్చించారు. భవిష్యత్తులో అరకు ఆర్టీసీ బస్టాండ్ అవసరాలు ఎక్కువగా ఉంటాయని పర్యాటకులు ప్రజలు ఎక్కువమంది ప్రభుత్వ రవాణా పైన ఆధారపడ తారని ఈ నేపథ్యంలో ఇక్కడ సౌకర్యాలు పెంచాల్సిన అవసరం ఉందని సివేరి దొన్నుదొర అధికారులకు తెలిపారు. భవిష్యత్తు అవసరాలు దృష్టిలో పెట్టుకొని అరకు బస్టాండ్‌లో చేపట్టాల్సిన నిర్మాణాలు గానీ ఆధునీకరణ పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఏపీఎస్ఆర్టీసీ నూతన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులైన బ్రహ్మానంద రెడ్డి మంగళవారం అరకులోని ఆ సంస్థ విజయనగరం జోన్ చైర్మన్ శివేరి దొన్నుదొరని మర్యాదపూర్వకంగా కలిశారు. ఉత్త రాంధ్రలో ఆర్టీసీ అభివృద్ధి ఏజెన్సీ ప్రాంతాల్లో నూతన రూట్‌లలో సర్వీసులు ప్రారంభించడంపై చర్చించారు. పెదలబుడు సర్పంచ్ దాసుబాబు, జనసేన అరకు ఇన్చార్జి శెట్టి చిరంజీవి, పెదలబుడు సర్పంచ్ దాసు బాబు, మహిళ నాయకురాలు ఎల్బి కళావతి, వార్డు నెంబర్ సోనాయి గంగ, టిడిపి నాయకుడు వంతల వెంకట రావు, పెదలబుడు వైస్ ప్రెసిడెంట్ పాడి చందు నిర్మల, టిడిపి నాయకులు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు



నక్కపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

మండలంలోని చిన్న దొడ్డిగల్లు గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా పెద్ద ఎత్తున భక్తులు సారి ఊరేగింపు నిర్వహించారు. గ్రామమంతా కన్నుల వైభవంగా ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి సుంకర మెట్ట పంచాయతీ సమస్యలు : సర్పంచ్ గెమ్మెలి చిన్నబాబు

అరకులోయ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండు రోజుల పర్యటనకు వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి సుంకరమెట్ట పంచాయతీలో నెలకొన్న సమస్యలను తీసుకువెళ్లి వాటిని పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందుచేసినట్లు ఆ పంచాయతీ సర్పంచ్ చినబాబు తెలిపారు. మంగళవారం విలేకరు లతో ఆయన మాట్లాడుతూ సుంకరమెట్ట కాఫీ ప్లాంటేషన్‌లోని వుడెన్ బ్రిడ్జ ప్రారంభోత్సవానికి విచ్చేసిన డిప్యూటీ సీఎంను కలుసుకొని సమస్యలపై వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. సుంకర మెట్ట పంచాయతీ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని, సుంకర మెట్ట పంచాయతీ కేంద్రంలో ఉన్నా ఎంపియుపి పాఠశాలను, ఆశ్రమ పాఠశాలగా అప్ గ్రేడ్ చేయాలని కోరామన్నారు. పంచాయతీ పరిధిలో పిరిబంద, లింబగుడ, దండ బాడు, గంగుడి గ్రామాల్లో పాఠశాల భవనాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. పంచా యతీలో మంజరైనా దండబాదు నుండి లింబగుడ రోడ్డు, దౌడగుడ నుండి కె బెడగుడ రోడ్డు నిర్మాణం కోసం అటవీశాఖ ఆటంకాలు లేకుండా చేయాలని వినతి పత్రంలో పొందుపరిచడం జరిగిందన్నారు. పంచాయతీలో మౌళిక సదుపాయాలు సిసి రోడ్డు, డ్రైనేజీ, మంచి నీరు (జలజీవన్ మిషన్ వాటర్ స్కీమ్)వంటి ప్రధాన సమస్యలు పరిష్కారం కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని, మండలంలో ఫారెస్ట్ అధికారుల జోక్యంతో నిలుపుదల చేసిన పోడు పట్టాలు 2005 ముందు నుండి సాగు చేస్తున్న పోడు రైతులకు పట్టాలు మంజూరు చేయాలని ఉపముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్ కు వినతి పత్రం ద్వారా కోరినట్లు తెలియజేశారు. దీనిపై డిప్యూటీ సీఎం స్పందిస్తూ గిరిజన బిడ్డల అభివృద్ధి కోసం పని చేస్తాను అని చెప్పినట్లు తెలిపారు.

## బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తుదారులకు 10న ఇంటర్వ్యూ

### కొయ్యూరు ఎంపీడీవో ఎస్‌కేవి ప్రసాద్ ప్రకటన

కొయ్యూరు, ఏప్రిల్ 8,ప్రభాతవార్త



స్వయం ఉపాధి కల్పనే ధ్యేయంగా బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇవ్వనున్న సబ్సిడీ రుణాలకై దరఖాస్తులు పెట్టుకున్న అభ్యర్థులకు ఈనెల 10న మధ్యాహ్నం రెండు గంటల నుండి మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో ఎస్‌కేవి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులలో 228 మంది ఎంపికయ్యారని, వారు విధిగా ఈ ఇంటర్వ్యూకు హాజరు అవ్వాలని, ఆన్లైన్లో పెట్టుకున్న మూడు సెట్ల దరఖాస్తులు, కుల, ఆదాయ, నివాస, ఆధార్, రేషన్ కార్డు ధ్రువీకరణ పత్రాలు విధిగా తీసుకురావాలని ఆయన కోరారు. వాహనాల కోసం దరఖాస్తు పెట్టుకున్న దరఖాస్తుదారులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకురావాలన్నారు. ఈ ఇంటర్వ్యూలో తనతోపాటు సంబంధిత బ్యాంకు అధికారులు, బీసీ కార్పొరేషన్ అధికారులు పాల్గొంటారని ఆయన వివరించారు.

## సంపూర్ణ గిరిజనాభివృద్ధే లక్ష్యం

### దిశ కమిటి అధ్యక్షురాలు ఎం.పి.గుమ్మా తనూజారాణి

పాడేరు,ఏప్రిల్8, ప్రభాతవార్త




సంపూర్ణ గిరిజనాభివృద్దే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని దిశ కమిటి అధ్యక్షురాలు అరకు పార్లమెంటు సభ్యురాలు గుమ్మా తనూజారాణి అన్నారు. గిరిజనులకు కనీస అవసరాలు సమకూర్చాలన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటి (దిశ) సమావేశం నిర్వహించారు. గత మూడు నెలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి సంస్థ, కార్మిక శాఖ, గృహ నిర్మాణం, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం, వ్యవసాయం, నాబార్డు, ఉద్యానవనం, స్త్రీ శిశు సంక్షేమం, జాతీయ హైవే అథారిటీ శాఖ 27 శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలపై సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలతో ఆహార ఉత్పత్తుల ప్రోసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసి గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. జాతీయ రహదారి విస్తరణలో ధ్వంసమైన చెక్ డ్యాంలు, తాగునీటి పైపులైన్లు మరమ్మతులు ఎప్పటి లోగా పూర్తి చేస్తారని నేషనల్ హైవే అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొదటి విడతలో 10 అంబులెన్సులను చేస్తామన్నారు. రక్తహీనతతో బాధపడుతున్న గర్భవతుల మంజూరు వివరాలను సమర్పించాలని చెప్పారు. 21 వేల మంది గిరిజన విద్యార్థులతో 108 సూర్య నమస్కారాల మహాయోగావందనం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన జిల్లా కలెక్టర్ను ఎంపి అభినందించారు.

### ఆర్గానిక్ జిల్లాగా ప్రకటనకు కృషి..

జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాను ఆర్గానిక్ జిల్లాగా ప్రకటించడానికి అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు. ప్రణాళికాబద్ధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ ఉపకరణాలు లబ్దిదారులకు పంపిణీ చేసేటప్పుడు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో చర్చించి అవసరమై ఉపకరణాలు పంపిణీ చేయాలని సూచించారు. జాతీయ రహదారి పక్కన ఉన్న భూముల రహదారి నిర్మాణ వ్యర్థాలను వేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని వ్యర్థాలు పంట భూముల్లో వేయకుండా తగినచర్యలు చేపట్టాలని జాతీయ రహదారి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. లంబసింగి నుండి జి.మాడుగుల, జి.మాడుగుల నుండి పాడేరు రహదారి పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. అరకు బైపాస్ రోడ్డు పనులు, పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. లక్ష ఎకరాల్లో కాఫీ తోటల పెంపకానికి అవసరమైన నీడ తోటల పెంపకానికి గిరిజన ప్రాంతంలో నర్సరీలు పెంచాలని చెప్పారు. కడియం నర్సరీల నుండి రూ.20 నుండి 25 కోట్లతో మొక్కలు కొనుగోలు చేస్తున్నామన్నారు. లక్ష ఎకరాల్లో నీడ తోటలు పెంపకానికి 7 లక్షల మొక్కలు అవసరం పడతాయన్నారు. జిల్లాలో గిరిజన రైతులు నర్సరీలు పెంపకం చేపడతే గిరిజన రైతుల నుండి మొక్కలు కొనుగోలు చేస్తామన్నారు. జిల్లాలో పరిశ్రమల పార్కులు ఏర్పటు చేస్తామన్నారు. జల్ జీవన్ మిషన్ లో తాగునీటి పంపిణీ చేయాల్సిన బాధ్యత గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులపైనే ఉందన్నారు. కుళాయిలకు ట్యాబ్లు బిగిస్తే సరిపోదన్నారు. పి.యం సూర్యఘర్ యోజన కింద గిరిజనులకు 25 వేల సర్వీస్ మంజూరయ్యాయన్నారు.

### 7వ పోషన్ పఖ్వాడా గోడపత్రిక ఆవిష్కరణ

ఐసిడి ఎస్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న 7వ పోషన్ పఖ్వాడా గోడ పత్రికను ఆవిష్కరించారు. గర్భం దాల్చిన దగ్గర నుండి వెయ్యి రోజుల సంరక్షణ చేస్తారన్నారు. తల్లులకు పోషన్ పఖ్వాడాపై అవగాహన కల్పించాలని సూచించారు. నాబార్డు పొటెన్షియల్ లింక్ క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ, చింతూరు రంపచోడవరం పి.ఓలు అపూర్వ భరత్, కె.సింహాచలం, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ అరకు శాసన సభ్యులు రేగం మత్స్యలింగం, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ.పి. నారాయణ మూర్తి, డిఆర్‌డిఏ పిడి వి.మురళి,శ్వమా పిడి డా. విద్యాసాగర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ బాషా, ఐసిడి ఎస్ పిడి పి.సూర్యలక్ష్మి, నాబార్డు డిడి ఎం.చక్రధర్, ఎల్‌డి ఎం.మాతు నాయుడు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బి ఎస్ నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి ఎ.రమేష్ కుమార్ రావు, సిపి ఓఎస్ఎస్ఆర్ కె.పట్నాయక్, సెరికల్చర్ అధికారి అప్పారావు, హుకుంపేట ఎంపీపీ రాజబాబు, రాజవొమ్మంగి ఎంపీపీ వెంకటలక్ష్మి, రంపచోడవరం ఎంపీపీ డి.శ్రీదేవి మారేడుమిల్లి ఎంపీపీ లలిత తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రుణాల లబ్ధిదారులకు మౌఖిక ఇంటర్వ్యూలు పూర్తి : ఎంపీడీవో యుఎస్ వి.శ్రీనివాసరావు


చింతపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



వెనుకబడిన తరగతుల (బీసీ రుణాలు) సంక్షేమానికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న రాయితీ రుణాలకు సంబంధించి ఇంటర్వ్యూలు పూర్తి అయ్యాయని ఎంపీడీవో యు ఎస్ వి శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గత నెలలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సంబంధించి స్థానికంగా ఉన్న యూనియన్ బ్యాంక్, గ్రామీణ వికాస్ బ్యాంక్‌ల పేరిట దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. సుమారు 41 మంది దరఖాస్తులు చేసుకోగా దాదాపు ఈ ఇంటర్వ్యూలలో వారందరూ హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ మేనేజర్ శరత్ చంద్ర, గ్రామీణ బ్యాంక్ మేనేజర్ బాలకృష్ణ లు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించి ఇంటర్వ్యూలు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ లు సుమిత్ర, సింహాచలం, నవమోహన్ కుమార్, ఆమనీరాజ, రాజశేఖర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు మెకానిక్ మణికంఠ ఉరేసుకొని ఆత్మహత్య

పాడేరు,ఏప్రిల్8, ప్రభాతవార్త



రోజు మద్యం ట్రాగుతున్నావ్ త్రాగటం మానేయమని తల్లిదండ్రులు మందలించగా కుమారుడు తీవ్ర మస్తాపానికి గురై ఇంట్లోకి వెళ్లి ఉరేసుకొని ఆత్మహత్య కు పాల్పడిన పాడేరు పట్టణానికి చెందిన మెకానిక్ కెల్ల మణికంఠ ఉదంతమిది. పాడేరు సి ఐ దీనబంధు అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.పాడేరు పట్టణం చాకలిపేటలో తల్లిదండ్రులలో జీవిస్తున్నాడు. ద్విచక్రవాహనాలు మేకానిక్‌గా పనిచేస్తున్న మణికంఠ(30) రోజు ఇంటికి త్రాగి వస్తున్నాడు. రోజు త్రాగి వస్తె ఎలా అంటూ జీవితంలో ఎలా సెటిల్ అవుతావంటూ తల్లిదండ్రులు కుమారుడు మణికంఠను మంగళవారం మధ్యాహ్నం సమయంలో మందలించారు. దీంతో మనస్తాపానికి గురై ఇంట్లో తను ఉండే గదిలోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మూడుగంటల గదిలో నుంచి కుమారుడు రాకపోవడంతో తలుపులు బద్దలు కొట్టి గదిలో చూడగా ఫ్యాన్‌కు ఉరిఫేసుకొని కుమారుడు మణికంఠ మృతి చెందటంతో తల్లిదండ్రులు తీవ్ర దిగ్భ్రాంతికి గురి అయ్యారు.ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించి పోస్టు మార్టం అనంతరం తల్లిదండ్రులకు మృతదేహాన్ని అప్పగించారు.

## గర్భిణులు పోషకాహారం ఆరోగ్యంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### చింతపల్లి శిశు అభివృద్ధి అధికారిణి జి.రమణ

చింతపల్లి ఏప్రిల్ 8 ప్రభాతవార్త.



గర్భిణీలు బాలింతలకు కిషోర్ బాలికల అవగాహన కార్యక్రమాన్ని మండలంలోని లబ్బంగి, కొత్త వీధి, గొందిపాకలు గ్రామాల్లో 1000 రోజుల పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని శిశు సంక్షేమ అధికారిణి జి.రమణ తెలిపారు. మంగళవారం హోమీ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పుట్టిన బిడ్డనుండి తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన పోషకాహారం ఆరోగ్యంపై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమాలను ఈనెల 8 నుండి 22వ తేదీ వరకు వివిధ సెంటర్లలో నిర్వహించనున్నట్లు ఆమె రోజుల కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు గర్భిణీ దశ నుండి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గర్భం దాల్చిన సమయంలో సరైన పోషకాహారం తీసుకొని పక్షంలో బిడ్డ తక్కువ బరువుతో పుట్టడమే కాకుండా వివిధ రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. గర్భవతులు సరైన పోషకాహారం తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ ఎం.రామలక్ష్మి, సూపర్వైజర్ గౌర్నిసిస, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ..

### హడ్కో సహకారం అభినందనీయం : ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి

రాజవొమ్మంగి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త





కూటమి ప్రభుత్వంలో విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ద వహిస్తున్నట్లు రంపచోడవరం ఎమ్మెల్యే. మిరియాల శిరీష దేవి అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి ఎంపిపి పాఠశాల ఆవరణలో హడ్కో సహకారంతో 27 పాఠశాలలకు రూ.17 లక్షలు విలువైన పర్నీచర్ పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే చేతులు మీదుగా జరిగింది. ఈసందర్బంగా ఎమ్మెల్యే శిరీషదేవి మాట్లాడుతూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యా ప్రగతి పరిశీలనలో భాగంగా విద్యలో వెనుకబడిన పాఠశాలల సర్వే జాబితాను పరిశీలించారని, రాబోయే విద్యా సంవత్సరంలో పాఠశాలలకు ముందుగా పాఠ్యపుస్తకాలు, ఏక రూపదుస్తులు విద్యార్థులకు అందించడానికి కృషి చేస్తున్నారని అన్నారు. హుడుకో సహకారం అభినందనీయమని అన్నారు. కూటమి ప్రభుత్వంలో మండల అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక కృషి చేస్తున్నారని సర్పంచ్ రమణి అన్నారు. హడ్కో జనరల్. మేనేజర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ చదువు దొంగలించని ఆస్తి అని అన్నారు. రాజధాని నిర్మాణానికి రూ.11 వేల కోట్లు రుణంగా ఇచ్చామన్నారు. మండలంలో మరో 31 పాఠశాలలకు 594 బెంచీలు, రెండు ఆర్వో ప్లాంట్లు అవసరమని, సహకారం అందించాలని యం. ఇ ఓ సత్యనారాయణదొర కోరారు. విద్యార్థులు బాగా చదివి మండలానికి మంచిపేరు తేవాలని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అన్నారు. 27 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పర్నీచర్ ను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కింద్ర పంచాయితీ మాజీ సర్పంచ్, ఎమ్మెల్యే మామయ్య జ్యాపకార్థం రాజవొమ్మంగి జడ్పీ ఉన్నత పాఠశాల 60 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రెండు జతలు క్రీడాదు స్తులను ఎమ్మెల్యే శిరీష దేవి, భర్త విజయ్ భాస్కర్ పంపిణీ చేశారు. తదుపరి వట్టిగడ్డ రిజర్వాయర్ సాగునీటి పనులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్, హడ్కో జనరల్ మేనేజర్లు విజయ్ కుమార్, శ్రీనివాస్ బాబు, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, ఎంపిటిసి నల్లా సత్యనారాయణ, డైరెక్టర్ గట్టు మాణిక్యం, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఏ.టి.డబ్ల్యూ ఓ వరప్రసాద్, యం.ఇ.ఓలు కె. వి.వి.సత్యనారాయణ దొర, టి.సూరయ్యరెడ్డి, ఏ.పి. ఓ రెడ్డిబాబు, సి.డి.పి.ఓ ఎల్.దేవమణి, విద్యుత్ ఏ.ఇ. కె.అబ్బాయిదొర, మండల జనసేన అధ్యక్షులు బోదిరెడ్డి త్రిమూర్తులు, సిఆర్పీలు శ్రీనివాస్, విష్ణు వర్ధన్, ఆదినారాయణరెడ్డి, మంగరాజు, సతీష్, కూటమి నేతలు ముప్పన కేశవ్, గణజాల తాతారావు, జెట్టి మధు,భారంగి అనుదీప్, వాసంశెట్టి గంగాధర్, చెక్క పండుబాబు పార్టీ శ్రేణులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి సర్కిల్ ఇన్ స్పెక్టర్ సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐ నరసింహామూర్తి పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు.

## మండల సమస్యలు - పర్యాటక అభివృద్ధికి సహకరించండి

రాజవొమ్మంగి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



పాడేరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లాస్థాయి సమావేశం కలెక్టర్ దినేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. రాజవొమ్మంగి ఎంపీపీ గోము వెంకటలక్ష్మి మండలంలో 516 ఈ జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో గృహ నష్టాలు జరిగిన వారికి పరిహారం అందించాలని కోరారు. జాతీయ రహదారి వల్ల తాగునీటి పైపులైన్లు తొలగించిన రాజవొమ్మంగి, జడ్డంగి, దూసరపాము, వట్టిగడ్డ, కొండపల్లి సూరంపాలెం గ్రామాల్లో తిరిగి పైపులైన్లు ఏర్పాటు చేయాలని, దాకరాయి గ్రామానికి అప్రోచ్ రోడ్డు, కింద్ర పంచాయతీలో వడగళ్ల వాన వల్ల నష్టపోయిన జీడిమామిడి తోట రైతులను ఆదుకోవాలని కోరారు. జెడ్డంగి, బడదనాంపల్లి, వాతంకి గ్రామాల్లో ఉన్న శివాలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ఎంపీపీ కలెక్టర్‌కు అర్జీని ఇచ్చారు. అరుకు ఎంపీ తనూజారాణి ఎంపీపీని సన్మానించారు. రంపచోడవరం పి.ఓ సింహాచలం, అధికారులు పాల్గొన్నారు.

## దోమలమందు పిచికారీపై ముందుగా తెలుపండి.. డా.సుష్మ

రాజవొమ్మంగి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



ఈనెల 25 తేదీ నుండి ప్రారంభమయ్యే దోమల మందు పిచికారీపై గ్రామాల్లో ముందుగా తెలుపాలని రాజవొమ్మంగి పి.హెచ్.సి వైద్యాధికారి డా.సుష్మ ఆశ వర్కర్లకు సూచించారు మంగళవారం రాజవొమ్మంగి, లాగరాయి పిహెచ్‌సిల్లో వైద్యాధికారిని డా.సుష్మ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు సమావేశం జరిగింది. వడదెబ్బ, మాతృ, శిశు సంరక్షణ, పరిసరాల పరిశుభ్రత, మలేరియా నివారణ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఆన్లైన్ డేటా అప్లోడ్ పై అవగాహన కల్పించారు. మలేరియా నివారణకు, దోమల మందు పిచికారీ కార్యక్రమంపై సంసిద్ధత కార్యక్రమంపై డా.సుష్మ వివరించారు.సి. హెచ్.ఓలు దైవకృపాచారి, పద్మావతి, హెల్త్ ఏడ్యుకెటర్ సుధాకర్, హెచ్.విలు రమాబాయి, లక్ష్మమ్మ, యం.టి.ఎస్. సోమరాజు, సబ్ యూనిట్ ఆఫీసర్లు చీడిపల్లి ప్రసాద్, యం.ఎల్.హెచ్.పిలు ఏఎన్.యం.లు, హెల్త్ అసిస్టెంట్స్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## దిల్ సుఖ్ నగర్ బాంబు పేలుడు కేసులో హైకోర్టు తీర్పుపై హర్షం


చింతూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



హైద్రాబాద్ దిల్సుకునగర్ బాంబు పేలుడు కేసులో ముద్దయి లను ఉరి తీయాలంటూ తెలంగాణ హైకోర్టు తీర్పు ఇవ్వటం పట్ల భాధితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ప్రాణాలతో బయటపడ్డ చింతూరుకు చెందిన వ్యక్తం బాధితుడు - దుర్గ ప్రసాద్ హర్షం వ్యక్తం చేసాడు.తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా సంచలనం రేపిన దిల్ సుఖ్ నగర్ బాంబు పేలుళ్ల కేసులో మంగళవారం తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించడం, ఆ ఐదుగురు నిందితులకు ఉరిశిక్ష విధించడం పై హర్షం వ్యక్తం చేశారు. ఆ ఘటనలో గాయపడిన బాధితుడు అల్లూరి జిల్లా చింతూరు గ్రామానికి చెందిన పురాలశెట్టి దుర్గ ప్రసాద్. 2013 ఫిబ్రవరి 21న దిల్సుకునగర్ బస్ స్టాండ్, మిర్చిపాయింట్ వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మరణించారని, తన లాంటి వారు 131 మంది గాయపడ్డమని, ఉగ్రవాదులు సృష్టించిన ఈ మారణహోమం ఇప్పటికీ తనను పీడ కలల వెంటాడుతుందని, ఈ ఘటన జరిగిన 12 ఏళ్ల తర్వాత ఈ కేసులో హైకోర్టు కీలక తీర్పును వెలువరించిందని, ఉగ్రవాదులైన ఐదుగురు నిందితులకు ఉరిశిక్ష విధించడం పై అనందం వ్యక్తం చేసారు. ఎన్నో ఆశలతో మా జీవితాలు ఉన్నంతంగా ఎదగాలని అనుకుంటున్న తరుణంలో ఈ ఘటనలో గాయపడి, బాధితులమై జీవితాన్ని కోల్పోయామని, మమ్మల్ని ఇప్పటి వరకు ఎ ప్రభుత్వం ఆదుకోలేదని ఇప్పటికైనా ప్రభుత్వాలు గుర్తించి మాకు తగు న్యాయం చేయాలనీ కోరారు.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని నిరసన

నర్సీపట్నం,ఏప్రిల్ 8,ప్రభాతవార్త



పెంచిన గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలను తగ్గించాలని నర్సీపట్నం కృష్ణబజారు వద్ద సిపిఎం ఆధ్వర్యంలో మంగళశారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ మధ్య తరగతి సామాన్యులు ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరగడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నార న్నారు. నిన్న కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్పై రూ.50, పెట్రోల్ పై రెండు రూపాయలు డీజిల్ పై రెండు రూపాయలు ధరలు పెంచిందన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి రాకముందు డీజిల్, పెట్రోల్ 63 రూపాయలు ఉండేవని, వంట గ్యాస్ 450 ఉండేదని, కానీ నేను అధికారంలోకి వచ్చినాక గ్యాస్ 900 అయిపోయిందని, పెట్రోల్ 110 రూపాయలు పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకీ ప్రజలపై బారాలు పెంచుకుంటూ రావడం దుర్మార్గమన్నారు. తక్షణమే పెంచిన ధరలు తగ్గించాలని లేకుంటే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రమణ, చిదురులు పాల్గొన్నారు.

## పెదరాంభద్రపురంలో డెక్కన్ కంపెనీ ఆర్థిక సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



మండలంలోని పెదరాంభద్రపురంలో డెక్కన్ ఫైన్ కెమికల్స్ ఫ్యాక్టరీ యాజమాన్యం అందజేసిన సుమారు 10 లక్షలతో నూతనంగా నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంగళవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డెక్కన్ ఫ్యాక్టరీ ప్రతినిధి వెంకటపతిరాజు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల రాంబాబు, కంకిపాటి వెంకటేశ్వరరావు, జూరెడ్డి ప్రసాద్, బొండు కాశీ విశ్వనాథ్, వేములపూడి అప్పారావు, బోయిడి శ్రీనివాసరావు, పంచాయతీ సర్పంచ్ గంపల మార్తమ్మ, ఎంపిటిసి గారా చక్రవర్తి, తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సింగంశెట్టి నాగేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు కటిగట్ల శ్రీను, మాజీ ఎంపిటిసి గంపల సుబ్బారావు, గంపల సత్తిబాబు, మాజీ సర్పంచ్ త్రివిద్ర సత్తిబాబు, పలివెల సత్తిబాబు, వాసంశెట్టి రమణ, తాడి అప్పన్న, శీకటి గన్నియ్య, ఉండ్రాజపు సత్తిబాబు, జత్తే నూకరాజు, కాకాడ సత్తిబాబు, జనసేన పార్టీ నాయకులు ఎమ్ రాజు, వి సూరిబాబు, పంచాయతీ కార్యదర్శి ఎ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో 9 అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు

నర్సీపట్నం,ఏప్రిల్ 8,ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో రెండో రోజు మంగళవారం అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జోరుగా కొనసాగాయి.నర్సీపట్నం మున్సిపాలిటీ 16వ వార్డు శారదానగర్ రెండు పనులకు రూ.21.02 లక్షలు, 21వ వార్డులో మూడు పనులకు రూ.10.09 లక్షలు, వెంకునాయుడుపేట 22వ వార్డులో రూ.7.68 లక్షలతో ఒక పనులకు, 23వ వార్డు బంతు వీధి 23వ వార్డులో రూ.21.52లక్షలతో మూడు పనులకు మొత్తం రూ.60,31లక్షలతో తొమ్మిది వర్కులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి, మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి శంకుస్థాపన చేశారు. వార్డులోని అభివృద్ధి పనులకు వచ్చిన పద్మావతికి పూల దండలు, హారతులతో మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం వార్డుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, వాటిని పరిష్కరించేందుకు వెంటనే అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం పద్మావతి మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధిలో గత 8 నెలల్లో రూ.20 కోట్ల మేర పనులు చేపట్టిన ఘనత స్పీకర్ అయ్యన్నపాత్రుడుకే దక్కుతుందన్నారు. అనుభవం ఉన్న నాయకుడు ఎలాంటి అభివృద్ధిని సాధించగలడో ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారని పేర్కొన్నారు. ఈరోజు శంకుస్థాపన చేసిన నాలుగు వార్డులకు 8 నెలలలో సుమారు రూ.1.38 కోట్లు సభాపతి అయ్యన్నపాత్రుడు మంజూరు చేశారని వివరించారు. గత పాలకులు అభివృద్ధిని విస్మరించి స్పీకర్ అయ్యన్నపాత్రుడును విమర్శించడానికే పరిమితమయ్యారని విమర్శిం చారు. గతంలో మున్సిపల్ కౌన్సిలర్గా గెలిచి నాలుగేళ్ల కాలంలో నర్సీపట్నంలోని ఏ వార్డులోనూ అభివృద్ధి పనులు చేయించలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబం ప్రతి ఒక్కరు నర్సీపట్నం అభివఅద్ధి కోసం కృషి చేస్తారని, రాబోయే నాలుగేళ్లలో మట్టి రోడ్డు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు ఇన్చార్ట్ నాగేంద్ర రాజు, 21వ వార్డు ఇన్చార్ట్ జాలుమూరి రాజ్కుమార్, 22వ వార్డు కౌన్సిలర్ పెదిరెడ్ల దివ్య, 23వ వార్డు కౌన్సిలర్ నేరెళ్ల చంద్రిక, టీడీపీ నాయకులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు,మహిళలు పాల్గొన్నారు.

## నర్సీపట్నం ఏబిఎం కళాశాలలో వడ్రంగి శిక్షణా కార్యక్రమం

నర్సీపట్నం,ఏప్రిల్ 8,ప్రభాతవార్త



మెప్మా, ఎన్ఎస్ డీసిల సంయుక్త ఆధ్వర్యంలో నర్సీపట్నం ఏబిఎం డిగ్రీ కళాశాల ఆవరణలో ఏడు రోజుల వడ్రంగి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంను నైపుణ్యాభివృద్ధి శిక్షణాధికారి కరక కిశోర్ కుమార్, సెంటర్ ఇన్చార్జ్ పైల గణేష్, కోఇన్చార్జ్ పైల ఉ మామహేష్ లు నిర్వహించడం జరిగింది. ఈ ఏడు రోజులుగా దాదాపు 25 మంది శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులు హెూం ట్రయాంగిల్ యాప్ ద్వారా మరింత ఆదాయం పొందేందుకు దోహదపడుతుందని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



## బిజెపికి పార్టీ కార్యకర్తలే వెన్నుముక

### పెందుర్తి నియోజకవర్గ కన్వీనర్ గొర్లె రాము నాయుడు

సబ్బవరం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

సబ్బవరం మండలంలో పెందుర్తి నియోజకవర్గ కన్వీనర్ గొర్లె రాము నాయుడు ముఖ్యఅతిథిగా హాజరైనారు. మండల అధ్యక్షులు గొంప నర్సింగ రావు, ఆధ్వర్యంలో నియోజకవర్గ కో కన్వీనర్ రెడ్డి రాము నాయుడు అధ్యక్షతన 31వ బూతులో, 33వ బూతులను పార్టీ ఆవిర్భావ దినోత్సవం అంగరంగ వైభవంగా పార్టీ రంగులతో జండాను స్థూపం చేసి జరుపుకోవడం జరిగింది ,ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీకి కార్యకర్తలే వెన్నుముకగా ఉన్నారని 1980 ఏప్రిల్ ఆరో తారీఖున పార్టీ ఆవిర్భావం జరిగిన దగ్గర నుంచి ఈరోజు వరకు భారతీయ జనతా పార్టీ ఎంతో బలంగా ఉందని ప్రపంచంలోనే అత్యధిక పార్టీ సభ్యత్వం కలిగిన భారతీయ జనతా పార్టీ ఈరోజు ఎంతో ప్రజాదరణతో ఉందని కొనియాడారు, ఆనాడు వాజపేయి , అద్వానీ ,ఎంతోమంది ప్రముఖులు ఈ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి ఈ స్థాయికి తీసుకొచ్చారని దానికి తోడు నరేంద్ర మోడీ గారి కరిష్మా తోడైందని ఈరోజు దేశంలోనే 16 రాష్ట్రాలలో సొంతంగానూ ఆరు రాష్ట్రాలలో ఎన్డీఏ కూటమిగాను అత్యంత బలేపేతంగా పార్టీ ఉందని దీని అంతటికి కారణమైన ప్రతి కార్యకర్తకి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ కో కన్వీనర్ రెడ్డి రాము నాయుడు, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు భూపతి అప్పారావు, జిల్లా స్థాయి నాయకులు గొట్టివాడ సామ్రాట్ కుమార్, మండల నాయకులు ఆకాష్, కందుపల్లి ఈశ్వరరావు, మండల పార్టీ నాయకులు జిల్లా స్థాయి నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం.

## నేత్రపర్వంగా శివ, పార్వతుల ఎదురు సన్నాహం..

### పెండ్లిమాటలను కళ్లకు కట్టినట్టు వివరించిన" గాయత్రీదేవి"

నక్కపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక ప్రాచీన శివాలయంలో ఆదిదంపతులైన శివ,పార్వతుల వార్షిక కల్యాణోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు వెలవలపల్లి మహేశ్, సంతోశ్, ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. రాత్రి 8 గంటలకు నక్కపల్లిలోని మైలవరభట్ల జోగారావు నివాసం వద్ద శివ, పార్వతుల ఎదురు సన్నాహ మహెూత్సవం నేత్రపర్వంగా జరిగింది. సింగంశెట్టి కుటుంబీకులు, జోగారావు కుటుంబీకులు భారీ ఏర్పాట్లు చేపట్టారు. ప్రముఖ వేదపండితురాలు డాక్టర్ గాయత్రీదేవి అయ్యవారు,. అమ్మవారి పెండ్లిచూపులు, పెండ్లి మాటలను ఎంతో అద్భుతంగా వివరించారు. శివ నామ స్మరణ వల్ల కలిగే ప్రయోజనం, దక్ష యజ్ఞం గురించి ఆమె చేసిన వ్యాఖ్యానం భక్తులను ఆకట్టుకుంది.. సకల, చరా సృష్టికి జగన్మాతే మూలకారణమన్నారు. పరమేశ్వరుడు శ్మశానవాటికలో ఎందుకు నివసిస్తాడో వివరించారు. భక్తులకు ప్రసాదాలుపంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపమాక దేవస్థానం ప్రధానా ర్చకులు ప్రసాదాచార్యులు, పండితులు శ్రీపాద ప్రణవ్రామ్, పండుశర్మ, వైస్ ఎంపీపీ వీసం నానాజీ, జడ్పీటీసీ మాజీ కో -ఆప్షన్ సభ్యుడు కొప్పిశెట్టి కొండబాబు, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేశ్, సర్పంచ్ వీరబాబు, ఉపమాక, నక్కపల్లి గ్రామాలకు చెందిన పలువురు పెద్దలు పాల్గొన్నారు.


బ్యాంక్ ఆఫ్ బరోడా
లాసన్స్ బే కాలనీ బ్రాంచ్, విశాఖపట్నం

సవరణ

విశాఖపట్నంలోని మా యొక్క లాసన్స్ బే కాలనీ బ్రాంచ్ నుండి ఋణగ్రహీత శ్రీ జయంతి విద్యా సాగర్ శర్మ పేరు మీద Maruti Suzuki SWIFT VXI 1.2L 5MT కారు అమ్మకానికి సంబంధించి తేది. 10.03.2025న జారీ చేయబడిన మరియు తేది. 11.03.2025న "వార్త" మరియు "ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్" యందు ప్రచురించబడిన ఇ-వేలం కమ్ అమ్మకం ప్రకటన ప్రస్తావిస్తూ, వాస్తవానికి తేది. 12.04.2025న వేలానికి షెడ్యూల్ చేయబడిన ఈ కారును కొన్ని సాంకేతిక కారణాల వల్ల తేది. 16.04.2025 (బుధవారం)కి వాయిదా వేశారు.

ఈ సవరణ ద్వారా ఇదే విషయాన్ని తెలియజేయడం జరిగినది, అయితే, పైన ప్రచురించబడిన అసలు ఇ-వేలం మరియు అమ్మకపు ప్రకటనలో పేర్కొన్న అన్ని ఇతర నియమ నిబంధనలలో ఎటువంటి మార్పు లేదు అని గమనించగలరు.

తేది : 07.04.2025
ప్రదేశం : విశాఖపట్నం — అధీకృత అధికారి



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్‌లోన్ సెంటర్-1, SBI పరిపాలన కార్యాలయం, బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

ఋణగ్రహీత పేరు : కోసూరి రమణ బాబు

| రిజిస్ట్రేషన్ నెం. | కంపెనీ / ఫ్యూయల్ | మోడల్/కలర్ | కిలోమీటర్లు | కనీసపు ధర | ధరావత్తు |
|---|---|---|---|---|---|
| AP 31 EF 1083 | HONDA AMAZE 1.5 E MT (I-DTEC) BSIV/ DIESEL | 2017/ TAFETA WHITE | 165785 | రూ. 1,30,000/- | రూ. 13,000/- |

ఇ-వేలం తేది మరియు సమయం : 23-04-2025 ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 12.00 గం॥ల వరకు
బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 22-04-2025 సా॥ 04.00 గం॥లకు
బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.5,000/-లతో గుణింపులో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు : 1) వాహనమును "ఎక్కడ ఎలా వున్నది అక్కడ " మరియు " అక్కడ ఏమున్నదో అదే " అను పద్ధతిలో వేలం వేయబడును. 2) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. 3) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధరలో కనీసం (10+15) 25% తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 4) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 5) తేది.09-04-2025 నుండి 22-04-2025 వరకు బ్యాంక్ పనివేళలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్‌లోన్ సెంటర్-1, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్ దగ్గర, విశాఖపట్నం వద్ద తనిఖీ చేసుకోగలరు. వాహనము తనిఖీ మరియు ఇతర వివరముల కొరకు సంప్రదించవలసిన నెంబరు: 9100349279, 8328335355. 6) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐడియండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID: support.baanknet@psballiance.comను సంప్రదించండి.

తేది : 08-04-2025, ప్రదేశం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, SBI, హోమ్‌లోన్ సెంటర్-1, విశాఖపట్నం

# భోగాపురం ఎయిర్‌పోర్టును పరిశీలించిన కేంద్ర మంత్రి రామ్మోహన్





**భోగాపురం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

భోగాపురంలో నిర్మితమవుతున్న అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం 2026 జూన్ నాటికి పూర్తి అవుతుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహననాయుడు వెల్లడించారు. విమానాశ్రయ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. కాంట్రాక్టు ప్రతినిధులతోనూ, ఇంజినీరింగ్ అధికారులతోనూ పనులపై మాట్లాడి సమీక్ష చేశారు. అలాగే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎపిమార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజుతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. గత పాలకకుల నిర్లక్ష్యం కారణంగా 26శాతంగా ఉన్న విమానాశ్రయం నిర్మాణం పనులు నేడు 71 శాతానికిచేరుకున్నాయని అన్నారు. ఇంత వరకు ఎర్త్ వర్క్ పూర్తి అయందని వివరించారు. రన్ వే పనులు 97శాతం, టాక్సీ వే పనులు 92 శాతం, టెర్మినల్ బిల్డింగ్ 60 శాతం, ఎటిసి టవర్ 72 శాతం, యాన్సిలర్ బిల్డింగ్ 40 శాతం పనులు పూర్తిఅయనల్లు వివరించారు. ఈ ఎయిర్‌పోర్టు నిర్మానంతో దేశం రూపు రేఖలు మారనున్నాయని ఆయన పేర్కొన్నారు. దేశంలో ఉన్న అధునాతన ఎయిర్‌పోర్టుల్లో భోగాపురంలో ఒకటని అన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని 3.8 కిలోమీటర్ల రన్‌వే నిర్మాణం జరుగుతున్నదని అన్నారు. స్తానికంగానే స్కిల్ డెవెలప్‌మెంటు సెంటర్ ఏర్పాటుచేస్తామని మంత్రి రామ్మోహన్‌నాయుడు వివరించారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయం, కళలు తెలియజేసేలా విమానాశ్రయం లోపల ఇంటీరియల్ డిజేన్ ఉంటుందని అన్నారు. బీచ్ క్యారిడార్ పై కొత్త డిపిఆర్‌ని తయారు చేసు_్తన్నట్లు వెల్లడించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని ఆయన వివరించారు. అ ప్రోచ్ రహదారి సమస్యను సిఎం చంద్రబాబు నాయుడుతో చర్చించి పరిష్కరిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఎయిర్‌పోర్టు భూనిర్వాసితుల సమస్యలను ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు మంత్రి రామ్మోహన్‌నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్‌ఎంఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జిల్లా ఎస్‌పి వకుల్ జిందల్, ఆర్‌డిఓ దాట్ల కీర్తి, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## నారాయణస్వామికి రూ.85వేలు ఆర్థిక సాయం

**నెల్లిమర్ల, ఏ ప్రిల్ 8, ప్రభాతవార్త**



మండలంలోని తంగుడుబిల్లి గ్రామానికి చెందిన ఏలూరు నారాయణస్వామి అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతు ఇటీవల శస్త్రచికిత్స కూడా చేయించు కున్నారు. ఆయన పరిస్థితి పట్ల మానవతా దృక్పథంతో గ్రామస్తులంతా పెద్ద మనసు చేసుకుని విరాళాలు సేకరించి సుమారు 85 వేల రూపాయిలను ఆర్థిక సాయంగా అందజేశారు. గ్రామస్తులంతా ఆయనకు భరోసాగా నిలిచారు. ఈ మొత్తాన్ని గ్రామ పెద్దలు, యువకుల చేతుల మీదుగా నారాయణస్వామికి మంగళవారం అందజేశారు. గ్రామ పెద్దలకు, యువకులకు నారాయణస్వామి , ఆయన కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.

## జరజాపుపేటలో నేడు బాక్సింగ్ క్రీడాకారుల ఎంపిక

**నెల్లిమర్ల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

విశాఖలో త్వరలో జరుగునున్న రాష్ట్ర స్థాయి అండర్-19 బాక్సింగ్ పోటీల్లో పాల్గొనే విజయనగరం జిల్లా జట్టు ఎంపిక పోటీలను నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట సత్య కాన్సెప్ట్ పాఠశాల ఆవరణలో ఈ నెల 9వ తేదీ ఉదయం 6గంటల నుంచి 7 గంటల వరకు నిర్వహించనున్నట్లు జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కాళ్ల మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు 2007 జనవరి 1 , 2008 డిసెంబరు 31 మధ్య జన్మించి ఉండాలని ఆయన తెలిపారు. బరువును బట్టి వివిద కేటగిరిల్లో క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు మహేష్ తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు సకాలంలో చేరుకోవాలని మహేష్ సూచించారు.

## పలు గ్రామాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నెల్లిమర్ల,ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

మండలంలోని కొండవెలగాడ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో పలు లైన్‌ల నిర్వహణ పనులు, చెట్ల తొలగింపు కారణంగా ఆ పరిధిలోని పలు గ్రామాల్లో ఈ నెల 9వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విజయనగరం టౌన్ డివిజన్ ఇఇ పి .త్రినాధరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని కొండవెలగాడ, చంద్రంపేట, టెక్కలి, ఎల్ఎన్‌పురం, తుమ్మలపేట, తాళ్లపూడిపూడిపేట, పెదబూరాడపేట, చినబూరడపేట, పారసాం, గెద్దపేట, గుర్ల మండలం భూపాలపురం, ఆనందపురం గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. అలాగే రామతీర్థం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 10 గంటలనుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేసు_్తన్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఆయన సూచించారు.

## జిల్లా సదస్సు ఆశా వర్కర్లు విజయవంతం చెయ్యాలి

**సాలూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



ఆశా వర్కర్లు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కారం కోసం ఈనెల 15న పార్వతీపురంలో జరుగుతున్న జిల్లాసదస్సులో ఆశా వర్కర్లంతా పాల్గొని జయప్రదం చేయాలని ఆశావర్కర్ల యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు అందులో భాగంగా భోగవలస, మామిడిపల్లి, తోణాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరిగిన ఆశా వర్కర్ల సమావేశం యూనియన్ నాయకులు మాట్లాడారు. దేశంలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న ఆశవర్క ర్ల పట్ల, జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్ ఆర్ ఎచ్ ఏర్పాడి 2025 నాటికి 20 ఏళ్లుగా, అందులో పని చేస్తున్న వర్క ర్లకు మాత్రం ఎలాంటి ఉద్యోగ భద్రత లేదన్నారు. అలాగే 8 లక్షల మంది ఈమిషన్ లో పనిచేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఆశా వర్కర్లకు 10 వేల వే తనం ఇవ్వాలని పలు విషయాలు తెలిపారు. నాయకులు రాజేశ్వరీ, మరియమ్మ, రమణమ్మ, కుమారి, శ్రీదేవి, లక్ష్మి, గంగమ్మ, నర్సమ్మ, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వై.నాయుడు, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి ఏపీవోగా.బి కామేశ్వరరావు బాధ్యతలు




**దత్తిరాజేరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

దత్తిరాజేరు మండల ఉపాధి ఏ.పి.వో.గా బి.వి.వి కామేశ్వరరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఏపీవో వెంకటప్ప నాయుడు ఎస్ కోట మండలానికి బదిలీపై వెళ్లడంతో గుర్ల మండలంలో పనిచేసి దత్తిరాజేరు మండలానికి బదిలీపై రావడం జరిగిందన్నారు బాధ్యతలు తీసుకున్న ఏపీవో కామేశ్వర రావుకు టెక్నికల్ అసిస్టెంట్లు. ఉపాధి సిబ్బంది స్వాగతం పలుకి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పనులు కల్పించి గిట్టుబాటు ధర వచ్చే విధంగా నా వంతు సహకారం అందిస్తానన్నారు.

## బోరు బావుల నిర్మాణానికి శంకుస్థాపన ఎమ్మెల్సీ

**శృంగవరపుకోట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



ఎస్.కోట పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో మూడు బోరుబావుల నిర్మాణానికి సంబంధించి ఎమ్మెల్సీ ఇందు కూరి రఘురాజు మంగళవారం శంకుస్థాపన చేశారు. అలాగే కాపువీధి, మొండివీధి, పెద్దవీధి, కొటానవీధి, చింతావీధిలకు సంభందించి 104 సేవలు కొరకు పంచాయతీ నిధులుతో నిర్మించిన వెహికిల్ షెడ్ ను రఘు రాజు ప్రారంభించారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమా వేశంలో ఈవిషయాన్ని ప్రస్తావించి వేతనాలు అమలయ్యేలా చూస్తానని రఘురాజు వారికి హామీ ఇచ్చారు. ఏపీ టూరిజం బోర్డు డైరెక్టర్ ఇందుకూరి సుధారాజు,ఎంపిపి సోమేశ్వరావు, సర్పంచ్ సంతోషికుమారి,మాజీ వైస్ ఎంపిపి నానాజీ,ఎంపీటీసీ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన ప్రభుత్వ విప్ జగదేశ్వరి

**కురుపాం,ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



కురుపాం మండలం, పూతికవలస గ్రామానికి చెం దిన మంగ వెంకటరాజుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 1,20,483లను ఆర్థిక సహాయం చెక్‌ను ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదేశ్వరి అందించారు. మంగళవారం గుమ్మలక్షపురంలో ఆమె క్యాంపు కార్యాలయంలో చెక్కును అనారోగ్యంతో గురైన వెంకట రాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. కురుపాం మండల పార్టీ అధ్యక్షులు కలిసేటి కొండయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, మాజీ ఎంపీపీ రమణమూర్తి, ఆకుల రమేష్, యువరాజ్, అనంత్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 8 నుండి 22వరకు జరుగు పోషణ పక్వాడపై ర్యాలీ

**కురుపాం,ఏప్రిల్ 8, ప్రభాతవార్త**




కురుపాం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో పోషణ పక్వాడ జరుగు కారక్రమాల మంగళవారం ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు కురుపాం కార్యాలయం వద్ద ర్యాలీ నిర్వహించారు. ఏప్రిల్ 8 నుంచి 22 వరకు ప్రతీ అంగన్వాడి కేంద్రాలలో అధికారులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించాలని కురుపాం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని కే.విజయ్ గౌరి సూచించారు. కురుపాం ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద అంగన్వాడీ కార్యకర్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. అమలు చేసే విధంగా పిల్లల పోషణ, సమగ్ర అభివృద్ధి కి కృషి చేయాలని ప్రాజెక్ట్ అధికారిణి కె.విజియ గౌరీ అన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. సూపర్వైజర్స్ భవాని,జానకి, గౌరి, శ్రావణి, విజయగౌరి భాగ్యలక్ష్మీ చక్రధర్, అంగన్వాడి కార్యకర్తలు పాల్గున్నారు.

## పోషణ పక్షోత్సవాలపై అవగాహన సదస్సు

**పాచిపెంట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



అంగన్వాడి కార్యకర్తలు పోషణ పక్షోత్సవాలను విధిగా పాటించాలని సిడిపిఓ బి.అనంతలక్ష్మి పేర్కొన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట వెలుగు భవనంలో అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన సదస్సు నిర్వహించారు. పిఓ మాట్లాడుతూ పోషణ పక్షోత్సవాలు ఏప్రిల్ 8 నుండి ఏప్రిల్ 22 వరకు పౌష్టి కాహరా పక్షోత్సవం నిర్వహిస్తారని అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో లబ్ధిదారులు స్వయంగా నమోదు చేసుకొనుటకు అవగాహన, పిల్లలులో ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆహార పద్ధతులు అలవాటు చేసుకునేలా తల్లులులకు, అంగన్వాడీ కార్యకర్తలు తెలియచేయాలన్నారు. సమావేశానికి ముందు అంగన్వాడి కార్యకర్తలు ఐసిడిఎస్ ఆఫీసు నుండి ర్యాలీ నిర్వహించారు. సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి వసతి గృహంలో సీసీ కెమెరాలు ఉండాలి

**పార్వతీపురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**




జిల్లాలోని ప్రతి వసతి గృహంలో నెల రోజుల్లోగా సీసీ కెమెరాలను ఏర్పాటుచేయాలని, తద్వారా విద్యార్థుల నడవడికలను గమనించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ వసతి గృహ సంక్షేమాధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వసతి గృహ సంక్షేమాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆశావహ జిల్లాగా పార్వతీపురం ఎంపిక కాబడిందని, కావున ఇక్కడ వసతి గృహాల్లో చదివే విద్యార్థుల ఆరోగ్య ప్రమాణాలు మరింత మెరుగ్గా ఉండాలని సూచించారు. వసతి గృహాల్లో విద్యార్థులు చేరిన నాటి నుంచి ఆ విద్యార్థికి ప్రతి నెలా వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య వివరాలను నమోదుచేస్తూ రికార్డును నిర్వహించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర సంక్షేమ జిల్లా అధికారులు, వసతి గృహాల సంక్షేమాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోడూరు ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

**గరివిడి ఏప్రిల్,8 ప్రభాతవార్త**



మండలంలోని కోడూరు ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖాధికారి పి.రామారావు మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యాప్రమాణాలు ఏ విధంగా ఉన్నాయో పరిశీలించారు. విద్యార్థులతో మమేకమై వారు ప్రతిభను పరీక్షించారు. పాఠశాల ప్రార్ధన గీతంలో పాల్గొని విద్యార్థులకు జాతీయ గీతం ప్రాధాన్యత ను వివరించారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా మండలంలో గల 80 అంగన్వాడీ కేంద్రాల్లో విద్యాభ్యాసం చేస్తున్న 244 మంది చిన్నారులు ఈ విద్యా సంవత్సరంలో ఒకటవ తరగతిలో జాయిన్ కానున్నారని ఆయన తెలిపారు. ఏప్రిల్ 24 నుండి జూన్11 వరకు వేసవి సెలవుఅని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కోడూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ పాల్గొన్నారు.

## గ్యాస్ ధరల పెంపుపై సిపిఎం నిరసన

**గజపతినగరం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధర రూ.50 పెంపును నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రజలు నిరసన కార్యక్రమం చేపట్టారు. పెంచిన గ్యాస్ ధరల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా సిపిఎం పార్టీ పిలుపు మేరకు మంగళవారం పురిటిపెంట గ్రామం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గ్యాస్ వినియోగదారుల నెత్తిమీద భారము మోపుతూ కార్పొరేట్ సంస్థలకు లాభాలు తెచ్చిపెడుతున్నదని అన్నారు. ఎన్నికల సమయంలో కొంత తగ్గించి ఎన్నికలు తర్వాత మోడీ ప్రభుత్వం తన అసలు స్వరూపాన్ని చూపించి ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతుంద న్నారు. సిపిఎం నాయకులు కృష్ణవేణి, రాకోటి రాములు, బాలి రమ, పంచల నారాయణమ్మ, దాసరి సత్యం పాల్గొన్నారు.

## వీరభద్రపేట, లక్ష్మిపురం మధ్య బ్రిడ్జి

### వంతెన స్లాబ్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



**లక్కవరపుకోట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

లక్కవరపుకోట మండలం వీరభద్రపేట గ్రామానికి మరియు జామి మండలంకి మధ్య లక్ష్మిపురం గ్రామానికి మధ్యలో గల వంతెన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి గుత్తేదారుకి అధికారులకి సూచించారు జామీ ఎల్.కోట రెండు మండలాల సరిహద్దులలో కోటి రూపాయలు వ్యయంతో నిర్మించనున్న వంతెన నిర్మాణ పనుల్లో భాగంగా స్లాబ్ పనులకు ఆమె మంగళవారం సంకుస్థాపన చేసారు. రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, మాజీ జెడ్పిటీసీ కరెడ్ల ఈశ్వరరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గనివాడ ఎర్నాయుడు, మాజీ ఎంపీటీసీలు పిన్నింటి రమేష్, కొట్యాడ రాముడు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## పిఎల్‌ఓలకు ట్రైనింగ్ కార్యక్రమం



**కురుపాం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

మండల న్యాయ సేవా సమితి సిబ్బంది పాలకొల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటీర్స్‌కు ట్రైనింగ్ కార్యక్రమంని పలు ప్రభుత్వ కార్యాలయాలలో నిర్వహించారు. మంగళవారం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమంలో భాగంగా కురుపాం పోలీస్ స్టేషన్, ఎక్సైజ్, ప్రోబిషన్ పోలీస్ స్టేషన్, తహశీల్దార్ కార్యాలయలను పరిశీలించారు. లోక్ అదాలత్ మెంబర్, సోషల్ వర్కర్ జి.వెంకట రావు, పారా లీగల్ వాలంటీర్స్ ఎ.కోటేశ్వర రావు, సామల రాజేష్, మోనంగి పృథ్వి, ఆరిక జోగులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ఏపీఓగా, రత్నమాల



**గుర్ల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (ఏపీఓ)అధికారి రత్నమాల మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన కామేశ్వరరావు దత్తరాజవరం మండలం బదిలీపై వెళ్లారు ఈ నేపథ్యంలో రత్నమాల గుర్ల బదిలీపై వచ్చి మంగళవారం బాధ్యతల స్వీకరించారు. ఆమె మాట్లాడుతూ మండలంలో ఉపాధి పథకంపనులు సక్రమంగా నిర్వహించే విధంగా బాధ్యతలు నిర్వర్తిస్తామని ఆమె తెలిపారు.

## నాయుడువలస గ్రామంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

**రామభద్రపురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

మండల పరిధిలోని నాయుడువలస గ్రామంలో పంచా యతీ కార్యదర్శి అడపా ఈశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం పెద్ద ఎత్తున పారిశుధ్య పనులు నిర్వహిం చారు. వీధి కాలువల్లో పూడికలు తీయడంతోపాటు మంచినీటి పథకాల్లో క్లోరినేషన్ కార్యక్రమాలు చేపట్టారు. అలాగే దోమల నివారణకు ఫాగింగ్ వంటి కార్యక్రమాలు కూడా చేశారు. ఈశ్వరరావు మాట్లాడుతూ అపరిశుధ్యం నిర్మూళనకు ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. వ్యాధులు ప్రబలకుండా తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## ఏకగ్రీవంగా న్యాయవాదుల సంఘం ఎన్నిక..



**శృంగవరపుకోట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

ఎస్.కోట న్యాయవాదుల సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. స్థానిక బార్ అసోసియేషన్ హాలులో మంగళవారం జరిగిన ప్రత్యేక సమావేశానికి న్యాయమూర్తి సబ్బవరపు వాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘ ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సీనియర్ న్యాయ వాది మామిడి చంద్రశేఖర్, మరో సీనియర్ న్యాయవాది ఎం.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సంఘ అధ్యక్షుడుగా జి.సూరి దేముడు, కార్యదర్శిగా బీవీఎస్ రామారావు, కోశాధికారిగా బి.త్రిమూర్తులు, ఉపాధ్యక్షుడుగా బొడ్డు వెంకట రావు, సంయుక్త కార్యదర్శిగా బడబళ్ల రామకృష్ణ, మీడియా కార్యదర్శిగా డబ్ల్యు.ఎన్. శర్మ, లైబ్రరీ కార్యదర్శిగా ఆర్.సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా టీవీఆర్ మూర్తి, జి.చిట్టిబాబు, వసంత శ్రీనివాసరావు, బోని శివశేఖర్ బాబు, నెక్కల సత్యనారా యణ, వై.లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించారు. సంఘ అధ్యక్షుడు జి.సూరిదేముడు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పూర్తి సహకారంతో న్యాయవాదుల ఇళ్ల స్థలాల మంజూరుకు, అలాగే అనతి కాలంలోనే నూతన కోర్టు భవన నిర్మాణం పూర్తికి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. సీని యర్ న్యాయవాదులు టీవీ సన్యాసిరావు, నానిగిరి తులసీదాసు, గేదెల ప్రకాష్, వారాది ఈశ్వరరావు, యలమంచిలి ప్రసాద్, అల్లు మహాలక్ష్మి నాయుడు (బుజ్జి), ఐలా ఉత్తరాంధ్ర కన్వీనర్ ఎం.అప్పారావు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి

**పార్వతీపురం,ఏప్రిల్8, ప్రభాతవార్త**



గ్రామీణ ప్రాంతాల్లో రోగ లక్షణాలను సకాలంలో గుర్తించి వ్యాదులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాల ని వైద్యారోగ్య శాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్ మోహన్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు కెఆర్ బిపురం, కొమరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. పిహెచ్సీలో నిర్వహించిన ఆశాడే కార్యక్రమంలో డాక్టర్ జగన్మోహన్ పాల్గొని ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. గ్రామీణ స్థాయిలో గర్భిణీ స్త్రీలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. నిర్దేశించిన క్రమంలో ఆరోగ్య తనిఖీలు ఐరన్, కాల్షియం మాత్రలు మోతాదు ప్రకారం వేసుకోవాలని, హైరిస్క్ గర్భిణీలను సకాలంలో గుర్తించడం, సాధారణ ప్రసవాలను పీహెచ్సీలో జరిగే టట్లు చూడడంపై వైద్య సిబ్బంది దృష్టి సారించాలని అన్నారు.అంగన్వాడీ సిబ్బందితో సమ న్వయం చేసు కుంటూ ప్రతీ గర్భిణి పోషకాహారం సక్రమంగా తీసుకొనే లాగా పర్యవేక్షించాలని సూచించారు. వైద్యాధి కారు లు డా సిహెచ్. అరుణ్ కుమార్, డా.బి.శామ్యూల్, ఎపిడెమిక్ ఈఓ ఎల్.సత్తిబాబు, సిహెచ్ఓ బంగారు బాబు, పిహెచ్ఎన్ విజయకుమారి, ఆరోగ్యపర్యవేక్షకులు శారద, నిర్మల, బద్రినారాయణ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## పోషణ పక్షోత్సవాలను విధిగా పాటించాలి



**గుర్ల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

పోషణ పక్షోత్సవాలను కార్యకర్తలంతా విధిగా పాటించాల ని సూపర్వైజర్ నారాయణమ్మ తెలిపారు. మంగళవారం కోటగండ్రేడు సెక్టార్ పరిధిలో ఆ గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి అవగాహన సదస్సు నిర్వహించారు పోషణ పక్షోత్సవాలు ఏప్రిల్ 8 నుండి ఏప్రిల్ 22 వరకు పౌష్టికాహరా పక్షోత్సవం నిర్వహిస్తారని అన్నారు. మొదటి 1000రోజులు (గర్భధారణ మొదలుకొని 2సంవత్సరాల వయస్సు వరకు), పోషణ, సంరక్షణ బరువు తక్కువ పిల్లలు గుర్తింపు -సంరక్షణ చర్యలు గురించి తల్లులకి తెలియచేయుట, అంగన్వాడీ కేంద్రంలో లబ్ధిదారులు స్వయంగా నమోదు చేసుకొ నుటకు అవగాహన. పిల్లలలో ఆరోగ్య కరమైన జీవన శైలి, ఆహార పద్ధతులు అలవాటు చేసుకునేలా తల్లులకు, అంగన్వాడీ కార్యకర్తలు తెలియజేయాలన్నారు. ముఖ్యంగా రక్తహీనత పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ, బాలింతల్లో రక్తహీనత అంశాలపై పూసలు పక్షోత్సవాల్లో అవగాహన కార్యక్రమం ఉంటాయన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తవలస మండలంలో ప్రకృతి వ్యవసాయ గ్రామ సభలు

**కొత్తవలస, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



కొత్తవలస మండలం గణిశెట్టిపాలెం, చీడివలస, గులివిందాడ గ్రామంలో ఎపిఎం (ఎఫ్.పి.ఓ) ఎ.వెంకట రమణ, సర్పంచుల ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు చీడివలస గ్రామ సర్పంచ్ చలుమూరు అప్పలనాయుడు మాట్లాడుతూ పూర్వం పెద్దలు సాగు చేసిన వ్యవసాయ విధానం ఇప్పుడు రైతులు సాగు చేసే విధానం గురించి తెలియ జేశారు పూర్వం పశువుల ఎరువులు పంట పొలాలకు వేసి వ్యవసాయం సాగు చేసేవారు ప్రస్తుత పరిస్థితిలో రసాయన ఎరువులు పురుగు మందులు వాడకం వలన రైతు పండించే పంట విషపూరితమైనది. ఆ పంటలు తినడం వలన ఎన్నో ఆరోగ్యం సమ స్యలతో బాధపడుతున్నాము. గణిశెట్టిపాలెం సర్పంచ్ జామి ఈశ్వరరావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతిలో నవధాన్యాల సాగు పండించడం వలనరైతుకు ఖర్చు తగ్గి ఆరోగ్యమైన పంట పండించవచ్చని తెలియజేశారు. ఎపిఎం (ఎఫ్.పి.ఓ) ఎ.వెంకటరమణ మాట్లాడుతూ పంట పండించే రైతులందరు రైతు మహిళా సంఘాల్లో సభ్యులు చేరాలని, పెరట్లో కిచెన్ గార్డెన్స్ వేసుకోవాలని, ఈ సంవత్సరం రైతులందరు నవధాన్యల సాగు చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ సభలు అనంతరం ప్రకృతి వ్యవసాయం గురించి ర్యాలీలు కార్యక్రమం జరిపించడం చేయడం జరిగింది.

## పెంచిన గ్యాస్ ధర వెంటనే తగ్గించాలి : సిపిఎం నేత చల్లాజగన్

**వేపాడ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళ వారం బొద్దాంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సిపిఎం నేత జగన్ మాట్లాడు తూ గృహ అవసరాలకు ఉపయోగించే సిలిండర్లకు రూ.50 పెంచడం దారుణం అన్నారు ఇప్పటికే దేశంలో ప్రజలు కొనుగోలు శక్తి పడిపోతున్న తరుణంలో ప్రజలు వినియోగిస్తున్న నిత్య అవసరమైన గ్యాస్ ధర పెంచడం ప్రజల నెత్తిన పెద్ద బండ వేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్యాస్ పథకం పైన కూడా భారం పడుతుందని ఈ పరిస్థితుల్లో పెంచిన గ్యాస్ ధరను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒత్తిడి తేవాలి కోరారు. శ్యాం, గంగులు కార్మికులు, రైతులు పాల్గొన్నారు.

## కురుపాం నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ తోయక జగదీశ్వరి



**కురుపాం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

కురుపాం మండల కేంద్రంలో స్థానిక గౌడు వీధిలో నిర్వహిస్తున్న శ్రీ నూకాలమ్మ అమ్మవారి పండుగ సందర్భంగా మంగళవారం పభుత్వవిప్ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శ్రీ నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఘటాలు ఊరేగింపులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ చల్లగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. మండల కన్వీనర్ కలిసేటి కొండయ్య, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్,కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లండి : తిలక్



నందిగాం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

తెలుగుదేశం, కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ కోరారు. మంగళవారం టెక్కలి పార్టీ కార్యాలయంలో సంతబొమ్మాళి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం సమావేశంలో పాల్గొని తిలక్ మాట్లాడారు. బూటకపు హామీలతో చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెడ్బుక్ రాజ్యాంగంతో కక్ష సాధింపు చర్యలతోనే కాలం గడుపుతోందని, ఇచ్చిన హామీలను ఎక్కడ నెరవేర్చడం లేదని దీనిపై ప్రజలను చైతన్యపర్చాలని సూచించారు. అచ్చెన్నాయుడు చేపడుతున్న కక్షపూరిత రాజకీయాలను ఎదుర్కొనేందుకు అందరం కలిసికట్టుగా పని చేయాలని తిలక్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బుడ్డా మోహన్రెడ్డి, ఎన్ని మన్మధరావు, నక్క భీమారావు, తదితరులు పాల్గొన్నారు.

## అదమరిస్తే అంతే మరి..!

### -పట్టించుకోని విద్యుత్ అధికారులు -జరగరానిది జరిగితే బాధ్యులు ఎవరు?

కంచిలి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



నిత్యం ఆ విద్యుత్ స్తంభం పక్క నుంచి వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. ఎవరైనా అదమరచి పొరపాటున ఆ స్తంభంపై చేయి వేస్తే డైరెక్ట్గా నరకానికి పయనం. కంచిలి మండలం అంపురం జంక్షన్లో ఎంఎస్పల్లి గ్రామానికి వెళ్లే రహదారికి కుడివైపున గల విద్యుత్ స్తంభానికి వీధిలైట్లు కోసం ఏర్పాటు చేసిన స్విచ్ బోర్డు కొన్ని నెలల క్రితం నుంచి వైరు తెగిపోయి వేలాడుతుంది. ఈ స్తంభం పక్క నుంచే నిత్యం వందలాది మంది వెళ్తూ వస్తుంటారు. అలాగే పొరపాటున స్తంభంపై చేయి పెడితే డైరెక్ట్గా నరకానికి ప్రయాణం. విద్యుత్శాఖ అధికారులు నిత్యం ఈ రహదారిలో రాకపోకలు సాగిస్తుంటారు. అంతే గాక అక్కడే ఉంటున్న ఎంతో మంది వ్యాపారస్తులు ఈ విషయాన్ని అధికారులకు ఫిర్యాదు చేసినా కనీసం పట్టించుకోవడం లేదని వారు చెబుతున్నారు. ఏదైనా పొరపాటున జరిగితే ఎన్ని ప్రాణాలు పోవచ్చు అని పలువురు బహిరంగంగా చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రమాదం జరగకముందే చర్యలు చేపడితే అందరికీ మంచిగా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.

## జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య ఉండకూడదు

### -ఉపాధి హామీ పనులలో నాణ్యత లేకపోతే ఫిర్యాదు చేయండి -జూన్ నాటికి వంశధార ప్రాజెక్టు పనులు పూర్తి -ర్రాష వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య ఉండకూడదని, ఉపాధిహామీ పనులలో నాణ్యత లేకపోతే ఫిర్యాదు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి మాట్లాడుతూ సభ్యుల పరిధిలో ఉన్న ప్రజల సమస్యలపై చర్చించాలని కోరారు. ముందుగా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పాలవలస రాజశేఖరం మృతికి సంతాపంగా 2 నిమిషాలు మౌనం పాటించారు. ఆర్డబ్ల్యుఎస్ అధికారి ఎస్ఎన్ భాషా మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న పనులు వివరించారు. అనంతరం సమావేశంలో రణస్థలం జెడ్పీటీసీ, ఇచ్ఛాపురం ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు మాట్లాడుతూ ఇచ్ఛాపురం, పలాస పనులు వేగవంతం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం జల్జీవన్ మిషన్ పథకం ప్రవేశపెట్టిందని ప్రతి ఇంటికి నీరు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామంలో ట్యాంకు ఉండి త్రాగునీరు అందించేందుకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో త్రాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని, త్రాగునీటి సమస్య జిల్లాలో ఎక్కడా ఉత్పన్నం కారాదన్నారు. బోర్లు ఉంటే మరమ్మతులకు చర్యలు చేపట్టాలన్నారు. నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ పోలాకి మండలానికి త్రాగునీరు సమస్య ఎక్కువగా ఉందని, పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఉపాధిహామీ పథకంపై పీడీ సుధాకర్ మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న ఉపాధిహామీ పథకం పనులను వివరించారు. ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి, నందిగాం ఎంపీపీ నడుకుర్తి శ్రీరామ్మూర్తి, కోటబొమ్మాళి జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాల అభివృద్ధి ఏమి జరగడం లేదన్నారు. జి.సిగడాం జెడ్పీటీసీ కాయల రమణ మాట్లాడుతూ తమకి గౌరవ వేతనం అందడం లేదని కోరగా జెడ్పీ చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం వారు గౌరవ వేతనాలు విడుదలకు చేసిన బడ్జెట్ ప్రాప్తికి బిల్లులు పెట్టడం జరిగిందన్నారు. పనిచేయకుండా బిల్లు పెట్టినా, పనిలో నాణ్యత లేకపోతే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ పీడీ కిరణ్కుమార్ మాట్లాడుతూ జిల్లాలో సంస్థాగత నిర్మాణం, బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, పీఎంజేవీఏ పథకాలు అమలు వివరించారు. అనంతరం ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి మాట్లాడుతూ పెన్షన్ పంపిణీకి సంబంధించిన మంజూరులు జరగడం లేదన్నారు.మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం పరిశీలనలో ఉందని త్వరలోనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. కాపు, సంక్షేమ, అభివృద్ధి చైర్మన్ పాలవలస యశస్విని మాట్లాడుతూ రుణాలు మంజూరుకు ధరఖాస్తులు అధికంగా వస్తున్నాయని, మంత్రి పరిశీలించి మంజూరు చేయాలని, బీసీ సంక్షేమానికి మంచి అవకాశం కల్పించాలని కోరారు. పంచాయతీరాజ్ శాఖపై సంబంధిత అధికారులు మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న పనులు గూర్చి వివరించారు. ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి మాట్లాడుతూ మెటీరియల్ పరిశీలించకుండా నాణ్యత పాటించకుండా పనులు చేపడుతున్నారని ఆరోపించారు. టెక్కలి జెడ్పీటీసీ దువ్వాడ వాణి మాట్లాడుతూ పంచాయతీ రోడ్లు చిన్నచిన్న పనులు పెండింగ్లో ఉన్నాయన్నారు. ఎక్కడైనా అటువంటి సమస్యలు ఉంటే వెంటనే చర్యలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు. వైద్య ఆరోగ్యశాఖపై డీసిహెచ్ఎస్ డాక్టర్ కళ్యాణ్బాబు మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న పలు సేవలు వివరించారు. డయాలసిస్ యూనిట్లు ఉన్నాయని, సరిపోయే వసతులు కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. మెడిసిన్ కూడా అక్కడే ఇస్తున్నామని వివరించారు. మంత్రి మాట్లాడుతూ టీబీ, డెంగ్యూ, మలేరియా ప్రబలకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా కిడ్నీ వ్యాధులు గుర్తిస్తే వాటిపై దృష్టి సారించాలన్నారు. టెక్కలి జెడ్పీటీసి దువ్వా వాణి మాట్లాడుతూ 45 సంవత్సరాలు దాటిన మహిళలకు క్యాన్సర్ నోటి వారికి స్క్రీనింగ్ అవకాశం కల్పించాలన్నారు. వ్యవసాయశాఖకు సంబంధించిన ఎస్ఈ కృష్ణమూర్తి జిల్లాలో ఉన్న వ్యవసాయ సర్వీసులు, వివిధ కేటగిరీల్లో అందజేస్తున్న రాయితీలు, ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన, వేసవి కార్యాచరణ ప్రణాళిక తదితర వివరాలు వివరించారు. సభ్యులు సూచించిన సమస్యలు పరిశీలించిన మంత్రి ఆక్వా రైతులకు యూనిట్కు రూ.1.50 పైసలు రాయితీ ఇవ్వనున్నట్లు అందుకు ఆక్వా రైతు తప్పక రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, రిజిస్ట్రేషన్ చేయించుకున్నవారికి మాత్రమే రాయితీలు వర్తిస్తాయన్నారు. జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య జిల్లాలో అమలవుతున్న పనులు వివరించారు. సభ్యులు మాట్లాడుతూ నిర్మాణాలు, విద్యుత్, పారిశుధ్యం అమలు సక్రమంగా జరగడం లేదన్నారు. మంత్రి మాట్లాడతూ గత ప్రభుత్వం సమస్యలు సృష్టించి వెళ్లిపోయారు. వాటి పరిష్కారానికి గ్రామపంచాయతీలకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ఖాన్, శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్, శాసనమండలి సభ్యులు పాలవలస విక్రాంత్, కాళింగ సంక్షేమ అభివృద్ధి చైర్మన్ రోణంకి కృష్ణంనాయుడు, తూర్పుకాపు సంక్షేమ, అభివృద్ధి చైర్మన్ పాలవలస యశస్వి, జెడ్పీసీఈఓ ఎల్ఎన్వి శ్రీధర్రాజా, జెడ్పీటీసీ, ఎంపీపీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణ

ఎచ్చెర్ల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

నోకియా నుంచి ట్రేడ్మార్క్ లైసెన్స్ పొంది టిసిఎల్ కమ్యూనికేషన్ ద్వారా స్వతంత్రంగా నిర్వహించ బడుతున్న ఫ్రెంచ్ టెక్ బ్రాండ్ అయిన అల్కాటెల్, ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందు తున్న స్మార్ట్ఫోన్ మార్కెట్లలో ఒకటైన భారతదేశంలో తమ కార్యకలాపాలను ప్రారంభించనుంది. ఈ బ్రాండ్ స్టైలస్తో కూడి స్మార్ట్ ఫోన్ను విడుదల చేయనుందని ఆ సంస్థ ప్రతినిధి అతుల్ వివేక్ చెప్పారు. దీని వలన భారతదేశంలోని మాస్ మార్కెట్కు ప్రీమియం టెక్నాలజీ అందుబాటులోకి రానుందన్నారు.



**కంచిలి మండలం ఘాటి ముకుందాపురం గ్రామంలో శ్రీహనుమాన్స్వామి ఆలయం ప్రతిష్టా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బుడ్డెపు కామేష్రెడ్డి, ప్రకాష్ మాస్టర్, కిషోర్పాడి, గన్ని శ్రీనివాస్, ప్రభాకర్ పండా, గ్రామపెద్దలు, భక్తులు, ప్రజలు, యువత పాల్గొన్నారు. (ప్రభాతవార్త-కంచిలి)**

## కొత్తమ్మతల్లి అమ్మవారి ఆలయ పునఃనిర్మాణ ప్రతిష్టా మహోత్సవం

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

మండలం తులసిగాం గ్రామంలో ఈ నెల 16 నుంచి 18 వరకు మూడు రోజులు పాటు శ్రీశ్రీశ్రీ వైదేహి మరియు కొత్తమ్మతల్లి అమ్మవారు దేవాలయం పునఃనిర్మాణ ప్రతిష్టా మహోత్స వ కార్యక్రమాలు జరుగుతాయని పూజా కమిటీ సభ్యులు తెలిపారు. 16వ తేదీ బుధవారం ఉదయం జలయాత్ర, మండప స్థాపనం, సాయంత్రం అంకురార్పణ, నామయజ్ఞం, అధివాసం, రాత్రి బొడ్డపాడు కాళీమాత ఈవెంట్స్ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 17వ తేదీ గురువారం దేవత ప్రతిష్ట ఆరంభం, నామయజ్ఞం, మంగళపూజ, దేవత మహాస్నానం, అగ్నిస్థాపనం, వాస్తు, నవగ్రహ, యోగిని, క్షేత్రపాల పూజ, గృతయజ్ఞం, చండి పాఠం, సాయంత్రం 6 గంటలకు కొత్తమ్మతల్లి ఊరేగింపు, హరిపురం గ్రామానికి చెందిన గురువు తిప్పన ధనుంజయరెడ్డి ఆధ్వర్యంలో కోలాటం, హరేకృష్ణ హరేరామ భజన గోవిందం నామ సంకీర్తన, అష్ట దుర్గాలు, కాళీ అవతారం, పులి ఆబోతు వేషం, ఒరిస్సా సంబల్పూరి మ్యూజిక్ డాన్స్ తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అలాగే 18వ తేదీ శుక్రవారం దేవత ప్రవేశం, నామయజ్ఞం గృహయజ్ఞం, పూర్ణాహుతితో ప్రతిష్ట మహోత్సవం ముగుస్తుందని తెలిపారు. రాత్రి 8 గంటల స్వేచ్ఛా నృత్య తరంగణిచే క్లాసికల్ నృత్య కార్యక్రమం నిర్వహించనున్నారు.

## ప్రకృతి విధానంలో వరిసాగు అధిక ఆదాయం



సీతంపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

ప్రకృతి విధానంలో వరి సాగు అధిక ఆదాయం పొందవచ్చని ఐటీడీఏ ప్రాజెక్ట్ ఉద్యానవనాల వ్యవసాయ శాఖ అధికారి వెంకట గణేష్ స్పష్టం చేశారు. మంగళవారం వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో సరజోడు పంచాయతీ పరిధిలోని కారిగూడ గ్రామంలో గిరిజన రైతులకు వ్యవసాయ పనిముట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాలు పంటలు వేయడం వలన వాతావరణం, ఆరోగ్యం బాగుండి ఆదాయం పొందవచ్చని అన్నారు. గుళిరాగి, జమున రకం ఈ ప్రాంతానికి మంచి దిగుబడి వస్తుందని అన్నారు. పోడు వ్యవసాయంలో చీపుర్లు సాగు తగ్గించి, మామిడి, నేరడి, ఇప్ప, పనస, చింత, ఉసిరి, నల్లజీడి, కాగు, అధిక ఫలసాయం ఇచ్చే మొక్కలను నాటితే పర్యావరణం పెంపొందించి వర్షాలు సమృద్ధిగా పడే అవకాశం ఉంటుందన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన రైతులకు గతంలో మార్షస్ పైనాపిల్ మొక్కలు ఇవ్వడం జరిగిందని వీటికి అవసరమైన వేప పిండి, స్ప్రేర్, వేపనూనె అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవనాల అధికారి జయశ్రీ, దివాకర్, నాగేశ్వరరావు, క్రాంతికుమార్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీ సర్వసభ్య సమావేశంలో కంచిలి మండల సమస్యలు

కంచిలి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



శ్రీకాకుళంలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం అధ్యక్షులు జెడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ, ముఖ్య అతిథులు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జెడ్పీ సీఈఓ సమక్షంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో కంచిలి మండల ఎంపీపీ పైల దేవదాసు రెడ్డి పాల్గొని గత 2023-24 సంవత్సరంలో కంచిలి మండలంలో వరి పంట వేసిన తర్వాత వర్షాలు లేక పంటలు ఎండిపోయి నష్టపోయినందున గత జూలై నెలలో మంజూరైన పంట నష్టపరిహారం ఇంత వరకు రైతులకు అందలేదు. ఆ మంజూరైన ఇన్సురెన్స్ ఫైల్ ముఖ్యమంత్రి వద్ద ఉందని అగ్రికల్చర్ జేడీ జెడ్పీ సభలో గత అక్టోబర్ నెలలో చెప్పారని, రైతులకు నష్టపరిహారం అందించేందుకు గాను మంత్రి సహకరించాల్సిందిగా కోరారు. సంబంధిత వినతిపత్రం కలెక్టర్కు సమర్పించడం జరిగింది. కంచిలి మండల కేంద్రంలో గల పీహెచ్సీలో సబ్ ఆర్డినేటర్ పోస్టు ఖాళీగా ఉన్నందున భర్తీ చేయుటకు మరియు సంవత్సరానికి వస్తున్న డెవలప్మెంట్ ఫండ్స్ 1,80,000లు చాలడం లేదని, 5లక్షల వరకు పెంచమని కోరారు. ఏఐబి నిధులతో మంజూరైన 22 రోడ్లు ప్రస్తుత ప్రభుత్వం యొక్క ఆలోచన పీఐయు ఈఈని అడగగా ప్రారంభం కాని రోడ్లు మాత్రమే ప్రభుత్వం రద్దు చేయుటకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే మొదలు పెట్టిన రోడ్లు పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

## పెంచిన ధరలను తక్షణమే తగ్గించాలి... లేకపోతే ప్రజా పోరాటాలు తథ్యం



### సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ డిమాండ్

కొత్తూరు, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తూరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధిక ధరలతో సామాన్యుల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం తాజాగా గ్యాస్పై రూ.50లు, పెట్రోల్, డీజిల్ లీటర్పై రూ.2లు పెంచుతున్నట్లు ప్రకటించడం అన్యాయమన్నారు. అదే విధంగా ఉజ్వల పథకం కింద వచ్చే సిలెండర్ల ధరలకు కూడా ఈ పెంపు వర్తిస్తుందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని సీపీఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న సామాన్య, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర భారంగా మారుతోందన్నారు. వెంటనే పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను ఉపసంహరించుకోవాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేస్తోంది. మోడీ అధికారంలోకి రాకముందు గ్యాస్ 450 రూపాయలు వుంటే ఇప్పుడు 900 రూపాయలకు చేరుకుంది. సాధారణ వినియోగదారులతో పాటు ఉజ్వల పథకానికి కూడా ఈ ధర వర్తిస్తుందని పేర్కొన్నారు. పెట్రోల్ డీజిల్పై ధర కూడా 2 శాతం ఎక్సైజ్ సుంకాన్ని పెంచుతున్నారు. మోడీ అధికారం చేపట్టకముందు లీటర్ పెట్రోల్ ధర 63 రూపాయలు ఉంటే ఇప్పుడు 110 రూపాయలకు పెరిగింది. పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు పెరగడం వలన నిత్యావసర వస్తువులు ధరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర నాలుగేళ్ల కనిష్టానికి చేరుకున్నా గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గడం లేదని సీపీఎం ఆవేదన వ్యక్తం చేస్తోంది. ప్రజలపై ఎనలేని ధరాభారం మోపడమేనా డబుల్ ఇంజిన్ సర్కార్ పాలన అని సీపీఎం ప్రశ్నిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత గ్యాస్ పథకంపైన కూడా భారం పడుతుంది. కాబట్టి పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని లేకపోతే ప్రజలను కలుపుకుని ప్రజాపోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## వక్ఫ్ బోర్డు నూతన కమిటీ నియామకం

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



లాలాపేట హజరత్ యూసెఫ్ షా టకియా దర్గానకు రాష్ట్ర వక్ఫ్బోర్డు నూతన కమిటీని నియమించింది. వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ అబ్దుల్ షాదిక్ నూతన కమిటీకి బాధ్యతలు అప్పగించారు. అధ్యక్షునిగా ఎండీ ఫరీదుద్దీన్, ఉపాధ్యక్షులుగా అబ్దుల్లా, సెక్రటరీగా ఎస్.ఆలీ, ట్రెజరర్గా తాజ్ఖాన్, సభ్యులుగా అక్తర్ఖాన్, అలీంఖాన్, ఇర్ఫాన్, జాకీర్, ఉస్మాన్, రఫీ తదితరులను నియమించారు.



## రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో సూదికొండ దగ్గర సుమారు 25 ఏళ్ల వయసున్న గుర్తు తెలియని యువకుడు మృతి చెందాడు. మృతుడు పెయింటర్గా భావిస్తున్నారు. నీలంరంగు షర్టు, ఫ్యాంటు ధరించి ఉన్నాడు. మృతుడు ఆచూకీ వివరాలు తెలిసిన వారు పలాస జిఆర్పి హెడ్కానిస్టేబుల్ డి.హరినాథ్ 8985021143 నెంబర్కు సంప్రదించాలని కోరారు.

## డీజీపురంలో రీసర్వే

కవిటి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



కవిటి మండలం డీజీపుట్టుగ గ్రామంలో రీసర్వే ప్రారంభోత్సవ ర్యాలీ, గ్రామసభ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో ఎప్పటి నుంచో ఆపరిష్కృతంగా ఉన్న భూ సంబంధిత సమస్యలకు రీసర్వేలో పరిష్కార మార్గం దొరుకుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.డిప్యూటీ తహశీల్దార్ కృష్ణమూర్తి, సర్పంచ్ బెందాళం కిరణ్కుమారి, పండి దేవేంద్రమూర్తి, ఎంపీటీసీ చందన పూర్ణచంద్రరావు, జల్లు యుగంధర్, ఆర్ఐ రమణమూర్తి, సర్వేయర్ మల్లికార్జున్ పాణిగ్రాహి, వీఆర్వోలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూరీసర్వేపై అవగాహన ర్యాలీ



నరసన్నపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

నసన్నపేట మండలం నడగాం రెవెన్యూ గ్రామంలో భూరీసర్వేపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. మంగళశారం ఈ ర్యాలీలో భాగంగా తహశీల్దార్ టి.సత్యనారాయణ మాట్లాడుతూ రెండవ విడత రీసర్వే ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపడుతున్నామన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు పట్ల దిద్దుబాట్లు, పేర్ల మార్పులు ఉన్నట్లయితే గ్రామంలో చేపడుతున్న గ్రామసభలలో సమర్పించాలని అన్నారు.



# శ్రీకాకుళం వార్త

## శ్రీకాకుళం జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

### మంత్రులు శ్రీనివాస్, అచ్చెన్నాయుడు.. సమగ్ర సమీక్షలో పలు కీలక నిర్ణయాలు



శ్రీకాకుళం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

జిల్లా అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన సహచర మంత్రి, వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో కలిసి పాల్గొన్నారు. జిల్లాలో అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా నరేగా పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.500 కోట్లు మెటీరియల్ కాంపోనెంట్ పనులు చేపట్టాలని ఆదేశించారు. గత సంవత్సరాల పెండింగ్ పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. భూగర్భ జలాల పెంపునకు చెక్డ్యామ్లు, ఇంకుడు గుంతలు, పల్లె పుష్కరణిలు, ఫిష్ డ్రై ప్లాట్ఫాంలు, ఫామ్ పాండ్స్ నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నిర్మాణాత్మక అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రహదారుల అభివృద్ధిపై సమీక్షిస్తూ జిల్లాలో గుంతలేని రోడ్లు పనులు ఇప్పటికే 96 శాతం పూర్తయ్యాయని, వేసవి ముగిసే లోపు మిగిలిన పనులన్నీ పూర్తి చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. పెద్దపాడు రోడ్డు విస్తరణలో భాగంగా కొత్త విద్యుత్ స్తంభాల కోసం రూ.35లక్షలు కలెక్టర్ నిధుల నుంచి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వంశధార టెయిలెండ్కి ఈ ఏడాది కూడా నీరు ఇచ్చేలా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలని, షట్టర్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూడాలని ఆదేశించారు. పర్యాటక అభివృద్ధిపై మాట్లాడుతూ జిల్లాలో టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని మంత్రులు ఆదేశించారు. తీరప్రాంత బీచ్లను పర్యాటక ఆకర్షణగా అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో చర్యలు తీసుకోవాలని మంత్రులు సూచించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనుల ప్రస్తుత స్థితిని మంత్రులకు వివరించారు. పెండింగ్ పనులను పూర్తి చేయడానికి తీసుకుంటున్న చర్యలను, కొత్తగా చేపట్టాల్సిన పనుల ప్రణాళికలను ఆయన మంత్రులకు నివేదించారు. పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను, విద్య, వైద్య, ఆరోగ్య శాఖలలో మరింత మెరుగుదల కోసం చేస్తోన్న ప్రయత్నాలను కూడా ఆయన వివరించారు.ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, గొండు శంకర్, మామిడి గోవిందరావు, తూర్పు కాపు కార్పోరేషన్ చైర్పర్సన్ పాలవలస యశస్వి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్అహ్మద్ ఖాన్, అధికారులు పాల్గొన్నారు.

## కె.మన్నయ్యపేట గ్రామంలో భారీ అన్నవితరణ

ఆముదాలవలస, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



శ్రీరామనవమి సందర్భంగా ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలో 6వ వార్డు సప్తపురాలు అయిన కె.మన్నయ్యపేట గ్రామంలో కమిటీ మెంబర్లు ఆధ్వర్యంలో గ్రామస్తుల సమక్షంలో మంగళవారం భారీ అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. చుట్టు ప్రక్కల గ్రామస్తులు, ఇతర ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని ఈ అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, కమిటీ మెంబర్లు, జనసేన నియోజకవర్గం ఇన్చార్జ్ పేడాడ రామ్మోహనరావు, గురుబెల్లి ప్రభాకరరావు, రవికుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు : ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్కుమార్రెడ్డి

సీతంపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



ఐటీడీఏ పరిధిలోని గిరిజన గ్రామాలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్కుమార్రెడ్డి అన్నారు. మంగళవారం పాలకొండ నియోజకవర్గంలోని 4 మండలాల ఏఈలు, డీఈలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామాల లిస్ట్ తయారు చేసి సమస్య పరిష్కరించుటకు ముందుగానే చర్యలు తీసుకోవాలని సూచించారు. పూర్తిగా తాగునీటి ఇబ్బంది ఉన్న గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తామని అన్నారు.పాలకొండ డీఈ, మూడు మండలాల ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## నడగాంలో రీసర్వే కార్యక్రమంపై అవగాహన

జలుమూరు, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



మండలంలోని నడగాం రెవెన్యూ గ్రామంలో రీసర్వే ఫేస్2 కార్యక్రమంలో భాగంగా డిఐఓఎస్, ఎమ్మార్వో, ఆర్ఎస్ డిటి, ఎంఎస్, ఆర్ఐ, వీఆర్వోలు, వీఎస్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు. రీసర్వేలో రైతులకు ఉండే సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని పరిష్కరించే మార్గంలు స్థానిక ఎమ్మార్వో తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి లుకలాపు రవికుమార్, గొట్ట దర్మారావు, రైతులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'లాస్య'ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జయకృష్ణ



వీరఘట్టం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ వ్యక్తిగత సహాయకులు అల్లాడ శ్రీనివాసరావు సోదరులు దివంగత అల్లాడ అప్పలస్వామి వారి పుత్రిక లాస్య ఓణి ఫంక్షన్కు మంగళవారం మండలంలోని ఎం.రాజపురంలో పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జయకృష్ణ సోదరుడు తోటపల్లి ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగ, మాజీ ఏఎంసీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, వీరఘట్టం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, మాజీ పీఎస్ఈఎస్ అధ్యక్షులు గొర్లె గౌరునాయుడు, టీడీపీ వీరఘట్టం పట్టణశాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, బల్లా హరిబాబు, నియోజకవర్గ మండల తెలుగు యువత అధ్యక్షులు సారిసర్ల వెంకటరమణ, మాచర్ల అనిల్, జనసేన జానితో పాటు నియోజకవర్గం కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

ఆముదాలవలస, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



దేశంలో నిరుద్యోగ యువత ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యువజన హక్కుల కోసం పోరాటం చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొత్స సంతోష్, కొన్న శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆముదాలవలస నియోజకవర్గ కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు గోడపత్రికను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో అత్యధిక జనాభా కలిగిన దేశం మనదని అయితే దేశంలో 65 శాతం యువత ఉందని, యువశక్తిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తే దేశం ప్రపంచ దేశాలన్నింటి కంటే ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. దేశంలో నిరంతరం నిత్యావసర వస్తువులు ధరలు విపీరతంగా పెరగిపోతున్నాయని ధరల పెరుగుదలకు అనుగుణంగా సామాన్యుడి జీవన ప్రమాణాలు పెరగలేదన్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది డిగ్రీ పట్టభద్రులు ఉన్నప్పటికీ ఉద్యోగ అవకాశాలు కల్పించలేని పరిస్థితి ఉందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఉన్న ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేయకుండా ఉన్నవారితోనే అత్యధిక పనులు చేయించుకుంటూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సాంఘిక ఆర్థిక, రాజకీయ మార్పు రావాలంటే యువత ముందుండి పోరాటం చేయక తప్పదన్నాఉ. మే 15 తిరుపతిలో జరిగే బహిరంగ సభకు యువత వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ నాయకులు ధనుంజయ్, మోక్షిత్, తేజ, సిద్దార్థ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

9 -4pg9Cheli.qxd:9 -4pg9Cheli.qxd 1/1/02 6:03 AM Page 1



# స్వచ్ఛమైన గాలికి బంతిపూల పెంపకం



మన్యాగణపతి ప్రాజెక్ట్ బ్రీత్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన టీనేజర్. బంతిపూలతో పర్యావరణాన్ని కాపాడుతూ స్వచ్ఛమైన గాలిని అందిస్తూ ఆరోగ్యానికి చేరువ చేయడానికి కృషి చేస్తున్నది. హైస్కూల్ విద్య నభ్యసిస్తున్న మన్య చిన్నతనం నుంచే పర్యావరణమంటే మక్కువ చూపేది. అలాగే సమాజ సేవ చేసేందుకు ఇష్టపడుతుంది. తన పదిహేనేళ్ల వయసులోనే స్వచ్ఛంద సంస్థ స్థాపించి, ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతోంది. మొదట బెంగళూరు నగరంలో పేదవారికి, అవసరరార్థులకు పోషకాహారం అందించడం ప్రారంభించింది. ఆమె తల్లిదండ్రులు ఆమె చేస్తున్న సమాజ సేవకు ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటారంటోంది. తాను స్థాపించిన ఎన్జీవో వేకదిగా మొదటి పేదవారికి కడుపు నిండా ఆహారం పెట్టాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే కుటుంబసభ్యులు, స్నేహితులతో కలిసి చుట్టుపక్కల ఉన్న గ్రామీణ ప్రాంతాల్ని సందర్శించింది. అనంతరం వారికి పోషకాహారం అందించే ఏర్పాట్లు చేసినట్లు చెపుతోంది. స్థానికంగా ఉండే రెస్టారెంట్లకు సహకారం అందిస్తూ వారు చుట్టుపక్కల ప్రజలకు తక్కువ ధరకు, ఉచితంగా నాణ్యమైన భోజనం అందేలా ఏర్పాట్లు చేసింది. అలా వేలాది మంది ఆకలి తీర్చగలిగినందుకు ఆనందంగా ఉందంటోంది. శారీరక, మానసిక ఆరోగ్యం, వ్యర్థాల నిర్వహణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి తదితర అంశాలపైనా దృష్టి సారిస్తోంది. ఈ క్రమంలోనే స్నేహితులతో కలిసి నిధులు సేకరిస్తూ వైద్యశిబిరాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, పిల్లల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తోంది.

పర్యావరణ పరిరక్షణ పైనా దృష్టి పెట్టిన మన్య ఇంటా, బయటా పార్థేనియం మొక్కల్ని పూర్తిగా తొలగించి వాటికి బదులు బంతిపూల మొక్కల్ని నాటాలని అక్కడి కమ్యూనిటీల్లో అవగాహన పెంచుతోంది. ఇంటి గార్డెన్లలో బయట పార్కులు, రోడ్లకు ఇరువైపులా నాటే మొక్కల్లో బంతిపూల మొక్కలు నాటేలా చేస్తోంది. కలుషితమైన గాలిని నిర్మూలించి వాతావరణంలో స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను పెంచే శక్తి ఈ పూలకు ఉందని చెపుతోంది. అంతేకాదు మట్టి నాణ్యతను కూడా ఇది పెంచుతుందని తెలిపింది. ఈ కార్యక్రమంల విజయవంతమవడంతో దీన్ని బెంగళూరు వ్యాప్తంగా అమలు చేసే పనిలో నిమగ్నమయింది. బంతిపూలతో సుమారు 88 శాతం గాలి స్వచ్ఛంగా మారుతుందని చెబుతోంది.

# సానుకూల భావన కోసం..



**ఒత్తిడి మనకు పెద్దగా పరిచయం** అక్కర్లేని పేరు. నిద్రలేమి, నెలసరి సమస్యలు.. ఇలా దీనికి కారణాలు బోలెడు. కాబట్టి ఓ రెండు నిమిషాలు ఇలా చేస్తే అది కాస్తా మటుమాయం.

కళ్లు మూసుకొని దీర్ఘశ్వాస తీసుకొని వీలైనంత సేపు అలా పట్టి ఉంచండి. తర్వాత నెమ్మదిగా వదలాలి. ఈ ప్రక్రియలో ధ్యాసంతా పొట్ట మీదే ఉంచాలి. ఇలా రెండు నిమిషాలు చేస్తే చాలు. ఈ వ్యాయామం నాడీవ్యవస్థను నెమ్మ దింపజేసి.. ఒత్తిడిని దూరం చేస్తుంది.

 చిన్న చిన్న వార్మప్‌లు.. నడుముపై చేతులు ఉంచి వెనక్కి వాలడం, జాగింగ్, స్ట్రెచింగ్ వంటివీ చేయొచ్చు. వేగంగా కొద్దిసేపు నడిచినా ఫలితం కనిపిస్తుంది. . నేల మీద కాళ్లు ముడుచుకొని కూర్చోవాలి. కళ్లు మూసి, మీరు ప్రేమించే వాళ్లనో.. మీకు ఆనందాన్నిచ్చే సందర్భాన్నో గుర్తు తెచ్చుకోండి. మనసు ఇతర అంశాల మీదకి మళ్లి ఆందోళన దూరం అవుతుంది. మనసు లగ్నం కావట్లేదనిపిస్తే ఎదురుగా ఉన్న వస్తువుని తదేకంగా చూడండి.

కళ్లు మూసి మరోసారి ప్రయత్నించండి. మనసు తేలిక పడుతుంది.

. ఇతరులతో పోలిస్తే మీరు ఏ అంశాల్లో మెరుగ్గా ఉన్నారో ఆలోచించుకోండి. కనీసం మూడు అంశాలను ఎతు క్కున్నా చాలు. జీవితం మీద సానుకూల భావన ఏర్పడు తుంది. ఇదీ ఒత్తిడిని తగ్గించే మార్గమే. పోనీ.. మంచి జోక్‌ని గుర్తుతెచ్చుకోండి. లేదా చదవండి.. నవ్వు ఎండార్ఫిన్లను విడుదల చేసి,

ఒత్తిడిని దూరం చేస్తుంది. మొక్కల మధ్యకు వెళ్లండి. ఆ పూల సువాసనలు చూడండి. ఆ అవకాశం లేకపోతే ఆరోమా ఆయిల్‌ని వాసన చూడటమో.. సెంటెడ్ క్యాండిల్‌ని వెలిగించడమో చేసినా చాలు. ఇవి మనసును తేలికపరిచి ఒత్తిడిని తగ్గిస్తాయి.

# ఆధ్యాత్మికం

## ధర్మసాధనంబు

తనువు అన్నారు. ఏ ధర్మాన్ని సాధించాలన్నా శరీరం ప్రధాన సాధనం. మోక్షం శారీరకమైంది కాకపోయినా దాన్ని సాధించటానికి శరీరం అవసరం. దేహం ఆరోగ్యంగా ఉంటే మనసు, హక్కు రెండూ నియంత్రణలో ఉంటాయి. ఈ మూడు కలిస్తేనే నరతికరణ శుద్ధి, యోగసిద్ధి ఇది మోక్షానికి మార్గం. కాబట్టి వీటన్నిటికీ మూలమైన శరీరాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. 'శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్' అని కదా ఆర్యోక్తి. అంటే ఏ ధర్మాన్ని సాధించాలన్నా ముందుగా శరీరాన్ని జాగ్రత్తగా పరిరక్షించ ుకోవాలి అని అర్థం. శరీర పోషణ, మనసు నిలకడగా ఉంచుకోవడం, ఆత్మ స్వరూపం, పరతత్వ సాధన ఈ నాలుగూ జీవితంలో క్రమంగా సాధించవలసిన అంశాలు. వాటిని ఎలా సాధించాలో అనుగీత చెబుతుంది. అందువల్ల మోక్షసాదనలో శరీర ప్రాధాన్యాన్ని అశ్రద్ధ చేస్తే వచ్చే అనార్థలను విపులంగా వివరించింది అనుగీత. ఒక వ్యక్తి అత్యుత్సాహంతో తన స్థాయికి మించి కానీ, అలసత్వంతో తన స్థాయికి తగ్గి కానీ ప్రవర్తించ కూడదు. శరీర పోషణకు ఎంతో ముఖ్యమైన ఆహార స్వీకరణలో కూడా స్థాయి. కాలం, గుణాలను దృష్టిలో ఉంచుకోవాలి. ఎవరికి వారు తమ శరీరం-వాత, పిత్త,కఫ ప్రకృతుల్లో ఏదో గుర్తించి. దానికి అనుగుణమైన ఆహారం తీసుకోవాలి. అందుకు విరుద్ధమైన ఆహారం తీసుకోవడం, అతిగా తినడం, సమయానికి తినకపోవడం-ఈ మూడింటిపై ఎవరు శ్రద్ధ పెట్టరో. వారికి ఆహారమే శత్రువు అవుతుంది.

# చిలగడ దుంప కట్లెట్స్

**కావలసినవి :** చిలకడ దుంపలు-3, ఉప్పు-పావు చెంచా, కొత్తిమీర తరుగు-చారెడు, మొక్కజొన్న పిండి-3 చెంచాలు, పచ్చిమిర్చి-2, నిమ్మరసం, కారం, అల్లం తరుగు-చెంచా చొప్పున, జీలకర్ర పొడి, గరం మసాలా, ఛాట్ మసాలా-అర చెంచా చొప్పున, నూనె-2 చెంచాలు.

తయారీ : చిలకడదుంపలు ఉడికించి, పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో మొక్కజొన్న పిండి, పచ్చిమిర్చి ముక్కలు, నిమ్మరసం, ఉప్పు, అల్లం తరుగు, జీలకర్ర పొడి, గరం మసాలా, ఛాట్ మసాలా, కారం.. అన్నీ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని చిన్న ఉండలుగా తీసుకుని చేత్తో చిన్నగా ఒత్తుకోవాలి. కడాయిలో కాస్త నూనె వేసి బంగారు రంగు వచ్చేదాకా వేయించు కోవాలి. అంతే ఘుమఘుమలాడే చిలకడదుంప కట్లెట్లు సిద్ధం



# కొలెస్ట్రాల్‌తో మతిమరుపు!



ప్రయోజనాలు తగ్గుతున్నాయని ఇటీవల ఓ అధ్యయనం తేల్చింది. దీంతో ఆల్జీమర్స్ ప్రమాదం ఎదురయ్యే అవకాశాలూ లేకపోలేదంటోంది. అయతే ఈ సమస్యను ఆరోగ్యకరమైన జీవనశైలితో అధిగమించొచ్చని చెబుతోంది. జర్నల్ ఆఫ్ క్లినికల్ ఎండోక్రినాలజీ అండ్ మెటాబాలిజంలో ప్రచురించిన పిట్స్‌బర్గ్ విశ్వవిద్యాలయ పరిశోధన బృంద అధ్యయనం.. ఇంకా ఏం చెబుతోందంటే..

మహిళల్లో మంచి కొలెస్ట్రాల్ కణాలు జ్ఞాపకశక్తిని పెంచుతాయి. అయితే అవే కణాలు మెనోపాజ్‌కు దగ్గరవు తున్నప్పుడు ఆల్జీమర్స్‌కీ.. కారణమవుతాయి. మెనోపాజ్‌కు ముందు ఈ కణాల సంఖ్య పెరుగుతుంటుంది. వీటి సంఖ్యతోపాటు పరిమాణం కూడా పెద్దదవుతుంది. అయితే మొదట్లో ఉండే చిన్నకణాలు అందించే ఆరోగ్యప్రయోజనాలను ఈ పెద్ద కణాలు పూర్తిగా ఇవ్వలేవని అధ్యయనం ద్వారా తెలిసింది. అలాగే ఇవి మెదడు ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో అంత ప్రభావంతంగా పనిచేయడంలేదని కూడా గుర్తించారు. దీంతో వయసు పెరుగుతున్నకొద్దీ అధికాస్థాయి. పెద్ద పరిమాణంలో ఉండే కొలెస్ట్రాల్ కణాలు మెదడు ఆరోగ్యంగా ఉండేలా పనిచేయడం లేదనీ దీనికి బదులుగా చిన్నగా ఉండే మరింత చిన్న ఫాస్ఫోలిపిడ్-రిచ్ హెచ్‌డిఎల్ కణాల సంఖ్య పెరిగితే ఆల్జీమర్స్ ముప్పును తప్పించు కోవచ్చు. వృద్ధాప్యం వల్ల మెదడుపై పడే ప్రభావం నుంచి రక్షించడంలో కీలక పాత్ర పోసిస్తామని తేలింది. కాబట్టి వాటి సంఖ్య పెరిగేందుకు పోషకాహారం, శారీరకశ్రమ, ఆరోగ్యకరమైన జీవనశైలి తప్పనిసరి అంటున్నారు పరిశోధకులు.

# పిల్లల అల్లరి



**ఈ రోజుల్లో పిల్లల్ని పెంచడం పెద్ద సవాలు. గారాబంగా** పెంచితే మాట వినడం లేదనీ, అలాగని కాస్త కఠినంగా వ్యవహరిస్తే మరింత మొండిగా తయారవుతున్నట్లు చెబుతున్నాయి. కొన్ని అధ్యయనాలు. అందుకే, వారినెలా చక్కదిద్దాలో తెలియక తల్లిదండ్రులు ఒత్తిడిని గురవుతున్నారట. ఈ ఇబ్బంది తలెత్తకుండా వారిని ఏ వయసులో ఎలా పెంచాలో చెబుతున్నారు నిపుణులు.

ఐదు సంవత్సరాల లోపు పిల్లలు ఎక్కువగా అల్లరి చేస్తుంటారు. అలాగని వారిని నియంత్రించడానికి కొట్టడం, తిట్టడం, శిక్షలు వేయడం వంటివి చేస్తే మరింత మొండిగా తయారయ్యే ప్రమాదం ఉంటుంది. అందుకే వారితో సున్నితంగా ప్రవర్తించాలి. అర్థమయ్యేలా చెప్పాలి.

ఐదేళ్ల నుంచి పదమూడేళ్ల పిల్లలు ఎదుటివారిని ఎక్కువగా గమనిస్తుంటారు. వాటిని తిరిగి అనురిస్తుంటారు. అందుకే ఈ వయసులోనే వారికి మంచి అలవాట్లు నేర్పించాలి. మంచిచెడులను బోధిస్తూ పెంచాలి. కుటుంబం లో ఎవరైనా వారి ముందు చెడుగా ప్రవర్తించినా భవిష్యత్తులో వారూ అదే చేయాలను కుంటారు. అందుకే ఈ వయసులో పిల్లల ముందు ఆలోచించి మాట్లాడాలి. ఆచితూచి నడుచుకోవాలి.

ఇక టీనేజ్‌కి వచ్చేసరికి వారికి ప్రతి విషయం అర్థమవుతుంది. ఈ వయసులోనే వారితో స్నేహంగా ఉండాలట. ఆర్థిక విషయాలు,కుటుంబ పరిస్థితులు, ప్రేమ వ్యవహారాలు ఇలా సమాజంలో జరిగే ప్రతీ విషయాన్ని వారికి అర్థమయ్యేలా ఉదాహరణలతో వివరించాలట.

# దేశంలోనే సామాజిక భద్రత పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఎపి

**విజయవాడ,ఏప్రిల్ 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు కృషి చేస్తున్నట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు ,డెహ్రాడూన్ లో జరిగిన చింతన్ శివిర్ సమావేశంలో మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పాల్గొని ప్రసంగిస్తూ పి 4 తోనే పేదరిక నిర్మూలన సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన విజన్ తో ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. కేంద్ర సామాజిక న్యాయం ,సాధికారత శాఖ మంత్రి వీరేంద్ర కుమార్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాల సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులతో ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్ లో రెండు రోజుల పాటు చింతన్ శివిర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి రెండవ రోజు సమావేశంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న పి 4 పై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ ప్రజెంటేషన్ ని ఇతర రాష్ట్రాల మంత్రులు, అధికారులు ఆసక్తిగా తిలకించారు. ప్రజెంటేషన్ అనంతరం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ....సీఎం చంద్రబాబు నాయుడు తన విజన్ తో ఏపీలో పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారు. విజన్ 2047 లో భాగంగా ఉగాది నాడు పి 4 పథకం ప్రారంభించి పేదలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు. సమాజంలో 10 శాతం ఉన్న ధనవంతులు 20 ఉన్న పేదల అభివృద్ధికి సహకరించాలి. రాష్ట్రంలో

**రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు : డా. డోలా బాల వీరాంజనేయస్వామి**

డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రత్యేకంగా ఈగల్ వ్యవస్థ తీసుకొచ్చి ఈగల్ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశాం. జిల్లా ఆస్పత్రులు, మెడికల్ కాలేజీల్లో డి ఎడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేసి సమర్థవంతంగా నిర్వహిస్తున్నాం. దేశంలోనే పెద్ద మొత్తంలో సామాజిక భద్రత ఫించన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో వృద్ధులకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల నుంచి రూ.15 వేలు ఫించన్ అందిస్తున్నాం. పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అనుసంధానంతో పారిశుద్ధ్య నిర్వహణను మిషన్ల ద్వారా నిర్వహించేందుకు కృషి చేస్తున్నాం. ఇళ్ల నిర్మాణం కోసం కేంద్రం పీఎంఏవై కింద ఇచ్చే దానికి అదనంగా ఎస్టీలకు రూ. 75 వేలు, ఎస్సీలకు రూ. 50 వేలు ఏపీలో కూటమి ప్రభుత్వం ఇస్తోంది. పీఎం ఆదర్శ గ్రామ యోజన కింద కేంద్ర ప్రభుత్వం గ్రామానికి ఇస్తున్న రూ. 21 లక్షల్ని రూ.75 లక్షలు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నా. పుట్టుకతోనే పిల్లల్లో ఆటిజం, వినికిడి లోపాలు గుర్తించేందుకు ప్రత్యేక పరికరాల్ని ప్రతి మెడికల్ కాలేజీల్లో ఏర్పాటు చేసేందుకు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ సహకారం తీసుకోవాలి. వృద్ధులకు, ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు ఇస్తున్నాం. వృద్ధుల కోసం అన్ని జిల్లాల్లో వృద్ధాశ్రమాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుం టున్నాం. రూ. 143 కోట్లతో సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మతులు చేయిస్తున్నా మని, ఎస్సి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి సహకరి స్తున్న కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

# పోలవరం ముంపు గ్రామాల్లో శరవేగంగా పిడియఫ్ సర్వేలు



వరరామచంద్రాపురం గ్రామసభలో ప్రజల

**చింతూరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త ప్రతినిధి:** [illegible] ముంపునకు గురవుతున్న నిర్వాశితుల కన్నీటి గాథలను చవిచూసిన ఎపి ప్రభుత్వం,ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎట్టి పరిస్థితుల్లో ఈ ఏడాది వరదలకు ముందే సర్వేలను పూర్తి చేసి నిర్వాశితులకు ఆర్ అండ్ ఆర్ చెల్లించి ఆయా గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించటానికి చేయాల్సిన కార్యచరణకు శ్రీకారం చుట్టింది.ప్రభుత్వ సన్నాహాలతో పోలవరం నిర్వాశితుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.పోలవరం గ్రామసభలకోసం ముంపు ప్రాంతాల ప్రజలు గంపెడాశతో ఎదురుచూస్తున్నారు.అందులో భాగంగా అల్లూరి జిల్లా చింతూరు ఐటిడిఎ పరిధిలో పోలవరం పిడియఫ్ సర్వేలు శరవేగంగా జరుగుతున్నాయి.గతంలో ఎన్నడు లేనంతగా సర్వేలు వేగం పుంజుకోవటంతో నిర్వాశిత ప్రజల్లో ఆశలు విరజల్లుతున్నాయి.ప్రతి ఎటా వరదలతో నరకం అనుభవిస్తున్న కుటుంబాలు ఈ ఏడాది అయిన తమకు పోలవరం పరిహారం అందితె సురక్షిత ప్రాంతాలకు తరలిపోయి కూలీ,నాలీ చేసుకోని కలోగంజో త్రాగి ప్రశాంత జీవితం గడపాలని మానసికంగా సిద్దంగా ఉన్నారు.ప్రభుత్వం సైతం ప్రజల ఆలోచనలకు తగ్గట్టు పోలవరం పై ప్రత్యేక దృష్టి సారించటంతో ముంపు భాధిత కుటుంబాల్లో ఆశలు చిగురిస్తున్నాయి.పోలవరం ముంపు గ్రామాల్లో పిడియఫ్ సర్వేలను వేగవంతం చేసిన ప్రభుత్వం ఈ ఏడాది వరదలకు ముందె జూన్ 6 నాటికి ముంపు గ్రామాల ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి చెల్లించి గ్రామాలను ఖాళీచేయించటానికి వ్యూహరచన చేస్తుంది.అందుకోసం పాలక ప్రభుత్వం సర్వేలను వేగవంతం చేసింది.దాంతో ఇప్పటి వరకు అల్లూరి జిల్లాలో నత్తనడకన ఉన్న పోలవరం సర్వేలు,కొత్త ప్రభుత్వం కొలువుదీరిన తరువాత చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్‌కు చింతూరు సబ్‌కలెక్టర్,ఐటిడిఎ పివో భాధ్యతలతో పాటు ఆర్ అండ్ ఆర్ అధికారిగా అదనపు భాద్యతలు అప్పగించింది.దాంతో పోలవరం ముంపు గ్రామాల్లో సర్వేలు ఊపందుకున్నాయి. ముంపు గ్రామాల్లో గ్రామ సభలను పూర్తి చేసి యుద్ద ప్రాతిపదికన ముంపు గ్రామాల్లోని ప్రజల జాభితాను సిద్దం చేసి వారి యొక్క పిడియఫ్ సర్వేలను పూర్తి చేయటంతో పాటు లబ్దిదారుల జాబితాను సిద్దం చేసి,ప్రతి లబ్దిదారుడి ఐడిని సృష్టించి ఆ యొక్కజాబితాను సియఫ్‌యంయస్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.దానికోసం చింతూరు ఐటిడిఎలోని ఆర్ అండ్ ఆర్ సెల్‌తో పాటు దానికి సంబంధించిన వివిధ విభాగాల అధికారులు,8మంది స్పెషల్ డిప్యూటి కలెక్టర్‌లు,వారి సిబ్బంది సబ్‌కలెక్టర్ కనుసన్నల్లో అహర్నిశలు శ్రమిస్తున్నారు.అర్హతలు ఉన్న ఎటక్క నిర్వాశిత కుటుంబానికి అన్యాయం జరగకుండా పూర్తి స్దాయిలో సర్వేలను క్షుణ్ణంగా పరిశీలించి ఓడిసిపడుతున్నారు.ఎట్టి పరిస్దితుల్లో పోలవరం ముంపు గ్రామాల్లోని ప్రజలకు ఆర్ అండ్ ఆర్ చెల్లించటమే లక్ష్యంగా అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.అయితె అధికారులు,అలానే గ్రామసభలు పెడతారు తప్ప ఆ పోలవరం డబ్బులు వచ్చినప్పుడు చూద్దాంలే ! అనే ధోరణిలో మాత్రం చాలామంది ఉన్నాయి.కాని ప్రస్తుతం జరుగుతున్న సర్వేలు చివరి దశకు చేరాయన్న విషయాన్ని పోలవరం ముంపు గ్రామాల ప్రజలు గమనించాల్సి ఉంది.పోలవరం ముంపు గ్రామాల జాబితాను 41.15 కాంటూరు పాయింట్‌లో తొలిదశలో అంటె ఫేజ్1(ఎ)లో మొత్తం 21 గ్రామాలు ఉండగా అందులో వి.ఆర్.పురం మండలంలోని 20 గ్రామాలు,కూనవరం మండలంలోని బొజ్జరాయిగూడెం గ్రామం ఉంది.ఈ గ్రామాల పరిధిలో సుమారు 2344 పిడియఫ్‌లు ఉన్నట్టు ప్రాధమిక అంచనా.ఇదే ఫేజ్ 1(బి)లో మొత్తం 32 గ్రామాలు ఉండగా వాటిలో వి.ఆర్.పురం మండలంలో 16,కూనవరం మండలంలో 10,చింతూరు మండలంలో 6 గ్రామాలు ఉన్నాయి.ఆయా గ్రామాల్లో పిడియఫ్‌ల సంఖ్య 13790.చింతూరు మండలంలోని గ్రామాల్లో చింతూరు,చూటూరు,ఉలుమూరు,ఎజి కొడేరు,మార్కండేయపేట గ్రామాలు ఉన్నాయి.

# తిరుమల ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో శుభ్రత గాలికి!


**తిరుమల,ఏప్రిల్ 8ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతిరోజూ లక్షమంది భక్తులు....సరాసరి యాభైశాతం మంది భక్తులు అల్పాహారం, మంచి నాణ్యమైన ఆహారం కోసం తిరుమలలోని ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు, హోటళ్ళపై ఆధారపడుతున్నారు. భక్తులకు రుచికరంగా, శుచిగా, శుభ్రమైన వాతావరణంలో ఆహారపదార్థాలు తయారుచేసి వడ్డించాలనే టిటిడి అధికారుల ఆదేశాలు ఇప్పటికీ కొన్ని హోటళ్ళు, ఫాస్టుఫుడ్ కేంద్రాల యజమానులు బేఖాతర్ చేస్తున్నారు. నాణ్యత,శుభ్రత విషయంలో రాజీపడని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఇప్పటికే ఆకస్మిక తనిఖీల్లో దాదాపు 15వరకు దుకాణాలు మూయించేశారు. అయినా ఇంకా కొండపై ఫాస్టుఫుడ్ కేంద్రాల యజమానుల్లో మార్పు రాకపోవడం విశేషం. భక్తుల సేవలో తిరుమలలో వ్యాపారాలు చేసుకుంటున్న హోటళ్ళు,ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల నిర్వాహకులు ఆహారపదార్థాలు నాణ్యత లేకుండా తయారుచేస్తూ వడ్డిస్తున్నారు. రోజువారీగా తిరుమలకు వస్తున్న భక్తులు చాలావరకు కొండపై హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో తయారుచేసి వడ్డించే ఆహారపదార్థాలు తింటున్నారు. ఏదో ఒకరోజు ఇలా వచ్చాం కదా అని యాత్రికులు కూడా ధరలతో సంబంధం లేకుండా ఇష్టమొచ్చిన, నచ్చిన ఆహారపదార్థాలు భోంచేస్తున్నారు. యాత్రికులు ఒకపూట భోంచేసి వెళ్ళిన వాళ్ళు మళ్ళీ ఏడాదికో, రెండేళ్లకో తిరుమలకు వస్తారు. ఇక్కడ యాత్రికులకు రుచికరంగా, నాణ్యతతో ఆహారపదార్థాలు, తినుబండారాలు తయారుచేయాల్సిన హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల నిర్వాహకులు వాటిని గాలికొదిలేశారు. ఏకంగా తిరుమలలో మరుగుదొడ్లు, మూత్రశాలలకు సమీపంలోనే ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు నడుపుకుని రెండు చేతుల్లా వ్యాపారాలు చేసుకోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. గత ఐదేళ్ళలో తిరుమలలో విచ్చలవిడిగా హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు ఆహారపదార్థాలు రుచిగా లేకున్నా, నాణ్యత పాటించకున్నా అడిగే అధికారిగానీ, పట్టించుకున్న పాపాన లేదు. భక్తుల నుండి ఫిర్యాదులు వచ్చినా కనీసం నామమాత్రం స్పందన కరువైంది. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తులకు వీలైనంత వరకు సంతోషకర సేవలందించాలని టిటిడి అధికారులకు ఆదేశిం చారు. తొలుత నాణ్యతగా ఉన్న ఆహారప దార్థాలు వడ్డించేలా, రుచిగా శుచిగా ఉండేలా చూడాలని సూచించారు. టిటిడి ఇఒ జె.శ్యామల రావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచ ాదరి హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలపై తనిఖీలు మొదలుపెట్టారు. ఇలాంటి దోరణిలోనే సిఆర్ఓ సమీపంలో అనేక ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో కూడా కనీసం శుభ్రత పాటించడంలేదనేది భక్తుల ఆవేదన. ఇక్కడ మురుగునీరు క్రింద ప్రవహి స్తున్నా, హోటళ్ళలో వండిన అల్పాహారం ఇడ్లీ, దోస,పూరీలు, పులిహోర, లెమన్‌రైస్, వడలు, సాంబారు తదితర వాటికి కనీసం మూతలు ఉండవు. ధుమ్ము, ధూళి. ఈగలు వ్రాలుతున్నా ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల నిర్వాహకులు పట్టించుకోరు.

# ఆతిథ్య రంగంలో పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి కందుల దుర్గేష్ ముంబయి పర్యటన

**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆతిథ్య రంగంలో పెట్టుబడులే లక్ష్యంగా ఈ నెల 9వ తేది నుంచి రెండురోజులపాటు ముంబయిలో రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రి కందుల దుర్గేష్ పర్యటించనున్నారు.ముంబయి పోవై లేక్ లో 8 10 వరకు జరుగుతున్న దక్షిణాసియా 20వ హోటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ వర్క్ షాప్ లో పాల్గొననున్న మంత్రి దుర్గేష్ ఆతిథ్య రంగంలో పెట్టుబడుల అవకాశాలు వివరిస్తారు.ఇన్వెస్టర్లను ఆహ్వానిస్తారు.ఇన్వెస్టర్లకు మెరుగైన రాయితీలు కల్పించి పూర్తి సహకారం అందిస్తామని భరోసా కల్పించనున్న మంత్రి దుర్గేష్ మంత్రి దుర్గేష్ తో పాటు పర్యటనలో పాల్గొననున్న పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కా అమరావతి: ఆతిథ్య రంగంలో పెట్టుబడులే లక్ష్యంగా ఏప్రిల్ 9,10 తేదీల్లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ముంబయిలో పర్యటించనున్నారు. ముంబయి పోవై లేక్ లో 810వ తేదీ వరకు జరుగుతున్న దక్షిణాసియా 20వ హోటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ వర్క్ షాప్ లో మంత్రి దుర్గేష్ పాల్గొననున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రంలో ఆతిథ్య రంగంలో పెట్టు బడుల అవకాశాలు వివరించి ఇన్వెస్టర్లను రాష్ట్రా నికి ఆహ్వానించనున్నారు. ఇన్వెస్టర్లకు మెరుగైన రాయితీలు కల్పించి పూర్తి సహకారం అందిస్తా మని భరోసా కల్పించనున్నారు. పర్యాటక రంగంలో భారీగా ఉపాధి అవకాశాల కల్పన,రూ. 25,000 కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా పనిచేస్తోన్న మంత్రి కందుల దుర్గేష్ ఇప్పటికే రూ. 1200 కోట్లకు పైగా పెట్టుబడులు రాబట్టారు. 8 ఎంవోయూలు కుదుర్చుకున్నారు. మంత్రి దుర్గేష్ తో పాటు పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట ముంబయి పర్యటనకు వెళ్లనున్నారు. తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ కాన్ఫరెన్స్ కు వెళ్తున్న బృందం అక్కడికి హాజరయ్యే దేశ, విదేశాల్లోని ప్రఖ్యాత హోటల్స్ గ్రూప్స్ తో ఏపీ నూతన పర్యాటక పాలసీ, పర్యాటక రంగానికి పరిశ్రమహోదా తదితర వివరాలు వెల్లడించి పెట్టుబడులను ఆకర్షించనుంది. వర్క్ షాప్ తో పాటు పదుల సంఖ్యలో వివిధ హోటల్స్ ప్రతినిధులతో భేటీ కానుంది. కూటమి ప్రభుత్వం కొత్త పర్యాటక విధానం ప్రకటించాక ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో హోటల్స్ ఏర్పాటు చేసేందుకు ఆసక్తిని కనబరిచాయి. ఈ క్రమంలో రానున్న నాలుగేళ్లలో రాష్ట్రంలో 50,000 గదుల ఏర్పాటు చేయాలన్నారు.

# అర్జున్ S/O వైజయంతి' సెకండ్ సింగిల్

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్‌ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌ట్రైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండ బోతున్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. అర్జున్ S/O వైజయంతి టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ నయాల్ది సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. మేకర్స్ ఇప్పుడు సెకండ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు. అర్జున్ S/O వైజయంతి సెకండ్ సింగిల్ ముచ్చటగా బంధాలే సాంగ్ ఏప్రిల్ 9న రిలీజ్ కానుంది. చిత్తూరు శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజ్ మైదానంలో గ్రాండ్ ఈవెంట్‌లో సాంగ్‌ని లాంచ్ చేయనున్నారు. మదర్ అండ్ సన్ బాడింగ్‌ని బ్యూటీఫుల్ ప్రజెంట్ చేసిన సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం సినిమా ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతున్నాయి. శ్రీరామ నవమి సందర్భంగా స్పెషల్ ఇంటర్వ్యూ చేశారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మూవీ వండర్ ఫుల్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తుందని హామీ ఇస్తుంది. సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి బి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం, రామ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ తమ్మిరాజు, స్క్రీన్‌ప్లే శ్రీకాంత్ విస్సా. ఈ సినిమా ఏప్రిల్ 18న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది. నటీనటులు: నందమూరి కళ్యాణ్ రామ్, విజయ శాంతి, సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి, నిర్మాతలు: అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, డీవోపీ: రామ్ ప్రసాద్ బ్యానర్లు: అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ ఎడిటర్: తమ్మిరాజు, సమర్పణ: ముప్పా వెంకయ్య చౌదరి, స్క్రీన్ ప్లే: శ్రీకాంత్ విస్సా, ఆర్ట్ డైరెక్టర్:బ్రహ్మకడలి.



# అట్లీతో అల్లుఅర్జున్ భారీ చిత్రం

భారతదేశ సినీ ప్రేమికులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ అభిమానులు ఎదురుచూస్తున్న అత్యంత సన్సేషనల్ కాంబో అల్లు అర్జున్, స్టార్ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో సన్ పిక్చర్స్ సంస్థ నిర్మించనున్న అత్యంత భారీ చిత్రం, సన్సేషనల్ చిత్రం ప్రకటన అధికారికంగా వచ్చేసింది. స్టార్ డైరెక్టర్ అట్లీ ఫస్ట్ తెలుగు సినిమా ఇది. కాగా ఏప్రిల్ 8 ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా సన్‌పిక్చర్స్ సంస్థ ఈ భారీ ప్రకటనను ఎంతో ప్రస్టేజియస్‌గా విడుదల చేసింది. ఇండియన్ సినిమా పరిశ్రమనలో నూతన ఉత్తేజాన్ని నింపిన ఈ భారీ ప్రాజెక్ట్‌ను ప్రముఖ ఎంటర్టైన్‌మెంట్ సంస్థ సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ సమర్పణలో పాన్ ఇండియా స్థాయిలో రూపొందనున్న అంతర్జాతీయ ప్రాజెక్ట్ ఇది. లాస్ ఏంజెల్స్‌లోని ఓ స్టూడియోలో ప్రత్యేకంగా హీరో అల్లు అర్జున్, హాలీవుడ్ టెక్నిషియన్స్, దర్శకుడు అట్లీలపై చిత్రీకరించిన ఓ ప్రత్యేక వీడియో ద్వారా ఈ అనౌన్స్‌మెంట్‌ను చేసి అందరిని సంభ్రమశ్చర్యాలకు గురిచేశారు. ఇప్పటివరకు టైటిల్ ఖరారు కాని ఈ పాన్‌ఇండియా చిత్రంతో, మూడుముఖ్యమైన సృజనాత్మక శక్తులు ఏకమవుతున్నాయి: భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాల దర్శకుడు అట్లీ (జవాన్, థెరి, బిగిల్, మెర్సల్ వంటి చిత్రాలతో ప్రఖ్యాతి గాంచినవాడు); పుష్ప చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా అభిమానుల్ని సంపాదించి, ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు పురస్కారం పొందిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్; మరియు భారతదేశంలోని అగ్రగణ్య మీడియా సంస్థలలో ఒకటైన సన్ టీవీ నెట్‌వర్క్‌కు చెందిన సన్ పిక్చర్స్. అంతర్జాతీయ స్థాయిలో ఆకర్షణ కలిగించేలా రూపొందించనున్న ఈ సినిమా, భావోద్వేగాలు, మాస్ యాక్షన్, పెద్ద స్కేలు నిర్మాణంతో ఓ చారిత్రక సినిమాగా నిలవనుందని చెప్పబడుతోంది. ఈ ప్రత్యేక వీడియో చూసిన అందరూ ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో ఓ మ్యాజిక్ జరగబోతుందని, ఈ చిత్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్, హాలీవుడ్ స్థాయి మేకింగ్ ఉండబోతుందని అర్థమవుతోంది.






# 'డియర్ ఉమ' టీజర్ రిలీజ్

తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా డియర్ ఉమ అనే చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. ఈ చిత్రంలో పృథ్వీ అంబర్ హీరోగా నటించారు. ఈ మూవీకి నిర్మాతగా సుమయ రెడ్డి.. లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్



అందించిన రాజ్ తోట కెమెరామెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పని చేశారు. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా డియర్ ఉమ నుంచి వచ్చిన పోస్టర్లు, గ్లింప్స్, పాటలు ఇప్పటికే అంచనాల్ని పెంచేశాయి. తాజాగా డియర్ ఉమ టీజర్‌ను రిలీజ్ చేశారు. ప్రముఖ దర్శకుడు శివ నిర్వాణ ఈ మూవీ టీజర్‌ను రిలీజ్ చేశారు. టీజర్‌ను చూసిన శివ నిర్వాణ చిత్రయూనిట్‌ను అభినందించారు. టీజర్ ఎంతో బాగుందని, ప్రేమతో పాటుగా అంతర్లీనంగా మంచి సందేశాన్నిచ్చే ఫీల్ గుడ్ ఎంటర్టైనర్‌లా ఉండబోతోందని అన్నారు. గుడిలో దేవుడి వద్ద చేసే ప్రార్థనల కన్నా.. హాస్పిటల్‌లో నాలుగు గోడల మధ్య చేసే ప్రార్థనేలా ఎక్కువ్ఠ అంటూ ప్రారంభమైన టీజర్‌లో, రెండు జీవితాలు.. రెండు ప్రపంచాలు.. రెండు భావోద్వేగాలు.. ఇద్దరి ప్రేమలు.. ఒక హృదయం.. ఒక యుద్ధం, పేషెంట్స్‌కి, డాక్టర్లకు మధ్య మీలాంటి కమిషన్స్ ఏజెన్సీ, బ్రోకర్లు ఉండకూడదు సర్.. దీని కోసం నేను ఎంత దూరమైనా వెళ్తాన్ఠ అనే డైలాగ్స్ ఎంతో ఎమోషనల్‌గా అనిపించాయి. హీరో, హీరోయిన్ల మధ్య ప్రేమతో పాటుగా ఇందులో సమాజాన్ని మేల్కొలిపే చక్కటి సందేశాన్ని ఇవ్వబోతోన్నట్టుగా అర్థం అవుతోంది. హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో ఈ సినిమాను లవ్, ఫ్యామిలీ, యాక్షన్ డ్రామా ఇలా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా తెరకెక్కించారు. ఇక ఏప్రిల్ 18న ఈ మూవీని భారీ ఎత్తున విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో కమల్ కామరాజు, సప్త గిరి, అజయ్ ఘోష్, ఆమని, రాజీవ్ కనకాల, పృథ్వీరాజ్, రూప లక్ష్మి వంటి వారు నటించారు. నటీనటులు: సుమయ రెడ్డి, పృథ్వీ అంబర్, కమల్ కామరాజు, సప్త గిరి, అజయ్ ఘోష్, ఆమని, రాజీవ్ కనకాల, పృథ్వీరాజ్, రూప లక్ష్మి తదితరులు, సాంకేతిక బృందం: బ్యానర్: సుమ చిత్రఆర్ట్స్, నిర్మాత: సుమయ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: నితిన్ రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్: నగేష్ యూ.జీ, దర్శకుడు: సాయి రాజేష్ మహాదేవ్.

# 18న 'జగమెరిగిన సత్యం'

అమృత సత్యనారాయణ క్రియేషన్స్ ప్రొడక్షన్ నంబర్ 1గా తెరకెక్కిన చిత్రం జగమెరిగిన సత్యం. అచ్చ విజయ భాస్కర్ నిర్మించిన ఈ చిత్రానికి తిరుపతి పాలే దర్శకత్వం వహించారు. అవినాష్ వర్మ ఆద్య రెడ్డి, నీలిమ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్ర షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి చేసుకొని ఏప్రిల్18న థియేటర్స్‌లో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో తెలంగాణ నేపద్యంలో 1994 లో జరిగిన ఒక యదార్థ సంఘటన ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు దర్శకుడు తిరుపతి పాలే. ఖర్చుకు ఎక్కడా వెనకాడకుండా నిర్మాత అచ్చ విజయ భాస్కర్ సినిమాను గ్రాండ్‌గా నిర్మించారు. సురేష్ బొబ్బిలి అందించిన ఈ చిత్ర పాటలకు మంచి స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా హీరో ఆకాష్ జగన్నాథ్ మాట్లాడుతూ, జగమెరిగిన సత్యం టైటిల్ బాగుంది. సాంగ్స్ ప్రోమోస్ బాగున్నాయి. మంచి కథ కథనాలతో వస్తోన్న ఈ సినిమా తప్పకుండా విజయం సాధించాలని కోరుకుంటున్నాను. సినిమా సక్సెస్ అయ్యి చిత్ర యూనిట్ అందరికి మంచి



గుర్తింపు తెచ్చిపెట్టాలని ఆశిస్తున్నాను అన్నారు. ఏప్రిల్ 18న ఈ సినిమాను అందరూ థియేటర్స్ లో చూసి ఆదరించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. నటీనటులు: అవినాష్ వర్మ, ఆద్య రెడ్డి, నీలిమ పతకమ శెట్టి తదితరులు, డైరెక్టర్: తిరుపతి పాలె, నిర్మాత: అచ్చ విజయ భాస్కర్ కెమెరామెన్: షోయబ్, ఎడిటర్: అమర్ రెడ్డి
మ్యూజిక్: సురేష్ బొబ్బిలి
ప్రొడక్షన్ డిజైనర్: శ్రీపాల్ మాచర్ల
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కిరణ్ కుమార్ ఘటకల.

# 'దండోరా' సెకండ్ షెడ్యూల్ షురూ

నేషనల్ అవార్డ్ గెలుచుకున్న చిత్రం కలర్ ఫోటో.. బ్లాక్‌బస్టర్ మూవీ బెదురులంక 2012 చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న తాజా చిత్రం దండోరా. మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ మూవీ శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. ఇప్పటికే ఫస్ట్ షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్న ఈ చిత్రం తాజాగా సెకండ్ షెడ్యూల్ చిత్రీకరణను ప్రారంభించింది. 25 రోజుల పాటు కంటిన్యూగా జరగనున్న ఈ షెడ్యూల్‌లో విలక్షణ నటుడు శివాజీ పాల్గొంటున్నారు. నైంటీస్, కోర్ట్ వంటి డిఫరెంట్ కంటెంట్‌తో ప్రేక్షకులను అలరించిన ఈ వెర్సటైల్ యాక్టర్ ఇప్పుడు దండోరా చిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్నారు. రీసెంట్‌గా విడుదలైన ఫస్ట్ బీట్ వీడియోకు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిలని ప్రేమించి పెళ్లిచేసుకున్నా, అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతున్నా యనే అంశాన్ని ఆధారంగా చేసుకుని దండోరా సినిమాను తెరకెక్కిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో మన పురాతన ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమాను ఆవిష్కరిస్తున్నారు. విలక్షణ నటుడు శివాజీతో పాటు నవదీప్, నందు, రవి కృష్ణ, మణిక, అనూష, రాధ్య తదితరులు. ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు మార్క్ కె.రాబిన్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. వెంకట్ ఆర్.శాఖమూరి సినిమాటోగ్రఫీ, గ్యారీ బి.హెచ్ ఎడిటింగ్, క్రాంతి ప్రియమ్ ఆర్ట్ డైరెక్టర్, రేఖ బొగ్గారపు కాస్ట్యూమ్ డిజైనర్, ఎడ్వర్డ్ స్టీవ్‌సన్ పెరెజీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, అనీష్ మరిశెట్టి కో ప్రొడ్యూసర్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. త్వరలోనే ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలియజేశారు. శివాజీ, నవదీప్, నందు, రవి కృష్ణ, మణిక, అనూష, రాధ్య తదితరులు.సాంకేతిక నిపుణులు: బ్యానర్: లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాత: రవీంద్ర బెనర్జీ ముప్పానేని.



# 'కౌసల్య తనయ రాఘవ' ట్రైలర్

ఫీల్ గుడ్ ఎమోషనల్ ఎంటర్టైనర్ గా సాగే కౌసల్య తనయ రాఘవ ట్రైలర్ ఈ నెల 11న చిత్రం విడుదల కానుంది. మంచి ఫీల్ గుడ్ లవ్ స్టోరీలు వచ్చి చాలా కాలమే అవుతోంది. ప్రస్తుతం వెండి తెరపై మాస్, మసాలా, యాక్షన్, కామెడీ చిత్రాలే కనిపిస్తున్నాయి. కానీ స్వచ్ఛమైన వింటేజ్ విలేజ్ లవ్ ఎమోషనల్ డ్రామాలు కనిపించడం లేదు. ఆ లోటుని భర్తీ చేసేందుకు`కౌసల్య తనయ రాఘవ్ఠ చిత్రం రాబోతోంది. రాజేష్ కొంచాడా, శ్రావణి శెట్టి నటీనటులుగా ఏఆర్ మూవీ మేకర్స్ బ్యానర్ పై కుటుంబమంతా కలిసి చూసే మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా అడపా రత్నాకర్ నిర్మిస్తున్న ఈ మూవీకి స్వామి పట్నాయక్ కథ, కథనం, దర్శకత్వం బాధ్యతల్ని నిర్వర్తిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన పోస్టర్లు, టీజర్, సాంగ్స్ అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలో శనివారం ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఆర్కే నాయుడు, చంటి, నిర్మాత రత్నాకర్ సంయుక్తంగా ఈ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్‌ను ఓపెన్ చేసిన తీరు.. కథను చెప్పిన తీరు.. పాత్రల్ని పరిచయం చేసిన విధానం బాగుంది. సీతారాములు, రావణుడు అనే కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించారని అర్థం అవుతోంది. ఓ ఊరు.. అందులో హీరో, హీరోయిన్, విలన్ పాత్ర.. అయితే ఈ చిత్రంలో మాత్రం ప్రేమతో పాటుగా మంచి సందేశాన్ని ఇచ్చినట్టుగా అనిపిస్తుంది. చదువు ముఖ్యమని అంతర్లీనంగా సందేశాన్ని ఇచ్చాడు దర్శకుడు. 80వ దశకంలో జరిగిన కథను తెరపై మరింత అందంగా మల్చినట్టు అనిపిస్తుంది. కౌసల్య తనయ రాఘవ చిత్ర ట్రైలర్‌లో విజువల్స్, మ్యూజిక్ ఎంతో నేచురల్‌గా ఉన్నాయి. యోగి రెడ్డి కెమెరా వర్క్ నాటి కాలానికి తీసుకెళ్లినట్టుగా అనిపిస్తుంది. రాజేష్ రాజ్ తేలు మ్యూజిక్ ఎంతో వినసొంపుగా ఉంది. ఈ ట్రైలర్‌లో మ్యూజిక్, విజువల్స్ అయితే అందరినీ ఆకట్టుకునేలా ఉన్నాయి. త్వరలోనే ఈ సినిమాను ఏప్రిల్ 11న రిలీజ్ చేసేందుకు దర్శక, నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ట్రైలర్ లాంచ్ అనంతరం హీరో రాజేష్ మాట్లాడుతూ, నన్ను నమ్మి నాకు అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. కౌసల్య తనయ రాఘవ చిత్రానికి పని చేసిన ప్రతీ ఒక్కరికీ మంచి పేరు వస్తుంది అన్నారు. దర్శకుడు స్వామి పట్నాయక్ మాట్లాడుతూ, కౌసల్య తనయ రాఘవ సినిమా అద్భుతంగా వచ్చింది. నాకు సపోర్ట్ చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. నిర్మాత రత్నాకర్ ఈ చిత్రాన్ని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. రాజేష్, శ్రావణి, ఆర్కే నాయుడు ఇలా అందరూ అద్భుతంగా నటించారు. మా చిత్రం ఏప్రిల్ 11న రాబోతోంది. అందరూ చూడండ్ఠి అని అన్నారు.



# 11న 'చెరసాల' విడుదల

ఎస్ రాయ్ క్రియేషన్స్ బ్యానర్ మీద కథ్రి అంజమ్మ సమర్పణలో కథ్రి అంజమ్మ, శికార నిర్మాతలుగా రామ్ ప్రకాష్ గున్నం హీరోగా నటిస్తూ, తెరకెక్కించిన చిత్రం చెరసాల. ఈ చిత్రంలో శ్రీజిత్, నిష్కల, రమ్య వంటి వారు నటించారు. ఈ మూవీ ఏప్రిల్ 11న రాబోతోంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చింది. ఈ మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. డైరెక్టర్, హీరో రామ్ ప్రకాష్ గున్నం మాట్లాడుతూ, మంచి కాన్సెప్ట్‌తో చెరసాల చిత్రం రాబోతోంది. కథ చెప్పిన వెంటనే నిర్మాతలు ఒప్పుకున్నారు. శ్రీజిత్, నిష్కల అద్భుతంగా నటించారు. మంచి టీం ఉంటేనే మంచి సినిమాను తీయగలుగుతాం. ఓ బంధం



ఎలా ఉండాలి? రిలేషన్ షిప్‌లో ఎలా ఉండాలి? ఎలా ఉండకూడదు అనే పాయింట్‌ను చూపించాను. మంచి ఎమోషన్స్‌తో పాటుగా చక్కని వినోదం కూడా ఉంటుంది. అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేలా మా చెరసాల చిత్రం ఉంటుంది. ఏప్రిల్ 11న రాబోతోన్న మా సినిమాను అందరూ చూడండి. హీరో శ్రీజిత్ మాట్లాడుతూ, చెరసాల సినిమాను సపోర్ట్ చేసేందుకు వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. నేను తెలుగులోనే డబ్బింగ్ చెప్పాలని ప్రయత్నించాను. కానీ అది కుదరలేదు. సినిమా అద్భుతంగా వచ్చింది. ఇంత మంచి అవకాశంఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. మా దర్శకుడు ఈ చిత్రంమీద నాలుగేళ్ల ఫోకస్ పెట్టాడు. మధ్యలో ఇతర ఆఫర్లు వచ్చినా కూడా మా సినిమా మీదే దృష్టి పెట్టాడు. నేను కన్నడలో ఇదివరకు సినిమాలు చేశాను. నన్ను నమ్మి మా దర్శకుడు నాకు అవకాశం ఇచ్చారు. ఇలాంటి మంచి చిత్రాలు మరిన్ని రావాలి. మా సినిమా ఏప్రిల్ 11న రాబోతోంది. హీరోయిన్ నిష్కల మాట్లాడుతూ, నాకు చెరసాల చిత్రంలో అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. ఇది నాకు తెలుగులో తొలి చిత్రం. ఇందులో నేను ప్రియ అనే అద్భుతమైన పాత్రను పోషించాను. ఇంత మంచి సినిమాలో పని చేయడం ఆనందంగా ఉంది. డైరెక్టర్ రామ్ ప్రకాష్ సినిమాను అద్భుతంగా మలిచారు. మేం కష్టపడి, ఇష్టపడి సినిమాను చేశాం.

# 'కోర' సెన్సార్ కార్యక్రమం

డిఫరెంట్ కాన్సెప్ట్, హై ఓల్టేజ్ యాక్షన్ మూవీని కోర అనే చిత్రాన్ని సునామీ కిట్టి హీరోగా ఒరాటశ్రీ భారీ ఎత్తున తెరకెక్కించారు. ఈ సినిమాలో చరిష్మా, పి.మూర్తి ప్రధాన పాత్రలను పోషించారు. శ్రీ లక్ష్మీ జ్యోతి క్రియేషన్స్ బ్యానర్ మీద డా.ఎ.బి.నందిని, ఎ.ఎన్.బాలాజీ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే రిలీజ్ చేసిన పోస్టర్లు, గ్లింప్స్, టీజర్, పాటలు సినిమా మీద అంచనాలు పెంచేశాయి. ఇక తాజాగా ఆస్కారు అవార్డు గ్రహీత చంద్రబోస్ రిలీజ్ చేసిన ఒప్పుకుందిరో అంటూ సాగే ఈ పాట అందర్నీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. తాజాగా సినిమాకి సంబంధించిన ఓ అప్డేట్ వచ్చింది. ఏప్రిల్ నెలలో ఈ మూవీని విడుదల చేయనున్నారు. ఈ మేరకు అన్ని కార్యక్రమాలు పూర్తి చేసే పనిలో చిత్ర యూనిట్ బిజీగా ఉంది. ప్రస్తుతం అయితే సెన్సార్ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే సినిమాకు సంబంధించిన రిలీజ్ డేట్ ప్రకటించనున్నారు. ఈ చిత్రానికి సెల్వం మాతప్పన్ సినిమాటోగ్రఫర్‌గా పని చేయగా.. బిఆర్ హేమంత్ కుమార్ సంగీతం అందించారు. కె.గిరీష్ కుమార్ ఎడిటర్‌గా పని చేశారు. తారాగణం: సునామీ కిట్టి, చరిష్మా, పి.మూర్తి, ఎంకె మాత, మునిరాజు, నినాసం అశ్వత్ తదితరులు, సాంకేతిక సిబ్బంది: రచయిత, దర్శకుడు: ఒరాటశ్రీ, నిర్మాతలు: డా.ఎ.బి.నందిని, ఎ.ఎన్.బాలాజీ, బ్యానర్: శ్రీ లక్ష్మీ జ్యోతి క్రియేషన్స్, కెమెరామెన్: సెల్వం మత్తప్పన్ సంగీత దర్శకుడు: బి ఆర్ హేమంత్ కుమార్, ఎడిటర్: కె.గిరీష్



9-4pg10.qxdo/p:9-4pg10.qxd 1/1/02 8:12 AM Page 1



# లక్నో సూపర్ జెయింట్స్ హ్యాట్రిక్ విక్టరీ



**న్యూఢిల్లీ:న** ఐపిఎల్ 2025లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై లక్నో సూపర్ జెయింట్స్ 4 పరుగుల తేడాతో ఉత్కంఠభరితమైన విజయాన్ని నమోదు చేసింది. కోల్‌కతా తన సొంత మైదానంలో వరుసగా రెండో విజయం ఇది. తొలి మ్యాచ్‌లో ఆ జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చేతిలో 7 వికెట్ల తేడాతో ఓడిపోయింది. నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 4 పరుగుల తేడాతో లక్నో గెలుపొందింది. మంగళవారం ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో 239 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే

## 4 రన్స్ తేడాతో పోరాడి ఓడిన కోల్‌కత్తా నైట్ రైడర్స్

క్రమంలో కోల్‌కతా 20 ఓవర్లలో 7 వికెట్లకు 234 పరుగులు మాత్రమే చేయగలిగింది. రింకు సింగ్ 15 బంతుల్లో 38 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. కెప్టెన్ అజింక్య రహానే 61, వెంకటేష్ అయ్యర్ 45 పరుగులు చేశారు. వారిద్దరూ 40 బంతుల్లో 71 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ భాగస్వామ్యం తెగిపోవడంతో, కోల్‌కతా జట్టు విడిపోయింది. ఆకాశ్ దీప్, శార్దూల్ ఠాకూర్‌లకు చెరో రెండు వికెట్లు దక్కాయి. అంతకు ముందు బ్యాటింగ్ ప్రారంభించిన లక్నో ప్లేయర్ నికోలస్ పూరన్ (86 నాటౌట్) పట్టపగలే కోల్‌కతా నైట్ రైడర్స్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. క్రీజులోకి రావడమే ఆలస్యం బౌండరీలతో విరుచుకుపడిన ఈ చిచ్చరపిడుగు అర్ధ శతకంతో గర్జించాడు. ఓపెనర్ షాన్ మార్ష్ (81) సైతం తన మార్క్ ఇన్నింగ్స్ ఆడాడు. పూరన్ మెరుపులతో ఆఖరి ఐదు ఓవర్లలో 86 పరుగులు రాబట్టింది. వీళ్లిద్దరి విధ్వంసక బ్యాటింగ్ ఫలితంగా కోల్‌కతా కంచుకోటలో లక్నో నిర్ణీత ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది. టాస్ ఓడిన లక్నోకు ఓపెనర్లు షాన్ మార్ష్ (81 48 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లు), ఎడెన్ మర్క్‌రమ్ (47)లు శుభారంభం ఇచ్చారు. కోల్‌కతా బౌలింగ్ దళాన్ని చీల్చిచెండాడిన వీళ్లు పవర్ ప్లేలోనే 59 రన్స్ పిండుకున్నారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని విడదీసేందుకు అజింక్య రహానే ఎంత ప్రయత్నించిన ఫలితం లేకపోయింది.

అయితే 11వ ఓవర్లో హర్షిత్ రానా సూపర్ డెలివరీతో మర్క్‌రమ్‌ను బోల్డ్‌చేసి కోల్‌కతాకు బ్రేకిచ్చాడు. ఆ తర్వాత సెంచరీ దిశగా దూసుకెళ్తున్న మార్ష్‌ను రస్సెల్ బోల్తాకొట్టించాడు. దాంతో, 170 వద్ద లక్నో రెండో వికెట్ కోల్పోయింది. షాన్ మార్ష్ ఔటయ్యాక నికోలస్ పూరన్ (86: 35 బంతుల్లో 7ఫోర్లు, 8సిక్సర్లు) విధ్వంసం తారాస్థాయికి చేరింది. ఈ పవర్ హిట్టర్ హర్షిత్, రస్సెల్‌కు చుక్కలు చూపించాడు. 21బంతుల్లోనే హాఫ్ సెంచరీబాదిన పూరన్.. ఆ తర్వాత మరింత రెచ్చిపోయాడు. రస్సెల్ వేసిన 18వ ఓవర్లో 4, 4, 6, 4,6 బాది 24 పరుగులు పిండుకున్నాడు. దాంతో, లక్నో స్కోర్ 200 దాటింది. వైభవ్ వేసిన 20వ ఓవర్ తొలి బంతినే బౌండరీకి పంపాడు పూరన్. ఆ తర్వాతి ఐదు బంతుల్లో 6 రన్స్ మాత్రమే వచ్చాయి. దాంతో, లక్నో జట్టు నిర్ణీత ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది.



## శ్రీలంక, దక్షిణాఫ్రికాతో త్రైపాక్షిక వన్డే సిరీస్..

# భారత్ మహిళల జట్టు ఖరారు

### టిజి నుండి అరుంధతి, ఎపి నుండి చరవాణిలకు చోటు

**న్యూఢిల్లీ:** శ్రీలంక, దక్షిణాఫ్రికాలతో మహిళల త్రైపాక్షిక వన్డే సిరీస్ నిమిత్తం భారత్ జట్టు ఖరారైంది. ఈ మేరకు శ్రీలంకలో పర్యటించనున్న మహిళా క్రికెట్ జట్టుకు భారత్ క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) ప్రకటించింది. ఈ నెల 27 నుండి శ్రీలంక-భారత్-దక్షిణాఫ్రికా మధ్య ట్రై సిరీస్ మొదలు కానుంది. శ్రీలంక, దక్షిణాఫ్రికాలతో జరగనున్న త్రైపాక్షిక వన్డే సిరీస్‌కు 15 మంది సభ్యులతో కూడిన జట్టును ఉమెన్స్ సెలక్షన్ కమిటీ ఎంపిక చేసినట్లు మంగళవారం ప్రకటించింది. ఈ ప్రతిష్టాత్మక సిరీస్‌లో రెగ్యులర్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ భారత జట్టును ముందుకు నడిపించనుండగా, స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా కొనసాగనుంది. ఇక ఈ జట్టులో హైదరాబాదీ అమ్మాయి అరుంధతి, ఆంధ్ర క్రికెటర్, అన్ క్యాప్ట్ ప్లేయర్ నల్లపురెడ్డి శ్రీచరణి కూడా చోటు దక్కించుకున్నారు.

అంతేకాకుండా శ్రీచరణితో పాటు, మరో ఇద్దరు అన్ క్యాప్ట్ ప్లేయర్లు కశ్వీ గౌతమ్, శుచి ఉపాధ్యాయ్‌కు కూడా సెలక్టర్లు చోటివ్వడం విశేషం. మరోవైపు గాయాల కారణంగా రేణుకా సింగ్ ఠాకూర్, టైటస్ సాధు ఈ వన్డే సిరీస్‌కు దూరమైనట్లు బిసిసిఐ వెల్లడించింది. కాగా జనవరిలో ఐర్లాండ్‌తో స్వదేశంలో జరిగిన వన్డే సిరీస్‌కు హర్మన్ ప్రీత్ కౌర్ దూరంగా ఉంది. హర్మన్ ప్రీత్‌కు విశ్రాంతినిచ్చిన సెలక్టర్లు ఆమె స్థానంలో స్మృతికి సారథ్య బాధ్యతలు అప్పగించారు. ఈ క్రమంలో జనవరి 10 నుండి 15 వరకూ జరిగిన ఈ సిరీస్‌లో స్మృతి సేన ఐర్లాండ్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. ఈ సిరీస్‌లో స్మృతికి దీప్తి శర్మ డిప్యూటీగా వ్యవహరించింది. కాగా ఈ నెల 27 నుండి ప్రారంభమవుతున్న ఈ ట్రై సిరీస్‌లో భాగంగా నాలుగు మ్యాచ్‌లకూ శ్రీలంకలోని కొలంబో మైదానం ఆతిథ్యం ఇవ్వనుండగా, రౌండ్ రాబిన్ పద్ధతిన జరగడంతో ప్రతీ జట్టు 4 మ్యాచ్‌లు ఆడుతుంది.

ఇందులో టాప్-2లో నిలిచి జట్లు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. ఈ నెల 27న ఇండియా-శ్రీలంక, 29న ఇండియా-దక్షిణాఫ్రికా, మే 4న ఇండియా శ్రీలంక, 7న ఇండియా-దక్షిణాఫ్రికాల మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇక ఈ సిరీస్‌కు భారత్ జట్టులో హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమిమా రోడ్రిగ్స్, రీచా ఘోష్ (వికెట్ కీపర్, యస్తికా భాటియా (వికెట్ కీపర్), దీప్తి శర్మ, అమన్ జోత్ కౌర్, కశ్వీ గౌతమ్, స్నేహ్ రాణా, అరుంధతి, తేజల్ హసాబ్నిస్, శ్రీచరణి, శుచి ఉపాధ్యాయ్ ఉన్నారు.

## టెన్నిస్ టోర్నీలో..బోపన్న జోడీ డబుల్స్ విజయం

**న్యూఢిల్లీ:** మాంటె-కార్లో మాస్టర్స్‌లో భారత్ టెన్నిస్ దిగ్గజం రోహన్ బోపన్న, అమెరికాకు చెందిన బెన్ షెల్టన్ ద్వయం డబుల్స్ విజయం సాధించాడు. పారిస్‌లోని కంట్రీ క్లబ్ వేదికగా జరుగుతున్న మాంటె-కార్లో మాస్టర్స్‌లో భాగంగా జరిగిన పురుషుల డబుల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో బోపన్న-బెన్ షెల్టన్ జోడీ 6-3, 7-5తో అర్జెంటీనాకు చెందిన ఫ్రాన్సిస్కో-చీలికి చెందిన అలెజండ్రో జంటపై గెలిచి రెండో రౌండ్‌కు దూసుకెళ్లింది. తద్వారా బోపన్న ఎటిపి మాస్టర్స్ 1000 ఈవెంట్ చరిత్రలో సింగిల్స్ లేదా, డబుల్స్ మ్యాచ్ గెలిచిన 45 ఏళ్ల పెద్ద వయస్కుడిగా చరిత్ర సృష్టించాడు. కాగా మాంటె-కార్లో మాస్టర్స్ డబుల్స్‌లో మరో భారత్ అటగాడు యూకీ బాంబ్రీ పోరాటం తొలి రౌండ్‌లోనే ముగిసింది.

## ఓపెన్ టేబుల్ టెన్నిస్‌లో..

# ఛాంపియన్‌గా పెగూలా

### మరో మ్యాచ్‌లో మెయిన్ డ్రాకు నగాల్ అర్హత



**న్యూఢిల్లీ:** అమెరికా టెన్నిస్ స్టార్ జెస్సికా పెగులా తన కెరీర్‌లో ఎనిమిదో సింగిల్స్ టైటిల్‌ను సాధించింది. చార్ల్స్‌టన్ ఓపెన్ డబ్ల్యూటిఎ-500 టోర్నమెంట్‌లో పెగులా ఛాంపియన్‌గా అవతరించింది. అమెరికాకే చెందిన సోఫియా కెనిన్‌తో జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో పెగూలా 6-3, 7-5తో గెలుపొందింది. ఈ సీజన్‌లోకి పెగూలాకు ఇది రెండో టైటిల్ కావడం విశేషం. ఈ విజయంతో జెస్సికా తన కెరీర్ బెస్ట్ మూడో ర్యాంక్‌నుఅందుకుంది. విజేతగా నిలిచిన పెగూలాకు 1,64,000 డాలర్ల ప్రైజ్ మనీతో పాటు, 500 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. కాగా భారత పురుషుల టెన్నిస్ సింగిల్స్ నంబర్ వన్ సుమిత్ నగాల్ మోంజా ఓపెన్ ఏటీపీ ఛాలెంజర్-100 టోర్నమెంట్‌లో మెయిన్ డ్రా కు అర్హత సాధించాడు. ఇటలీకి చెందిన ఫెడరికో ఇనాకోన్‌తో జరిగిన క్వాలిఫయింగ్ చివరి రౌండ్ మ్యాచ్‌లో సుమిత్ నగాల్ 6-4, 6-2తో గెలుపొంది మెయిన్ డ్రాలో చోటు దక్కించుకున్నాడు. 93 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో నగాల్ తన ప్రత్యర్థి సర్వీస్‌ను మూడు సార్లు బ్రేక్ చేశాడు.

# లీగ్‌తోనే బ్రేకప్!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్-2025, 18వ సీజను ఉత్కంఠభరితంగా సాగుతోంది. ఈ టోర్నీ ప్రారంభమై ఇప్పటివరకు రెండు వారాలు గడిచాయి. ఈ రెండు వారాల్లో చాలా మ్యాచ్‌లు హోరా హోరీగా పోరాడాయి. కొన్ని జట్లు బాగా ఆడగా, కొన్ని జట్లు మాత్రం తీవ్ర నిరాశపరిచాయి. ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ వంటి జట్లు ఇప్పటివరకు అద్భుతమైన ప్రదర్శన కనబరిచాయి. ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోని ఏకైక జట్టు ఢిల్లీ క్యాపిటల్స్. ఈ కారణంగా ఆ జట్టు ప్లే ఆఫ్స్‌కు చేరుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే, కొన్ని జట్ల మార్గం ఇప్పుడు కష్టంగా అనిపిస్తోంది. ఇందులో లీగ్ చరిత్రలో అత్యంత విజయవంతమైన జట్టు కూడాఉంది. ఈ ఐపిఎల్‌లో ప్లే ఆఫ్స్‌కు దూరమయ్యే ప్రమాదంలో మూడు జట్లు ఉన్నాయి. వాటిలో సన్ రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ ఉన్నాయి. అయితే ఇంకా వీటికి ప్లే ఆఫ్స్‌కు వెళ్లేందుకు పూర్తిగా దారులు మాత్రం మూసుకుపోలేదు. ఏదైనా అద్భుతాలు జరిగితేనే తప్ప లేకుంటే ఈ జట్లు లీగ్ దశతోను ముగించాల్సి ఉంటుంది. ప్రధానంగా గత సీజన్‌లో ఫైనలిస్ట్ జట్టు అయిన సన్ రైజర్స్ హైదరాబాద్ ఈ ఐపిఎల్‌లో ప్లే ఆఫ్స్ నుంచి నిష్క్రమించే ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. సన్ రైజర్స్ తొలి మ్యాచ్‌లోనే 286 పరుగులు చేసి సీజన్‌ను ఘనంగా ప్రారంభించింది. అయితే, అప్పటి నుంచి జట్టు బ్యాటింగ్ నిరంతరం విఫలమవుతూనే ఉంది. హైదరాబాద్ జట్టు వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో ఓడి పాయింట్ల పట్టికలో అట్టడుగునఉంది. అలాగేఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై సూపర్‌కింగ్స్ జట్టుకు ప్లేఆఫ్స్‌కు వెళ్లే మార్గం చాలా కష్టంగా మారింది. ముంబై ఇండియన్స్ లాగే ఇప్పటివరకు ఒకే ఒక మ్యాచ్‌లో గెలిచింది. నాలుగు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. చెన్నై సూపర్ కింగ్స్ ప్రస్తుతం కేవలం 2పాయింట్లతో పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో ఉంది. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లు లేదా బ్యాట్స్‌మెన్స్ అంతగా రాణించడం లేదు. ఇక టోర్నమెంట్‌లో ముంబై ఇండియన్స్ ప్రదర్శన ఇప్పటివరకు చెప్పుకోదగిన విధంగాలేదు. 5 మ్యాచ్‌లుఆడగా, వీటిలో ఒక మ్యాచ్‌లో మాత్రమే గెలిచింది. ముంబై ఇండియన్స్ 4 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది.

# భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 8:** ట్రంప్ టారిఫ్ దెబ్బతో గత సెషన్‌లో కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు మంగళవారం పుంజుకున్నాయి. సుంకాల విషయంలో ప్రపంచ దేశాలతో అమెరికా చర్చలకు సిద్ధమన్న సంకేతాలతో ఆసియాతో పాటు మన మార్కెట్లూ రాణించాయి. ఈ సారి ఆర్‌బిఐ నుంచి మరో 25 బేసిస్ పాయింట్ల వడ్డీరేట్ల కోత ఉండొచ్చన్న అంచనాలు కూడా కలిసొచ్చాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ ఓ దశలో 1600 పాయింట్లకుపైగా రాణించగా, నిఫ్టీ కూడా 22,600 పాయింట్ల ఎగువకు చేరింది. చివరికి అమ్మకాల కారణంగా లాభాలు కాస్త తగ్గుముఖం పట్టాయి. ఉదయం సెన్సెక్స్ 74,013.73 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. చివరికి సెన్సెక్స్ 1089.18 పాయింట్లు పెరిగి 74,227.08 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 374.25 పాయింట్లు పెరిగి 22,535.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.86.27గా ఉంది. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిసాయి. టైటాన్ కంపెనీ, బజాజ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టి, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ 100, బిఎస్‌ఇ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్సులు కూడా 2శాతం మేర లాభాల్లో ముగిసాయి. ఇక ఆసియా-పసిఫిక్ మార్కెట్లు మిశ్రమంగా ట్రేడయ్యాయి. జపాన్ నిక్కీ 5.68శాతానికిపైగా లాభపడగా, హాంగ్‌కాంగ్, షాంఘై మార్కెట్లు ఒకటిన్నర శాతం లాభపడ్డాయి. సింగపూర్, తైవాన్, జకర్తా మార్కెట్లు నష్టాల్లో ముగిసాయి. యూరోపియన్ మార్కెట్లు లాభాల్లో ప్రారంభమయ్యాయి.



డోజోన్స్ ఫ్యూచర్స్ రెండు శాతం మేర లాభాల్లో ట్రేడవుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 64డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3020 డాలర్ల వద్ద కొనసాగింది. సుంకాలపై చర్చకు కొన్ని దేశాలు ముందుకొచ్చాయని ట్రంప్ చేసిన ప్రకటన మార్కెట్లో ఉత్సాహాన్ని నింపింది. ట్రంప్ కూడా కాస్త వెనక్కి తగ్గుతారనే అంచనాలున్నాయి. దీనివల్ల వాణిజ్య యుద్ధ ఆందోళనలు తగ్గుతాయనే సంకేతాలు సూచీల సెంటిమెంట్‌ను బలపర్చాయి. చైనా, వియత్నాం తదితర దేశాలతో పోలిస్తే ట్రంప్ సుంకాల వల్ల కలిగే నష్టం మనదేశానికి తక్కువనే అంచనాలు ఇన్వెస్టర్ల ఆందోళనలకు కాస్త ఊరటనిచ్చాయి. అటు ముడిచమురు ధర తగ్గుముఖం పట్టడం కూడా మార్కెట్ల ర్యాలీకి ఓ కారణంగా మారింది. కనిష్టాల వద్ద కొనుగోళ్లు సూచీలకు అండగా నిలిచాయి.

## ఇది ఆర్థిక అణు యుద్ధం: ట్రంప్‌నకు నిపుణుల హెచ్చరిక

**వాషింగ్టన్, ఏప్రిల్ 8:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన ప్రతీకార సుంకాల ప్రభావంతో దేశంలో ద్రవ్యోల్బణం పెరగడంతో పాటు, ఆర్థిక మాంద్యం వచ్చే ప్రమాదం ఉందని జెపి మోర్గాన్ సిఇఒ జెమి డిమోన్ అభిప్రాయపడ్డారు. ఆయన వాటాదారులకు విడుదలచేసిన వార్షిక లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. భారత్ వంటి దేశాలను తన దారిలోకి తెచ్చుకొనే కంటే, వాటితో సన్నిహిత సంబంధాలను పెంచుకోవడమే మంచిదని ఆయన సూచించారు. ఇటీవల కాలంలో విధించిన టారిఫ్‌లు ద్రవ్యోల్బణాన్ని పెంచొచ్చు. అందువల్ల ఆర్థిక మాంద్యానికి దారి తీసే అవకాశాలున్నాయి. ఆర్థిక వ్యవస్థ చెప్పుకోదగ్గ స్థాయిలో కుదుపునకు లోనవుతుంది. ఇందులో పన్ను సంస్కరణలు, డీ రెగ్యులేషన్లకు దారితీయడం వంటివి సానుకూల అంశాలైతే, పన్ను, వాణిజ్య యుద్ధం, ఏ మాత్రం తగ్గుముఖం పట్టని ద్రవ్యోల్బణం, ఆర్థిక లోటు, ఆస్తుల విలువలు గణనీయంగా పెరగడం, అస్థిరత వంటివి ప్రతికూలాంశాలు. పన్నుల పెంపు వల్ల దిగుమతి చేసుకొనే వస్తువులే కాదు, దేశీయంగా తయారైన వాటి ధరలు కూడా పెరుగుతాయి. ఇవి స్వల్పకాలంలో కనబడతాయి. ముఖ్యంగా దేశీయ ఉత్పత్తుల ఇన్‌పుట్ ధరలు, డిమాండ్ రెండూ పెరుగుతాయి అని



వెల్లడించారు. ఇక భారత్ వంటి నాన్ అలైన్ దేశాల విషయంలో అమెరికానే స్నేహహస్తం చాచి సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకోవాలన్నారు. కీలక వాణిజ్య భాగస్వాములతో లోతైన సంబంధాలు కలిగిఉండడం ఆర్థిక, భౌగోళిక రాజకీయపరంగా మంచిది. అమెరికా కూటమిలో భాగస్వాములు కాకుండా ఉన్న నాన్ అలైన్ దేశాలైన భారత్, బ్రెజిల్ వంటి వాటితో సన్నిహితంగా ఉండాలి. వారికి వాణిజ్యం, పెట్టుబడుల్లో అమెరికా స్నేహహస్తం అందించాలి అని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు అతిపెద్ద మద్దతుదారుగా నిలిచిన సంపన్నుడు బిల్ అక్మెన్ కూడా టారిఫ్‌లను తప్పుపట్టారు.

## ప్రైమ్ మెంబర్‌షిప్ రద్దుపై అమెజాన్ పూర్తి రీఫండ్

**ముంబై, ఏప్రిల్ 8:** ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ తన విడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ ప్రైమ్ మెంబర్‌షిప్ క్యాన్సిలేషన్ పాలసీలో కీలక మార్పును ప్రకటించింది. సబ్‌స్క్రైబర్లు ఎప్పుడైనా సరే మెంబర్‌షిప్ క్యాన్సిల్ చేసుకుంటే పూర్తిగా రీఫండ్ ఇవ్వనున్నట్లు వెల్లడిం చింది. ఈ విధానాన్ని ఏప్రిల్ 9 నుంచి ప్రారంభించ నుంది. సాధారణంగా అమెజాన్ ప్రైమ్ మెంబర్‌షిప్ ఉన్న కస్టమర్లకు అదే రోజు లేదా మరుసటి డెలివరీ అందించడం, ప్రత్యేక డీల్స్, ప్రైమ్ విడియో, ప్రైమ్ మ్యూజిక్‌తో సహా అమెజాన్ ప్లాట్‌ఫామ్‌లలో డిజిటల్ కంటెంట్‌కు యాక్సెస్ లభిస్తాయి. అయితే మెంబర్‌షిప్ రద్దు ప్రక్రియను కంపెనీ మరింత సులభతరం చేయాలనే ఉద్దేశంతో తాజా మార్పును తీసుకొచ్చింది. అయితే ఇందులోనూ ఓ మెలిక ఉంది. కొత్త పాలసీ ప్రకారం, సబ్‌స్క్రైబర్లు తమ ప్రైమ్ మెంబర్‌షిప్ రద్దు కోసం ఎలాంటి కొనుగోళ్లు చేయనంత వరకు కొత్త ప్రయోజనాలను ఉపయోగించనంత వరకు ఎప్పుడైనా సరే పూర్తి రీఫండ్‌ను క్లెయిమ్ చేసుకోవచ్చు. ఏవైనా ప్రయోజనాలు పొందితే, వాపసు ఉండదు. ఇప్పటివరకు ఉన్న దాని ప్రకారం, అమెజాన్ మెంబర్‌షిప్ తీసుకున్న మూడు రోజుల్లోపై మాత్రమే దాన్ని రద్దు చేసుకునే వీలుంది. ఇతర సందర్భాల్లో ఉపయోగించిన ప్రయోజనాల ఆధారంగా ఛార్జీలను వసూలు చేసి రీఫండ్ చేయడం జరుగుతుంది.



# ముద్రా యోజనకు పదేళ్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** ప్రధాన మంత్రి ముద్రా యోజన (పిఎంఎంవై) పథకం ఏప్రిల్ 8కి పదేళ్లను పూర్తి చేసుకుంది. 2025 ఏప్రిల్ 8న ఈ స్కీమ్ ప్రారంభమైనప్పటి నుంచి భారతదేశం అంతటా 52 కోట్లకుపైగా లబ్ధిదారులకు రూ.33 లక్షల కోట్లకు పైగా పూచీకత్తు లేని రుణాలను పంపిణీ చేసింది. పిఎంఎంవై స్కీన్ పదేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ముద్రా యోజన పథకం ఎంతో మందికి, వ్యవస్థాపక నైపుణ్యాలను ప్రదర్శించడానికి అవకాశాలను కల్పించింది. ఈ పథకం ద్వారా మేలు పొందిన కొంతమందితో మాట్లాడాను. వారి ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకం అంటూ ప్రధాని నరేంద్ర మోడీ ట్వీట్ చేశారు. వ్యాపారాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రారంభమైన ప్రధాన మంత్రి ముద్రా యోజన పథకం, ఎంతో మంది ఎదగడానికి ఆర్థికంగా ఉపయోపడింది. గతంలో ఈ స్కీమ్ ద్వారా రూ.10 లక్షలు లోన్ ఇచ్చేవారు. అయితే 2024-25 కేంద్ర బడ్జెట్‌లో పరిమితిని రూ.20 లక్షలకు పెంచారు. ఈ పథకం నాలుగు రకాలుగా ఉంటుంది. అవి శిశు, కిషోర్, తరుణ్, తరుణ్ ప్లస్.




# వాణిజ్యం

## 'మైక్రోసాఫ్ట్‌లో డిజిటల్ ఆయుధాల తయారీ'

**వాషింగ్టన్, ఏప్రిల్ 8:** వాషింగ్టన్‌లో ఇటీవల జరిగిన మైక్రోసాఫ్ట్ 50వ వార్షికోత్సవ వేడుకలకు పాలస్తీనా అనుకూల ఉద్యోగులు అంతరాయం కలిగించారు. ఇజ్రాయెల్ సైనిక చర్యల్లో మైక్రోసాఫ్ట్ ప్రమేయం ఉందని ఆరో పిస్తూ ఇందులో కొందరు రాజీనామా చేశారు. వీరిలో మైక్రోసాఫ్ట్ ఎఐ విభాగానికి చెందిన ఇండో అమెరికన్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ వానియా అగర్వాల్ కూడా ఉన్నారు. గాజాలో హింసాకాండకు ఈ సంస్థ సహకరిస్తోందని ఆరోపిస్తూ మైక్రోసాఫ్ట్‌ను డిజిటల్ ఆయుధాల తయారీదారుగా అభివర్ణించారు. బహిరంగంగానే రాజీనామా సమర్పిస్తున్నట్లు ప్రకటిస్తూ నినాదాలతో సమావేశం నుంచి బయటకు వచ్చారు. ఇజ్రాయెల్ రక్షణ మంత్రిత్వ శాఖతో మైక్రోసాఫ్ట్ కుదుర్చుకున్న 133 మిలియన్ డాలర్ల ఒప్పందాన్ని అగర్వాల్ ఖండించారు. కంపెనీ ఎఐ, అజూర్ క్లౌడ్ సేవలు పాలస్తీనియన్లకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ సైనిక చర్యలకు మద్దతుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. మైక్రోసాఫ్ట్ క్లౌడ్, కృత్రిమ మేధ గాజాలో ఇజ్రాయెల్ సైన్యాన్ని మరింత ప్రాణాంతకంగా, విధ్వంసకరంగా మార్చేందుకు వీలు కల్పిస్తున్నాయి అని అగర్వాల్ కంపెనీకి సమర్పించిన ఇ-మెయిల్‌లో రాశారు. మైక్రోసాఫ్ట్ టెక్నాలజీని ఇజ్రాయెల్ నిఘా వ్యవస్థలు, యుద్ధ మౌలిక సదుపాయాలతో ముడి పెట్టిన నివేదికలను ఆమె ఉదహరించారు. అమెజాన్‌లో మూడేళ్లకుపైగా పని చేసిన తర్వాత 2023 సెప్టెంబరులో మైక్రోసాఫ్ట్‌లో చేరిన అగర్వాల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్నారు. పాలస్తీనాకు అనుకూలంగా ఉన్న ఉద్యోగుల్లో అసమ్మతి పెల్లుబుకుతున్న నేపథ్యంలో ఆమె నిరసన




తెలపడం తాజాగా చర్చనీయాంశం అయింది. ఫిబ్రవరిలో సిఇఒ సత్య నాదెళ్లతో జరిగిన ఒక సమావేశంలో ఇలాంటి ఆందోళన కారణంగా అంతరాయం కలగడంతో ఐదుగురు సిబ్బందిని తొలగించారు. ఈ ఆరోపణలపై గానీ, అగర్వాల్ రాజీనామాపై గానీ మైక్రోసాఫ్ట్ ఇంకా బహిరంగంగా స్పందించలేదు.

## అదానీ కొలంబో టెర్మినల్ షురూ

**ముంబై, ఏప్రిల్ 8:** డైవర్సిఫైడ్ దిగ్గజం అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ తాజాగా శ్రీలంకలోని కొలంబో పశ్చిమ అంతర్జాతీయ టెర్మినల్ (సిడబ్ల్యూఐటి)ను ప్రారంభించినట్లు వెల్లడించింది. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంలో అభివృద్ధి చేసిన సిడబ్ల్యూఐటిని కన్సార్షియం నిర్వహించనున్నట్లు తెలియచేసింది. కంపెనీ అధ్యక్షతన శ్రీలంక దిగ్గజం జాన్ కీల్స్ హోల్డింగ్స్ పిఎల్‌సి, శ్రీలంక పోర్ట్స్ అథారిటీ కన్సార్షియంలో భాగమైనట్లు పేర్కొంది. 35యేళ్ల కాలానికి నిర్మించు,నిర్వహించు, బదిలీ చేయి పద్ధతిలో ఒప్పందం అమలుకానున్నట్లు వివరించింది. 80 కోట్ల డాలర్ల పెట్టుబడులతో 1,400 మీటర్ల పొడవు, 20 మీటర్ల లోతుతో అభివృద్ధి చేసిన కొలంబో టెర్మినల్ వార్షికంగా 3.2 మిలియన్ టిఇయును హ్యాండిల్ చేయగలదని తెలియచేసింది. కొలంబోలో ఇది తొలి డీప్ వాటర్ టెర్మినల్‌కాగా, పూర్తి ఆటోమేటెడ్‌గా ఏర్పాటైనట్లు పేర్కొంది. తద్వారా కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యాలు మెరుగుపడడం, వెస్సెల్ టర్న్అరౌండ్ సమయం తగ్గడంవంటి సౌకర్యాలకు వీలు కలగనున్నట్లు తెలియచేసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.